ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, డిసెంబరు 21, 2015

Monday, the 21st December, 2015

14వ శాసన సభ 6వ సమావేశం, వాల్యూం– 10 నంబరు– 4

14TH L.A. VI – SESSION, VOL- 10 NO.- 4

శక సంవత్సరం–1937, మార్గశిర –10

10- Margasira, 1937 – S.E.

శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు– **500 004.**

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS, NAMPALLY
HYDERABAD - 500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	ః	శ్రీ కె.సత్యనారాయణ రావు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి శ్రీ కె.రాజకుమార్ శ్రీమతి ఆర్.వనితారాణి శ్రీ పి.నరసింహ శ్రీ బి.కమలాకర్ డా. వై.కామేశ్వరి శ్రీ ఇ. సంజీవరావు శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

– – –

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)

(ఆరవ సమావేశము : నాల్గవ రోజు)

సోమవారం, డిసెంబరు 21, 2015

(సభ ఉ.గం.**09.00**.లకు ప్రారంభమైనది. గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు.)

విషయ సూచిక

			పుట సంఖ్య
1.	సభ సమావేశం (ఉ.గం.9.00 ని.)	.....	5
2.	సభా కార్యక్రమం	.....	5
3.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	.....	19–57
4.	సభా సమక్షంలో ఉంచిన పత్రములు	.....	57
5.	జీరో అవర్	.....	58–73
6.	ప్రకటన – "నీరు ప్రగతి" – చర్చ	.....	73–115
8.	ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ, ఆమోదం	....	115–175
9.	సభా వాయిదా (రా.గం.7.14 ని.)	.....	175

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

హైదరాబాదు

14వ శాసనసభ, 6వ సమావేశం

సోమవారం 21వ తేది, డిసెంబరు 2015

*** * ***

(సభ ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

(సభ ప్రారంభం కాగానే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారి సీటు దగ్గరకు వచ్చి వారికి జన్మదిన శుభాకాంక్షలను తెలియజేశారు.)

(ప్రధాన ప్రతిపక్ష నేత శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తనకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరారు.)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ మీకు జన్మదిన శుభాకాంక్షలు.

SRI Y.S.JAGANMOHAN REDDY: Sir, we want to register our protest.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, సెక్స్‌రాకెట్ మీద జరుగుతోన్న చర్చ, దాని తర్వాత పరిణామాలు, ఆ చర్చ జరగకుండా అడ్డుకుంటూ, జరుగుతూ ఉన్న ప్రయత్నాలు అన్నీ కూడా గత మూడు రోజులుగా శాసనసభను, శాసనసభ్యులను వీక్షిస్తున్న ప్రజలకు కూడా బాగా అర్థమైన పరిస్థితి. అటువంటి పరిస్థితుల్లో సెక్స్‌రాకెట్ మీద చర్చ జరగకుండా చూసేందుకు చివరి attempt గా ఈ టాపిక్ డైవర్ట్ చేసేందుకు, చివరికి రోజమ్మను (శ్రీమతి ఆర్.కె.రోజా) సైతం అధికారం లేకపోయినా సస్పెండ్ చేసిన పరిస్థితిని కూడా మనమంతా చూశాం. అయితే ఇటువంటి పరిస్థితుల్లో మిమల్ని నేను అడిగేది ఒక్కటే. మీ నిర్ణయాన్ని పునఃసమీక్షించకపోతే రోజమ్మ మీద వేసిన ఈ సస్పెన్షన్ ఏదైతే రూల్స్ ప్రకారం లేదో ఆ సస్పెన్షన్‌ను మీరు పునఃసమీక్షించి revoke చేసినట్లయితేనే we will continue in this House. Otherwise as a mark of protest, సెక్స్ రాకెట్ మీద చర్చను, ఆ టాపిక్‌ను డైవర్ట్ చేసేందుకు జరుగుతున్న కుయుక్తులకు నిరసనగా entire opposition..., ఇక్కడ ఉండేది రెండే రెండు పార్టీలు. అధికార పక్షం మరియు ప్రతిపక్షం. BJP వాళ్లు తెలుగుదేశం కండువాలు వేసుకొని, సగం కండువాలు వేసుకొని అటువైపునే ఉన్నారు కాబట్టి మిగిలినది అధికార పక్షం, ప్రతిపక్షం. ప్రతిపక్షంలో ఉన్న మేమంతా కూడా we will boycott the House for this entire Session. మీరు suspension revoke చేస్తారా, చేయరా, అనేది that is the only answer we seek from you. ఇక్కడ ఇంకొక విషయం చెప్పాలి. మాకు అధికారం ఉంది కాబట్టి,

మేము ఏమైనా చేస్తామన్న ధోరణిలో పోతే మాత్రం మేం ఒప్పుకోం. శాసనసభలో స్పీకర్ అధికారాలకు కూడా పరిమితులున్నాయని, నిర్ణయాన్ని సమీక్షించవచ్చని రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ చెబుతోంది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లోని 7వ నిబంధన ఇదే విషయం గట్టిగా కూడా చెబుతోంది. కాబట్టి we will also resort to court. కాబట్టి, దయచేసి ఈ ఒక్క విషయం మీద క్లారిటీ ఇవ్వండి. మేము revoke చేయం, ఇదే stand తీసుకుంటాం, సెక్స్‌రాకెట్ మీద చర్చ ఇక జరగనివ్వం అనే కార్యక్రమంలోనే ఉంటే మాత్రం we all will boycott and it is up to you అధ్యక్షా.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు (విశాఖపట్నం-ఉత్తరం)ః అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డిగారికి మీ ద్వారా వారికి ఈరోజు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. ప్రతిపక్షనేత పదే పదే, అంతకుముందు కూడా, BJP వారు తెలుగుదేశం కండువా వేసుకొని అటుపక్కన కూర్చొన్నారని చెబుతున్నారు. అది ఎంతమాత్రం వాస్తవం కాదు. BJP మిత్రపక్షంగా అధికారపక్షంతోటి ఉన్న మాట వాస్తవమే. మేము తెలుగుదేశం పార్టీ, లేకపోతే అధికారపక్షం కండువాలు వేసుకొని అటుపక్క కూర్చోలేదు. నేను ఇటుపక్కనే కూర్చున్నాను. తమరు కూడా గుర్తించవలసిన అవసరముంది. దీని గురించి ఒక్క విషయం మాట్లాడవలసిన అవసరముంది. కాల్‌మనీ, సెక్స్‌రాకెట్ అని దానిని సెక్స్‌రాకెట్ క్రిందే చిత్రీకరించడం అనేది కరెక్టు కాదు. మొన్న సుదీర్ఘమైన చర్చ జరిగింది. దాంట్లో ఎంతసేపు కూడా పేపర్ కటింగ్స్‌లో ఉన్న మాటలే మాట్లాడి, పేపర్ కటింగ్స్ చూపించి, ప్రజలందరూ చూసే పేపర్ కటింగ్స్ గురించి మాట్లాడడం జరిగింది తప్ప దాంట్లో అంతకంటే సత్తా ఏమీ లేదు. మీరు ఏమి మాట్లాడుకున్నా..., ఒక incident జరిగింది. దాని మీద ప్రభుత్వం చర్య తీసుకుంటుంది. మొన్న కూడా కాల్‌మనీ, సెక్స్‌రాకెట్ related issues గురించి నేను కూడా మాట్లాడదామని తమరికి (గౌరవ సభాపతి) విన్నవించుకోవడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడిన తర్వాత మాట్లాడతానని చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు నాకు అవకాశం రాలేదు. దానికి వాయిదా తీర్మానం ఇవ్వడం కూడా జరిగింది. దానిని తమరు తిరస్కరించారు. మనం చాలా టెక్నికల్‌గా స్పష్టమైన రీతిలో మాట్లాడవలసిన అవసరముంది. ఇంకా ఈ కాల్‌మనీ రాకెట్ అనేది విశాఖపట్నంలో విపరీతంగా ఉంది. దాంట్లో ఏమి డౌట్ లేదు. దయచేసి రెండు నిమిషాలు సమయమివ్వాలని కోరుకుంటున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారు చెప్పారు కాబట్టి రెండు నిమిషాలు సమయం ఇవ్వాలని..

మిస్టర్ స్పీకర్ఃదయచేసి వినండీ. ఇప్పుడు ...

(ఆ సందర్భంలో జగన్మోహన్‌రెడ్డిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ పి.విష్ణు కుమార్ రాజుః అధ్యక్షా, పోనీ కాల్‌మనీ అంశాన్ని re-open చేసి ఏదో ప్రజలకు మంచి చేయించాలన్న constructive requirements అనేవి వీరికి లేవు. కేవలం ఏదో ఇష్యూను తీసుకువచ్చి BJP మీద మాట్లాడే హక్కు ఎక్కడ ఉంది? కారణం ఏమిటంటే Bharatiya Janata Party is a National Party. (ఆ సందర్భంలో ప్రతిపక్ష సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ వారి స్థానం నుండి మైకులేకుండా మాట్లాడిన మాటలకు స్పందిస్తూ...) అధ్యక్షా, వీరు ఏ మానసిక స్థితిలో ఉన్నారో, నాకు అయితే అర్థం కావడం లేదు. Bharatiya Janata Party is a National Party. నేషనల్ పార్టీ మీద మాట్లాడేటప్పుడు కొంచెం నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడటం మంచిది. కేవలం మీరు సహిస్తున్నారు. అధికారపక్షం సహిస్తుందని చెప్పి మూడు రోజులు కూడా సాగతీసి... పస లేకుండా మాట్లాడటం అనేది చాలా దారుణం.

మిస్టర్ స్పీకర్ఃస్లీజ్ కంక్లూడ్.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజుఃఅధ్యక్షా, వారు చెప్పిన దాంట్లో రోజాగారి మీద సస్పెన్షన్ అనేది One year అని చెప్పడం అనేది మాకు కూడా బాధ కలిగించిన మాట వాస్తవం. దానిని ఏమైనా తగ్గించేందుకు ఏవిధమైన చర్య తీసుకుంటారని వారు (ప్రధాన ప్రతిపక్షం) అడుగుతున్నారు. వారు సభను సాగనివ్వం. ఇదే పరిస్థితి కొనసాగిస్తామంటే దానికి మనం ఏదో collective decision తీసుకోవాల్సిన అవసరముంది.

(ఆ సందర్భంలో జగన్మోహన్‌రెడ్డిగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

(శ్రీ యనమల రామకృష్ణుడు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: Minister for Legislative Affairs.

(శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (మైకు లేకుండా) అటో, ఇటో ఏదో ఒక వైపు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: Let him complete. You can talk. Jaganmohan Reddy Garu, let the Minister for Legislative Affairs speak.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (మైకు లేకుండా)ఃమిమల్ని ఒక్కటే అడుగుతున్నాను. మీరు చెప్పండి. కావాలంటే మేము వెళ్లిపోతాం.

(ఆ సందర్భంలో వైఎస్సార్ సీపీ నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తన స్థానంలో లేచి నుంచొని ఉన్నారు.)

శ్రీ యనమల రామకృష్ణుడు ः నేను మాట్లాడిన తరువాత మీరు వెళ్లిపోదురుగానీ కూర్చోండి.

మిస్టర్ స్పీకర్ः మీరన్నారు కదా! జగన్మోహన్ రెడ్డిగారు కొంచెం ఓపిక పట్టండి. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ మాట్లాడడానికి అవకాశం ఇవ్వకూడదా..ప్లీజ్.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి)ः జగన్మోహన్‌రెడ్డిగారికి మొట్టమొదటగా నా జన్మదిన శుభాకాంక్షలు. ఆయన పుట్టగానే సత్యదూరమైన మాటలు మాట్లాడడం మొదలుపెట్టారు. ఇవాళే పుట్టాడు, సత్యదూరమైన మాటలు సాక్షాత్తు శాసనసభలోనే మాట్లాడుతున్నాడు. ఎంచేతంటే ఇక్కడ కాల్‌మనీ గురించి చర్చ జరిగింది. ఆయనా చర్చలో పాల్గొన్నారు. ఆయనే చర్చను కంప్లీట్ చేశారు. కంప్లీట్ చేసిన తరువాత మీరు వాయిదా వేశారు. వాయిదా వేసిన తరువాత మరుసటి రోజు బి.జె.పి నాయకులు ఒక వాయిదా తీర్మానం ఇచ్చారు. నాకు పర్మిషన్ ఇవ్వలేదు మాట్లాడడానికి అంటే, (the source) చర్చ మొదలయ్యింది. చర్చ జరిగింది. ప్రతిపక్షనాయకుడు మాట్లాడాడు. అదేవిధంగా ప్రతిపక్షనాయకుడు క్లోజ్ చేసిన తరువాత మీరు వాయిదా వేశారు. తరువాత రోజు వస్తుందా అంటే ఆయనకి జీరో అవర్‌లో పర్మిషన్ ఇస్తానన్నారు. చర్చ కంప్లీట్ అయిన తరువాత మళ్లీ కాల్‌మనీపై అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారనేటటువంటిది మనకు అర్థమవు తుంది. ఆయన అవాస్తనాలు మాట్లాడడం చూస్తుంటే ఆయన పుట్టిన రోజైన ఈ రోజు కూడా ఆయన అవాస్తవాలు మాట్లాడుతున్నారు. అదేవిధంగా అవాస్తవాలు మాట్లాడడమే కాకుండా మిగతా అజెండా రాకుండా చెయ్యాలనే ప్రయత్నం ఆయనది. ఎంచేత అంటే బాక్సైట్ కానీ, నీరు-చెట్టు కానీ, నీరు-ప్రగతి కానీ...

(అంతరాయం)

అంచేత ఈ రాష్ట్ర ప్రగతి ఆయనకి అక్కర్లేదు. ఇవాళ ఆయన పేపర్లో(సాక్షిలో) చూశాం. అదేవిధంగా బెజవాడ ఒక క్రైమ్ సిటీ అని చిత్రీకరించడానికి ఆ పేపర్‌ను వాడుకోవడం, అదేవిధంగా ఈయన మాట్లాడడం జరుగుతోంది. ఇది అంతా చూస్తుంటే ఈరాష్ట్రంలో అభివృ ద్ధి జరగకుండా ఉండాలనేటటువంటిది ప్రధానమైన ఉద్దేశం ఈ వైసీపీది అని ఇక్కడ తేల్తుంది. అదేవిధంగా ఇంకొకరు రివ్యూ గురించి మాట్లాడారు. స్పీకర్ గారు ఇచ్చినటువంటి డెసిషన్ మీద ఒకవేళ రివ్యూ అడగడానికి మెంబర్‌కు అవకాశం ఉంటుంది.

9.10am

This decision is not given by the Hon'ble Speaker. This decision is given by the House. సభ రివ్యూ చేయాలంటే మేము consider చేయాలి. There is no

question of reviewing the decision taken against Hon'ble Member, Smt.R.K.Roja so far as suspension is concerned. రివ్యూ చేసే ప్రసక్తి లేదు. The Government is not inclined to review the entire situation. Fourth one is about revocation. Revoke చేయమని last time అడిగారు. I told categorically that there is no question of revocation of the suspension of the Hon'ble Member, Smt.R.K.Roja. చాలా స్పష్టంగా చెప్పాం. Once again, I reiterate that there is no question of revocation. ఎవరైతే తప్పు చేస్తారో వారు సస్పెన్షన్ భరాయించాల్సిందే. Period తగ్గించే ప్రశ్న కూడా లేదనేది గౌరవసభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. సభకు పవర్ లేకుంటే ఇంకా ఎవరికి పవర్ ఉంటుంది అధ్యక్షా? సభ సస్పెండ్ చేసింది. The House has got absolute power. వీరు (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) రాజ్యాంగాన్ని చదవరు, కౌల్ అండ్ షక్టర్ చదవరు, రూల్స్ చదవరు. రూల్స్ బుక్‌లో ఉండే మిగతా విషయాలు చదవరు. ఏమీ చదవకుండా సభకు పవర్ లేదనే సంప్రదాయం వీరి ఒక్కరి దగ్గర చూశాను. మరెవరూ అనరు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ప్రపంచంలో ఎక్కడ చూసినప్పటికీ 'the House is Supreme so far as it's proceedings are concerned' అనేది ఒక వ్యవస్థ. అందులో క్వశ్చన్ లేదు. కోర్టుకు వెళతామన్నారు. మంచిదే. నేను మొన్న కూడా చెప్పాను. సభలో జరిగే ప్రొసీడింగ్స్‌పై కోర్టుకు వెళ్లడానికి పవర్ లేదని అందరికీ తెలుసు. వెళితే వెళ్లండి మాకు అభ్యంతరం లేదు. అది మా చేతులలో ఉన్నది కాదు. బాయ్‌కాట్ చేస్తామంటున్నారు, చేయమనండి. But our decision will not be revoked.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరగా ఆయనకు ఆవకాశమివ్వబడింది.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా రూల్ 340 చదివి వినిపించాను. చదివి వినిపించినప్పటికీ కూడా అందులో క్లియర్‌గా ఆ అధికారం లేదని ఉన్నప్పటికి కూడా, రూల్‌లో very clearly mentioned in black and white, ఆ రూల్స్‌తో మాకు సంబంధం లేదని I would say rather అనే అహంకార ధోరణితో ఈవిధంగా ప్రవర్తించే పరిస్థితి ఈరోజు వచ్చింది. ఈరోజు నేను మాట్లాడిన తరువాత సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడింది ప్రజలు గమనించారు. వారు తెలుగుదేశం పార్టీ వైపు ఏవిధంగా, ఎంత బలంగా మాట్లాడారో, విజయవాడలో జరిగిన Sex Scam, రాష్ట్ర వ్యాప్తంగా అందరు వడ్డీ వ్యాపారులస్తులపై దాడులు చేయడం, వడ్డీ వ్యాపారానికి సంబంధించి సాదాసీదా కార్యక్రమం క్రింద దీనిని project చేసే కార్యక్రమం ఏవిధంగా జరుగుతున్నదన్నది సభ్యులు విష్ణుకుమార్ రాజు ఈ సభలో చెప్పడానికి చేసిన ప్రయత్నంలో అది క్లియర్ కట్‌గా కనిపిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడినపుడు నిర్భయ సెక్షన్లు పెడతామని, ఆ

సెక్షన్లు, ఈ సెక్షన్లు పెడతామని సభలో పెద్ద పెద్ద మాటలు మాట్లాడి, ఆ తరువాత ఎమ్మెల్సీ అన్నకు station bail ఇచ్చి పంపించే పరిస్థితులలో వ్యవస్థ తయారైందంటే station bail ఇవ్వడమంటే, దాని అర్థం ఏమంటే అంతకన్నా దారుణం ఉండదు. Station bail ఇచ్చే పరిస్థితులలో కేసు నమోదుచేశారంటే అంతకన్నా దారుణం ఉండదు.

మిస్టర్ స్పీకర్ ః జగన్మోహన్ రెడ్డి గారూ, సబ్జెక్ట్‌లోకి వెళ్ళాల్సిన అవసరం లేదు.

SRI Y.S.JAGANMOHAN REDDY: Sir, let me just complete. ఆ విషయం లో కాస్తోకూస్తో నేను ఒక్కడినే మాట్లాడాను. ఈ విషయంలో చర్చ జరగాలి. ఈ విషయంలో చాలామంది మా శాసనసభ్యులు కూడా మాట్లాడాలని మిమ్ములను అడిగాం. శ్రీమతి రోజా, శ్రీమతి కల్పన, శ్రీ కొడాలి నాని చాలా మంది మాట్లాడాల్సిన అవసరం ఉందని చెప్పాం. నా ఒక్కడితో కాస్తోకూస్తో మాట్లాడించి అయిపోయిందని ఈ సభ నిర్ణయానికి రావడం, ఇంత పెద్ద ఇష్యూని hush up చేయడం ఎక్కడా జరగదు. ఈ విషయంలో నిజంగా మేము protest చేస్తాం. ఈ విషయంపై చర్చ జరపము అంటే చెప్పండి వెళ్లిపోతాం. అనవసరంగా వీరితో, వారితో తిట్టించడం ఎందుకు అధ్యక్షా?

MR.SPEAKER : Jagan Mohan Reddy garu, please listen.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః ఒక్కరు మాట్లాడితే, పదిమందికి మైకులిస్తారు, పదిమంది తిడతాపోతారు. ఎందుకు ఊరికే... అనవసరంగా?. . .

(ఈ సందర్భంలో అధికారపక్ష పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ః లేదా మీరు చెప్పండి. మేము ఇది revoke చెయ్యము, ఇది ఇలాగనే ఉంటుందని అంటే మేము వెళ్ళిపోతాము, ఇక ఎందుకు?

MR.SPEAKER: Please listen Jaganmohan Reddy Garu. మీరు misunderstand చేసుకోవద్దు. సభను Mislead చేయొద్దు. రెండూ చేయకూడదు. Kindly listen, బీఏసీలో ఆ రోజున Leader of the House categorical గా Call Money అంశం మీద Sex Racket అంశం మీద స్టేట్‌మెంట్ ఇస్తాం, చర్చ చేయమని చెప్పారు. చర్చ కావాలి, తరువాత స్టేట్‌మెంట్ అని మీరన్నారు. But, ultimate గా Leader of the House మాట్లాడారు, మీరు మాట్లాడారు, దానికోసం రాత్రి ఏడు గంటల దాకా మాట్లాడడం జరిగింది.

తరువాత చర్చ ముగిసినట్లుగా మనమనుకున్నాం. ఏడు తరువాత చర్చ ఉండదని, ముగిసినట్లని ముగించాం. సభ్యులు విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడితే, వారు కూడా Adjournment Motion ఇచ్చినప్పుడు, మీరు వేరే రూపంలో మాట్లాడవచ్చని వారిని కూడా సముదాయించడం జరిగింది. That is the end of that matter. తరువాత behaviour గురించి depending upon the indiscipline and comments, the House has taken a decision to give that gravity of punishment. అయిపోయింది. మీరేమన్నారిప్పుడు? మీరు revoke చేయమని అడిగారు. Revoke చేయమని అడగడంలో రెండు పద్ధతులున్నాయి. ఒకటేమిటంటే, మేము చేసింది పొరపాటయిపోయింది, భవిష్యత్తులో జరగదు, కాబట్టి, revoke చేయమని అడగడం ఒకటి. రెండవదేమంటే మీరు తప్పు చేశారు, సరిదిద్దుకోమని సభకు చెప్పడం. మీరు రెండవది adopt చేస్తున్నారు. So, Government categorical గా చెప్పారు. దాన్నుండి వెనక్కిపోయే ప్రశ్న లేదని చెప్పారు. దీనిపైన మీరు boycott చేయడమూ కోర్టుకు పోవడమూ That is left to you. మీకు ఎక్కడెక్కడ బలముంటే, అక్కడ దాన్ని చూసుకోవచ్చు. అంతేగానీ, మీరు ఒక సభను boycott చేయడమంటే మంచి పద్ధతి కాదు. ఇవ్వాళ సభలో చర్చించాల్సిన ముఖ్యమైన అంశాలున్నాయి, క్వశ్చన్ అవర్ ఉంది. మీరు పాల్గొనాలని నేను కోరుతున్నాను. మీరు పార్టిసిపేట్ చేయడమూ లేదా boycott చేస్తారా that is left to you.

(అ సమయంలో శ్రీ గడికోట శ్రీకాంత్‌రెడ్డి తనకు మాట్లాడే అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు)

MR.SPEAKER: Yes, Srikanth Reddy garu.

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి) ఃస్పీకర్ గారూ, తమరు ఏమంటున్నారంటే, బీఏసీ సమావేశంలో స్టేట్‌మెంట్ ఇస్తామంటే మేం ఒప్పుకున్నట్లుగా తమరు సభలో చెప్తున్నారు. స్టేట్‌మెంట్‌కు అంగీకరించేది లేదు, చర్చ జరగాలని మేం స్పష్టంగా మీకు చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ ఃఇప్పుడూ... శ్రీకాంత్‌రెడ్డి గారూ...

SRI GADIKOTA SRIKANTH REDDY : Sir, let me complete sir.

(మైక్ కట్ చేయబడింది.)

MR.SPEAKER : No, I was presiding the BAC meeting మీరు అన్నారు. నేను విన్నాను. మీరు నన్ను contradict చేయాల్సిన అవసరం లేదు. Please be seated.

(శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి మైక్ లేకుండా మాట్లాడుతూ "నా వాయిస్ వినండి సార్" అన్నారు)

బీఏసీని preside చేసిన వ్యక్తిగా నేను చెబుతున్నాను. ఈ విషయంపై Leader of the House స్టేట్‌మెంట్ ఇస్తానంటే ఒప్పుకున్నారు.

SRI GADIKOTA SRIKANTH REDDY: Sir, let me complete.

MR.SPEAKER: Please be seated.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఈ టాపిక్‌పై ఇంతకన్నా చర్చ జరపడం లాభం లేదు. బీఏసీలో జరిగినది చెప్పడానికి మా శాసనసభ్యులు ప్రయత్నిస్తుంటే, బీఏసీలో జరిగింది కూడా సత్యదూరమని, దానిపై కూడా మామీద అభాండాలు వేసే కార్యక్రమాలు జరుగుతున్నప్పుడు ఇంతకన్నా దారుణం ఏదీ ఉండదు.

MR.SPEAKER: I was presiding the BAC meeting.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : సెక్స్ రాకెట్‌పై చర్చ కొనసాగించరని క్లియర్ కట్‌గా చెబుతున్న పరిస్థితులలో, సస్పెన్షన్‌ను revoke చేయమని చాలా క్లియర్ కట్‌గా చెబుతున్న పరిస్థితులలో మీరందరికి సెలవు. ప్రజలు చూస్తున్నారన్న విషయం మరిచిపోరాదు.

(ఆ సమయంలో ప్రతిపక్ష నాయకుడు, వారి సభ్యులందరూ సభనుంచి బయటకు వెళ్ళిపోయారు. బయటికి వెళుతూన్న సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 'మాకు రెండు రోజులు సెలవు, సభ మీరే జరిపించుకోండి' అన్నారు)

మిస్టర్ స్పీకర్ : జగన్మోహన్ రెడ్డి గారూ, సభలో మీరు ప్రతిపక్షంగా ఉండడం మంచిది. సభకు, ప్రజలకు మంచిది.

MR.SPEAKER: Yes, Minister for Health.

శ్రీ కామినేని శ్రీనివాస్ (కైకలూరు): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకుడు పదే పదే బీజేపి, తెలుగుదేశం అంటున్నారు. వారికి అర్థం కావాల్సింది ఒకటుంది. ఇదేదో రాజకీయ అవసరాల కోసం alliance పెట్టుకుంది కాదు. ఎన్నికల ముందు ఈ pre-poll alliance

పెట్టుకొని కేంద్రంలో శ్రీ నరేంద్రమోడీ గారు, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి గారికి ప్రజలు mandate ఇచ్చారు. ఈ mandate రాజకీయ అవసరాల కోసం కాదు. ఇవాళ బీజేపి, తెలుగుదేశం పార్టీ కలిసి ఉండడం ప్రజలకు అవసరం. ఎన్నో విషయాలలో రాష్ట్రం విడిపోయిన తరువాత ఉన్న ఇబ్బందులలో కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా మనకు అండగా నిలబడుతుంది.

ఉ.9.20

ఎయిమ్స్ నిర్మాణానికి రెండురోజుల క్రితం శంకుస్థాపన చేశారు. వెంకయ్యనాయుడు గారు దేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 2,28,000 ఇళ్లలో 1,93,000 ఇళ్లు అంటే 84 శాతం ఆంధ్ర రాష్ట్రానికి ఇచ్చి మిగిలిన రాష్ట్రాలన్నింటికీ కలిపి 16 శాతం ఇచ్చారు. అన్ని రకాలుగా సహకరిస్తున్నా ఎన్డీయే నుంచి తెలుగుదేశంను వేరు చేయాలని ప్రతిపక్షం కోరిక. alliance అన్నది రాజకీయ అవసరాల కోసం కాదు. ప్రజలకు అవసరం.

మీద్వారా అందరికీ ఒక విషయం చెప్పదలచాను. వ్యక్తిగతంగా నరేంద్ర మోదీ గారికి, చంద్రబాబు నాయుడు గారికి మంచి పేరు ఉంది. అవన్నీ కాదు. ఇట్లాంటి కార్యక్రమాల వలన ఇవాళ రాజకీయ వ్యవస్థ మీద ప్రజలకు నమ్మకం పోతోంది. కాల్‌మనీ అనేది ఉంది. నిజంగా దుర్మార్గమైనదే. దానిని ఎవరూ గుర్తించలేదు. ఒకప్పుడు చంద్రబాబు నాయుడు గారు మైక్రో ఫైనాన్స్ వ్యవస్థను తెచ్చారు. తరువాత గత పది సంవత్సరాలుగా దాని గురించి ఎవరూ పట్టించుకోలేదు. దానిని తప్పని అందరమూ ఒప్పుకుంటున్నాం. మనం ఎవరితోనో ఫొటో దిగుతాం. పోలీసుల నుంచి ఎన్ఒసి తెచ్చుకుని ఫొటోలు దిగుతుంటామా? ఆ విధంగా మనమందరం ఫొటోలు దిగుతుంటాం. ఆ కారణంతో ప్రతిపక్ష సభ్యులు రాజకీయ వ్యవస్థను దిగజారుస్తున్నారు. మన కొత్త రాష్ట్రానికి విజయవాడ రాజధాని. దానిమీద కూడా ప్రజలందరికీ అనుమానం వచ్చేలాగా చేస్తున్న విధానం తప్పు. ఇట్లాంటివి జరిగితే కొత్తగా వచ్చిన ఈ రాష్ట్రానికి ఇబ్బంది కాబట్టి దానిని తప్పకుండా ఈ సభ ఖండించాలి.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, ఎవరమైనా సరే, సాధారణ వ్యక్తి అయినా, ప్రతిపక్షంలో ఉన్నటు వంటి పార్టీ అయినా సరే వారు తీసుకున్న నిర్ణయం మీద నిలబడవలసిన అవసరం ఉంటుంది. అధ్యక్షా, మీరు గత రెండు మూడు రోజులుగా సభ జరిగిన తీరు, ప్రతిపక్ష పార్టీ వ్యవహరించిన తీరు ఒకసారి గమనించాలి. ఇది ప్రజలకు కూడా తెలియాలి. కాల్‌మనీ మీద మొన్న మనం వివరంగా చర్చించాం. ఆ చర్చ ముగిసిన తరువాత ఆ రోజు గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి ఆర్.కె.రోజా గారు చాలా అసభ్యంగా ప్రవర్తించారు. మేము కొన్ని విషయాలే మీ దృష్టిలో పెట్టాం. అన్నీ చెబితే శాసనసభ గౌరవం పోతుందని కొన్ని విషయాలు మీ దృష్టిలో పెట్టలేకపోయాం. ఆ అంశం మీద సభ అభిప్రాయం తీసుకుని ఒక నిర్ణయం తీసుకున్నాం. మరుసటి రోజు ప్రతిపక్ష పార్టీ నాయకులు వచ్చి రోజా గారు ఈ సభకు వచ్చేంత వరకూ ఈ సభను జరగనివ్వం, ఏ అంశాలూ లేవనెత్తమని మొన్న మొత్తం ఈ శాసనసభ

సమయాన్ని పూర్తిగా వృథా చేశారు. ఆ నిర్ణయం మీదైనా కట్టుబడి ఉన్నారా అంటే అది కూడా లేదు. మరలా ఈరోజు ఉదయం వచ్చి ఆయన మాట్లాడిన మొదటి స్పీచ్ ఒకసారి చూడండి. అంటే ఆయనకు స్థిరత్వం లేదు. ఎలా వ్యవహరించాలో వారికి అర్థం కాక నిమిష, నిమిషానికి ఈ విధంగా మాట్లాడి సభా సమయాన్ని ఈరకంగా వృథా చేస్తున్నారు. మొదటిసారి మీరు అవకాశం ఇస్తే రోజమ్మ సస్పెన్షన్ ఎత్తేస్తేనే మేము ఈ సభలో ఉంటాం, లేకపోతే బాయ్‌కాట్ చేస్తామని మీతో అన్నారు. మరలా పది నిమిషాల్లోనే ఏ అంశమైతే లేవనెత్తారో అది మరచిపోయి, ఆరోజు ముగించిన కాల్‌మనీ వ్యవహారం మరలా ఓపెన్ చేయండి లేకపోతే సభ జరగనివ్వమని రక రకాలుగా స్థిరత్వం లేకుండా మాట్లాడుతున్నారు. ఎంత దారుణమంటే ఆయన అవసరం గురించి, ఆయన పరిస్థితి గురించి ఏ ఒక్కరినీ విడిచి పెట్టరు. ఈ మధ్య కాలంలో ప్రధాన ప్రతిపక్ష నాయకులు బాక్సైట్ తవ్వకానికి వ్యతిరేకంగా అరకుకు వెళ్లారు. వారు పార్టీ పెట్టినది కూడా వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారి పేరు మీద. ఆయన ఈ రాష్ట్రానికి ఏదేదో చేశారని, ఆయన పేరు ఉపయోగించుకొని లబ్ధి పొందాలని వారి పేరుమీద పార్టీ పెట్టారు. గత 18 మాసాలుగా ఆయన ఎక్కడకు వెళ్లినా దివంగత నేత, దివంగతనేత రాజశేఖర రెడ్డి అంటున్నారు. దివంగత నేత రాజశేఖరరెడ్డి పెన్షనును రూ.75 నుంచి రూ.200 చేశారు. ఎవరికైనా ఆరోగ్యం బాగాలేకపోతే కుయ్ కుయ్‌మని వాహనం వచ్చేది, అందరికీ మేలు చేశారని గత 18 మాసాల నుంచి ఎక్కడికక్కడ ప్రసంగాలు చేశారు. ఈ రోజు చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరవాత వాటికి మించిన రీతిలో సంక్షేమ కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో జరుగుతున్నాయి. వృద్ధులకు పింఛనును రూ.200 నుంచి రూ.1000కి పెంచడం జరిగింది. ఆరోగ్యశ్రీ పథకం కింద చికిత్స ఖర్చును రూ.2,50,000 వరకు పెంచిన తరవాత ప్రజలు అప్పటి సంక్షేమ కార్యక్రమాలన్నీ మరచిపోతే, ఆయన అరకు వెళ్లిన తరవాత తండ్రిని కూడా విడిచిపెట్టలేదు. ఆయన మనస్తత్వం ఏమిటో, ఒక మనిషి *** అంటే ఏది అనుకుంటే అది కావాలనే మనస్తత్వం గురించి సర్వేవ్ గురించి ఎవరినీ వారు విడచిపెట్టరు. వారు ప్రతిపక్ష నేతగా సభలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారికి గానీ, మంత్రులకు గానీ, చివరకు తండ్రిని కూడా విడచిపెట్టలేదు. కాని ఆయన అరకులో వారి తండ్రిని గురించి మాట్లాడినపుడు నేను చాలా బాధపడ్డాను. ఆయన పేరుతో పార్టీ పెట్టుకొని ఆయన పేరు చెప్పుకొని తిరిగి ఆయనే నా తండ్రి కూడా ఒక దొంగే, ఈ బాక్సైట్ వ్యవహారంలో ఒక అడుగు ముందుకేసి తప్పు చేశారని తండ్రిని కూడా విడచిపెట్టని నాయకుడు ప్రతిపక్ష నాయకుడుగా ఈ సభలో ఉండడం మా దౌర్భాగ్యం. చాలా సందర్భాలలో చెప్పాను. ప్రజల సమస్యలను చర్చించడానికి శాసనసభ సమావేశాలు నిర్వహించుకుంటున్నాం. నెల రోజుల నుంచి శాసనసభ జరుగుతున్నది, చాలా వ్యవహారాలున్నాయి, అసెంబ్లీలో మొత్తం కడిగేస్తానని చెప్పారు. సభా వ్యవహారాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా, అసభ్యకరంగా మాట్లాడినా సభ నిర్ణయం తీసుకోవడం రొటీన్‌గా జరుగుతుంది. దానిపై ఈ రకంగా సభా సమయాన్ని మూడు రోజులు వృథా చేశారు. రెండు రోజులు మిగిలి ఉంది కాబట్టి ఈ రెండు

*** Expunged as order by the Chair

రోజులైనా మనం పూర్తిస్థాయిలో ప్రజా సమస్యల మీద చర్చిద్దాం. నేను మొట్టమొదటే చెప్పాను ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం లేదని. ప్రతిపక్ష పార్టీ అయినా, అధికారపక్షమైనా మనమే పోషించాలని చెప్పాను. మనం చేసిన పొరపాట్లు మనమే సరిదిద్దుకోవాలి, మనం చేసే కార్యక్రమాలలో లోపాలు మనమే సరిచేసుకొని ముందుకెళ్లాలని భావిస్తున్నాం కాబట్టి ప్రతిపక్ష పార్టీ పాత్ర కూడా మనం పోషించుకొని శాసనసభ నడిపి ప్రజలకు మేలు జరిగేవిధంగా కార్యక్రమాలన్నీ జరగాలని ఈ సందర్భంగా మిమ్మల్ని కోరుతున్నాను. ప్రజలందరూ కూడా గమనిస్తున్నారు. ఈ రోజు ఇటువంటి ప్రతిపక్షం రాష్ట్రంలో ఉండడంవల్ల భవిష్యత్తులో వారే అనుభవిస్తారు కాబట్టి మనం ప్రజాస్వామ్యయుతంగా కార్యక్రమాలు చేస్తూ ముందుకెళ్లాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్)ః అధ్యక్షా, సభ మొదటిరోజు నుంచి అనగా మొదటిరోజు బీఏసిలో మీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఒప్పుకొని డా.బి.ఆర్.అంబేడ్కర్ 125వ జయంతి గురించి మాట్లాడడం, కాల్‌మనీ విషయంలో ముఖ్యమంత్రిగారి ప్రకటన తరవాత చర్చకు మీరు అనుమతిస్తామని చెప్పిన తరవాత ఆ సమావేశంలో ఒప్పుకొని సభకు వచ్చిన తరవాత ఒక రకంగా ప్రవర్తించడం, మీడియాలో మరొక విధంగా చెప్పడం జరిగింది. కాల్‌మనీ, కాల్‌మనీ అంటూ కొండను తవ్వి ఎలుకను పట్టిన చందంగా కూడా కాకుండా ఒక చీమను కూడా పట్టుకోలేని పరిస్థితుల్లో పత్రికల్లో వచ్చిన ఫోటోలు తీసుకొని, కాల్‌మనీతో ఏమీ సంబంధం లేకపోయినా కేవలం ఫోటోలు మాత్రమే చూపించి ప్రభుత్వం మీద ఏదో మరక అంటించాలని చూశారు. సభలో ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలు కూడా పట్టించుకోకుండా పెనమలూరు శాసనసభ్యులు శ్రీ బోడే ప్రసాద్, విజయవాడ తూర్పు శాసనసభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ మీద కాల్‌మనీ విషయంలో ఏవైతే అభియోగాలు వచ్చాయో, వారు సమగ్రంగా విచారణ చేయమని సవాల్ చేసిన తరవాత వారేమీ చేయలేని పరిస్థితుల్లో వారు సభనుంచి తప్పుకున్నారు. ఇవాళ సాక్షి పేపర్‌లో వచ్చినవే ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారు. కాల్‌మనీ కేసులో ముద్దాయి అయిన బుద్దా నాగేశ్వరరావుకు స్టేషన్ బెయిల్ ఇచ్చారంటున్నారు. అతని మీద దాడి జరిపించిందీ, ఎంక్వైరీ చేపించినదీ ప్రభుత్వమే. ఒక చిన్న కంప్లైంట్ వారి మీద వస్తే ప్రభుత్వం అతను ఎమ్మెల్సీ సోదరుడు అని కూడా చూడకుండా నిష్పక్షపాతంగా దాడి జరిపించగా ఆయన వద్ద కొన్ని ప్రామిసరీ నోట్లు, కొంత డబ్బు దొరికింది. సెక్స్ కుంభకోణంలో అతనికెటువంటి సంబంధం లేదు. అందుకని స్టేషన్ బెయిల్‌వరకు మాత్రమే పరిమితమైంది. అట్లాగే సెక్స్ కుంభకోణంలో ఏడుగురు ముద్దాయిలు ఇన్వాల్వ్ అయ్యారని స్వయంగా ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్ చేస్తూ, ఏయే సెక్షన్ల కింద కేసులు పెట్టారోకూడా చెప్పారు. ఇంకా కఠినమైన సెక్షన్లు ఉంటే చెప్పాలని, సలహాలు, సూచనలు ఇవ్వమని ప్రతిపక్షసభ్యులను కోరితే కనీసం ప్రతిపక్ష నాయకుడు అది కూడా పట్టించుకోలేదు. అసలు ఈ కేసులో ఎక్కువ మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులే ఉన్నారు. చెన్నుపాటి శ్రీను వంగవీటి రాధాకృష్ణకు స్వయంగా మేనమామ. కాంగ్రెస్ పార్టీకి

ప్రచారంచేసిన వ్యక్తులు, కాంగ్రెస్ పార్టీనుంచి కార్పోరేటర్‌గా పోటీచేసి తరవాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన దూడల రాజేష్, బౌన్సర్‌లు అందరూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు. కానీ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు. ప్రభుత్వమే సెక్స్ రాకెట్ కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది, దర్యాప్తునకు ఆదేశించింది. అలాగే కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటుంది.

రోజా గారి గురించి కూడా ప్రస్తావించారు. రోజా గారు మొన్న వెల్‌లోకి వచ్చి మా పార్టీకి చెందిన దళిత సభ్యురాలిని నీ భర్త వదలివేశాడని అసభ్యమైన పదజాలం వాడడం కూడా అందరూ విన్నారు. అది రికార్డులలో ఉంది కాబట్టి చూడాలని కోరుతున్నాను. ఇది మంచి పద్ధతి కాదు. అంతకు ముందు సమావేశంలో దళిత మంత్రిగారిని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఆ విజువల్స్ విడుదల చేస్తే ప్రజానీకం మొత్తం రోజాగారిని ఛీ కొట్టారు. మీరు మంచి నిర్ణయం తీసుకొన్నందున 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు మీరు సభ ద్వారా తీసుకొన్న నిర్ణయాన్ని, ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని హర్షిస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడడానికి ఒక వ్యక్తి మీద కఠిన చర్యలు తీసుకొంటేనే వీరు కంట్రోల్ అవుతారు. ప్రతిపక్ష నాయకుడే సిగ్గు లేకుండా ప్రవర్తిస్తున్నారు, వారిలాగే ఆ పార్టీ సభ్యులు కూడా ప్రవర్తిస్తున్నారు. ఇంకా ముగ్గురు, నలుగురు సభ్యులున్నారు. వారు కూడా పద్ధతులు మార్చుకోకపోతే కఠినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ.9.30

శ్రీమతి పీతల సుజాతఃఅధ్యక్షా, గత మూడు రోజులుగా ప్రతిపక్ష నాయకులు వ్యవహరిస్తున్న తీరు చాలా బాధాకరం. ప్రజలు కూడా చాలా బాధలు పడుతున్నారు. అసలు ఇలాంటి వ్యక్తులకు ప్రతిపక్ష హోదా కూడా రాకుండా చేసి ఉంటే బాగుండేదని అనుకుంటున్నారు. బీఏసీలో మీ ముందు అన్నీ ఒప్పుకొని సభకు వచ్చిన తరవాత నెగటివ్‌గా ప్రచారం చేయడం, వారిష్టం వచ్చినట్లు మాట్లాడడం చేస్తున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారి 125వ జయంతి సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటన చేద్దామని, భావితరాల వారు వారి గురించి ఇంకా బాగా లోతుగా చర్చించేలా చేసి, ఆయన ఆశయాలకోసం కృషి చేసేలా మంచి చర్చను తీసుకురావాలని ప్రయత్నం చేస్తే దానిని ప్రతిపక్ష నాయకులు అడ్డుకున్నారు. అసలు అంబేడ్కర్ అనే పదమే రావడానికి వీలులేదని, కాల్ మనీ చాలా ముఖ్యమన్నారు. ఇది చాలా దారుణం. వారి నాయకులతో మాట్లాడించారు. కాల్ మనీ, సెక్స్ రాకెట్ కన్నా ముఖ్యమైనవేవీ లేవన్నారు. అపుడు మాట్లాడినవి వారి పతనానికి నాంది పలుకుతాయి. ఎంత దిగజారి ప్రవర్తించారనేది తెలుస్తుంది. కాల్‌మనీ మీద తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చాలా పారదర్శకంగా చర్యలు తీసుకుంటున్నది. కాల్‌మనీ ఆరోపణలు ఎవరి మీద వచ్చాయో వారు అధికారపార్టీ వారైనా సరే వదలిపెట్టేది లేది ముఖ్యమంత్రిగారు స్పష్టం చేశారు. ఇందులో ఎక్కడా దాపరికం లేదు. అందులో మొత్తం తీగ లాగితే డొంక కదలినట్లుగా మొత్తానికి వారి పార్టీకి చెందినవారే ఎక్కువగా ఉన్నారు. ఆరోపణలు వచ్చినవారిమీద వెనుకంజ

వేయకుండా కఠిన చర్యలు తీసుకొంటామని, నిర్భయ చట్టాన్ని కూడా ప్రయోగిస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పారు. అంతకన్నా పారదర్శకత ఏమి ఉంటుంది?

అదే విధంగా గౌరవ సభ్యులు శ్రీమతి రోజా గారు ప్రవర్తిస్తున్న తీరు, ఉపయోగిస్తున్న భాష చూస్తుంటే సభ్య సమాజం, మహిళాలోకం తల దించుకొని సిగ్గుపడుతున్నారు. ఈ రోజున ప్రతిపక్ష నాయకులు మాట్లాడేది ఎలా ఉందంటే, ఏది చేసినా సరే వారు జూనియర్ ప్రతిపక్ష నాయకులు కాబట్టి రోజా గారి సపోర్ట్ లేకపోతే ఆయన నడిపించలేని పరిస్థితుల్లో ఉన్నారు. రోజా సభలో లేకపోతే ఆయన సభలో మాట్లాడడానికి ధైర్యం లేదన్నట్లుగా మాట్లాడుతున్నారు. ఇది చాలా బాధాకరం, అత్యంత దారుణం. గౌరవ ముఖ్యమంత్రిగారి విషయంలో కానివ్వండి, ఇతర మంత్రుల విషయంలో కానివ్వండి, అధికారపక్షం వైపు వచ్చి ఆమె వ్యవహరించే తీరు గానీ, వాడే భాష గానీ, బిహేవియర్ గానీ బాగాలేదు. మేం కూడా 2004 నుంచి శాసనసభ్యులుగా పనిచేశాం. ముఖ్యమంత్రిగారి వైపు వెళ్లేవారం కాదు. స్పీకర్‌గారి దగ్గరకు వచ్చి మా అభ్యంతరం చెప్పుకొనేవారం, పోరాడేవారం గానీ మా పరిధిని దాటి వెళ్లేవారం కాదు. అటువంటిది గౌరవ సభాపతి స్థానం వద్దకు వచ్చి, ముఖ్యమంత్రిగారి వద్దకు వచ్చి మైకుకు పేపర్లు అడ్డుపెట్టే ధైర్యం, అక్కడకు వచ్చి ఆ విధంగా అడ్డుకొనే ధైర్యం ఆమెకు ఎక్కడినుంచి వచ్చింది? ఆమె ప్రవర్తన చూసిన తరవాత మహిళలుగా మాకే సిగ్గుగా ఉంది. ఆమెను సభ నుంచి సస్పెండ్ చేసి మంచి పనిచేశారు. ఎందుకంటే ఆమె నన్ను అవమానించినపుడు చాలా బాధపడ్డాను. ఆరోజే మహిళా సమాజం, ప్రజలు ఆమెను తిట్టారు. రాష్ట్రంలోని 5కోట్ల మంది జనాభా ముక్తకంఠంతో అపుడు చేయాల్సిన పని ఇపుడు చేశారని చాలా మెచ్చుకున్నారు, శెభాష్ అన్నారు. అలాంటి సభ్యులు సభలో ఉండకూడదు.

శ్రీ కాల్వ శ్రీనివాసులు (రాయదుర్గం)ః స్పీకర్ సర్, బీఎసిలో తీర్మానించిన విషయాలను వక్రీకరిస్తూ సభను తప్పుదోవ పట్టించడానికి, ప్రజలకు అసత్యాలు, అర్ధసత్యాలు ప్రచారం చేయాలని, ఈ ప్రభుత్వం మీద బురదజల్లాలని ఏదో ఒక రకంగా తన చేతగానితనాన్ని, తన అసమర్థతను కప్పిపుచ్చుకోవాలనే ప్రయత్నం తప్ప గౌరవ ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్‌రెడ్డిగారు ప్రజాసమస్యల గురించి చర్చించాలనే ఆసక్తి గానీ, ఆలోచన గానీ చేయడంలేదు. ఇది చాలా బాధాకరం. గౌరవ ప్రతిపక్ష నేత ప్రజాసమస్యలపై ప్రభుత్వానికి నిర్మాణాత్మక సలహాలు, సూచనలు చేయాలి, అవసరమైతే ప్రభుత్వాన్ని నిలదీయాలి గానీ, ఆ బాధ్యతను పోషించే ప్రయత్నం చేయకపోగా కనీసం ఆ దిశలో ఆలోచన కూడా చేయకపోవడం అత్యంత దురదృష్టకరం. మొత్తం అంశాలన్నీ సభలో చర్చిస్తాం, ప్రభుత్వాన్ని నిలదీస్తాం, కడిగేస్తామని వస్తారు. ఇక్కడికి రాగానే తుర్రుమని సమస్యల మీద చర్చించకుండా పారిపోతారు. లేక ఏమీ ఆధారాలు లేని అసత్యాలు ఈ సభ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తారు. ఇప్పటికిపుడు ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న సోదరుడు బుద్దా నాగేశ్వరరావు విషయం ప్రస్తావిస్తున్నారు. వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించారు, ఇది అన్యాయం కాదా, ఆయన మీద

ప్రభుత్వం ఏదో మెతక వైఖరి ప్రదర్శించిందని అసత్యాలు ప్రచారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు జగన్మోహన్‌రెడ్డిగారు. వాస్తవంగా జరిగింది ఏమిటంటే, బుద్దా నాగేశ్వరరావు మీద క్రైం నం.310/2015 కేసు నమోదు చేసి పోలీసులు విజయవాడలో చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిస్తే ఆయనపై నమోదైన నేరం ఏడు సంవత్సరాల కంటె తక్కువ శిక్ష పడే నేరం కాబట్టి పదివేల రూపాయల పూచీకత్తు తీసుకొని స్టేషన్ బెయిల్ ఇవ్వండని మెజిస్ట్రేట్ ఆదేశాల ప్రకారం పోలీసులు స్టేషన్‌కు తీసుకొచ్చి స్టేషన్ బెయిల్ ఇచ్చారు. మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు పోలీసులు వ్యవహరిస్తే దానిని కూడా పోలీసులు మెతక వైఖరితో వ్యవహరిస్తున్నారని అసత్యాన్ని ప్రచారం చేయడమనేది చాలా దుర్మార్గం. జగన్మోహన్‌రెడ్డిగారి ఆలోచన చూస్తుంటే మాకు అర్థమవుతున్నదేమంటే ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆయనను ఓడించారు, ఆయన ప్రభుత్వంలోకి రాలేదు కాబట్టి ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకూడదు, తెలుగువారంతా నాకు శత్రువులు, అమరావతి అభివృద్ధి చెందకూడదు, విజయవాడ మీద ఏదో ఒక రకంగా దుష్ప్రచారం చేయాలనుకుంటున్నారు. రాజధాని అక్కడ పెట్టడం ఆయనకు ఇష్టం లేదు కాబట్టి విజయవాడ మీద దుష్ప్రచారం చేయడం, అమరావతి అభివృద్ధిని అడ్డుకోవడం, నవ్యాంధ్రప్రదేశ్‌ను ప్రగతిమార్గాన నడిపిస్తున్న చంద్రబాబునాయుడుగారిని వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకొని అనేకమైన అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారు. గౌరవమైన, పవిత్రమైన ఈ శాసనసభలో వీరి మాటలు, విమర్శలు, ఆరోపణలు, వ్యవహరించే తీరు, వాడే భాష చాలా దారుణంగా ఉంది. శాసనసభ్యుడు కొన్ని లక్షల మంది ప్రజలతో ఎంపికై వచ్చినపుడు సభా గౌరవాన్ని, సంప్రదాయాలను కాపాడలేకపోతే చాలా బాధ వేస్తుంది. ఈ సభలో 30, 35 సంవత్సరాల నుంచి సభ్యులుగా ఉన్న సీనియర్లు ఉన్నారు. స్వయంగా ముఖ్యమంత్రిగారు ఈ సభలో చాలా సీనియర్ సభ్యులు. మహామహులైన సభ్యులను చూసిన ఈ సభలో ఇలాంటివారిని చూడాల్సి రావడం నిజంగా మా అందరికీ బాధ కలుగుతున్నది. మీద్వారా ప్రతిపక్ష సభ్యులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. సభలో చర్చించడానికి మీరు అడిగిన అంశాలలో ప్రతి అంశాన్ని అంటే బాక్సైట్ గురించి అయినా చర్చించడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. మీరు అడిగిన అన్ని అంశాలలో చర్చిద్దాం రండి. రండి అంటే మీరు పారిపోతే ఏమిటి అర్థం? మీ దగ్గర విషయం ఏమీ లేదు. కావాలనే బురదజల్లడమే పనిగా పెట్టుకొని మీ పార్టీని, మీ పేపరును అడ్డు పెట్టుకొని వ్యవహారాలు నడుపుతున్నారని చాలా స్పష్టంగా అర్థమవతుంది. ప్రజా సమస్యలు చర్చిద్దాం రండి అని మీ ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం)ః అధ్యక్షా, శనివారంనాడు ఎర్రచందనం మీద మొదటి ప్రశ్న వచ్చింది. రెండో ప్రశ్నగా ప్రాజెక్టుల వ్యయం మీద వచ్చింది. ఎర్రచందనం కేసులో గంగిరెడ్డికి సంబంధించినందుకు ఆ ప్రశ్నలు చర్చకు వస్తే గంగిరెడ్డితో తన సంబంధం బయటపడుతుందని, రాజశేఖరరెడ్డిగారి కుంటుంబానికి గంగిరెడ్డికి ఉన్న సంబంధం, గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిమీద జరిగిన హత్యాప్రయత్నం విషయాలు బయటికి వస్తాయని ఆ రోజు సభను స్తంభింపజేసి సభ జరగకుండా అడ్డుపడ్డారు. రోజా గారి సస్పెన్షన్

రోజు కనీసం నిరసన తెలియజేయడం గానీ ఏమాత్రం జరగలేదు. మరలా ఈరోజు కూడా నీరు-ప్రగతి మీద చర్చ ఉంది. ప్రాజెక్టుల మీద మాట్లాడవచ్చు అనుకున్నాం. ఎందుకంటే ప్రాజెక్టుల మీద ప్రతిపక్ష నాయకులు చాలా మాట్లాడారు. గత సమావేశంలో కూడా మేం మాట్లాడలేదు కాబట్టి ఇప్పుడు చాలా మాట్లాడాలి.

9.40AM

ఈ సభలో మొన్న శనివారం కూడా ప్రశ్న వచ్చింది. ఈరోజు నీరు ప్రగతి మీద చర్చ ఉంది. పట్టిసీమకు సంబంధించి గోదావరి నీళ్లను కూడా తీసుకొచ్చాను. కృష్ణా జిల్లాలో వెలగలేరు దగ్గర గోదావరి నీళ్లు వచ్చాయి. తమరి ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకుడికి పంపిద్దాం, కనీసం జ్ఞానం తెచ్చుకుంటాడు, తెలుసుకుంటాడు, వాస్తవాలను మాట్లాడతాడు, రాష్ట్ర ప్రజలకు చెబుతాడని ఆశించాను. ఇంతఅవకాశం వచ్చినా కూడా, ఇవాళ జగన్మోహన్‌రెడ్డిది పలాయనవాదం. ఎందుకంటే ఈరోజు బాక్సైట్ వచ్చింది. బాక్సైట్‌లో పెన్నా ప్రతాపరెడ్డితో రాజశేఖరరెడ్డి గారి కుటుంబంతో ఉన్న సంబంధాలు. ఆరోజు జరిగిన లావాదేవీలన్నీ బయటకొస్తాయి, ప్రభుత్వం కడిగేస్తుందనే భయంతో ఈరోజు జగన్మోహన్‌రెడ్డి బయటకు పారిపోయిన పరిస్థితి.

అట్లాగే విజయవాడ నగరం, అమరావతి రాజధాని ప్రాంతం మీద బురదచల్లాలి, ఎన్నికల ముందు తన సొంత మనుషులతో ఎక్కడెక్కడో ఇష్టారాజ్యంగా భూములను కొనిపించాడు. ఆరోజు ఆహ్వాన పత్రికనిచ్చి కామినేని శ్రీనివాస్‌గారిని గోపాలకృష్ణారెడ్డి గారిని ముఖ్యమంత్రి గారు పంపిస్తే నేను రాను నాకు కనీసం ఆహ్వాన పత్రికను కూడా ఇవ్వొద్దని అమరావతి ప్రాంతం మీద తన అక్కసునంతా వెళ్లగక్కాడు. ఈరోజు కూడా గద్దె రామోహ్మన్‌రావు గారి మీద, బోడే ప్రసాద్ మీద, ఎమ్మెల్సీ వెంకన్న గారి మీద నిరాధారమైన ఆరోపణలను చేస్తూ ఈరోజు ఎమ్మెల్సీ వెంకన్న సోదరులకు సంబంధించి మేజిస్ట్రేట్ కోర్టు ఇచ్చిన తీర్పును కూడా, కోర్టు జడ్జ్‌మెంటు ద్వారా బెయిల్ తీసుకుంటే దానిని కూడా ఆపాదిస్తూ మాట్లాడారు. వీటన్నింటినీ కూడా తీవ్రంగా ఖండిస్తున్నాం.

MR.SPEAKER: Now Question Hour. Question No.1728 Minister for Health.

ప్రశ్న నెం.1728 (31) సర్వశ్రీ అనిల్ కుమార్ పోలుబోయిన, డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డా.దేశాయ్ తిప్పారెడ్డి, ఎం.సునీల్ కుమార్, ఎం.ఎల్.ఏలు.

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్య విద్య కళాశాలల్లో మౌలిక సదుపాయాలతోపాటు తగినంత మంది బోధన సిబ్బంది ఉన్నారా? అయితే, అందుకు సంబంధించిన పూర్తి వివరాలేమిటి?

ఆ) వైద్య విద్య కళాశాలల్లోని సీట్లకు అనుగుణంగా ఓ.పి. లేదన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తేవడమైందా? అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఇ) కొన్ని వైద్య విద్య కళాశాలల్లో తప్పుడు కేసులు నమోదైన విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా? అయితే, అట్టి వైద్య విద్య కళాశాలలపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (డా.కామినేని శ్రీనివాస్) :

అ) అవునండీ, వివరాలను సభా సమక్షంలో ఉంచడమైంది.

ఆ) లేదండీ.

ఇ) లేదండీ.

శాసనసభ్యులు శ్రీ అనిల్ కుమార్ పోలుబోయిన, డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డా.దేశాయ్ తిప్పారెడ్డి, మరియు శ్రీ ఎం.సునీల్ కుమార్ గారలు అడిగిన ప్రశ్న నెం1728 లోని (అ) ఖండానికి సమాధానం:

ప్రభుత్వ సంస్థలలో అన్ని మౌలిక సదుపాయాలు లభ్యంగా ఉన్నాయి. ప్రభుత్వం లేటరల్ ఎంట్రీ ద్వారా 2014 సంవత్సరంలో 260 మంది డాక్టర్లను, నేరు నియామకం ద్వారా 230 మంది డాక్టర్లను రిక్రూట్ చేసింది. ప్రభుత్వ రంగంలోని బోధన ఆసుపత్రులన్నీ వైద్య విద్య డైరెక్టరు నియంత్రణలో ఉన్నాయి. రక్షిత మంచినీరు, పేషెంట్ అటెండెంట్ షెడ్లు, వెయిటింగ్ ప్రదేశాలు, మరుగుదొడ్లు, క్యాంటిన్ సదుపాయం వంటి తగినన్ని మౌలిక సదుపాయాలను అవి కలిగి ఉన్నాయి. కొన్ని సంస్థలు పేషెంట్ అటెండెంటు విశ్రాంతి గదులను కలిగి ఉన్నాయి. విధాన అంశంగా అన్ని బోధన ఆసుపత్రులకు సౌకర్యాల మెరుగుదల కోసం ప్రతి సంవత్సరం తగినంత బడ్జెట్‌ను సమకూర్చడమవుతుంది.

పారిశుద్ధ్యం ః అంటు వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి జీవ వైద్య వ్యర్థాల పరిష్కారం, సాధారణ వ్యర్థాల పరిష్కారం, మురుగుపారుదల వ్యవస్థ, లాండ్రీ మరియు సెంట్రల్ స్టెరైల్ సప్లై డిపార్ట్‌మెంట్‌లను తగినట్లుగా నిర్వహించడమవుతుంది.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజుః అధ్యక్షా ఈరోజు ప్రతిపక్షంలో ఎవరూ లేరు. చంద్రబాబు నాయుడుగారు గౌరవ ముఖ్యమంత్రివర్యుల రాజకీయ నీతి గురించి ఇప్పుడు అర్థమైయ్యింది. ఎందుచేతంటే ఆయనకు ఎంత ముందు చూపు ఉందంటే, ఆయనకు తెలుసు ప్రతిపక్షం వ్యాల్యూ జీరోఅని. అందుకు నన్ను తీసుకొచ్చి ఇక్కడ ప్రతిపక్షం సీట్లో కూర్చోబెట్టారు. వాస్తవం. ఇదివరకు తమరితో కూడా చెప్పాను. నన్ను ఒక్కణ్ణి ఇక్కడ ఎందుకు కూర్చోబెట్టారో అప్పుడు నాకు అర్థం కాలేదు. చంద్రబాబు నాయుడుగారు గౌరవ ముఖ్యమంత్రివర్యుల దూరదృష్టి ఆయన రాజకీయ చాణక్యుడు.చాణక్యుడు అంటే ఎట్లా ఉంటారో నాకు తెలియదు అధ్యక్షా...

MR.SPEAKER: Please come to the point.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు ః ప్రతిపక్షం పాత్ర మొత్తం ఇప్పుడు నేను పోషించాల్సిన అవసరం ఉంది. అందుకే నన్ను ఇక్కడ కూర్చోబెట్టారని తెలిసి మరొక్కసారి గౌరవ ముఖ్యమంత్రివర్యులకు నమస్కారం తెలియజేసుకుంటున్నాను. ఏదేమైనా ఇది కొంచెం క్లిష్టమైన పరిస్థితి. మిత్రపక్షంగా ఉన్న నన్ను ప్రతిపక్షం సీట్లలోకి గెంటేశారు. జగన్మోహన్‌రెడ్డిగారు అప్పుడప్పుడు ఏమి మాట్లాడతారో నాకైతే అర్థం కావడం లేదు. రాష్ట్రంలో అన్ని ప్రైవేటు కళాశాలల్లో పూర్తిగా బోధనా సిబ్బంది ఉన్నారని గౌరవ మంత్రివర్యులు చెప్పడం అంత సమంజసం కాదేమో అనిపిస్తోంది. కారణమేమంటే, next timeకి డిటేయిల్స్ ఇవ్వమనండి. తర్వాత ప్రైవేటు కళాశాలలో ఓపి ఎక్కడ ఉంది. ఇప్పుడు మా విశాఖపట్నంలో డీమ్డ్ యూనివర్శిటీ అని పెట్టారు. పేరుకే డీమ్డ్ యూనివర్శిటీ. అసలు దీనంత ఘోరం మరొకటి ఉండదు. ప్రభుత్వం దగ్గర స్థలాలు తీసుకుంటారు, ప్రభుత్వం ఇచ్చే రాయితీలన్నీ తీసుకుంటారు, కానీ డీమ్డ్ యూనివర్శిటీ అనేటప్పటికీ ప్రభుత్వం దాంట్లో చెయ్యి పెట్టడానికి వీల్లేదు. ఫీజులు మాత్రం లక్షలు లక్షలు, కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. ఒక మెడిసిన్ సీటు కావాలంటే కోటి రూపాయలు కావాలి. ఇదెక్కడి అన్యాయం అధ్యక్ష? దాంట్లో ప్రభుత్వానికి కూడా కొంత వాటా ఉండాలి. అంటే మెరిటోరియస్ స్టూడెంట్స్‌కి అక్కడ చదువుకునే అవకాశం లేకుండా, డీమ్డ్ యూనివర్శిటీస్ పేరుతో, ఆ ముసుగులో సాగుతున్న వ్యవహారం ఇది. దీన్ని గుమనించి ప్రభుత్వం తప్పనిసరిగా ఎన్‌టిఆర్ ఆరోగ్యశ్రీ పరిధిలోకి గానీ ఎన్‌టిఆర్ యూనివర్శిటీ క్రిందకు గానీ డీమ్డ్ యూనివర్శిటీలను తీసుకొచ్చి మెరిటోరియస్ స్టూడెంట్స్‌కి కొంత పర్సెంటేజ్ న్యాయం చేయాల్సిందిగా నేను గౌరవ ముఖ్యమంత్రివర్యులను తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా మీరు కూడా డాక్టరే, మా ఆరోగ్యశాఖామంత్రిగారు కూడా డాక్టరే తమరు చదువుకున్నప్పుడు ఎంతో మెరిటోరియస్‌తో చదువుకున్నారు. మా ఆరోగ్యశాఖ మంత్రివర్యులు కూడా కాకినాడలో చదువుకున్నారు. కానీ ఇప్పుడు డీమ్డ్ యూనివర్శిటీలో చదువుకోవాలంటే ఒక ఎంబీబీఎస్ సీటుకి కోటి రూపాయలంటే కోటి రూపాయలు ఇచ్చేయవలసిందే. వంద సీట్లు ఉంటే వంద కోట్లు సంవత్సరానికి. కానీ డబ్బు లేని వాళ్లు ఎట్లా చదువుతారు? 90 పర్సెంటు 95 పర్సెంటు వచ్చినప్పటికీ, ఈ డీమ్డ్ యూనివర్శిటీస్‌లో చదువుకునే భాగ్యము ఈ రాష్ట్రంలో లేదా అని తమరిద్వారా అడుగుతున్నాను. అటువంటప్పుడు ఈ డీమ్డ్ యూనివర్శిటీలను వాళ్లకే సొంతంగా ల్యాండ్ గానీ అన్నీ సొంతంగా ఎక్వైర్ చేసుకొని ఏ విధమైన రాయితీలను ప్రభుత్వం నుండి తీసుకోకుండా, వాళ్ల ఇష్టమొచ్చిన సొంత బిజినెస్‌లు చేసుకుంటే చేసుకోనివ్వండి. కానీ ప్రభుత్వం దగ్గర నుంచి ఒక ప్రక్క రాయితీలను మరోప్రక్క ల్యాండ్స్‌ను తీసుకోవడం, మరోప్రక్క నుండి ఇంకా ఏదైనా వీలైతే తీసుకోవడం ఏంటి అధ్యక్షా ఇది?

మిస్టర్ స్పీకర్ः రాజుగారూ.. Question is different. డబ్బులు సీట్లు ఒక యాస్పెక్టు. కళాశాలల్లో కనీస వసతులు లేవనేది ప్రశ్న.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు ः కరెక్టే అధ్యక్షా, ఓపీ గురించి మాట్లాడుతున్నాం. డీమ్డ్ యూనివర్శిటీలకు ఓపీకి సంబంధం ఉండదు. ఎప్పుడో సంవత్సరానికి ఒకసారి వెరిఫికేషన్‌కి వస్తారు. వెరిఫికేషన్‌కి వచ్చినప్పుడు మాత్రము డాక్టర్లను అద్దెకు తీసుకొస్తారు. మీకు తెలియంది ఏముంది? మరీ ఓపెన్‌గా మాట్లాడితే బాగుండదని మాట్లాడటం లేదు. దయచేసి డీమ్డ్ యూనివర్శిటీస్ మీద కూడా ప్రభుత్వానికి కొంత కంట్రోల్ ఉండే విధంగా 15 పర్సెంట్ సీట్లయినా కేటాయిస్తే నా లాంటి అభాగ్యులు, డబ్బులు లేని వాళ్లు ఆ యూనివర్శిటీలో సీట్లు తెచ్చుకొని చదువుకోవడానికి అవకాశం వస్తుందని తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

డా.కె.అప్పల నాయుడు (గజపతినగరం) ः అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సఫిషియంట్‌గా ఉందని అభిప్రాయపడుతున్నాను. అయితే ఫ్యాకల్టీ విషయానికి వచ్చేసరికి కొంచెం షార్ట్‌ఫాల్ ఉందని ఒప్పుకోకతప్పదు. ఫ్యాకల్టీ విషయంలో మన ప్రభుత్వం పదవీ విరమణ పొందిన వారికి అవకాశం ఇచ్చింది. అది కూడా 60 సంవత్సరాలు దాటిన వాళ్లకు కూడా అవకాశమిస్తే వాళ్ల సర్వీసులను కూడా ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో వినియోగించుకోడానికి అవకాశం ఉంటుంది. అలాగే ఈ ప్రశ్నలోనే ఓపీకి సంబంధించి కూడా ఒక అంశాన్ని మాట్లాడారు. అవుట్ పేషెంటు విభాగం మాత్రం ఇన్‌సఫీషియంట్‌గానే ఉంది. తమరి ద్వారా ప్రభుత్వాన్ని ఒకటి అర్థిస్తున్నాను. ఈ ఓపీకి సంబంధించి వచ్చినప్పుడు స్కాటర్డ్‌గా ఒక మెడికల్ కాలేజీ ఉందంటే, దాని చుట్టు ప్రక్కల ఉండే

నాలుగైదు మండలాల్లో పిహెచ్‌సీలు గానీ సీహెచ్‌సీలు గానీ ఏవైతే ప్రభుత్వం నడుపుతుందో అదేవిధంగా మెడికల్ కాలేజీలకు కూడా అల్‌రెడీ ఉండే పీహెచ్‌సీల రెస్పాన్స్‌బిలిటీ గానీ లేకపోతే వాళ్లే సంబంధిత పెరిఫెరీలో ఓపీ సెంటర్లను ఏర్పాటుచేసుకోవడానికి అవకాశమిస్తే అక్కడ పేషెంట్లకు రెండు రకాలుగా ప్రయోజనాలు చేకూరుతాయి. ఒకటి, మెడికిల్ కళాశాలలో ఇన్-పేషెంట్లుగా అడ్మిట్ అయ్యే వారికి, రెండు పేద ప్రజలకు కూడా మెడికల్ సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఎస్.జవహర్ (కొప్పూరు) : ధన్యవాదాలు అధ్యక్షా. ఈ రోజు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య కళాశాలల్లో సౌకర్యాలు కొంతవరకు మెరుగైనప్పటికీ, ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రధానంగా వసతి సౌకర్యాలకు సంబంధించిన విషయంలో పూర్తిగా వెనుకబడిన మాట వాస్తవం. ప్రధానంగా కెజిహెచ్‌లోని వసతి సౌకర్యాల గురించి గత అనేకసార్ల నుంచి నేను మనవి చేస్తున్నాను. ఎటువంటి మార్పు లేకుండా అక్కడ ఉన్న యాజమాన్యం పని చేస్తున్న పరిస్థితి ఉంది. దాదాపు మూడ్రోజులకొకసారి నీళ్లు రాని పరిస్థితి, కరెంటు పోతే స్వయంగా నేను వెళ్లి డిఇతో మాట్లాడాల్సిన పరిస్థితి అక్కడ కెజిహెచ్‌లో ఉంది. దయచేసి తమరి ద్వారా నేను కోరేదేమంటే ఎవరైతే ప్రభుత్వ వైద్య కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఉన్నారో వారికి సౌకర్యాలను కల్పించే విషయం పైన ప్రభుత్వం దృష్టిసారించి అక్కడి సౌకర్యాలను మెరుగుపరిచే విధంగా చూడాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ. 9.50

డా.ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి సిటి): అధ్యక్షా, ఇవాళ ప్రభుత్వ టీచింగ్ కళాశాలల్లో గానీ, లేకపోతే దేశంలో డాక్టర్ల కొరత international standards కు చాలా తక్కువ స్థాయిలో మనమున్నామనే ఉద్దేశంతో గానీ ఏవైతే ప్రైవేట్ మెడికల్ కళాశాలను మనం ఏర్పాటు చేసుకోవడం జరిగిందో ఆ అంశం విషయంలో "రాశి" లోనైతే తప్పకుండా మనమంతా ముందుకెళ్లాం గానీ "వాసి" విషయంలో మాత్రం వెనకబడి ఉన్నాం. మీరు కూడా డాక్టరే. మెడికల్ ఎడ్యుకేషన్ గానీ, any professional education కాని క్వాలిటీ లేకపోతే ఏ విధంగా తయారవుతుందనే విషయంలో ఇవాళ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే, ఎక్కడ చూసినా సరే డాక్టర్ల కొరత ఉంది. Even Government Teaching Hospitals లో కూడా సిబ్బంది కొరత ఉంది. ఇంకా ప్రైవేట్ టీచింగ్ మెడికల్ కాలేజీల్లోనైతే తాపీ మేస్త్రీలకు అప్రాన్లు వేసి వారిని టీచింగ్ స్టాఫ్ క్రింద చూపించిన వైనాన్ని మనం గతంలో వినడం మరియు చూడటం జరిగింది. ఇటువంటివి కాకుండా ఇవాళ ముఖ్యంగా Government Teaching Hospitals నందు సిబ్బంది కొరత ఏదైతే ఉందో త్వరితగతిన అంటే అవసరమైతే నాలుగు రూపాయలు ఎక్కువ ఖర్చు చేసైనా సరే ప్రభుత్వం ఫ్యాకల్టీని రిక్రూట్ చేసే దిశగా ఆలోచించాలి. మనమందరం కూడా ఆలోచించాల్సిన అవసరముంది. ప్రతి దానికి కేవలం ప్రైవేటైజేషన్ ఒక్కటే మార్గమనే దోరణిని విడనాడాలి. అది కరెక్ట్ కాదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో

ఓ.పి. నందు బాగానే రోగులు రిజిస్టర్ అవుతున్నారని గౌరవ మంత్రి గారు చెబుతున్నారు. కానీ అది నిరాధారమైనది. వారు చెప్పింది అవాస్తవంగా చెప్పుకోవచ్చు. ఎందుకంటే, ప్రభుత్వ మెడికల్ కళాశాలన్ని కూడా ఊరి బయట, ప్రజా సందోహానికి దూరంగా ఉంటున్నాయి. వైద్యం కొరకు ఎదురుచూసే ప్రజానీకానికి ఎక్కడ కూడా అందుబాటులో, అనువుగా లేవు. మెడికల్, క్లినికల్ మెటీరియల్ అనేది లేకుండా ఒక డాక్టర్‌ను తయారు చేసి మనం ఇవాళ సమాజంలో వదిలితే ఏ విధమైన దుష్పరిమాణాలుంటాయో మీతో పాటుగా అందరికి కూడా కుణ్ణంగా తెలుసు. కాబట్టి ఎడ్యుకేషన్‌ను ప్రైవేటైజేషన్‌చెయ్యొచ్చు కానీ with all the limitations, ఏవైతే కావల్సిన లిమిటేషన్స్ లేకుండా విచ్చలవిడిగా కూడా ప్రైవేటైజేషన్ చేయడం వల్ల సమాజానికి మంచి జరగకపోగా దుష్పరిణామాలు ఎదురవుతాయనే ఉద్దేశంతో మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

MR SPEAKER: Yes..... Minister for Health.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా.....

డాక్టర్ కామినేని శ్రీనివాస్ (కైకలూరు): నర్సెస్ గురించి కూడా చెబుతాను బాబూ .....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు (విశాఖపట్టణం నార్త్): అధ్యక్షా, ఇందాక అపోజిషన్ పార్టీ తరఫున మాట్లాడాను....

మిస్టర్ స్పీకర్: ప్రతిసారీ అంతేనా ఇంక.....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: కాదు సార్, ఈ ఒక్కసారి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి. రెండవ క్వశ్చన్ నుంచి మళ్లీ నా వరకే పరిమితమవుతాను.

మిస్టర్ స్పీకర్: సరే, మాట్లాడండి.

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, సుమారు ఒక సంవత్సర కాలం నుంచి మేం కె.జి.హెచ్. నర్సింగ్ స్టాఫ్ మీద అడిగిందే అడుగుతున్నాం, అడిగిందే అడుగుతున్నాం, అరిగిపోయిన గ్రామ్‌ఫోన్ రికార్డ్ ఎట్లా ఉంటుందో నాకు తెలియదు గానీ ఇక్కడ సభ్యులకు మాత్రం నేను సభలో నిలబడి మాట్లాడేందుకు ప్రయత్నించి కె.జి.హెచ్. పేరును ఉచ్చరిస్తే చాలు మళ్లీ నర్సింగ్ స్టాఫ్ గురించే మాట్లాడతానేమోనని వాళ్లకు అర్థమవుతుంది. కానీ, వాస్తవమేమిటంటే, కె.జి.హెచ్.లో 247 మంది నర్సింగ్ స్టాఫ్ విధులు నిర్వర్తిస్తున్నారు. కానీ, actual గా కె.జి.హెచ్.లో సుమారు 1,200 మంది నర్సింగ్ స్టాఫ్ పనిచేయాల్సి ఉంది. అంటే సుమారు 1,000 మంది నర్సింగ్ స్టాఫ్ తక్కువగా ఉన్నారు. అంటేనర్సింగ్ స్టాఫ్ కొరత

కె.జి.హెచ్. నందు ఉంది. ఆ అంశమై నేను చాలా పర్యాయాలు మా మంత్రి వర్యులను అడగడం జరిగింది. తరువాత మరో మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారి దృష్టికి కూడా సదరు అంశాన్ని తీసుకువెళ్లడం జరిగింది. అదే అంశమై గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారిని కూడా అడగడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి కూడా సదరు అంశాన్ని తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి 15 మాసాల కాలం గడచినప్పటికి కూడా ఆ అంశంలో ఎటువంటి మార్పు లేదు. కానీ, అందులో ఇమిటి ఉన్న ఇంపార్టెంట్ అంశమేమిటంటే, నా సూచన ప్రభుత్వానికేమిటంటే, వెయ్యి మంది నర్సింగ్ స్టాఫ్‌ను కె.జి.హెచ్.లో consolidated salary పద్ధతిన రిక్రూట్ చేసినట్లైతే సంవత్సరానికి ప్రభుత్వం పైన సుమారు రూ.12.00 కోట్ల భారం పడుతుంది. తద్వారా వెయ్యి మంది సిబ్బందికి జీతాలిచ్చినట్లే గాకుండా, వారి వారి కుటుంబాల్లోని వ్యక్తులకు ప్రభుత్వం ఉపాధి కల్పించినట్లు అవుతుంది. అదొకటే గాకుండా కొన్ని వేల మందికి మంచి వైద్య సదుపాయం కల్గుతుంది. ఎప్పుడైతే కె.జి.హెచ్.లో నర్సింగ్ స్టాఫ్ కొరత ఉందో, వైద్యం కొరకు వచ్చే రోగులందరూ సత్వర వైద్యం కొరకు బయటి ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లకు వెళ్తున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఎం.ఆర్.ఐ. స్కానింగ్‌కు ఐదు వేల రూపాయల నుంచి పది వేల రూపాయల వరకు ఫీజు యాజమాన్యం వసూలు చేస్తోంది. దానికేమి నియంత్రణ లేదు. ఎప్పుడైతే ప్రమాదం జరిగి కె.జి.హెచ్.కు వైద్యం నిమిత్తం వెళ్లకుండా, ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లడమే గాకుండా డబ్బు కోసం వీళ్లు కాల్‌మనీ దగ్గరకు వెళ్తున్నారు. ఎప్పుడైతే వీళ్లు కాల్‌మనీ దగ్గరకు వెళ్లి డబ్బు తీసుకుంటే వడ్డీ అధికంగా ఉంటోంది. పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే చెప్పనలవి కాదు. సుమారు రూ.90 వేలు కాల్‌మనీ దగ్గర తీసుకుంటే సాయంకాలానికి లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అంటే రోజుకు పది వేల రూపాయల వడ్డీ దందా జరుగుతోంది. విశాఖపట్టణంలో ఆ పరిస్థితి ఉంది. రోజుకు పది వేల రూపాయల చొప్పున నెలకు మూడు లక్షల రూపాయలను కేవలం వడ్డీ క్రింద చెల్లించాల్సిన పరిస్థితి కనబడుతోంది. ఆ విధంగా ఒక సంవత్సర కాలానికి రూ.36 లక్షల వడ్డీ దందా విశాఖపట్టణంలో జరుగుతోంది. అంత నీచమైన వడ్డీ దందా అక్కడ జరుగుతోంది.

MR SPEAKER: Yes..... Minister for Health.....

శ్రీ కామినేని శ్రీనివాస్ (కైకలూరు): అధ్యక్షా, గౌరవ బి.జె.పి. ఫ్లోర్ లీడర్ శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు, డా.కె. అప్పల నాయుడు గారు, శ్రీ కె.ఎస్.జవహర్ గారు అదే విధంగా డా. ఆకుల సత్యనారాయణ గారు అడిగిన అంశంలో గవర్నమెంట్ మరియు ప్రైవేట్ మెడికల్ కాలేజీల గురించిన విషయాలు ఇమిడి ఉన్నాయి. ఓ.పి. విషయంలో గవర్నమెంట్ కాలేజీల్లో రోజుకు సుమారుగా రిమ్స్‌లోనైతే 800 నుంచి 1000 మంది దాకా average గా రోగుల నమోదు జరుగుతోంది. మనకు రాష్ట్ర వ్యాప్తంగా మూడు RIMS Institutions ఉన్నాయి. మిగిలిన తొమ్మిది institutions నందు 2000 నుంచి 3000 వరకు రోగులు రోజున నమోదవుతున్నారు. Inpatient విషయంలో గవర్నమెంట్ ఆసుపత్రుల్లో 80 నుంచి 110%

వరకు ఉంటోంది. టీచింగ్ ఫ్యాకల్టీ విషయంలో మనకు గత పది సంవత్సరాలుగా ప్రమోషన్లు లేకపోవడమే గాకుండా రక రకాలుగా deficiency టీచింగ్ ఫ్యాకల్టీలో ఉంటే, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రమోషన్లు ఇచ్చి 104 మంది డాక్టర్లను, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ క్రింద 220 మంది డాక్టర్లను, అలాగే lateral entry ద్వారా వేరే డిపార్ట్‌మెంట్ నుంచి దాదాపు 500 మంది డాక్టర్లను తీసుకుని, ఫ్యాకల్టీ deficiency less than 4% కు తీసుకురావడం జరిగింది. మామూలుగా Medical Council of India (MCI) నార్మ్స్ 5% గా ఉంది. అదే కాకుండా కమల్‌నాథన్ కమిటీ ద్వారా ఉద్యోగుల పంపిణీ ప్రక్రియ పూర్తపుతే 120 మంది డాక్టర్లు మన రాష్ట్రానికి వస్తున్నారు. వాళ్లు వస్తే మనకు డాక్టర్ల deficiency less than 2% అవుతుంది.

అలాగే శ్రీ విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లుగా deemed Universities విషయంలో ఒకే పద్ధతిని Government of India ఎం.సి.ఐ. నార్మ్స్ ప్రకారం మన రాష్ట్రంలోనే గాకుండా అన్ని రాష్ట్రాల్లో, అన్ని చోట్ల అవలంబిస్తున్నది. మన స్టేట్ యాక్ట్ ప్రకారమైతే మనకు 25 కాలేజీలు ఉన్నాయి. ఆ కాలేజీలు ప్రభుత్వ పరిధిలో ఉంటాయి. But, Geetham Deemed Universityకి ఆ స్టేటస్ ఉంది కాబట్టి ఆ యూనివర్శిటీకి Government of India norms వర్తిస్తాయి కాబట్టి అందులో రాష్ట్ర ప్రభుత్వం interfere అయ్యి చేసేదేమిలేదు.

అలాగే ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లోని స్టాఫ్ కొరత గురించి సభ్యులు ప్రస్తావించారు. కానీ, Private Medical Colleges will be monitored by only M.C.I. Time to time ఆ యా కాలేజీల్లోని deficiencies ని బట్టి ఎం.సి.ఐ. విధానం ఉంటుంది. మన రాష్ట్రంలోనే చాలా ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు సీట్ల సంఖ్యను ఎం.సి.ఐ. తగ్గించింది. గౌరవ ముఖ్యమంత్రి గారు పర్సనల్‌గా ఇన్వాల్వ్ కావడం వల్ల, ప్రత్యేక దృష్టి సారించడం వల్ల డీమ్డ్ యూనివర్శిటీలకు రావల్సిన సీట్ల సంఖ్య తగ్గిపోతున్నాయనే విషయాన్ని ఎం.సి.ఐ. దృష్టికి తీసుకువెళ్లిన కారణంగా గత సంవత్సరం 850 సీట్లను ఈ రాష్ట్రానికి కొత్తగా తీసుకురావడం జరిగింది. వాటితో పాటు ఇంకా కొత్త కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటు ఈ రాష్ట్రంలో జరుగుతోంది. అన్ని కలిస్తే ఈ రాష్ట్రం one of the best States in India గా నిలుస్తుంది. గతంలో డాక్టర్స్, బెడ్ రేషియో తక్కువగా మన రాష్ట్రంలో ఏదైతే ఉండేదో అందుకు విరుద్ధంగా ఈనాడు మన రాష్ట్రం ముందు నిలబడేందుకు అవకాశం ఉంది. మన రాష్ట్రంలోనే కాదు ఆ రేషియో అప్పట్లో దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో కూడా ఉండేది. కానీ, World standards తో ఆసుపత్రులను improve చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రైవేట్ కాలేజీలకు అనుమతినివ్వడం జరిగింది. అవి త్వరలో ఇంప్రూవ్ కావడమే గాకుండా, అన్ని అంశాలు రెక్టిఫై అవుతాయనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: క్వశ్చన్ నం. 1823 మినిష్టర్ ఫర్ హోం.....

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి): అట్లాగే కె.జి.హెచ్.లోని నర్సింగ్ స్టాఫ్ గురించి కూడా చెప్పండి.

శ్రీ కామినేని శ్రీనివాస్: అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు కోరుతున్నారు, సత్వరమే నర్సింగ్ స్టాఫ్ విషయంలో రివ్యూచేసి కె.జి.హెచ్.లో వెయ్యి మంది నర్సింగ్ స్టాఫ్‌ను కాంట్రాక్ట్ బేసిస్ పైన తీసుకునే విషయమై ప్రభుత్వం పరిశీలించి నిర్ణయం తీసుకుంటుంది. అదే విధంగా 500 మంది డాక్టర్లను కాంట్రాక్ట్ బేసిస్‌లో తీసుకుని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్ల deficiency లేకుండా ప్రభుత్వం చర్యలు గైకొనడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్: ఓ.కె. ..... Minister for Home.....

ప్రశ్న నం. 1823 (32) సర్వశ్రీ/శ్రీమతి కురుగొండ్ల రామకృష్ణ, పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, తలారి ఆదిత్య, డి.ఎ.సత్యప్రభ, బడేటి కోట రామారావు, ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన హోం మరియు విపత్తు నిర్వహణ (ఉప ముఖ్యమంత్రి) శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో అధిక వర్షాల కారణంగా జరిగిన నష్టం వివరాలేమిటి;

ఆ) రైతులకు జరిగిన నష్ట పరిమాణం జిల్లా వారీ వివరాలేమిటి;

ఇ) చేపట్టిన సహాయక చర్యల పరిమాణం వివరాలేమిటి?

హోం మరియు విపత్తు నిర్వహణ (శ్రీ నిమ్మకాయల చినరాజప్ప, ఉప ముఖ్యమంత్రి) శాఖ మంత్రి గారి సమాధానం:

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం):

అ) వివిధ శాఖలకు వాటిల్లిన నష్టాలు/ హాని మొత్తం విలువను రూ. 3759.97 కోట్లుగా అంచనా వేయడమయింది. వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) జిల్లా వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) సహాయక చర్యల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం.1823 కు అనుబంధం -I

భారీ వర్షాలు 2015, నవంబర్
హానీ / నష్టాల సంక్షిప్తి

వరుస సంఖ్య	రంగం / అంశం	హానీ / నష్టాల మొత్తం (రూ. కోట్లలలో)
1	**ఉదార సహాయం**	
	అ) మరణించిన వారికి నష్టపరిహారం	4.05
	ఆ) సహాయ శిబిరాలు	6.3
	ఇ) నిత్యావసర సరుకుల పంపిణీ	104.24
2	వ్యవసాయం	426.94
3	ఉద్యానవనాలు	335.27
4	పశు సంవర్ధక	17.97
5	మత్స్య పరిశ్రమ	492.36
6	చేనేత మరియు జౌళి	4.77
7	గృహ నిర్మాణం	72.19
8	**మౌలిక సదుపాయలు**	
	అ) రోడ్లు మరియు భవనాలు	711.91
	ఆ) గ్రామీణ నీటి సరఫరా	16.79
	ఇ) సాగునీరు	818.25
	ఈ) పంచాయతీరాజ్	589.54
	ఉ) పురపాలక పరిపాలన	124.34
	ఊ) విద్యుత్తు	35.05
	మొత్తం	3759.97

శాసనసభ ప్రశ్న నెం.1823 కి సంబంధించిన అనుబంధం - II

2015 నవంబర్‌లో భారీ వర్షాల కారణంగా వ్యవసాయ, ఉద్యానవన పంటల రైతులకు గణనీయంగా వాటిల్లిన జిల్లా వారీ నష్టాలు, హాని.

		వ్యవసాయ పంటలు		**ఉద్యానవన పంటలు**	
వరుస సంఖ్య	ప్రభావితమైన జిల్లా పేరు	రైతుల సంఖ్య	మొత్తం నష్టం రూ.లక్షలలో	రైతుల సంఖ్య	మొత్తం నష్టం రూ.లక్షలలో
1	విజయనగరం	59	5.66	0	**0**
2	తూర్పు గోదావరి	97216	9893.33	**0**	0
3	పశ్చిమ గోదావరి	124236	13694.79	**0**	0
4	కృష్ణా	3897	382.14	**0**	0
5	ప్రకాశం	4720	861.10	1837	2568.00
6	నెల్లూరు	49807	5552.38	8662	113,26.33
7	చిత్తూరు	14052	1261.01	6657	8309.53
8	అనంతపురం	15528	2477.17	**0**	0
9	వైఎస్ఆర్ కడప	44359	8566.87	7748	112,23.06
	మొత్తం	**353874**	**42694.45**	**24904**	**33526.92**

శాసనసభ ప్రశ్న నెం.1823 సంబంధించి అనుబంధం -III

ప్రభుత్వం తీసుకున్న సహాయ చర్యల వివరాలు

01. 2 నుంచి 8 రోజుల పాటు 317 సహాయ శిబిరాలను నిర్వహించి, 125020 మంది ప్రజలకు వసతిని కల్పించడమయింది. సహాయ శిబిరాలలోని ప్రజలందరికి, ముంపుకు గురైన గ్రామాలకు, జాతీయ రహదారిపై (నెల్లూరు జిల్లా నుండి వెళ్లే కోల్‌కతా నుంచి చెన్నై) ట్రాఫిక్ అంతరాయం వల్ల నిలిచిపోయిన ప్రయాణీకులు/ డ్రైవర్లకు ఆహారాన్ని, నీటిని సమకూర్చడమయింది. నెల్లూరు జిల్లాలోని ముంపునకు గురైన గ్రామాలకు ఆహారాన్ని, ఇతర నిత్యావసర సరకుల సరఫరా కోసం హెలికాప్టర్లు, పడవలను వినియోగించడమయింది. గుంటూరు, ప్రకాశం, కృష్ణా, విశాఖపట్టణం సరిహద్దు జిల్లాలకు చెందిన ప్రభావిత ప్రజలకు 12000 దుప్పట్లను కూడా సరఫరా చేయడం జరిగింది.

02. జాతీయ రహదారి మరియు ఇతర రాష్ట్ర రోడ్లపై వాహనరద్దీని తొలగించడానికి యుద్ధప్రాతిపదికన దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణను చేపట్టడమయింది. వైద్య, ఆరోగ్య శాఖ, స్థానిక సంస్థలు తీసుకున్న ముందస్తు నివారక, పారిశుద్ధ్య చర్యల ఫలితంగా ప్రభావిత ప్రాంతాలలో డయేరియా, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందలేదు.

03. ప్రభావిత ప్రజల ఇబ్బందులను, ఆపదలను తగ్గించడానికి ప్రభుత్వం తక్షణమే ఉదార సహాయాన్ని అందించింది.

i) మునిగిపోవడం, గోడ కూలి పోవడం వంటి వర్షం/ వరద సంబంధిత సంఘటనల వల్ల మరణించిన అన్ని కేసులలో ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా (ఎన్.డి.ఆర్.ఎఫ్. నుండి రూ.4.00 లక్షలు, సి.ఎం.ఆర్.ఎఫ్. నుండి రూ. 1.00 లక్షలు)

ii) తీవ్రంగా దెబ్బతిన్న కుటుంబాలన్నింటికి 25 కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు, ఒక కిలో చక్కెర, ఒక లీటర్ పామాలిన్ ఆయిల్.

iii) ప్రభావిత గ్రామాలలో ఎడతెగని వర్షాల వల్ల జీవనోపాధిని కోల్పోయిన దారిద్ర్య రేఖకు దిగువవున్న కుటుంబాలకు 10 కిలోల బియ్యం.

iv) మగ్గాలు ముంపుకు గురై, దెబ్బతినడం మూలంగా జీవనోపాధిని కోల్పోయిన చేనేత కుటుంబాలన్నింటికి అదనంగా 25 కిలోల బియ్యం.

v) తీవ్రంగా దెబ్బతిన్న కుటుంబాలన్నింటికి వంట పాత్రల కోసం రూ.2,000/- లు, వస్త్రాల కోసం రూ.2,000/- లు.

మిస్టర్ స్పీకర్: కురుగొండ్ల రామకృష్ణ గారు.....

శ్రీ కురుగొండ్ల రామకృష్ణ (వెంకటగిరి): నమస్కారం అధ్యక్షా, పోయిన నవంబర్ మాసంలో గాలి, అకాల వర్షాల కారణంగా మా వెంకటగిరి నియోజకవర్గంలో బాగా నష్టం వాటిల్లింది. తద్వారా అన్ని పంట పొలాల్లో మట్టి, ఇసుక మేటలు వేయడం వల్లనైతే నేమి, అదే విధంగా కోసుకుపోవడం వల్లనైతేనేమి, పంచాయతీ, రహదారులు మరియు భవనాల పరిధిలోని రోడ్లన్ని బాగా దెబ్బతిన్నాయి. అదే విధంగా పంట నష్టం కారణంగా భారీగా నష్టం వాటిల్లింది. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఆ సందర్భంగా విచ్చేసి పరిస్థితిని సమీక్షించారు. వారు మూడు రోజుల పాటు నెల్లూరులో బసచేసి పరిస్థితిని పర్యవేక్షించారు. కానీ, రైతులకు ఎలాంటి సహాయం ఇంతవరకు అందలేదు. అదే విధంగా వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో వీవర్స్ ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. 2,500 వీవర్స్ కుటుంబాలు వెంకటగిరి నియోజకవర్గ పరిధిలో ఉంటే అక్కడి చేనేత, మర మగ్గాలు కూడా బాగా దెబ్బతిన్నాయి. రెండు నెలలుగా వాళ్లకు ఎటువంటి పనిలేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక మేటలు వేయడం వల్ల రోడ్లు, పంట పొలాలు బాగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం తొందరగా చర్యలు చేపట్టి, రైతులకు సహాయం చేయాలని కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: సత్యప్రభ గారు.....

శ్రీమతి డి.ఎ.సత్యప్రభ (చిత్తూరు): నమస్తే అధ్యక్షా, గత నవంబర్ మాసంలో కురిసిన అకాల వర్షం వల్ల చిత్తూరులో 22.50 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ అకాల వర్షాల కారణంగా జిల్లాలోని చాలా మంది రైతులు వేసిన చెరుకు, వరి పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. కొన్ని చోట్లల్లో అతి భారీ నష్టం పంటలకు వాటిల్లింది. చిత్తూరు నియోజకవర్గం పరిధిలోని కృష్ణ తిమ్మాపురం మండలంలో ఐదు అడుగుల వరకు పూర్తిగా చెరుకు పంటలో నీరు నిల్చిపోయింది. చెరుకు పంట మొత్తం కుళ్లిపోయిన కారణంగా అధికంగా నష్టపోయారు. ఆ విధంగా నష్టపోయిన చెరుకు పంట రైతులకు ప్రభుత్వం సహాయం చేయాల్సిన అవసరముంది.ఇన్సూరెన్స్ కూడా ఆ రైతాంగానికి లేదు. అకాల వర్షాలను ముందుగా ఊహించకపోవడం వల్ల చాలా నష్టం వాటిల్లింది. ఆ రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా సత్యవేడు, తిరుపతి నుంచి నెల్లూరు వరకు కూడా రహదారులకు కోతలుపడి, చెరువుల కట్టలు తెగిన కారణంగా, వాగులు, వంకలకు గండ్లు పడిన కారణంగా నష్టం వాటిల్లింది. అనుకోని కారణంగా వచ్చిన అకాల వర్షాల వల్ల సప్లై ఛానల్స్‌ను పరిరక్షించుకోకపోవడం వల్ల కొన్ని గ్రామాలకు నీరు చొచ్చుకొని వచ్చిన కారణంగా గ్రామాల్లోని రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. చిత్తూరు చుట్టు ప్రక్కల ఉన్నటువంటి ఆయా గ్రామాలకు బస్సు సౌకర్యం పునరద్దరించకపోవడం వల్ల విద్యార్థులు చదువుకునేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. సత్వరమే ఆయా గ్రామాల్లోని రోడ్లను మరమ్మత్తులు చేయిస్తే ప్రయోజనం చేకూరుతుంది.

10.00AM.

అదే కాకుండా సత్యవేడు, తిరుపతి, నెల్లూరు వరకు చెరువుల కట్టలు తెగి నీటి ప్రవాహ తాకిడికి చాలా వరకు రోడ్లు పాడయ్యాయి. ఊహించని విధంగా కొన్ని సప్లైఛానల్స్ సరిచూసుకోనందున కొన్ని గ్రామాల్లోకి నీరు చొచ్చుకొనివచ్చి రోడ్లు పాడై పోయి నందున బస్‌లు తిరగడం లేదు. చిత్తూరు మండలం, చిత్తూరు పరిసర ప్రాంతాల్లో చాలావరకు బస్‌లు ఆపేశారు. పిల్లలు స్కూల్‌కు పోవడం లేదు. వెంటనే ఆరోడ్లను మరమ్మతులు చేయాల్సిందిగా కోరుతున్నాను. జలవనరుల శాఖ ప్రత్యేకించి నీటి ప్రవాహ మార్గాలను గత ఇరవై సంవత్సరాలుగా పట్టించుకోవడం లేదని, విస్మరించారని అనుకుంటున్నాను. భూమిరెడ్డిపల్లి గ్రామంలో నీటికి అడ్డుకట్ట ఏర్పాటు చేసినందున పారుదలతో వచ్చే నీరు చాలా వరకు శ్రీకాళహస్తి, తిరుపతి, నెల్లూరు ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలకు ఉపయోగపడింది కానీ చిత్తూరు చుట్టుప్రక్కల పది కిలోమీటర్ల వరకు నీటి సదుపాయం లేకుండా పోయింది.

భూమిరెడ్డిపల్లి డ్యాం వల్ల నీరు పొంగి వృథాగా పోయాయి తప్ప మా చిత్తూరులో ఒక్క చెరువు కూడా నిండలేదు. నాలుగు ఆయకట్టు చెరువులు ఉన్నప్పటికీ గతంలో పనిచేసిన

శాసనసభ్యులు నిర్ధాక్షణ్యంగా డ్రైనేజ్ వాటర్ వదిలినందున ఇప్పటికీ డ్రైనేజ్ వాటర్ కిందనే యూజ్ చేస్తున్నారు. ఆ డ్రైనేజ్ వాటరు కార్పోరేషన్ సిటీలొ ఉండటం చాలా దారుణం. ఈ విషయాన్ని ప్రభుత్వం వారు గమనించి డ్రైనేజ్ వాటర్‌ను కాలువల ద్వారా చెరువులకు మళ్లిస్తే చాలా బాగుంటుంది. అదే కాకుండా చిత్తూరులోని చిత్తపారులో కూడా చాలా ఇళ్లు కూలిపోయాయి. సత్యవేడు, తిరుపతిలో కూడా చాలా ఇళ్లు కూలిపోయాయి. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం వారు గమనించి ఇళ్లు కోల్పోయిన వారికి వెంటనే సహాయ నిధులు అందించాల్సిందిగా కోరుకుంటున్నాను. చుక్కలనిరుగల గ్రామంలో చాలా మంది రైతులు చలికి ఇబ్బంది పడుతున్నందున వారికి మా తరపునుండి ట్రస్ట్ ద్వారా దుప్పట్లు కూడా అందించాము. అలాగే చిత్తూరు, చిత్తూరు పరి సరప్రాంతాల్లో చెరువులను నింపేందుకు ఉన్న సప్లై ఛానల్స్‌ను క్రమ బద్ధంగా ఉంచేందుకు జలవనరుల శాఖపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాను. ఇప్పటికే పిల్లల చదువులు పాడయ్యాయి. చిత్తూరు చుట్టుప్రక్కల తిరుపతి, పలమనేరు అంతా బాగుండగా ఒక చిత్తూరు, చిత్తూరు రూరల్ గుడిపాల మండలాల్లో మాత్రం రోడ్లన్నీ పాడై ఉన్నాయి కాబట్టి దయయుంచి ప్రభుత్వం వెంటనే మరమ్మత్తులు చేయల్సిందిగా తమద్వారా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రామా నాయుడు గారు..

శ్రీ నిమ్మల రామానాయుడు (పాలకొల్లు)ః అధ్యక్షా ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, భారతదేశంలో కూడా వరిపంటను అత్యధికంగా పండించే జిల్లా పశ్చిమగోదావరిజిల్లా. అటువంటి పశ్చిమ గోదావరి జిల్లాలో గత 10-15 సంవత్సరాలనుండి రైతాంగం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రత్యేకించి గోదావరికి దిగువున ఉన్నందువలన, సముద్రానికి సమీపంలో ఉన్నందువలన తుపానులు, అధిక వర్షాల మూలాన మొదటి పంట అయిన ఖరీఫ్ పంటను నష్టపోతున్నాం. రెండవ పంట అయిన రబీ గోదావరికి దిగువున ఉండటం వలన నీటి ఎద్దడికి గురవుతోంది. ఈరకంగా మొదటి పంట నీటి ముంపుకు, రెండవ పంట నీటి ఎద్దడికి గురౌతున్న జిల్లాగా పశ్చిమగోదావరిజిల్లా ఉంది. పశ్చిమగోదావరి జిల్లాలో మెన్న కురిసిన అధిక వర్షాలవల్ల చాలా నష్టం సంభవించింది. రైతులు విత్తనాలు దగ్గరనుండి, నాట్లు వేసుకొని, పురుగుమందులకు ఎకరానికి రూ.25-30వేలు ఖర్చుపెట్టి చివరగా ధాన్యాన్ని ఇంటికి తీసుకువచ్చే సమయంలో కురిసిన వర్షాలవల్ల పెట్టిన పెట్టుబడిని కూడా నష్టపోయారు. ఇటువంటి స్థితిలో మంత్రులు గాని, అధికారులు కాని, వెంటనే పర్యవేక్షణ చేసి రైతులకు బాసటగా నిలచిన మాట వాస్తవం. గతంలో రంగు మారిన, తేమతో కూడిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) కొనుగోలు చేస్తుండేది. కేంద్రం నుండి వచ్చే సహాయం కోసం ఎదురు చూడకుండా ఇటువంటి పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు గారి చొరవతో ఏదైతే రూ.30-40కోట్లు అయినా ఫరవాలేదని రైతులను వెంటనే ఆదుకోవాలనే సంకల్పంతో ఈరోజు పౌరసరఫరాల శాఖ కొంత మేర ఆ ధాన్యం కొనుగోలు చేయడం ద్వారా

రైతులకు కొంత మేర మేలు చేకూరిందని మీద్వారా తెలియజేసుకుంటున్నాను. అయితే ఒక విషయం గుర్తుంచుకోవాల్సి ఉంది. నష్టపోయిన రైతులకు ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ విషయంలో గతంలో సంభవించిన, నీలం, పైలాన్ తుపానులలోనష్టపోయిన రైతాంగానికి ఇంకా కొన్ని బకాయిలు రావల్సి ఉంది. కాబట్టి పాత బకాయిలను జిల్లా రైతాంగానికి వెంటనే చెల్లించేలాగు గౌరవ మంత్రివర్యులు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను. అదేవిధంగా ఈరోజు వ్యవసాయం చేసే వారిలో నూటికి ఎనభై శాతం మంది కౌలు రైతులే. వాస్తవంగా కౌలు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందడం లేదు. క్షేత్ర స్థాయిలో స్థానికంగా పనిచేస్తున్న వీఆర్ఓలు ఆ విషయాన్ని గుర్తించి వ్యవసాయం చేసుకుంటున్న కౌలు రైతులకు మాత్రమే నేరుగా అందేలాగు వారి పేర్లు నమోదు చేయడం ద్వారా కౌలు రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా తమద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. Thank you sir.

మిస్టర్ స్పీకర్ ః ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారు..

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి) ః అధ్యక్షా తమ ద్వారా మంత్రి గారిని కోరేదేమనగా, ఏ మేరకు సహాయ చర్యలు చేపట్టారనే విషయం మీద.. రైతులకు సహాయం జనరల్‌గా, ఎవరిపేరు మీద అయితే భూమి పట్టా ఉందో వారినే అసలు రైతుగా గుర్తించి వారికి సహాయం చేస్తున్నాం. కాని ప్రాక్టికల్‌గా చూస్తే భూమి కలిగిన రైతుకంటే, ఆ భూమిని కౌలుకు తీసుకోవడం ద్వారా వ్యవసాయం చేసుకుంటున్న కౌలు రైతులే ఈ రాష్ట్రంలో ఎక్కువుగా ఉన్నారు. అటువంటి వారికి మనం ఇచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ కాని, నష్ట పరిహారం గానీ వారికి నేరుగా అందే విధంగా ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపడుతుంది అనేది ఒకటి కాగా, పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచేందుకు జిల్లా నుండి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని ఇన్‌స్యూరెన్స్ పాలసీ అందించే సదుపాయం పెట్టారు. దానిని ఏరకంగా అమలు చేస్తున్నారు, ఎన్ని గ్రామాలు ఇంత వరకు గుర్తించారు, గుర్తిస్తే ఏరకంగా గుర్తించారు. ఇన్‌స్యూరెన్స్ పాలసీని applicable చేస్తున్నారా లేదా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మంత్రిగారు..

శ్రీ నిమ్మకాయల చినరాజప్ప (పెద్దాపురం)ః అధ్యక్షా పది రోజుల్లో రెండు విడతలుగా రికార్డు స్థాయిలో వర్షం కురిసింది, పెద్ద నష్టం జరిగింది. మన గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారులందరిని అప్రమత్తం చేయడం, మంత్రులను అక్కడకు పంపడం, ముఖ్యమంత్రి గారు కూడా స్వయానా మూడు రోజుల పాటు అక్కడే ఉండి పరిశీలించడం జరిగింది. నష్టపోయిన ప్రజలందరు కోలుకునే విధంగా ఏదైతే చర్యలు చేపట్టాల్సి ఉందో అన్నీ చర్యలు చేపట్టారు. సభ్యులు రామకృష్ణ గారు చెప్పినట్లు చేనేత కార్మికులకు సంబంధించి 50కేజీల

బియ్యం, 1కేజీ చక్కెర, 1కేజి కందిపప్పు, పామాయిల్, బట్టలకు రూ.2000/– యివ్వడం జరిగింది. నష్టపోయిన మగ్గాలకు కూడా నష్టపరిహారం ఇవ్వడం జరుగుతోంది. పంటనష్టం, enumeration, Agriculture, Revenue అధికారులతో కూడా త్వరలోనే చేయించడం జరుగుతుంది. అలాగే గౌరవ సభ్యురాలు శ్రీమతి డి.ఎ.సత్యప్రభ గారు కోరిన విధంగా ఇరిగేషన్ ట్యాంక్స్ రిపేర్స్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారని వారు కోరిన విధంగా ఇరిగేషన్ ట్యాంక్స్ రిపేర్ పనులు చేపించేందుకు అధికారులకు తప్పకుండా ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. ఇల్లు కూలిపోయిన వారికి నష్టపరిహారం అందించడం, కేంద్రానికి నివేదిక అందచేయడం జరిగింది. అలాగే గౌరవ సభ్యులు రామానాయుడు గారు చెప్పిన విధంగా పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద ఎత్తున పంట నష్టం జరిగినందున, ఆ నష్టాన్ని పూడ్చేందుకు చర్యలు తీసుకోవడమైనది. ఇన్‌పుట్ సబ్సిడీని కూడా సాధ్యమైనంత త్వరలోనే అందజేయడం జరుగుతుంది. తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు జరిపేందుకు కేంద్రప్రభుత్వానికి రాసి అనుమతులు కూడా తీసుకోవడం జరిగింది. పంటనష్టం బీమా అందచేయడం జరుగుతుంది. గౌరవ సభ్యులు రాజేంద్రప్రసాద్ గారు కోరిన విధంగా ఇన్‌పుట్ సబ్సిడీ, నష్టపరిహారం నిజమైన రైతులకు నేరుగా చేరేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

MR. SPEAKER : Now, Question No.1763, Minister for Civil Supplies, దయచేసి Cooperate చేయండి, చాలా పెద్ద అజెండా ఉంది, Minister for Civil Supplies...

ప్రశ్న నెం. 1763 (33)

సభ్యులు, సర్వశ్రీ

వై. విశ్వేశ్వర రెడ్డి, శెట్టిపల్లి రఘురామిరెడ్డి, జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్యేలు.

గౌరవ నీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి ప్రభుత్వం ఏవైనా మార్గదర్శకాలను జారీ చేసిందా?

ఆ) కేంద్ర ప్రభుత్వం లెవీ విధానాన్ని రద్దు చేసిన విషయం వాస్తవమేనా ?

ఇ) అయితే ప్రభుత్వం నిర్ణయించినట్లుగా ధాన్యాన్ని సేకరించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ఈ) ఇప్పటి వరకు ఎన్ని మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడమయింది ?

పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పి.సునీతమ్మ) సమాధానం:

అ) అవునండి. 2015-16 కెఎంఎస్‌లో ఖరీఫ్ మరియు రబీ కాలాల్లో 54 లక్షల మెట్రిక్ టన్నులను సేకరించడానికి ఉత్తర్వులను జారీ చేయడమయింది. రైతులు ఇవ్వజూపిన ధాన్యం పరిమాణాన్నంతటినీ ప్రభుత్వ ఏజెన్సీలు కొనుగోలు చేసాయి.

ఆ) అవునండి.

ఇ) 1397 పిపిసీలను (ధాన్యం సేకరణ కేంద్రాలను) ప్రారంభించాలని ప్రతిపాదించడమయింది. ఇప్పటికే దాదాపు 709 పిపిసిలను ప్రారంభించడమయింది. 7.50 కోట్ల గోనె సంచులు అవసరమవుతాయి. 5.00 కోట్ల గోనె సంచులు అందుబాటులో ఉన్నాయి. మిగిలిన వాటిని దశల వారీగా సిద్ధం చేయడమవుతుంది. పిపిసిల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమయింది. నిధుల అవసరత రూ.**4350**కోట్లు. నిధులను ఆర్‌బిఐ నగదు పరపతి నుండి భరించడమవుతుంది. ఎంఎస్‌పి, ప్రమాణాలు, పిపిసిలు ఉన్న ప్రాంతం గురించి విస్తృతంగా ప్రచారం చేయడమయింది. సేకరణ నిర్వహణల అమలు సమాచారాన్ని నిక్షిప్తం చేయడానికి సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసి, 2014-15 కెఎంఎస్ నుండి అమలు చేయడమయింది.

10.10AM.

ఈ) సేకరణ నిర్వహణల సమాచారాన్ని భద్రపరిచే సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసి, కెఎంఎస్ 2014-15 నుండి వాడుకంలోకి తేవడమయినది. రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా ఆన్‌లైన్ బదిలీ ద్వారా 48 గంటల లోనే చెల్లింపులు జరపబడును. రాష్ట్రంలో ఎస్‌డబ్యుసి, సిడబ్యుసి, ఎఎంసి, ఎపిఎస్‌సిఎస్‌సిఎల్ మరియు పెట్టుబడిదారులు మరియు ప్రైవేటు గోదాములతో కలిపి రాష్ట్రంలో 40 లక్షల మెట్రిక్ టన్నులకు నిల్వ స్థలం అందుబాటులో ఉంది.

MR. SPEAKER: Now Question No. 1831, Minister for Agriculture.

ప్రశ్న నెం.1831 (34)

సర్వశ్రీ
రమణమూర్తి బగ్గు,
అశోక్ బెందలం,

అప్పలనాయుడు కొండపల్లి,
బొబ్బిలి చిరంజీవులు – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) శ్రీకాకుళం జిల్లాలో ఉద్యానవన క్లస్టరును ఏర్పాటుచేయడం కోసం ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా?

ఆ) అయితే, సదరు క్లస్టరును ఏర్పాటుచేయడానికి విధివిధానాలేమిటీ?

ఇ) శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వంటి వెనుకబడిన జిల్లాలలోని రైతులను ప్రోత్సహించే నిమిత్తం సబ్సిడీని పెంచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

ఈ) పిపిపి ప్రాతిపదికపై ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో ఉద్యానవన క్లస్టర్లను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుగారి) సమాధానం:

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) లేదండీ.

ఈ) లేదండీ.

మిస్టర్ స్పీకర్: రమణమూర్తిగారు.

శ్రీ బగ్గ రమణమూర్తి (నరసన్నపేట): అధ్యక్షా, మన రాష్ట్రంలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టడం చాలా సంతోషకరం. రూ.14 వేల కోట్లతో వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దాంట్లో అధిక భాగం హార్టీ కల్చర్‌కు కేటాయించడం చాలా సంతోషకరం. మరి ఇవాళ హామీలు ఇవ్వనప్పటికీ ఉద్యానవన పంటలకు ఎకరానికి రూ.10,000 ఆర్థికసాయం చేయడంతో రైతాంగానికి ఎంతో ఊరట కలిగించారు. ఇవాళ రైతులకు రూ.670 కోట్లు పంట బీమాతో కలిపి

వ్యవసాయ రైతులను ఎలా ఆదుకోవాలో, అదేవిధంగా రైతుల పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో నిరూపించారు. హార్టీకల్చర్ అనేది రాష్ట్ర ఆదాయంలో చాలా ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఇవాళ ఫిషరీస్ తర్వాత హార్టీకల్చర్‌కే ఎక్కువ ప్రాముఖ్యత ఉంది. ఈ హార్టీకల్చరకు రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలలో అనువైన ప్రాంతాలున్నాయి, మెట్ట భూములున్నాయి. అయితే ఇప్పటికే రాయలసీమ ప్రాంతంలో ఉన్న ఉద్యానవన పంటలను కాపాడేందుకు 2 టి.ఎం.సీ.ల నీళ్లు ఇచ్చి, ఇవాళ చీనీ తోటలను రక్షించడలో గానీ, లేదా బోరు బావులను రీచార్జ్ చేయడంలో గానీ ప్రభుత్వం చూపించే చొరవకు రాయలసీమ రైతాంగానికి ఆనందదాయకమైన విషయం.

మా ఉత్తరాంధ్ర ప్రాంతానికి వచ్చేటప్పటికి.. ప్రతిపక్షం లేదు కాబట్టి నేను చెప్పాలి. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం జిల్లాను మర్చిపోయే పరిస్థితి ఉంది. కారిడార్ వస్తే విశాఖపట్నం – చెన్నై కారిడార్, దాంట్లో శ్రీకాకుళం కలిపి ఉంది. కారణమేమంటే కలిసున్న రాష్ట్రంలో శ్రీకాకుళం చివర అయిపోయింది. ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత కూడా శ్రీకాకుళం జిల్లాను మర్చిపోయే పరిస్థితి రాకుండా చూడాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుకొంటున్నాను. ఇవాళ వ్యవసాయానికి సంబంధించి హార్టీ కల్చర్ ఏదైతో ఉందో, రాయలసీమ ప్రాంతానికి డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి 10 ఎకరాల వరకూ 90 శాతం సబ్సిడీ ఇచ్చారో, అదేవిధంగా మా ఉత్తరాంధ్ర ప్రాంతానికి కూడా 90 శాతం సబ్సిడీ ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతూ, హార్టీకల్చర్ క్రాప్‌ని అభివృద్ధి చేసినప్పుడే మా తాలూక జీవన విధానం మారుతుంది. అలాగే ప్రత్యేకమైన హార్టీకల్చర్ క్లస్టర్స్ పెట్టి హార్టీకల్చర్‌ను అభివృద్ధి చేసి, ఉత్తరాంధ్రపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలి.

మిస్టర్ స్పీకర్: ఓకే. మినిష్టరు గారూ.

శ్రీ బగ్గు రమణమూర్తి: అధ్యక్షా, నాకు ఒక్క నిమిషం అవకాశం ఇవ్వాలి. ఇలా చూసుకుంటే ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వస్తుంది. ఒకపక్క శ్రీకాకుళం జిల్లా, భావనపాడులో పోర్టు వస్తుంది. ఇవాళ ఎగుమతులకు కూడా చాలా అనుకూలమైన పరిస్థితి ఏర్పడుతుంది. అనుకూలమైన పరిస్థితి వచ్చినప్పుడు హార్టీకల్చర్‌ను అభివృద్ధి చేయాలి. అందువలన ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టిపెట్టి, హార్టీకల్చర్ హబ్‌లను ఏర్పాటుచేయడం గానీ, రాయలసీమ ప్రాంతంలో ఇచ్చినట్టుగానే, మా ఉత్తరాంధ్ర ప్రాంతానికీ కూడా ఎటువంటి తేడా లేకుండా చూడాలని, ఇక్కడ భూగర్భ జలాలు, నదులున్నాయి. వాటిని ఉపయోగించుకున్నట్లయితే ఈ ఉద్యానవన పంటలను అభివృద్ధి చేసుకుని మా జీవన ప్రమాణాలను పెంచుకొంటాం. మాపైన ప్రత్యేకమైన దృష్టిని సారించమని ప్రభుత్వానికి, (బెల్) గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. (మైకు కట్‌చేయబడింది)

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట) ः అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో 65,000 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగుబడిలో ఉన్నాయి. జీడిమామిడి, కొబ్బరి, మామిడి, పామాయిల్, అరటి, పైనాపిల్, కూరగాయలు వీటన్నింటికీ కూడా ఒక్క శ్రీకాకుళం జిల్లా వరకు చూసుకుంటే రూ.12.15 కోట్లులు సబ్సిడీతో ఈ ఉద్యానపంటలకు కేంద్రం నుండి రాష్ట్రం నుండి ప్రభుత్వం అందించడం జరుగుతోంది. నార్మల్‌గా స్టేట్ ప్లాన్‌లో రూ.7 కోట్లు కేటాయించడం జరిగింది. MIDH ద్వారా రూ.4 కోట్లు, NMOOP ద్వారా రూ.50 లక్షలు, RKVY ద్వారా రూ.50 లక్షలు, Cashew nut, Coconut Development Board కింద రూ.15 లక్షలు, మొత్తం చూసుకుంటే రూ.12.15 కోట్లు ఒక్క శ్రీకాకుళానికి అందించడం జరిగింది.

విజయనగరం జిల్లాకు రూ.10 కోట్లు, విశాఖపట్టణం జిల్లాకు కూడా రూ.12 కోట్లు. ఆవిధంగా 3 జిల్లాలకు కూడా కేంద్రం నుంచి రాష్ట్రం నుంచి అందించే సబ్సిడీ ప్యాటర్న్ ఈవిధంగా ఉంది. ఒక్క అనంతపుర్ జిల్లాకు మాత్రం 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరిగింది. మిగిలిన జిల్లాలకు ఇంతవరకూ ప్రభుత్వం నిర్ణయం ఇంకా తీసుకోలేదు. ఉన్న ప్యాటర్న్ మాత్రం ఈవిధంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ः అప్పలనాయుడుగారు.

శ్రీ కొండపల్లి అప్పలనాయుడుः అధ్యక్షా, విజయనగరం జిల్లాలో పంటలన్నీ కూడా వర్షాధారంతోనే ఉన్నాయి. అక్కడుండే రైతులు ఈ హార్టీకల్చర్ మీదే ఎక్కువ ఆధారపడి ఉన్నారు. ముఖ్యంగా విజయనగరంలో చూసుకుంటే లక్ష హెక్టార్లలో మామిడి తోటలున్నాయి. అలాగే సుమారు 30,000 నుంచి 40,000 హెక్టార్ల వరకూ అరటి పండించే రైతులున్నారు. వీళ్లందరికీ కూడా ఒక క్లస్టర్‌లోకి తీసుకొని వచ్చి, ఈరోజు మన ప్రభుత్వం, మన ముఖ్యమంత్రిగారు, మన అగ్రికల్చర్ మినిష్టరుగారు కూడా చాలా ఎక్కువగా హార్టీకల్చర్ రైతులను ఆదుకొంటున్నారు. ఎందుకని అంటే ఈరోజు అగ్రికల్చర్ బడ్జెట్‌ను పెట్టిన ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వం కాబట్టి, ఆవిధంగానే హార్టీకల్చర్ మీద ఆధారపడుతున్న జిల్లాల్లో ముఖ్యంగా విజయనగరంలో అయితే మామిడి, అరటి పంటలున్నాయి. హుదుద్ తుపాన్‌లో కూడా మనం రూ.10,000 లు ఇచ్చి ఆ కుటుంబాలన్నిటినీ ఆదుకోవడం జరిగింది. మీద్వారా ప్రభుత్వాన్ని నేను ఒకటే కోరుకొంటున్నాను. ఏదైతే ఈ perishable goods ఉన్నాయో, వాటికి సబ్సిడీ ఇచ్చి, అలాగే డ్రిప్ ఇరిగేషన్‌లో కూడా సబ్సిడీ ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకొంటున్నాం. అదేవిధంగా మార్కెటింగ్ కూడా చేయించడానికి మనం రైతుల పక్షాన ఉండి చేస్తే రైతులు ఆర్థికంగా బాగుపడతారని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకొంటూన్నాను. అలాగే ఏదైతే ఈ perishable goods ఉన్నాయో, through market yards ద్వారా మార్కెటింగ్ చేయగలిగితే

బాగుంటుంది. ఒకసారి చూసుకుంటే, విజయనగరం జిల్లాలో మామిడి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. దిల్లీ, కోల్‌కతా, అలాగే ఒడిశా నుంచి మర్చెంట్‌లు వచ్చి కొనుక్కొని వెళ్లిపోవడం వలన రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతోంది. 365 రోజులూ పనిచేసే రైతులకు అన్యాయం జరుగుతోంది కాబట్టి, మీ ద్వారా ప్రభుత్వానికి అభ్యర్థిస్తున్నాను. ఏదైతే ఈ perishable goods - మామిడి గానీ, అరటి గానీ ఖచ్చితంగా through market yards ద్వారా రూట్ చేస్తే, ఈ దళారీ వ్యవస్థ పోయి రైతుకు లాభదాయకంగా చేరుతుందని మీద్వారా కోరుకొంటున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారూ.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు: అధ్యక్షా, గౌరవ సభ్యులు అప్పలనాయుడుగారు అడిగినదానికి జీడిమామిడి, కొబ్బరి, కూరగాయలు, అదేవిధంగా పైనాపిల్ రైతుల కొరకు NABARD వారి సౌజన్యంతో Farmer Producer Organizations ను నెలకొల్పి తద్వారా ఉత్పత్తులకు కూడా మంచి రేటు వచ్చే విధంగా ప్రభుత్వం సంకల్పించడమైనది. శ్రీకాకుళం జిల్లాలో ఉద్యాన పంటలన్నీ క్లస్టర్ విధానంలో అమలుచేయడం కూడా జరుగుతోంది. ఈ క్లస్టర్ పద్ధతిలోనే కొత్తగా మామిడి, జీడిమామిడి, అరటి, బొప్పాయి తోటల పెంపకం ఉద్యానవన శాఖ ద్వారా కుడా ప్రోత్సహించబడుతుంది. పాతబడిన, కాలంతీరిన మరియు కాపురాని మామిడి తోటలను పునరుద్ధరించటం, అలానే Canopy Management పద్ధతిలో కూడా జీడిమామిడి తోటల పునరుద్ధరణకు కూడా చర్యలు తీసుకొంటున్నాం.

డ్వాక్రా గ్రూపుల ద్వారా కూడా క్లస్టర్ విధానంలో shade net లను నిర్మించుకోవడానికి, ప్రోత్సహించడానికి కూడా కలెక్టర్లను కోరడం జరిగింది. అదేవిధంగా మార్కెట్ల ద్వారా కూడా ఏదైతే రైతులు తీసుకొచ్చే కూరగాయలు గానీ, పండ్లు గానీ, వీటన్నిటికీ కూడా మార్కెట్ ద్వారా ఈరోజు e-platforms ను కొన్ని సెలెక్టివ్‌గా పెట్టాము.

10.20AM

365 days ఏవైతే transactions ఉంటున్నాయో, వాటిని ఈ-ప్లాట్‌ఫామ్ ద్వారా రాష్ట్రంలో గానీ, ఇతర రాష్ట్రాల్లో ఉండేవాళ్ళు పార్టిసిపేట్ చేసేందుకు కూడా విధానాన్ని అమలు చేస్తున్నాం.

MISTER SPEAKER : Question No.2023, Minister for Civil Supplies.

ప్రశ్న నెం.2023 (35)

సర్వశ్రీ
పి. విష్ణుకుమార్ రాజు,
డా. ఆకుల సత్యనారాయణ, ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన పౌర సరఫరాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఒకే ఇంటి నంబరు మీద రెండు రేషన్ కార్డులు ఉండరాదని ఏదేని నియమం ఉందా;

ఆ) పట్టణ ప్రాంతాలలో తగినన్ని గృహాలు లేని కారణంగా సింగిల్ డోర్ నంబరులో రెండు లేదా మూడు కుటుంబాలు కలిసి నివసిస్తున్నందున అట్టి కుటుంబాలు రేషన్ కార్డులను పొందలేకపోతున్నాయన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఇ) ఒంటరి జీవితాన్ని గడుపుతున్న మహిళ రేషన్ కార్డులను పొందలేకపోతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ?

ధరల పర్యవేక్షణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత) :

అ) లేదండీ,

ఆ) ఒకే ఇంటి నెంబరులో వేర్వేరు కుటుబాలకు కార్డులివ్వడం జరిగింది.

ఇ) లేదండీ. కానీ రాష్ట్రంలో ఐదు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదువందల తొమ్మిది వంటరి మహిళలకు కార్డులు కూడా ఇవ్వడం జరిగింది. విశాఖపట్నం సర్కిల్-1లో 2837 మందికి ఇచ్చాము, సర్కిల్-2లో 1759 మంది ఒంటరి మహిళలకు కార్డులివ్వడం జరిగింది. సర్కిల్-3 6869 మంది ఒంటరి మహిళలకు కార్డులున్నాయి. ఇంకా అవసరమైతే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

మిస్టర్ స్పీకర్ : రాజు గారూ...

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు ఆదేశం ఇచ్చినప్పటికీ విశాఖపట్నంలో ఒంటరిగా ఉంటున్న మహిళలకు రేషన్ కార్డులు చాలా మందికి లేవు. చాలా కంప్లైంట్స్ వచ్చాయి. ఒంటరి మహిళలే కాకుండా, ఒంటరిగా జీవితం గడుపుతున్న పురుషులకు కూడా ఒక్కళ్ళే ఉంటున్నారన్న కారణంగా రేషన్ కార్డులివ్వడం లేదు. దానిమూలాన, వాళ్ళకు పెన్షన్ కూడా రావడంలేదు. అదొక సీరియస్ ప్రాబ్లమ్. తరువాత ఒక కుటుంబంలో భార్య, భర్త, తల్లి, తండ్రి అందరూ కలిసి ఉంటున్నప్పుడు, దురదృష్టవశాత్తు తండ్రి, భర్త పోయి, ఇద్దరు

మహిళలు కలిసి ఉంటున్నప్పుడు వాళ్ళకి రేషన్ కార్డులు సపరేట్‌గా లేని మూలాన వాళ్ళకి పెన్షన్ రావడం లేదు. ఇది కూడా ఎన్నో సార్లు అక్కడి అధికారులనడిగితే, ఒకే కార్డులో ఇద్దరూ ఉంటున్నప్పుడు పెన్షన్ ఇవ్వడానికి మాకు రూల్స్ లేవు అని చెప్తున్నారు. కారణం, విడివిడిగా రేషన్ కార్డులు లేనందువల్ల. తరువాత, ఫింగర్ ప్రింట్స్ సరిగ్గా పడని మూలాన, అక్కడి వీ.ఆర్.ఓ.లు వచ్చి ఇస్తేనే గానీ వాళ్ళకు రేషన్ ఇవ్వటంలేదు.

అధ్యక్షా, చంద్రబాబు గారు చంద్రన్న కానుక ఇచ్చినప్పుడు మొత్తం అన్నీ కూడా కలిపి ఒకేసారి ఒకే బ్యాగులో కానుకగా ఇవ్వడం జరిగింది. సంతోషంగా ప్రజలందరూ కూడా చాలా ఆనందపడ్డారు, తీసుకున్నారు. కానీ, రెగ్యులర్‌గా ప్రతీ నెల తీసుకుని వెళ్ళేటప్పుడు మాత్రం ఆ పరిస్థితి లేదు. కారణం, రైస్ ఒకసారి ఇస్తారు, పప్పు ఇవ్వడానికి అప్పుడు మెటీరియల్ ఉండడం లేదు. కాబట్టి, ఈ రేషన్ తీసుకోవడానికి కనీసం పది రోజులు తిరగవలసి వస్తోంది. తరువాత, ప్రొద్దున నుండి సాయంత్రం వరకు టైమింగ్స్ పాటించడం లేదు. వాళ్ళకు ఏయే టైమింగ్స్‌లో ఇస్తారో... ప్రజలందరూ కూడా అక్కడ వెయిట్ చేసి, వెయిట్ చేసి... మన ప్రభుత్వమూ, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎంతో కష్టపడి మన ఆర్థిక పరిస్థితికి ఇబ్బంది ఉన్నాకూడా, ఎన్నో వేల రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గారికి, గౌరవ మంత్రివర్యులకు ఉంది. అయినప్పటికీ, ప్రజలో సంతృప్తి లేదు. అందుకని, గౌరవ మంత్రి గారిని నేను కోరేదేమంటే, అన్ని సరుకులూ కలిపి ఒకే సారి ఇస్తే, ప్రజల్లో చాలా బాగుంటుంది. తప్పనిసరిగా ఈ విధానం అవలంబించాలని మీద్వారా కోరుకుంటున్నాను. కొంత మందికి దురదృష్టవశాత్తూ ఫింగర్ ప్రింట్స్ పడడంలేదు. ఫింగర్స్ కూడా లేనివారికి సపరేట్‌గా ఎమ్మెల్యేలు రికమెండ్ చేసి మంత్రివర్యులకు గానీ, సంబంధిత అధికారులకు గానీ రాసినప్పుడు వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయవలసిన అవసరముందని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః రామకృష్ణబాబు.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు (విశాఖపట్నం తూర్పు)ః అధ్యక్షా, ఒకే ఇంటి నెంబరులో రెండు రేషన్ కార్డులు ఉండరాదని ఏదేని నియమం ఉందా అనడిగితే, మంత్రిగారు లేదని చెప్పడం జరిగింది. అదేరకంగా పట్టణ ప్రాంతాల్లో గృహాల కొరత కారణంగా ఒకే ఇంటి నెంబరులో రెండు, మూడు కుటుంబాలకు రేషన్ కార్డులున్నాయా అంటే లేదని చెప్పడం జరిగింది. ఒంటరి జీవితాన్ని నడుపుతున్న మహిళలకు రేషన్ కార్డులను పొందలేకపోతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అంటే కూడా లేదని సమాధానం చెప్పడం జరిగింది.

ఎందుకంటే, ముఖ్యంగా విశాఖ నగరంలో ప్రభుత్వ భూముల్లో నివసించే వారికి గానీ, సింహాచలం భూముల్లో నివసించే వారికి గానీ ఈరోజు వరకు డోర్ నెంబర్లు కూడా లేవు. ఒక

ఇంటి నెంబరు మీరు రెండు, మూడు కాపురాలున్న వాళ్ళకి..., ఆల్‌రెడీ జన్మభూమిలో కొత్త రేషన్ కార్డులివ్వడానికి, eligibility list ను జిల్లాలకు పంపడం జరిగింది. ఈ ఒకే ఇంటి నెంబరు మీద రెండు మూడు కాపురాలుంటున్న వాళ్ళ పేర్లన్నీ కూడా రిజెక్టెడ్ లిస్ట్‌లో ఉండడం జరిగింది. మా జిల్లా డి.ఎస్.ఓ. గారి దగ్గర లిస్ట్ ఉంది. అన్ని రేషన్ షాపులకు లిస్ట్ పంపారు. అవి రిజెక్టెడ్ లిస్ట్‌లో ఉన్నాయి. అదేరకంగా ఒంటరి జీవితం గడుపుతున్న మహిళలకి కూడా ఎన్నో సంవత్సరాల నుండి దరఖాస్తు చేసుకున్నప్పటికీ కూడా, వారి పేర్లు ఇప్పుడు రిజెక్ట్ చేసిన లిస్ట్‌లో ఉన్నాయి. అదేరకంగా కొత్తగా వివాహమైన దంపతులు రేషన్ కార్డులకి అప్లై చేసుకుంటే, అవికూడా రెజెక్టెడ్ లిస్ట్‌లోనే ఉన్నాయి. రేషన్ షాపుల దగ్గర ఈ-పాస్ మిషన్లు సరిగ్గా పనిచేయక రోజుల తరబడి జనాలు రేషన్ కోసం నిలబడుతున్న పరిస్థితి. 10-15 రోజుల క్రితం, కమీషనర్ గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. వారు కొత్త సర్వర్లు, ఎక్విప్‌మెంట్ బిగిస్తున్నామని చెప్పడం జరిగింది. వచ్చే నెల నుండి మాత్రం అటువంటి ఇబ్బందులు లేకుండా చూడవలసినదిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : సత్యనారాయణ గారూ...

శ్రీ ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి నగరం) : అధ్యక్షా, నేను నా నియోజకవర్గంలో తిరుగుతున్నప్పుడు కంటిన్యుయస్‌గా 'నాకు రేషన్ కార్డులు రావడంలేదయ్యా, ఆరునెలలయ్యింది, ఏడు నెలలయ్యింది' అనే మాట వినబడుతూ ఉంది. దీన్ని(రేషన్ కార్డులు ఇచ్చే ప్రాసెస్‌ను) ఒక కంటిన్యుయస్ ప్రాసెస్‌గా చేయాలి. ఎప్పుడో ఒకసారి ఎపిసోడిక్‌గా ఇస్తూ ఉంటే, మైగ్రేటెడ్ లేబర్‌కు ఇబ్బందవుతోంది. వాళ్ళ పాత కార్డు సరెండర్ చేస్తే, కొత్త కార్డు వెంటనే ఇచ్చేటట్లుగా రూల్స్ మార్చాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రెండవది, ఆరోగ్యశ్రీ బోగస్ కార్డులున్న వాళ్ళకి ఏదైనా ఇన్సెన్టివ్స్ ఇచ్చి, ఇప్పుడు మోదీ గారు give it up అని L.P.G. కి ఇచ్చినట్లుగా ఏమైనా పిలుపు ఇవ్వడానికి ఆస్కారమేమైనా ఉందేమో మంత్రిగారిని చూడమని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ...

శ్రీమతి పరిటాల సునీత (రాప్తాడు) : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ-పాస్ మిషన్లు సరిగ్గా పనిచేయక చాలా మంది వెయిట్ చేస్తున్నారని గౌరవ సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చారు. వేలిముద్ర పడక ఇబ్బందులొస్తున్నాయని, ఐరిష్ మిషన్‌ను కూడా అక్కడ పెట్టడం జరిగింది. ఐరిష్ ద్వారా ఇస్తున్నాం. ఐరిష్ కూడా పనిచేయకపోతే, అక్కడ ఉండే వీఆర్వో వేలిముద్ర ద్వారా రేషన్ ఇప్పిస్తున్నాం. రాష్ట్రంలో ఈ నెలలో వేలిముద్రలతో 95 శాతం ఈ-పాస్ మిషన్స్ ద్వారా, ఐరిష్ ద్వారా రేషన్ ఇవ్వడంజరిగింది. ఎవరైనా ఒకరిద్దరికి రాకపోతే, అదికూడా ఒక్క శాతం మాత్రమే ఉన్నారు. వాళ్ళకు కూడా వీఆర్వో ద్వారా ఇస్తున్నాం.

గతంలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు కూడా చాలామంది ఎఫ్.పి.షాపుల్లో డీలర్లు అవినీతి చేసిన విషయం ప్రతి ఒక్కరికి కూడా తెలిసిన విషయమే. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక్క బియ్యపు గింజ కూడా పక్కకు పోకుండా, పక్కదారి పట్టకుండా ఎవరైతే నిరుపేదలున్నారో, ఎవరైతే కార్డుదారులున్నారో అందరికీ ఇవ్వాలన్న ఆలోచనతో మన గౌరవ సీఎం గారు ఈ-పాస్ మిషన్లు పెట్టి చేస్తున్నారు. అధ్యక్షా, ఏదైనా కొత్త పథకం పెట్టినప్పుడు కొంచెం స్లోగా నడుస్తుంది. ఇప్పుడు సర్వర్‌లు పెట్టాం. జనవరి నెల నుండి చాలా ఫాస్ట్‌గా జరుగుతాయని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను.

ఇంకోవిషయం, రేషన్‌ను తీసుకోవడానికి దాదాపు 10-15 రోజులు పడుతుందని గౌరవ సభ్యులు తెలియజేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. రేషన్ తీసుకోవడానికి ఎఫ్.పి. షాపుకు వచ్చినప్పుడు, ఎవ్వరూ కూడా ఇబ్బంది పడకుండా, రెండుమూడు సార్లు వాళ్ళు తిరగకుండా ప్రతీ ఒక్కరూ వచ్చినప్పుడు సరుకులన్నీ కూడా వాళ్ళకు ఇవ్వాలనీ, 21 నుండి 26 తారీఖుల లోపు స్టాకును ఎఫ్.పి.షాపుల్లో పెట్టాలనీ, అప్పుడు అక్కడకు వచ్చిన రేషన్ కార్డుదారులు అన్ని సరుకులను ఒకేసారి తీసుకువెళ్తారని చెప్పారు. తప్పకుండా, ఒకటవ తారీఖు నుండి 20 వ తారీఖు వరకు వచ్చిన వాళ్ళందరికీ రేషన్‌ను ఇవ్వడం జరుగుతుంది. 21వ తారీఖు నుండి 30 వ తారీఖు లోపు గోడౌన్ నుండి తీసుకువచ్చి అక్కడ స్టాక్ కూడా నిలువ చేస్తామని తెలియజేస్తున్నాము. కిరోసిన్ కాకుండా మేమిస్తున్నటువంటి ఆటా, బియ్యం, చెక్కర వంటి సరుకులన్నీ ఒకే రోజు ఇస్తామని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. ఒంటరి వాళ్ళకి కూడా చాలమందికి రేషన్ కార్డులు ఇచ్చాం. దాదాపు 12 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వబోతున్నాం. కొత్తగా ఇవ్వబోయే రేషన్ కార్డుల్లో కూడా దాదాపు 2,30,000 ల మంది ఒంటరి మహిళలు, ఒంటరి పురుషులు ఉన్నారు. జనవరి రెండవ తారీఖునుండి కొత్త కార్డులను ఇస్తామని తెలియజేస్తున్నాను.

MISTER SPEAKER : Question No.1819, Minister for Health.

ప్రశ్న నెం.1819 (36) సర్వశ్రీ
జి.వి.ఆంజనేయులు,
డా.అప్పలనాయుడు కొండపల్లి,
డా. నిమ్మల రామానాయుడు - ఎం.ఎల్.ఏ.లు

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో గ్రామీణ వైద్య వృత్తికారులకు ఇస్తున్న శిక్షణను హఠాత్తుగా ఆపివేసిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, వారికి శిక్షణ ఇచ్చి, గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందించడానికి వీలుగా ధృవపత్రాలు జారీ చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

ఆరోగ్య, వైద్య & కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కామినేని శ్రీనివాస్) :

అ) శిక్షణను హఠాత్తుగా ఆపివేయలేదు.

ఆ) ప్రస్తుతం ఉన్న నియమావళి ప్రకారం ఈ విషయం పరిశీలనలో ఉన్నది.

10.30 AM

MR.SPEAKER: Anjaneyulu garu..... anybody. Yes, Appala Naidu garu.

డా.కొండపల్లి అప్పల నాయుడు : అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు వైద్య సేవలు ఎక్కువగా RMP Doctors అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతమే కాదు, tribal areas లో కూడా ఎక్కడైతే రవాణా సౌకర్యాలు లేవో అన్ని ఏరియాలలో కూడా RMP Doctors వైద్య సేవలు అందిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే నర్సింగ్ సిబ్బందికి గాని, ఆర్ఎంపీలకు గాని ఆధునిక చికిత్సా విధానాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా సేవలను మెరుగుపరిచేందుకు వైద్య, ఆరోగ్య శాఖ కసరత్తు చేయాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్ఎంపీలకు, నర్సులకు మంచి శిక్షణ ఇస్తే, వారికి చట్టబద్ధత కల్పిస్తే గ్రామీణ ప్రాంతాలలో standardsను పెంచినవారమవుతాం. వారికీ ఒక లైఫ్ అంటూ ఉంటుంది. అయితే గతంలో మన ప్రభుత్వం, పార్టీ కూడా ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. మీ ద్వారా ప్రభుత్వానికి, మంత్రి గారికి ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈరోజు ప్రతి జిల్లాలో కూడా మెడికల్ కాలేజీలు ఉన్నాయి. అలాగే Head Quarters Hospitals ఉన్నాయి. మెడికల్ కాలేజీలలో ఉండే వారికి ఈ ట్రైనింగ్ బాధ్యతలు అప్పజెప్పి వారికి ఖచ్చితంగా ఒక సర్టిఫికెట్ ఇచ్చి వారికి భద్రత కల్పిస్తే బాగుంటుంది. గ్రామీణ ప్రాంతంలో ఈరోజుల్లో mortality rates పెరుగుతున్నాయి. దానిని వీరి ద్వారా తగ్గించినవారమవుతాం. ఆర్ఎంపీలకు భద్రత కల్పిస్తే, వైద్య సేవలను అట్టడుగుస్థాయి వరకు తీసుకొన్నవారమవుతామని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

MR.SPEAKER: Minister garu.. Yes, Sathyanarayana garu.

డా. ఆకుల సత్యనారాయణ : సార్, స్వాతంత్రం వచ్చిన ఇన్నేళ్లకు కూడా గ్రామీణ ప్రాంతాలలో వైద్యసేవలు అంటే Health care delivery systems are not in place అనే మాట ఒక సాకుగా తీసుకొని quacksని development చేసే విధంగా చేస్తున్నామో అది పూర్తిగా సమర్థనీయం కాదు. గ్రామీణ ప్రాంతాలలో ఏవిధంగా Healthcare deliveries system చేస్తే బాగుంటుందో చూడాలి. వారు కూడా భారతీయులే. వారికి ఒకరకంగా వైద్యం, నగరాలలో ఉన్న పెద్దలకు ఒకరకంగా వైద్యం అన్నది తప్పు. Medical Graduate తయారుకావడానికి ఐదున్నర సంవత్సరాలు పడుతుంది. Basic education లేని వారికి ట్రైనింగ్ ఇచ్చి రోగులను వీరికి అప్పగించే విధంగా, సర్టిఫికేట్ ఇచ్చి చేయడం కూడా ప్రభుత్వం తరఫున చేస్తే న్యాయసమ్మతం కాదేమో అని నా అనుమానం. గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు పెరిగిన తరువాత there must be some system wherein they can reach the hospital in time. Basic Healthcare Systemను ఏవిధంగా మనం అభివృద్ధి చేయాలో దానిపై కూడా దృష్టి పెట్టాలని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

డా. నిమ్మల రామానాయుడు : అధ్యక్షా, ఈరోజు ఏదైతే గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి గత పది సంవత్సరాల పరిపాలనా కాలంలో విద్యా సౌకర్యాలు, వైద్య సౌకర్యాలు అడుగంటి పోయాయి. అదేవిధంగా గతప్రభుత్వం Corporate Hospitals పై చూపించిన ప్రేమ ప్రభుత్వ ఆసుపత్రుల మీద చూపించకపోవటం వలన గ్రామీణ ప్రాంతాలలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మీదృష్టికి తెస్తున్నాను. సరైన వసతులు లేని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లలేక, వేల రూపాయల ఫీజులు చెల్లించి ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లలేని పరిస్థితులలో, గ్రామీణ ప్రాంతాలలోఉన్న రోగులకు, స్థానికంగా ఉండే ఆర్ఎంపీ వైద్యులే దిక్కు. ఆర్ఎంపీ వైద్యులకు ఖచ్చితంగా శిక్షణ ఇప్పించి చట్టబద్ధత కల్పించినట్లైతే పూర్తిగా వారు రోగులకు సరైన వైద్యసౌకర్యాలు అందచేయగలుగుతారు. అదేవిధంగా ఎటువంటి వేధింపులు లేకుండా స్వేచ్ఛగా పనిచేయటానికి అవకాశం ఉంటుందని చెప్పి నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా డెలివరీ కేసులకు, అత్యవసర కేసులకు సంబంధించి సరైన రోడ్డు రవాణా సౌకర్యాలు లేని పరిస్థితులలో ప్రాథమిక కేంద్రాలలో కూడా వైద్యుల కొరత, సిబ్బంది కొరత ఉంది. వైద్యుల కొరత, స్టాఫ్ కొరతను గౌరవ మంత్రివర్యులు తీర్చినట్లయితే కొంతమేర గ్రామీణ ప్రాంతాలలో కూడ సరైన వైద్యం అందించే అవకాశం ఉంటుందని మీ ద్వార ఈ సందర్భంగా తెలియ చేసుకుంటున్నాను. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.2,50,000 వరకు మనం పెంచాం చాలా వ్యాధులకు చికిత్సను అందచేస్తున్నాం. కానీ ఇంకా ఆరోగ్యశ్రీ ద్వారానే వస్తూఉంది, ఆ విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

MR.SPEAKER: Yes, Minister for Health.

డాక్టర్ కామినేని శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ ట్రైనింగ్ అనేది 2009లో ప్రారంభించి 2012లో అపేసారు. Combined State లో 48,000 మందికి ఇచ్చారు, అందులో ఆంధ్రరాష్ట్రానికి 27,000 మందికి అయింది. రూ.1.75 కోట్ల ఖర్చుపెట్టారు. 2010 లో అప్పటి ప్రభుత్వం పాలసీని review చేయాలని అనుకొని ఆపేశారు. దానిపై మాకు Paramedics వారు representations ఇస్తే దాన్ని మేము ఇప్పుడు examination పెట్టాము. వాటిలో కొన్ని ఇష్యూలున్నాయి. అవిః

1) Legal issues of the programme have not been attended before starting the programme.
2) Review has to be done if there is any similar programme in any other State.
3) Impacts of training have not been examined so far scientifically.
4) Objectives and outcomes should be clearly laid down.
5) There is no monitoring system to monitor the training programme.
6) The ethical issue in rendering the training to be attended.
7) Paramedics Board is not authorized to conduct as there is no provision in the Act.

మనకు ఐదు బోర్డులు ఉన్నాయి. Medical, Dental, Pharmacy, Nursing and Paramedical Boards. ఇది ఏ బోర్డు క్రిందకు రాదు దానిని ఏవిధంగా చేయాలనేది ప్రభుత్వం examine చేస్తోంది.

MR.SPEAKER: Question No. 1804 Minister for Revenue.

ప్రశ్న నెం. 1804 (37)

శ్రీ గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఎమ్మెల్యే.

గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాయచోటి మునిసిపాలిటీలోని ఇండ్లులేని పేదలకు పట్టాలను జారీ చేయడం కోసం 40 ఎకరాలను గుర్తించిన విషయం వాస్తవమేనా;

ఆ) ఇప్పటివరకు ఇండ్ల పట్టాలు మంజూరు చేయబడిన వ్యక్తుల సంఖ్య ఎంత ; ఇంకా మంజూరు చేయాల్సి ఉన్న వ్యక్తుల సంఖ్య ఎంత;

ఇ) ఇతర అర్హులైన వ్యక్తులకు ఎప్పటిలోగా మంజూరు చేయడమవుతుంది?

**శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి (ఉప ముఖ్యమంత్రి -రెవిన్యూ) ఃఃః

ఇ) 2014-15 సంవత్సరంలో గోదాముల నిర్మాణం / నిర్వహణ, వేలం వేదికలు, రైతులకు సౌకర్యాలు, భూసార పరీక్ష ప్రయోగశాలలు మున్నగువంటి అభివృద్ధి పనుల కోసం రూ.39.32 కోట్లు మంజూరు చేయడమైనది. ఆ పనులు పురోగతిలో ఉన్నాయి.

2015-16 సంవత్సరంలో మార్కెటు యార్డులలో అభివృద్ధి పనుల కోసం రూ.26.98 కోట్లను కూడా మంజూరు చేయడమయింది. ఆ పనులు పురోగతిలో ఉన్నాయి.

ఈ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రశ్న నెం. 2001 లోని (డి) ఖండానికి సమాధానం

2014-15 సంవత్సరంలో మంజూరు చేసిన పనులను తెలిపే పట్టిక

వరుస సంఖ్య	జిల్లా పేరు	గోదాములు		సీఏ వేదికలు		రైతులకు సౌకర్యాలు, ఆర్ ఆర్ గ్రహాలు, మరుగు దొడ్డు, సీసీ రోడ్డు		భూసార పరీక్ష ప్రయోగశాలలు		ఇతరములు		మంజూరు చేసిన మొత్తం పనులు	
		సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)
1		3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	శ్రీకాకుళం	5	572.00			33	280.60	1	1.3			39	853.90
2	విజయనగరం					6	76.30	1	2.15			7	78.45
3	విశాఖపట్నం	1	118.00			12	98.23					13	216.23
4	తూర్పు గోదావరి	12	265.65	1	3.00	15	251.35					28	520.00
5	పశ్చిమ గోదావరి	14	916.00	5	114.00	13	239.00					32	1269.00
6	కృష్ణా	3	380.00			2	15.00					5	395.00
7	గుంటూరు											0	0.00
8	ప్రకాశం	1	128.00			16	97.35					17	225.35
9	నెల్లూరు	1	125.00									1	125.00
10	కడప					1	8.50			2	33.00	3	41.50
11	కర్నూలు					2	59.00			3	21.10	5	80.10
12	అనంతపురము									1	11.00	1	11.00
13	చిత్తూరు					2	117.00					2	117.00
	మొత్తం	37	2504.65	6	117.00	102	1242.33	2	3.45	6	65.10	153	3932.53

2015-16 సంవత్సరంలో మంజూరు చేసిన పనులను తెలిపే పట్టిక

వరుస సంఖ్య	జిల్లా పేరు	గోదాములు		సీఏ వేదికలు		రైతులకు సౌకర్యాలు, ఆర్ ఆర్ గ్రహాలు, మరుగు దొడ్డు, సీసీ రోడ్డు		భూసార పరీక్ష ప్రయోగశాలలు		ఇతరములు		మంజూరు చేసిన మొత్తం పనులు	
		సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)	సంఖ్య	మొత్తం (రూ.లక్షలలో)
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	శ్రీకాకుళం			1	30.00	1	20.00			2	23.00	4	73.00
2	విజయనగరం					3	57.00			2	33.5	5	90.50
3	విశాఖపట్నం											0	0.00
4	తూర్పు గోదావరి					3	44.5			2	131.00	5	175.50
5	పశ్చిమ గోదావరి									1	3.50	1	3.50
6	కృష్ణా					17	223.00			7	54.00	24	277.00
7	గుంటూరు	1	67.00	1	50.00	20	193.00			17	361.00	39	671.00
8	ప్రకాశం					2	16.00			7	40.70	9	56.70
9	నెల్లూరు			1	37.00	5	42.00					6	79.00
10	కడప									1	10.00	1	10.00
11	కర్నూలు	2	140.00	2	470.00	14	162.00			15	230.30	33	1002.30
12	అనంతపురము					1	50.00			4	10.00	5	60.00
13	చిత్తూరు					4	87.00			15	113.00	19	200.00
	మొత్తం	3	207.00	5	587.00	70	894.50	0	0.00	73	1010.00	151	2698.50

MR.SPEAKER: Ramesh Babu.

(ఈ సందర్భంలో గౌరవసభాపతి గారు పిలిచిన సభ్యులు అందుబాటులో లేనందున అధికారపక్ష సభ్యులు శ్రీ బి.సి. శ్రీ జనార్థన్ రెడ్డి తాను మాట్లాడడానికి మైక్ కావాలని గౌరవ సభాపతిని కోరగా గౌ.సభాపతి వారికి అనుమతించారు.)

శ్రీ బి.సి. శ్రీ జనార్థన్ రెడ్డి (బనగానపల్లె)ః ధన్యవాదాలు అధ్యక్షా. ఇక్కడ మార్కెట్ యార్డులలో వేబ్రిడ్జీలు లేవు. చాలామంది పేద రైతులు ప్రయివేటు వేబ్రిడ్జీల దగ్గరకు వెళ్లినప్పడు వారు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారు. పేద రైతులు అంతమొత్తంలో చెల్లించాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. మార్కెట్ యార్డుల ద్వారా వచ్చే ఆదాయం ద్వారా వేబ్రిడ్జీలు పెట్టే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా? మార్కెట్ యార్డు దగ్గర వేబ్రిడ్జీలను నిర్మిస్తే రైతులందరికీ బాగుంటుంది. ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం వద్ద ప్రతిపాదన ఉంటే తెలియజేయాలని మంత్రివర్యులను కోరుతున్నాను.

MR.SPEAKER : Anjaneyulu garu.

శ్రీ పులపర్తి రామాంజనేయులు (భీమవరం)ః అధ్యక్షా, మార్కెటింగ్ యార్డుల ద్వారా రైతులకు మేలు జరగాలనే ఆలోచనతో యార్డుల్లో గోడౌన్లు కట్టడం, రకరకాల సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నారు. Marketing Cess ద్వారా రైతుల నుంచి వేలకోట్ల రూపాయలను ప్రభుత్వం వసూలుచేస్తుంది. ఈ అమౌంట్‌తో యార్డు అభివృద్ధి కాకుండా రైతులకు పుంతరోడ్లు వేస్తే బాగుంటుంది. ఇవి చాలా ముఖ్యమైనవి. గతంలో వేశారు, మరలా ఈ సిస్టం తీసివేశారు. ఒక రైతు ఒక బస్తా ధాన్యాన్ని యార్డుకు తీసుకురావాలంటే రూ.60 నుంచి రూ.70 వరకు ఖర్చుచేయాల్సి వస్తుంది.

ఉ.10.40

పుంతరోడ్లను మార్కెట్ యార్డులలో మనం వేసినట్లైతే రూ.2.00లకే బస్తా ధాన్యం యార్డ్‌కు వచ్చే అవకాశముంటుంది. ఈ కొన్ని కోట్ల నిధులను పుంత రోడ్లకు ఉపయోగించినట్లైతే, రైతులకు మేలు జరుగుతుంది. దీన్ని చాలా ముఖ్యమైన విషయంగా ప్రభుత్వం ఆలోచన చేసినట్లైతే రైతులకు ఎక్కువ మేలు జరుగుతుందని మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః శ్రీ వేణుగోపాల్ రెడ్డి...

శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి (గుంటూరు పశ్చిమం)ః అధ్యక్షా, గుంటూరు మార్కెట్ యార్డుకు దాదాపు రూ. 2500 కోట్లు టర్నోవర్ పైచిలుకు ఉంది. గత సంవత్సరం

రూ.52కోట్లు ప్రభుత్వానికి రెవిన్యూ ఇచ్చాం. ఈ రోజు రూ.65కోట్లు నిర్దేశితంతో ముందుకువెళ్తోంది. ఈరోజు మిర్చియార్డ్ మీద ఆధారపడిన కార్మికులు దాదాపు 45000 మంది నివసిస్తున్నారు. వాళ్లకి ఉపయోగపడేటటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చెయ్యడానికి ఈ యార్డు నిధులను వినియోగించవచ్చా, లేదా? గుంటూరు మార్కెట్ యార్డ్ వచ్చిన దగ్గరనుంచి రూ.5కోట్లు తెలంగాణ యార్డులకీ, రూ.70కోట్లు ఆంధ్రప్రదేశ్‌లో మిగతా యార్డ్‌లకు డబ్బులిచ్చారు. ఆ డబ్బులను వెనక్కి తీసుకువచ్చి గుంటూరు యార్డ్‌కి ఇవ్వగలుగతారా, లేదా? ఇస్తే మంచిది. ఇకమీదట ఇటువంటి వాటిని నివారించాల్సిన అవసరమున్నది. ఎందుకంటే ఈరోజు ఆన్‌లైన్ సిస్టం వల్ల రైతుకి ఎంత రేటు వస్తుందో తెలియకపోవటం వల్ల రెవిన్యూ కూడా తగ్గిపోయేటటువంటి అవకాశం ఉండబట్టి, ఆ యొక్క సి.ఎం.ఎఫ్. అంటే ఈ రోజు సెంట్రల్ మానిటరింగ్ ఫండ్ కూడా 10 శాతం నుంచి 25 శాతం పెంచడం వల్ల లోకల్ మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఫండ్ నిర్వీర్యం అయిపోతోంది. లోకల్ మార్కెట్‌యార్డ్‌లో ఉన్న పాలక వర్గానికి ఏ రకమైనటువంటి హక్కులు మనం తగ్గిస్తున్నాం. సి.ఎం.ఎఫ్.ఓ. వల్ల ఇచ్చే నిర్దేశకాలేంటి? ఈరోజు ఇన్‌ఫ్రాస్ట్రకర్‌కు ఈ డబ్బులు ఉపయోగించ వచ్చా, లేదనేది క్లియర్‌గా చెప్పాలని నేను మంత్రిగారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు గుంటూరు మార్కెట్ యార్డ్ తరఫున అకౌంట్లో రూ.150కోట్లు డిపాజిట్... రెవిన్యూ ఉంది. ఆ రూ.150కోట్లలో రూ.40 నుంచి రూ.50కోట్లు గుంటూరు పట్టణంలోని మిర్చి యార్డ్ కార్మికులకు కావలసినటువంటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, తాగునీరు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సదుపాయాలను కల్పించడానికి ఈ డబ్బులను మీరు ఇవ్వడానికి సహకరించాలని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ः శివరామరాజు గారూ...

శ్రీ వి.వి.శివరామరాజు (ఉండి)ः అధ్యక్షా, ధన్యవాదాలు. మార్కెట్‌యార్డ్‌లకు గతంలో కొన్ని నిధులు కేటాయించి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద ఖర్చు పెడుతున్నారు. అవి చూసినట్లైతే గత ప్రభుత్వంలో ఆ నిధులన్నీ పూర్తిగా దుర్వినియోగమైనట్లు అనిపిస్తోంది. అక్కడ చేసే కళ్లాల ఏర్పాటు కానీ, గోడౌన్ల ఏర్పాటు కానీ ఎక్కడా కూడా నాణ్యత లేదు. గత ప్రభుత్వంలో చేపట్టిన పనులు కూడా ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఆ పనులను ఎవరు చేపడుతున్నారు? ఎందుకు చేపడుతున్నారు? ఆ అవసరాలేంటి? అనేది లేదు. ప్రభుత్వం దాని మీద రివ్యూ చేసి, గత ప్రభుత్వంలో చేసిన అనినీతిని కానీ, అక్రమాలు కానీ వెలికి తీసి వాటిని సరిచెయ్యమని, అదేవిధంగా ఇప్పుడు చేసే కన్‌స్ట్రక్షన్ అంతా కూడా నాణ్యత ప్రమాణాల పర్యవేక్షణలో జరిగేవిధంగా చూడమని చెప్పి కోరుతున్నాను. అదేవిధంగా మా ప్రాంతంలో ఆక్వా కల్చర్ ద్వారా, ప్యాడీ కల్చర్ సెస్ ద్వారా వస్తోంది. వచ్చిన సెస్‌లో కొంత ఆదాయాన్ని మాప్రాంతంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ఖర్చుపెట్టమని కోరుతున్నాను.

అదేవిధంగా, మార్కెట్‌యార్డ్‌లలో మనం రైతులకి లాభం చేకూర్చే విధంగా వినియోగదారులకి మనం మార్కెట్ ద్వారా ఈ-మానిటరింగ్ సిస్టమ్‌ని పెట్టి, అధిక ధరలను నియత్రించే వ్యవస్థ కింద ఏర్పాటు చేసి, వినియోగదారుల, అదేవిధంగా రైతు ప్రయోజనాలు కాపాడే విధంగా చర్యలు చేపట్టమని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి.శంకర్ (తంబళ్లపల్లె)ః ధన్యవాదాలు అధ్యక్షా, మాది చిత్తూరు జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం. గౌరవ మంత్రిగారు కూడా ఈ మధ్యనే జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమై నటువంటి పడమటి ప్రాంతమైన మదనపల్లి మార్కెట్‌యార్డ్‌కి రావడం జరిగింది. మా జిల్లాలో రెండు మార్కెట్‌యార్డులు ఉన్నాయి. ములకలచెరువు మార్కెట్‌యార్డ్, అదేవిధంగా మదనపల్లి మార్కెట్‌యార్డ్. అవి చాలా అధ్వాన్నమైన పొజిషన్లో ఉన్నాయి. మాకు టమోటా రైతులు ఎక్కువ. వారికి కనీస వసతులు లేవు. ఆ విషయాలన్నీ మంత్రిగారికి అన్నీ కూలంకషంగా వివరించడం జరిగింది. దయచేసి ములకలచెరువు మార్కెట్‌యార్డ్, మదనపల్లి మార్కెట్‌యార్డ్ రైతులు ఏదైతే కనీసవసతులు లేక, అక్కడ రోడ్డుపైనే టమోటా బాక్స్‌లు పెట్టుకోవడం జరుగు తున్నది. అక్కడ ఏ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. ఇంతవరకూ 40 ఏళ్లలో ఏ ప్రభుత్వమూ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. కాబట్టి, ములకలచెరువు మార్కెట్‌యార్డ్‌కి, మదనపల్లి మార్కెట్‌యార్డ్‌కి మౌలికసదుపాయాలు కల్పించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విన్నవిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ఃరాజేంద్రప్రసాద్‌గారూ...

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ఃఅధ్యక్షా, this is very important subject. ఎందుకంటే ఈ ప్రభుత్వం రైతు బడ్జెట్ ఏర్పాటు చేసుకుంటూ వ్యవసాయక సంబంధిత పరిశ్రమలను కూడా పెంపొందించాలంటే మార్కెట్‌యార్డ్‌ల యొక్క అవసరం, ఆవశ్యకత ఈ రాష్ట్రరైతాంగానికి ఎంతైనా ఉంది. ఈ దశలో ఉన్న మార్కెట్‌యార్డ్‌లను strengthen చెయ్యడం, రైతులకు ఉపయోగపడే లింక్ రోడ్లను అభివృద్ధి చెయ్యవలసిన అవసరం ఉంది. గతంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు for the first time in the history ఈ లింక్‌రోడ్లను అభివృద్ధి చేసే విధానం అమలు చేస్తూ లింక్‌రోడ్లను కాపాడుకుంటూ వచ్చాం. ఈ లింక్ రోడ్లను అభివృద్ధి చెయ్యకపోతే రెండు రకాల నష్టం ఉంది. ఒకటి ఆక్రమణ జరుగుతోంది. గతంలో 100 లింకులు ఉన్న రోడ్లన్నీ కూడా ఈరోజున 10 లింకులు కూడా లేకుండాపోయే పరిస్థితి వస్తోంది. తరువాత రైతు తాను పండించిన పంటను తీసుకు రావడానికి అవకాశం లేకుండా పోతోంది. డబ్బులు ఖర్చుపెట్టినా కూడా ఈరోజున తెచ్చుకునే పరిస్థితి లేకుండా అనవసరమైన వాజ్యాలకీ, వివాదాలకీ దారితీసే విధంగా గ్రామాలలో పరిస్థితి నెలకొంది.

రెండవది టెక్నాలజీ పెరిగింది. ఈరోజున రైట్‌మింగ్ స్టోరేజెస్ ద్వారా కానీ, కోల్డ్ స్టోరేజెస్ ద్వారా కానీ మనం పండించే పంటని కాపాడుకోవడం ఒక ఎత్తైతే, ధర వచ్చే వరకూ keep up చేసుకోవడం రెండవ అంశం. ఈ రెండింటికీ సంబంధించిన టెక్నాలజీని ఇప్పటివరకూ ఏదైనా గుర్తించిందా? ఆ టెక్నాలజీని ఎక్కడైనా ప్రవేశపెట్టిన అంశం ఏదైనా ఉందా? లేకపోతే ప్రవేశపెట్టబోతున్న ఆలోచన ఏదైనా ఉందా? ఎలాంటి టెక్నాలజీని మీరు ఉపయోగించబోతున్నారనేది మీ ద్వారా మంత్రివర్యులని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో సమాధానం చెప్పడానికి వ్యవసాయ శాఖ మంత్రిగారు గౌరవ సభాపతి అనుమతిని కోరారు)

MR.SPEAKER: Too many questions for Agriculture Minister. Now, Vishnu Kumar Raju garu.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజుః అధ్యక్షా, విశాఖపట్నంలో మా నియోజకవర్గంలో కూడా చాలా ఎక్కువ రైతు బజార్లు ఉన్నాయి. రైతు బజారు కేవలం ఎ.సి.షీట్‌తోనే ఉండాలా లేకపోతే అలాగే ఉండాలని రూల్స్ ఉన్నాయేమో నాకు తెలియదు. ఆ ఎ.సి.షీట్‌లను వాడినప్పటికీ, వర్షం వస్తే రైతులు పూర్తిగా తడిసిపోతారు. వారి మెటీరియల్ కూడా తడిసి పోతోంది. రాత్రిళ్ళు వాళ్లు పడుకునేందుకు ఎంత ఇబ్బంది పడుతున్నారంటే, బయటికి వెళ్లి పడుకుంటే ఇక్కడ మిగిలిపోయిన కూరగాయలు ఎవరైనా పట్టుకెళ్లిపోయే పరిస్థితి. రైతు బజార్లలోని చిరు వ్యాపారులకు కనీస సౌకర్యాలు కూడా ఉండవు. ఎంతో బాధాకరం. అందుకని గౌరవ మంత్రిగారిని నేను కోరేదేమంటే, రైతుబజార్లకు గ్రౌండ్‌ఫ్లోర్, ఫస్ట్‌ఫ్లోర్ అనే విధానం పెట్టి, కంప్లీట్‌గా ఆర్.సి.సి. స్లాబ్స్ వేస్తే తప్పనిసరిగా ఆ చిన్న చిన్న, చిరు వ్యాపారులకు మేలు కలుగుతుంది. నేను రాత్రిపూట రౌండ్స్ వేస్తాను. ఎందుకమ్మా ఇక్కడ పడుకున్నారంటే చేపలు పోతాయి, ఎత్తుకుపోతారు, తాగేసి వచ్చి పట్టుకుపోతున్నారు అని చెప్పారు. పాపం, రైతులు ఎంతో కష్టపడి పండించుకుని, అక్కడకి వచ్చి విశాఖపట్నంలో అమ్ముకుంటారు. దొంగతనం జరిగి వాళ్ల పంట పోతే, వచ్చే పాపాన్ని మన గౌరవ మంత్రివర్యులకి ట్రాన్స్‌ఫర్ చేసెయ్యమని నేను మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. తప్పనిసరిగా మీరు ఎంతసేపు రైతులకే కాకుండా విశాఖపట్నంలో ఉన్న, లేకపోతే ఇంక ఎక్కడైనా ఉన్న రైతుబజార్ల మీద కూడా చాలా సీరియస్‌గా దృష్టి సారించవలసిన అవసరం ఉంది. ఊరికి చాలామంది మన మంత్రివర్యులు కూడా వస్తారు. పైపైన షో. అంతా ఫొటోలు తీసుకోవడం, వెళ్లిపోవడం. ఇంతే జరుగుతోంది. ప్రాక్టికల్‌గా మీరు చూడండి. అసలు నాకైతే మంత్రివర్యులు ఎప్పుడూ ఫోన్లు ఎత్తరు. కాని వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు వారు మాత్రం మేము ఎక్కడో చిత్తూరు పర్యటనలో ఉన్నప్పుడు అక్కడ రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని చెప్పినపుడు మాత్రం వెంటనే ఫోన్ ఎత్తారు. అలాగే మా మంత్రి మాణిక్యాలరావుగారు, కామినేని శ్రీనివాస్‌గారు ఎత్తారు. నేను మీ ద్వారా కోరుకునేది ఏమిటంటే ప్రజలకి చాలామంది ప్రజాప్రతినిధులపై నమ్మకం ఉంది. కానీ

ఇక్కడ ఉన్న మంత్రులకు మాత్రం నమ్మకముండదు. ఫోన్లు చేస్తే ఫోన్లకు దొరకరు. ఐదు రోజులైనా దొరకరు.

(అధికార పక్ష సభ్యులు కొంతమంది బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్: గణేష్‌గారూ..

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): ధన్యవాదాలు అధ్యక్షా, రైతు బజార్లలో ముఖ్యంగా equilibrium లేదు. ముఖ్యంగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గంలోని ప్రజలందరూ కూడా చాలా deprive అవుతున్నారు.

మిస్టర్ స్పీకర్: గణేష్‌గారు, రాజు గారూ మీ ఇద్దరికీ తెలియజేసేదేమంటే నాకు తెలిసినంతవరకు మార్కెట్‌యార్డ్‌లు అగ్రికల్చర్ మినిస్ట్రీ పరిధిలోకి వస్తాయి. రైతు బజార్లు రెవిన్యూ పరిధిలోకి వెళతాయి. It does not come into this jurisdiction. అయితే ఈ మధ్య ఏమైనా కొత్తగా వచ్చాయా? అంతకు ముందు రెవిన్యూలో లేవా?

(కొందరు అధికార పక్ష సభ్యులు లేవు అని అన్నారు)

ఓ.కే.

10.50am

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ : దయచేసి south constituency లోనే ఒక రైతు బజార్ ఏర్పాటు చెయ్యమని చెబుతున్నాం. ఎందుకంటే density of the population ఎక్కువగా ఉంటుంది. సుమారు 5 లక్షల వరకు జనాభా ఉంది. కనీసం ఒక్క రైతు బజారుకు కూడా నోచుకోలేదు. ఈ ఉల్లిపాయలు గానీ, సబ్సిడీలో ఇచ్చేవి కేవలం కొన్ని నియోజకవర్గాల వరకు మాత్రమే పరిమితమైంది. ఈ నియోజకవర్గానికి ఏమి రాలేదు. అందువలన దయచేసి మీ ద్వారా మినిస్టర్ గారిని కోరుతున్నాం. ఒక రైతు బజార్‌ని immediate గా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. జైహింద్ .

మిస్టర్ స్పీకర్: పితాని సత్యనారాయణ గారూ.

శ్రీ పితాని సత్యనారాయణ (ఆచంట) : అధ్యక్షా, ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ పాలసీ మారిన తరువాత ఇది వరకు మార్కెట్‌లో రైస్ మిల్స్ ప్రొక్యూర్‌మెంట్ చేసిన తర్వాత cess మార్కెట్ యార్డ్‌కు వచ్చేది. కానీ, ప్రస్తుత విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న విధానంలో,

మార్కెట్ యార్డ్‌లు నిర్వీర్యం అయ్యే పరిస్థితులున్నాయి. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రధానంగా ప్యాడీకి సంబంధించి cess రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఏవిధంగా ఆ లోటును భర్తీ చేస్తుంది? రెండవ విషయం మార్కెట్ యార్డ్ నియోజకవర్గం యొక్క Delimitation అయిన తరువాత గత 5, 6 సంవత్సరాల నుంచి Delimitation పర్యవసానం వలన పాలక వర్గాలను సంబంధిత సభ్యులను ఎన్నుకోవాలంటే కొంచెం ఇబ్బంది పడే పరిస్థితి వచ్చింది. దానికి ఏరకంగా Delimitation నివృత్తి కలుగచేస్తారో చెప్పాలి. మరొక్క విషయం ఏమిటంటే మార్కెట్ యార్డ్ పేరు చెప్పి, ఏదైతే నిజమైన రైతులు పండించే పంటలను tie-up చేస్తామని చెప్పి గత ప్రభుత్వాలు చెబుతున్నాయి. ఈ ప్రభుత్వం చెబుతున్నా కూడా ఇంతవరకు మార్కెట్ tie up నిజంగా చేసి ఇవాళ ప్రత్యేకంగా సూపర్ మార్కెట్ లాంటి మార్కెట్‌లకు ప్రత్యేకంగా రైతులు పండించే పంటలను, ఏవిధంగా సౌకర్యం కల్పిస్తున్నారో, మార్కెట్ యార్డ్‌ల ద్వారా ఈ విషయాన్ని వ్యవసాయశాఖా మంత్రిగారిని కోరతున్నాం. Thank you.

MR SPEAKER : Minister for Agriculture.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు జనార్థనరెడ్డిగారు వే-బ్రిడ్జీల గురించి మాట్లాడారు. ఎక్కడైతే transactions ఎక్కువగా జరుగుతున్నాయో వే-బ్రిడ్జీ అవసరమున్న యార్డుల్లో గుంటూరు లాంటి మిర్చి యార్డుల్లో వే-బ్రిడ్జీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఆవిధంగా అవసరాన్ని బట్టి మార్కెట్‌యార్డులో transactions ని బేస్ చేసుకొని, need బేస్‌లో వే-బ్రిడ్జీలను తీసుకొనే అవకాశం ఉంది. రెండవది గౌరవసభ్యులు రామాంజనేయులు గోడౌన్సు, లింక్ రోడ్ల గురించి మాట్లాడారు. గతంలో 20శాతం లింక్ రోడ్స్ కేటాయించడం జరిగింది. ఇప్పుడు కూడా ప్రభుత్వం పరిశీలనలో ఉంది. అది త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. గౌరవసభ్యులు వేణుగోపాల్ రెడ్డిగారు మిర్చి యార్డుల్లో పనిచేసే కార్మికులు ఉన్నారో, ఆ కార్మికులకి వాళ్లు ఉండేటువంటి ప్రాంతంలో సిసి రోడ్సు గానీ, వాళ్లకు ఉన్న ఏదైతే needs infrastructure కావాల్సిన ఫండ్స్ ఇవ్వమని అడిగారు. ఇంతవరకూ మార్కెటింగ్ యార్డ్స్ నుంచి ఎక్కడైతే లోకల్‌లో పనిచేస్తున్న వారికి వారు ఉండేటువంటి నివాస ప్రాంతంలో ఇవ్వలేదు. అదేవిధంగా ట్రాన్స్‌ఫర్స్ విషయానికి వస్తే, ఇతర మార్కెట్ యార్డ్స్‌కు ఫండ్స్ ట్రాన్సఫర్ అయ్యాయని అన్నారు. తప్పకుండా వెనక్కి తీసుకోవడం జరుగుతుంది. CMF (Central Monitoring Fund) నుంచి కూడా ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లిపాయలకు దగ్గర దగ్గరగా 60కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. ఆ విధంగా CMF ను కూడా రైతులు గానీ, పేదవారు గానీ, మధ్యతరగతి కుటుంబాలు ఎక్కడైతే interaction అవసరం ఉందో వాటికి ఖర్చు పెట్టడం జరిగింది. శ్రీ వేటుకూరి వెంకట శివరామరాజు లింక్ రోడ్స్ గురించి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ గురించి అడిగారు. ఈరోజు మార్కెటింగ్ యార్డ్ అప్‌గ్రేడ్ చేయడానికి గానీ, అదేవిధంగా రైతుబజార్లను అప్‌గ్రేడ్ చేయడానికి ఫండ్స్ ఇమ్మిడియట్‌గా మంజూరు చేయడం జరుగుతుంది. శంకర యాదవ్ గారు, మదనపల్లి టమాట యార్డ్ గురించి అడిగారు. వాటికి

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు సంబంధించి వారికి ఇస్తున్నాం. ఇప్పుడు మదనపల్లి 50టన్స్ కోల్డ్ రూం శాంక్షన్ చేయడం కూడా జరిగింది. లోపల ఉన్నటువంటి రోడ్స్ గానీ, ఇవన్నీ డెవలప్ చేయనున్నారు. ఎస్టిమెషన్స్ వేయమన్నాం. వాటికి ఫండ్స్ ఇమ్మీడియట్‌గా శాంక్షన్ చేయడం కూడా జరుగుతుంది. గౌరవ సభ్యులు శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ లింక్ రోడ్స్ గురించి, ripening chambers, cold storage గురించి అడిగారు. రైతులు పండించినటువంటి పంటలు ధర లేనప్పుడు నిలువ పెట్టుకోవడానికి ripening chambers, cold storage లు మనం ఇస్తున్నాం. ఈరోజు మనం రాష్ట్రంలో 2014వ సంవత్సరంలో ఇప్పటివరకూ 190 మార్కెటింగ్ యార్డ్ పరిధిలో 298 యార్డుల్లో 7లక్షల 85 వేల టన్నుల సామర్థ్యం గల 1027 గోడౌన్సు ఉన్నాయి. 2014-15వ సంవత్సరానికి రూ.39కోట్ల 32లక్షల రూపాయలు వ్యయం తోటి మార్కెటింగ్ యార్డ్ ఫండ్ నుంచి 153 అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. అవి వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నవి. 2015-16వ సంవత్సరంలో రూ.26కోట్ల 98లక్షల రూపాయలతోటి 151 పనులు progress లో ఉన్నవి. మన చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం 2014-15 వ సంవత్సరంలో రూ. 56కోట్ల 47లక్షల వ్యయం తోటి గోడౌన్స్ గానీ, cold స్టోరేజ్‌లు గానీ, పండుటకు కావలసిన ripening chambers గానీ, ఉల్లిపాయల గోడౌన్స్ గానీ, ప్యాకింగ్ గదులకు సంబంధించినవి ఈ ప్రభుత్వం కేటాయించడం జరిగింది. తరువాత 2015-16వ సంవత్సరానికి కూడా గోడౌన్స్, కోల్డ్ స్టోరేజ్‌లకు రూ. 54 కోట్ల 10 లక్షల రూపాయలతోటి శాంక్షన్స్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈరోజు విష్ణుకుమార్ రాజుగారు రైతుబజార్లకి సంబంధించి అడిగారు. రైతు బజార్లు ఎక్కడైన అప్‌గ్రేడ్ చేయాల్సి ఉన్నా, మౌలిక వసతులు ఎక్కడ ఏర్పాటు చెయ్యాలన్నా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎక్కడ మీరు సమాచారం ఇచ్చినా ఇమ్మీడియట్‌గా ఎస్టిమేషన్స్ తయారుచేయిస్తాం. ఫండ్స్ కూడా ఇబ్బంది లేదు. ఇమ్మీడియట్ శాంక్షన్ ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా గణేశ్‌గారు కూడా రైతుబజార్ల గురించి అడిగారు. రైతుబజార్లో ఎక్కడ కోల్డ్ స్టోరేజ్ అవసరమున్నా ఇస్తున్నాం. అక్కడున్నటువంటి transactions బట్టి, అక్కడున్న యూటిలైజేషన్స్‌ను బట్టి కోల్డ్ స్టోరేజ్ గానీ, ripening chambers గానీ, అక్కడ ఉన్నటువంటి transactions బేస్‌లో ఎక్కడా కూడా ఇవ్వడానికి అభ్యంతరం లేదు. రైతు బజార్లన్నింటినీ అప్‌గ్రేడ్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీరు ఎస్టిమేషన్స్ వేసి పంపిస్తే, మా ఇంజనీర్లను ఇమ్మీడియట్‌గా పంపిస్తాం. ఎక్కడైనా మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి కూడా అభ్యంతరం లేదు. అదేవిధంగా గౌరవ సభ్యులు పితాని సత్యనారాయణ గారు ప్యాడీ కొనుగొలులో cess income reduce అయ్యే అవకాశం ఉందని delimitation లో యార్డ్స్ కూడా కొన్ని రెండు నియోజకవర్గాల్లో కలిసి ఉన్నాయన్నారు. ఇటీవలే గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక్కొక్క నియోజకవర్గానికి ఒక్కొక్క యార్డ్ కంపల్సరీగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నారు. అది త్వరలో department కు direction ఇచ్చి, ప్రతి నియోజకవర్గానికి కూడా ఒక మార్కెటింగ్ యార్డ్ ఉండాలని ప్రభుత్వం త్వరలో చర్యలు తీసుకోబోతుంది. అదేవిధంగా ప్యాడీ కొనుగొలులో కూడా cess మార్కెటింగ్ యార్డ్‌కు రాకుండా ఏదైతే ఉందో, అది కూడా ఒకసారి examine చేసి, ఆ cess ని ఏ దశలో మరలా

తిరిగి ప్రభుత్వానికి మార్కెటింగ్ యార్డ్‌కు రావాలో ఆవిధంగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారికి చిన్న సూచన ఏమిటంటే, తెలంగాణాలో all markets are regulated. A.P. markets regulated కాదు. Markets Regulate చేస్తే, అన్ని transactions మార్కెట్ ప్లాట్‌ఫామ్‌కి దొరుకుతాయి. Cess కూడా పెరుగుతుంది. దానివల్ల ఆదాయం పెరుగుతుంది.

Now Question No.2011 Minister for Medical & Health.

ప్రశ్న నెం. 2011(39)

శ్రీ రాచమల్లు శివ ప్రసాద రెడ్డి,
ఎమ్మెల్యే,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) విష జ్వరాల కారణంగా వైఎస్సార్ కడప జిల్లాలోని ప్రొద్దుటూరు పురపాలక సంఘంలో అనేక మంది మరణించిన విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడిందా ;

ఆ) మృతుల కుటుంబ సభ్యులకు నష్ట పరిహారం ఏదైనా ఇవ్వడమయిందా ; అయితే? ఆ వివరాలు తెలపండి ;

ఇ) నష్ట పరిహారం చెల్లించనట్లయితే, అందుకు కారణాలు తెలపండి ;

ఈ) సదరు పురపాలక సంఘంలో విష జ్వరాలను నివారించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు ఏమిటి?

డాక్టర్ కామినేని శ్రీనివాస్ (గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి) ఃఃః

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

శాసనసభ ప్రశ్న నెం. 2011 లోని (డి) ఖండానికి సమాధానం

1. రోగ వాహక వ్యాధులను నియంత్రించడానికి ప్రొద్దుటూరుతో సహా జిల్లా అంతటికీ డిఎం&హెచ్ఓ కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

2. రోగ వాహకాల వృద్ధి నియంత్రణ, పారిశుద్ధ్యం, పరిశుభ్రత విషయంలో డిఎం&హెచ్ఓ సమన్వయ పరచుకొని, ప్రొద్దుటూరు పురపాలక సంఘం మునిసిపల్ కమీషనర్‌కు తెలిపారు.

3. ప్రొద్దుటూరు మునిసిపాలిటీలో ప్రయోగాత్మకంగా పైరెత్రుమ్‌ను చల్లడమయింది.

4. పురపాలక ప్రాంతం, ఆ పరిసరాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడమయింది.

5. పైరెత్రుమ్‌ను సరఫరా చేయడమయింది మరియు మలేరియా సబ్ యూనిట్ అధికారి పనివారలను నియమించి, జ్వరాలు ఉన్న అన్ని ప్రాంతాలలో పైరెత్రుమ్‌ను చల్లించడమయింది.

MR. SPEAKER: Question No. 1953 is postponed at the request of the Member. Now the Question Hour is over.

Papers included in the agenda are deemed to have been laid on the Table.

PAPERS LAID:

1. "A copy of the 1st Annual Report of the Vizag Apparel Park for Export, for the Year 2004-05, as required under Section 619-A(3) of the Companies Act, 1956, along with the reasons for delay.
2. "A copy of G.O.Ms.No.68, Agriculture & Cooperation (AM.II) Department, dated 08.12.2015 (Gazette No. 95, dated 08.12.2015), as required under Section 33(5) of the Andhra Pradesh (Agricultural Produce & Livestock) Markets Act, 1966.

ఉ.11.00

జీరో అవర్

శ్రీ బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు)ః ధన్యవాదాలు అధ్యక్షా, రాయలసీమ సాగు నీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలన్న ఒక గొప్ప మనస్సంకల్పంతో గౌరవ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు గారు ఎంతగానో కృషి చేస్తున్న ఈ తరుణంలో నేను వారిని ఎంతో అభినందిస్తున్నాను. మా ఎమ్మిగనూరు నియోజకవర్గ రైతాంగానికి అత్యంత మేలు చేసే పులికనుమ సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన అటవీ అనుమతులు పెండింగ్‌లో ఉన్నాయని నేనుగత సమావేశాల్లో కూడా మంత్రివర్యుల దృష్టికి పలుమార్లు తీసుకురావడం జరిగింది. ఇంతవరకు దాని మీద ఏ చర్యలూ తీసుకోవటం లేదు. కీలకమైన ఈ పులికనుమ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 వేల ఎకరాలకు సాగునీరందే అవకాశముంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అటవీ అనుమతులకు ఎందుకు ఆలస్యమవుతుందో దాని మీద దృష్టి పెట్టి త్వరితగతిన అనుమ తులొచ్చేలా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, జీరో అవర్‌లో లేవనెత్తిన అంశాలకు సంబంధించి మాకు ఇప్పటి వరకు రిప్లైలు రావడం లేదు. దాని మీద కూడా దృష్టి పెట్టాలని నేను ఈ సందర్భంగా తమరి ద్వారా కోరుతున్నాను.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ డి.ఉమా మహేశ్వర రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ బొల్లినేని వెంకట రామారావు (ఉదయగిరి)ః ధన్యవాదాలు అధ్యక్షా, నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం బాగా వెనుకబడిన ప్రాంతం. ఈ మధ్య కురిసిన వర్షాల వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయి అందులో ముఖ్యంగా మినుములు, పెసర కంది, వరి, తమలపా కులు మరియు పొగాకు దాదాపు 85 శాతం మేరకు దెబ్బతిన్నాయి. అట్లాగే పంచాయతిరాజ్ రోడ్లు దాదాపు 400 కిలోమీటర్ల మేర దెబ్బతిన్నాయి. కాబట్టి ఈ విషయంలో తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని నేను మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకో వడం జరిగింది. తగు చర్యలు తీసుకోవటం జరుగుతుంది.

శ్రీ బి.సి.జనార్ధన రెడ్డిః ధన్యవాదాలు అధ్యక్షా, నా నియోజకవర్గంలో దాదాపు లక్షా 40వేల ఎకరాల పరిధిలో ఎస్ఆర్బిసి ప్రవహిస్తుంది. ఎస్ఆర్బిసి ఆయకట్టు ప్రాంతంలోని కాలువగట్లను స్టెంగ్తన్ చేయాల్సిన అవసరముందని నేను గతంలో చాలా సార్లు మంత్రివర్యులకు చెప్పడం జరిగింది. అట్లాగే ఆయకట్టు ప్రాంతంలో చెట్లు విపరీతంగా పెరిగిపోయినందువల్ల కాలువగట్లకు గండ్లు పడే అవకాశాలున్నాయి. అట్లాగే రైతులు తమ పొలాలకు వెళ్లే దారిలో విపరీతంగా చెట్లు పెరిగిపోయినందున రైతులు తమ పొలాలలకు వెళ్లే మధ్య దారిలో బోల్డర్స్ వచ్చి ఇబ్బందులు కలుగుతున్న పరిస్థితి కూడా ఉంది. మా ప్రాంతం మైనింగ్ ఏరియా కాబట్టి వాటిని తొలగించడానికి కూలీలతో అయ్యేపని కాదు కాబట్టి దానికి మిషన్లు అవసరమవుతాయి. పై ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జంగిల్ క్లియరెన్స్‌కు ఎంతో ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను. ఎన్ఆర్ఈజీఎస్‌కు సంబంధించి కొత్త గైడ్‌లైన్స్ వచ్చాయని తెలిసింది. అందులో భాగంగా జంగిల్ క్లియరెన్స్‌ను కూడా దృష్టిలో పెట్టుకొని దానికి ప్రాధాన్యతనిచ్చినట్లయితే రైతుల సమస్యలు తీర్చే అవకాశముంటుందని నేను గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ బి.అశోక్ (ఇచ్ఛాపురం)ః ధన్యవాదాలు అధ్యక్షా. శ్రీకాకుళం జిల్లా హార్టికల్చర్ క్లస్టర్స్‌కు సంబంధించిన ప్రతిపాదనల విషయంలో మంత్రి గారు లేదని చెప్పడం జరిగింది. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతం కొబ్బరి దిగుబడిలో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే వరసగా వచ్చిన తుపానుల కారణంగా పెస్ట్ ఇన్‌ఫెస్టేషన్స్ వల్ల రైతులు నష్టపోతున్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు ద్వారా క్లస్టర్స్ ఏర్పాటు చేసి మార్కెటింగ్‌ను పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుఃఅధక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎమ్.గీత (విజయనగరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, మా విజయనగరం పట్టణానికి తాగునీటి కొరకు రామతీర్థసాగర్ ప్రాజెక్టు నుండి 0.5 టిఎమ్‌సీలు ఇవ్వాలని 2006-07లో మునిసిపాలిటీ ఒక రిజల్యూషన్ చేసి పంపించడం జరిగింది. ఈనాడు మన ప్రభుత్వం రాష్ట్రంలో తాగునీటికి, సాగునీటికి చాలా ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడంలో చాలా ముందంజలో ఉంది. ఇరిగేషన్ మంత్రి గారు కూడా ఆ ప్రాజెక్టు నిర్మాణ ప్రగతిని చూసి2016 జూన్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. అయితే విజయనగ

రానికి మంచినీటిని అందించే పనులకు సంబంధించి కేవలం 35 శాతం మేరకే పనులు పూర్త య్యాయి. ఆ పనులకు సంబంధించిన కాంట్రాక్టర్‌ను టెర్మినేట్ చేయాలా లేక అతనినే కొనసా గించాలా అన్న విషయం ప్రభుత్వం వద్ద పెండింగులో ఉన్నట్లు తెలుస్తున్నది.

ఆ విషయంలో ప్రభుత్వం తొందరగా తగు నిర్ణయం తీసుకొని మా విజయనగరం మునిసిపాలిటీకి తొందరలోనే మంచినీటిని అందించడానికి అవసరమైన చర్యలు తీసుకున్నట్ల యితే రాబోయే 15 సంవత్సరాల పాటు మా విజయనగరం మునిసిపాలిటీకి త్రాగునీటి సమ స్యను లేకుండా చేసినట్లవుతుందనితెలియజేస్తూ ఆ విషయంలో తగిన చర్యలు తీసుకొని మా విజయనగరం ప్రజల దాహార్తిని తీర్చవలసిందిగా మీ ద్వారా మునిసిపల్ మంత్రి మరియు ఇరి గేషన్ మంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జి. శంకర్ యాదవ్ (తంబళ్లపల్లె): ధన్యవాదాలు అధ్యక్షా, మా తంబళ్లపల్లి నియో జకవర్గం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతం.40 ఏళ్ల చరిత్రలో అభివృద్ధికి నోచుకోక ఒక పెత్తందారీవ్యవస్థలో కూరుకుపోయి అన్ని రంగాల్లో వెనుకబడిపోయింది. మాకు ఆరు మండలాలుండగా అందులో రెండు మండలాలలో 20 గిరిజన తాండాలున్నాయి. ఆ గిరి జన తాండాల నుండి కొంతమంది ప్రజలు హైదరాబాదు, బెంగళూరు, చెన్నై నగరాలకు ఈ రోజున కూడా భిక్షాటనకు వెళ్లే పరిస్థితులున్నాయి. అలాగే కొంతమంది మహిళలు పేదరికంలో కూరుకుపోయి పుణె ముంబయి, కోల్‌కతాలలోని వ్యభిచార గృహాలకు వెళ్తున్నారు. నేను ఎమ్మె ల్యేగా ఎన్నికైన తరువాత నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో తాండాలలోని ప్రజలు 40 ఏళ్లుగా వాళ్లకు నాటుసారా కాయడం వృత్తిగా పెట్టుకొని జీవించే పరిస్థితి ఉండేది. నాటుసారా విషయంలో ప్రభుత్వం తీసుకున్న కఠినవైఖరి కారణంగా వారిలో నాటుసారా కాయ కుండా చైతన్యం తీసుకురావడం జరిగింది. కాని వారికి ఈనాటికి కూడా ఇళ్ల పట్టాలు లేవు. చాలా దయనీయపరిస్థితుల్లో ఉన్నారు. వాళ్లు డికెటి భూముల్లో వ్యవసాయం చేసుకుని జీవిస్తు న్నారు కాబట్టి వాళ్లకు డికెటి పట్టాలను ఇప్పించాలని నేను ఈ సందర్భంగా రెవిన్యూ మినిస్టర్ గారిని కోరుతున్నాను. ఈ మధ్యనే గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు ఇరిగేషన్ మంత్రి గారు నా నియోజకవర్గంలో నీరు చెట్టు ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టిన ఫలితంగా గత 40 ఏళ్ల చరిత్రలో ఎన్నడూలేని విధంగా నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు అన్నీ నిండిపోయి సస్యశామలమయ్యాయి. నిజంగా ఇది ఒక సెంటిమెంట్. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారిని ఆ వరుణదేవుడు కూడా కరుణించాడని నేను మనవిచేస్తున్నాను. ఆ రెండు మండలాల లోని 20 గిరిజన తాండాలలోని ప్రజలకు డికెటి పట్టాలివ్వాలని మనవి చేస్తున్నాను. అదేవిధంగా

నా నియోజకవర్గంలో వికలాంగులు చాలా మంది ఉన్నారు. వారికి కూడా ఏదైనా జీవనాధారం చూపించాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేసి తప్పనిసరిగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటాము.

11.10 & 11.20

శ్రీ వి.ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్)ః అధ్యక్షా, సంబంధిత శాఖా మంత్రి గారు సభలో లేరు. మీద్వారా గతంలో కూడా అడిగాను. మా అనంతపురం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి చాలా అధ్వాన్న స్థితిలో ఉంది. ఆ ఆసుపత్రిలో మందులు, కనీస సదుపాయాలు, మౌలిక వసతులు అసలు లేవు. ఇలాంటి ఇబ్బందికర పరిస్థితుల్లో దీర్ఘకాలిక వ్యాధులు గానీ, అంటు వ్యాధులు గానీ పోవాలంటే బెంగుళూరు గానీ, హైదరాబాద్ గానీ వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. అందువలన రూ.192 కోట్లతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదన ఉంది. వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి గారికి ఆ హాస్పిటల్ శంఖుస్థాపన ఎప్పుడు చేయబోతున్నారు, దాని యొక్క పరిస్థితి ఏమిటో వివరిస్తే బాగుంటుందని కోరుతున్నా ను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ప్రభాకర్ చౌదరి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి కామినేని శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకు వెళ్లి తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పల్లా శ్రీనివాసరావు (గాజువాక)ః అధ్యక్షా, ధన్యవాదాలు. మొదటిసారి ఎంఎల్ఏగా ఎన్నికై ఈ సభకు రావడం జరిగింది. ఇక్కడ ఏదో మాట్లాడాలనే ఆలోచనతో ఎప్పుడూ ఉంటాం. కానీ సభను చాలా తక్కువ రోజులు పెట్టుకుంటున్నాం. కాకపోతే ఎప్పటికప్పుడు సభను స్తంభింపచేయడం వలన మాకు మాట్లాడే సమయం చాలా తక్కువగా వస్తోంది. ముఖ్యంగా మేము జీర్ అవర్‌లోనే మాట్లాడతాం. కాబట్టి ప్రశ్నోత్తరాల సమయం గానీ, జీరో అవర్ గానీ ప్రతీ రోజూ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా సభను కోరుతున్నాను.

గాజువాక నియోజక వర్గంలో స్టీల్‌ప్లాంటు ఉంది. అందులో సుమారు రూ.13,000 కోట్లతో ఎక్స్‌టెన్షన్ వర్క్స్ పెట్టారు. రాబోయే మూడు సంవత్సరాల్లో కూడా అది లాభాల బాటలో నడిచే అవకాశం లేదు. అంత పెద్ద ప్లాంట్ 13 జిల్లాల్లో గానీ, గతంలోని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ ఎక్కడా లేదు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఆ స్టీల్ ప్లాంటు మొదలైంది. రేపు జరగబోయే అమరావతి నిర్మాణానికి చాలా మందిలో చైనా నుంచి గానీ, జపాన్ నుంచి గానీ స్టీల్ తెచ్చుకుంటామనే అపోహ ఉంది. మీద్వారా సభకు తెలియచేసే విషయమేమిటంటే

అమరావతి నిర్మాణానికి మనం ప్రతీ టన్ను స్టీల్‌ను, విశాఖపట్టణం స్టీల్ నుంచి తీసుకురావలసిందిగా మీద్వారా ఈ సభను కోరుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

అధ్యక్షా, మరో విషయం ఏమిటంటే ఎన్ఎడి రోడ్డు నుంచి గాజువాక వరకూ మెట్రో ఎక్స్‌టెన్షన్ చేశారు. మరో 3 కిలోమీటర్లు స్టీల్‌ప్లాంటు గేటు కూర్మన్నపాలెం వరకూ ఎక్స్‌టెన్షన్ చేస్తే ఎక్కువ మందికి మెట్రోరైలు ఉపయోగపడుతుందని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి)ఃఅధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తదుపరి చర్యలు తీసుకుంటాం.

శ్రీ బి.చిరంజీవులు (పార్వతీపురం)ఃఅధ్యక్షా, ముందుగా మీకు ధన్యవాదాలు. మా నియోజక వర్గం డీలిమిటేషన్‌లో వణుకూరు నియోజక వర్గం నుంచి బలిజపేట మండలాన్ని, బొబ్బిలి నియోజ వర్గం నుంచి సీతానగరం మండలాన్ని, పార్వతీపురం మండలం, పార్వతీపురం మునిసిపాలిటీని కలిపి పార్వతీపురం నియోజక వర్గంగా ఏర్పాటు చేయబడ్డది. గౌరవ ముఖ్యమంత్రి గారి దయవలన నేను ఎంఎల్ఏగా ఎన్నిక కాబడ్డాను. మాకు ప్రధాన సమస్య బలిజపేట మండలం వద్దనున్న నారాయణపురం, గౌరీపురం వద్ద నాగావళి నది ఉంది. గౌరీపురం మండలానికి, బలిజపేట మండలానికి, పార్వతీపురం మండలానికి ఆ వంతెన నిర్మాణం చేపట్టినట్లైతే తప్పనిసరిగా ఈ మూడు ప్రాంతాలకు రావడానికి అవకాశం ఉంటుంది. గతంలో కూడా రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాన్యశ్రీ కళా వెంకట్రావు గారి నియోజక వర్గమైన వణుకూరుని పార్వతీపురం నియోజక వర్గంలో కలిపారు. వారికి కూడా సమస్య తెలుసు. బొబ్బిలి నియోజక వర్గం నుంచి సీతానగరం మండలం లోని గెడ్డలి వద్ద కూడా నాగావళి బ్రిడ్జి అవసరం ఉంది. ఇది కూడా గతంలో బొబ్బిలి నియోజక వర్గం నుంచి మా నియోజక వర్గంలోకి కలిపారు. నారాయణపురం నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.5 కోట్లు రిలీజ్ చేసింది. గెడ్డలికి కూడా రూ.5 కోట్లు రిలీజ్ చేసింది. కాబట్టి తప్పనిసరిగా ఈ రెండూ ప్రాంతాలకు వంతెన నిర్మాణం చేపట్టి నా నియోజకవర్గ ప్రజలను ఆదుకోవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుఃగౌరవ శాసన సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పనిసరిగా పరిశీలన చేస్తాం.

శ్రీ కె.రామకృష్ణ (వెంకటగిరి) ఃఅధ్యక్షా, స్థానిక సంస్థల ఎన్నికల నుంచి గత 2014 ఎంఎల్ఏ ఎన్నికల వరకూ సర్వేపల్లి, వెంకటగిరి, కావలి లాంటి నాలుగు నియోజక వర్గాల్లో కల్తీ

మద్యం తీసుకు వచ్చి లోళ్లు దింపి దానిని ఎరువు గుట్టల్లో పెట్టి జెసి బిల్లుతో లోడ్ పంపుతున్నారు. 18 నెలల కావస్తున్నా సిబిసిఐడీ ఆ కేసు ఏమి చేసిందో కూడా తెలియదు. గతంలో అక్కడున్న డి.సి.కి కూడా సంబంధాలున్నాయి. 18 నెలలు కావస్తున్నా కేసు పొజిషన్ ఏమిటో తెలియదు. దానిని మరలా ఎంక్వైరీ చేసి సిబిసిఐడీ వాళ్లు రిపోర్టు ఇవ్వాలి. ఎవరైతే తప్పు చేశారో వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకోవాలి. తప్పులు చేసేదంతా వాళ్లే(ప్రతిపక్ష సభ్యులు). ఇక్కడ కూడా సభను అన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్నారు. వాళ్ల సభ్యులే చేశారు. ఇప్పుడు సభలో లేరు గానీ ఆ ఎంఎల్ఏలు మీద కేసులు కూడా పెట్టాలి. దానిని రివోక్ చేసి కఠినమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ బండారు మాధవనాయుడు (నరసాపురం)ః అధ్యక్షా, నర్సాపురం నియోజక వర్గంలో మొన్న ఖరీఫ్ ప్రారంభంలో పంటలన్నీ ముందుగా వేయమని అధికారులందరూ చెప్పడం ద్వారా రైతులందరూ ముందస్తుగా పంటలు వేయడం జరిగింది. అయితే కురిసిన వర్షాల కారణంగా ఏవైతే ముందుగా నారుమళ్లు వేశారో అవన్నీ కుళ్లిపోవడం జరిగింది. ముఖ్యంగా అక్కడ డ్రైనేజీ వ్యవస్థంతా పూడుకుపోయి సరిగా లేకపోవడం వలన పొలంలో ఉన్న నీరంతా లాగకపోవడం వలన కుళ్లిపోవడం జరిగింది. తరువాత మరలా పంటలు వేశారు. పంట చేతికొచ్చే సమయానికి మరలా కురిసిన వర్షాల వలన మరలా రైతులందరూ అధికంగా నష్టపోవడం జరిగింది. ప్రభుత్వం ఈ మధ్య గ్రౌండ్ లెవల్లో వ్యవసాయ, రెవెన్యూ శాఖల ద్వారా జరిగిన సర్వే సరిగా జరగలేదని చాలా మంది రైతుల్లో ఆందోళన ఉంది. సర్వే సరిగ్గా జరిగే విధంగా నష్టపోయిన రైతులందరికీ ఉపశమనం కలిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా గౌరవ సభ్యులు మాధవనాయుడు గారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

శ్రీ కె.ఎస్.జవహర్ఃఅధ్యక్షా, ధన్యవాదాలు. కొవ్వూరు నియోజక వర్గంలో ఎన్నికల హామీలో భాగంగా ఆర్టీసీ డిపో పునరుద్ధరింపబడింది. అందుకు ధన్యవాదాలు. అయితే అక్కడకు దాదాపుగా 17 లక్షల నుంచి 20 లక్షల కిలోమీటర్లు తిరిగిన బస్సులను పంపించి పూర్తిగా ఆర్టీసీ డిపోను మూసివేయడానికి అధికారులు ప్రయత్నం చేస్తున్నట్లుగా అనిపిస్తోంది. అక్కడున్న కార్మికులు పూర్తి స్థాయిలో కష్టపడి ఆ డిపోను జిల్లాలో నెం.1 డిపోగా తీసుకు వచ్చారు. అయితే వెంటనే కొత్త బస్సులిస్తామని హామీ ఇచ్చిన ఎం.డి. గారు గానీ, మంత్రి గారు

గానీ ఈనాటికీ ఒక్క కొత్త బస్సును కూడా ఇవ్వకుండా ఆర్టీసీ డిపో కొవ్వూరును నిర్లక్ష్యం చేస్తున్నారు. వెంటనే ఆ ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులను ఇచ్చి ఆ ప్రాంత వాసుల ప్రయాణ కష్టాలను తీర్చవలసిందిగా మీద్వారా ప్రత్యేకంగా కోరుతున్నాను.

డా.ఎన్.రామానాయుడుః అధ్యక్షా, పాలకొల్లు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. ఈ ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మారుస్తామని 2014, నవంబరు, 1వ తేదీన స్వయంగా ముఖ్యమంత్రి గారే జన్మభూమి – మాఊరు కార్యక్రమంలో హామీ ఇవ్వడం జరిగింది. తరువాత sanctioned అని పేపర్ మీద రాసిన పరిస్థితి కూడా ఉంది. సంవత్సరం దాటినప్పటికీ ఆ ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి ఒక్క నిర్ణయం కూడా తీసుకోకపోవడమనేది చాలా దురదృష్టం. ఈ ఆసుపత్రి 214, 214ఎ రెండు హైవేలను క్రాస్ చేస్తున్న పరిస్థితి ఉంది. రెండవది పశ్చిమ గోదావరి జిల్లాలో ఏ ఆసుపత్రికీ లేని విధంగా 14 ఎకరాల సువిశాలమైన భూభాగం ఉన్నటు వంటి ఆసుపత్రి ఇది. ఈ ప్రాంతంలో ఎవరికైనా అత్యవసర కేసులు వస్తే ఈ ఆసుపత్రిలో సౌకర్యాలు లేకపోవడం వలన కాకినాడ గానీ, గుంటూరు గానీ రిఫర్ చేస్తున్నారు. కాకినాడ పోవాలంటే వంద కిలోమీటర్లు, రెండు, మూడు గంటల ప్రయాణం ఉంటుంది. గుంటూరు పోవాలంటే 180 కిలోమీటర్లు, మూడు, నాలుగు గంటల ప్రయాణం. ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసే పరిస్థితి ఆ రోగికి లేకపోవడం వలన అటు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లలేక ప్రాణాలు పోగొట్టుకోవడం, లేదంటే దగ్గరిలోని ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి లక్షల రూపాయలు చెల్లించుకునే దుస్థితి ఉంది. అందుచేత తప్పనిసరిగా గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ కాబట్టి ఆ హామీని నెరవేర్చే విధంగా సంబంధిత మంత్రులు ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు జవహర్ గారు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. రవాణా శాఖ మంత్రికి ఈ సమస్యను తీసుకు వెళ్లడం జరుగుతుంది. గౌరవ రామానాయుడు గారి చెప్పింది కూడా నోట్ చేసుకోవడం జరిగింది. వారి సమస్యను ఆరోగ్యశాఖా మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

శ్రీ వి.వి.శివరామ రాజుః అధ్యక్షా, మాకు ఉండిలో కృషి విజ్ఞాన కేంద్రం ఉంది. అక్కడ వ్యవసాయం, ఫిషరీస్ కూడా జరుగుతోంది. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. సిబ్బంది కూడా ఉన్నారు. గతంలో ప్రభుత్వాన్ని ఆక్వా పరిశ్రమకు టెక్నికల్ సపోర్ట్ అందే విధంగా విద్యార్థులకి ఉపాధి కలిగే విధంగా ఉంటుందని డిగ్రీ కాలేజీ అడిగాం. ఆ డిగ్రీ కాలేజీని త్వరితగతిన మంజూరు చేయించాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది.

డా.ఆకుల సత్యనారాయణ: అధ్యక్షా, రాష్ట్రంలో గుర్తింపు లేని డి.ఇడి. కాలేజీలు కొన్ని ఉన్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మంత్రి గారు ప్రాస్పెక్టివ్‌గా వాటన్నింటికీ గుర్తింపు ఇవ్వడం జరిగింది. కానీ దురదృష్టం కొద్దీ అంతకు ముందు చదివిన పిల్లలు ఎటూ గాకుండా గాలిలో ఉండిపోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ విద్యార్థుల చదువులు రెగ్యులరైజ్ చేయడానికి, వారి సమస్యలు తీర్చడానికి ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు వాళ్లకు తెలియకుండా, ఆ కాలేజీ యాజమాన్యాల మోసం వలన రెండేళ్లో, మూడేళ్లో చదవడం వలన నష్టపోయిన వారికి సానుకూలత ఏర్పడేలా వారి విద్యా సంవత్సరాలు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సి.హెచ్.అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు సత్యనారాయణ గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ అంశాన్ని విద్యాశాఖా మంత్రి గారి దృష్టికి తీసుకు వెళతాను.

శ్రీ బోడె ప్రసాద్ (పెనమలూరు): అధ్యక్షా, మీరు కూడా నిత్యం బందర్ రోడ్డులో ప్రయాణం చేస్తుంటారు. నిత్యం నరకం చూస్తున్నాం. మన ప్రభుత్వంలో ఎన్‌టిఆర్ స్టాట్యూ దగ్గరి నుంచి ఆటోనగర్ దాకా పంట కాలువ రోడ్డును అభివృద్ధి చేయడం జరిగింది. మరలా తిరిగి 10 సంవత్సరాల తరువాత మన ప్రభుత్వంలో రెండవ విడతగా ఆటోనగర్ నుంచి కానూరు వరకూ పనులు ప్రారంభమైనాయి. మరలా అక్కడి నుంచి గంగూరు దాకా ఆ రోడ్డును అభివృద్ధి చేస్తే జాతీయ విస్తరణ పనులు, మెట్రో పనులు కూడా ప్రారంభమవబోతున్నాయి కాబట్టి, ఇప్పుడున్న నిత్య నరకంతో ట్రాఫిక్ పెరిగి ఇంకా ఇబ్బందులు పడే పరిస్థితులున్నాయి కాబట్టి, మీద్వారా మునిసిపల్ శాఖా మంత్రి గారిని కోరేదేమంటే పంట కాలువ రోడ్డు మూడవ విడత పనులను ప్రారంభిస్తే బాగుంటుందని మీద్వారా కోరుతున్నాను. ప్రతినిత్యం బందరు రోడ్డులో ప్రయాణం చేస్తున్న మంత్రులు గానీ, ఎంఎల్ఏలు గానీ, ముఖ్యంగా ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు కాబట్టి త్వరితగతిన పరిష్కారం చేయాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా ఇబ్బందులు తొలగించడానికి ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ఇందాక మాట్లాడుతూ విజయవాడ నగరం క్రైమ్ సిటీగా అవుతోందని చెప్పారు. ఇది చాలా ఇంపార్టెంట్. దాని గురించి విజయవాడ నగరం మీద గానీ, రాష్ట్ర రాజధాని అమరావతి మీద గానీ విష ప్రచారం జరగాలనే కుట్ర జరుగుతోంది. నాకు రెండు నిముషాలు సమయమివ్వండి.

తేది.28.10.2007 లో న్యూస్ పేపరు (పేపర్ కటింగ్ చూపిస్తూ)లో ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖపట్టణం జిల్లాలోని వాకపల్లిలో 11 మంది మహిళల మీద రేప్ జరిగిన సంఘటనను సభ ముందుకు తీసుకు వస్తున్నాను. (మరో పేపర్ కటింగ్ చూపిస్తూ) "అతివలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్‌ది అగ్రస్థానం" అని సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చిన రిపోర్టు కూడా తేదీ 11.12.2008న ప్రచురితమైంది. ఆరోజున్న వాస్తవ పరిస్థితులు ఇవన్నీ. వీటన్నింటినీ పక్కనబెట్టి ఈవేళ 18 నెలల్లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్కడైతే నేరాలు గానీ, అఘాయిత్యాల మీద గానీ, ఘోరాల మీద గానీ ఉక్కుపాదంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం అణచి వేస్తుందనే విషయాన్ని పక్కదారి పట్టించే విధంగా ఇందాక ఈ సభలో రికార్డు చేయడం జరిగింది. అందువలన విజయవాడ నగరం క్రైమ్ సిటీ కాదు, ఎటువంటి నేరస్తులు ఉన్నా కాల్ మనీ కావచ్చు, సెక్స్ రాకెట్ కావచ్చు, చిన్న చిన్న సంఘటనలు ఎక్కడైనా జరిగినా సరే భవిష్యత్తులో ఇలాంటి నేరాలెవరైనా చేయాలంటే భయపడే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

2007, డిసెంబరు నెలలో ఆయేషామీరా అనే ఒక విద్యార్థిని.... బ్రహ్మాండంగా చదువుకుంటున్న ఈ విద్యార్థిని హాస్టల్‌లో దూరి ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వంలో ఘోరాతి ఘోరంగా మైనారిటీకి చెందిన ఈ పాప మీద అత్యాచారం చేసి, తల పగులగొట్టి హాస్టల్‌లో హత్య చేయడం జరిగింది. ఈ పాప తల్లిదండ్రులు రాష్ట్రం మొత్తం తిరగడమే కాకుండా దేశం మొత్తం తిరిగినా సరే, ఆరోజు ప్రధాన మంత్రి గారి దృష్టికి తీసుకు వెళ్లినా సరే ఇంత వరకూ న్యాయం జరగలేదని ఇవాల్టికి కూడా ఆయేషామీరా తల్లిదండ్రులు ఆరోపిస్తున్న విషయం సభ దృష్టికి తెస్తున్నాను.

(మరో పేపర్ కటింగ్ చూపిస్తూ) ఇది కేవలం పత్రికల్లో వచ్చిన విషయమే కాదు, సాక్షాత్తూ అనాటి డి.జి.పి.యాదవ్ గారు "మహిళలపై నేరాలు పెరిగాయి" అని ఇచ్చిన స్టేట్‌మెంటు. వీటన్నింటినీ కప్పిపుచ్చుతూ ఈ ప్రభుత్వం మీద, మా విజయవాడ నగరం మన రాష్ట్ర రాజధాని అమరావతి మీద విష ప్రచారం చేస్తున్నారు. దీని ఉద్దేశాలు వేరే ఉన్నాయి. (పేపర్ కటింగ్ చూపిస్తూ) తేది.07.01.2008 న "అశ్లీల చిత్రీకరణలో ఆంధ్ర ఫస్ట్" అంటే మహిళల సెక్సు రాకెట్‌లో, అంటే బ్లూ ఫిల్మ్‌ల చిత్రీకరణలో ఆంధ్రప్రదేశ్ ఫస్ట్ అనేది ఆరోజు ఇచ్చిన రిపోర్టు. ఇన్ని సంఘటనలు ఆరోజు ఉంచుకుని ఈ ప్రభుత్వం మీద, 18 నెలల నూతన నవ్యాంధ్రప్రదేశ్ మీద విషం కక్కుతున్నారు.

(మరో పేపర్ కటింగ్ చూపిస్తూ) తేది 10.04.2008 న "మన కంటే యు.పి. నయం" అప్పుడున్న క్రైమ్ రిపోర్టులు, వాస్తవ కథనాలు ఇచ్చారు. తేది 10.04.2008న మరో వార్త "3 నెలల్లో 30 దాడులు" వీటన్నింటినీ సభలో రికార్డు చేయాల్సిన అవసరముంది. హోం మినిస్టర్ గారు బయటకు వెళ్లారు. లేదంటే ఆయనతో ప్రకటన కూడా చేయించాలి. రాష్ట్ర రాజధానిగా

అమరావతి, విజయవాడ నగరం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని పెట్టుబడులు రావడం గానీ, ఇన్వెస్ట్ చేద్దామని వచ్చే వాళ్లను చెడగొట్టే విధంగా "క్రైమ్ సిటీ విజయవాడ, అమరావతిలో ఘోరాలు జరుగుతున్నాయి అంటున్నారు. 18 నెలలుగా ఎన్ని రకాలుగా ప్రభుత్వం దృష్టికి ఏ చిన్న సమస్య వచ్చినా సాక్షాత్తూ ముఖ్యమంత్రి గారే అందులో జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

11.30 AM

అలాగే 2013వ సంవత్సరం 9వ తారీకున కాల్‌మనీ మీద ఆ రోజు ప్రభుత్వంలో ఈనాడులో వచ్చిన కథనం ఇది. (న్యూస్ పేపర్ ప్రతిని చూపిస్తూ) ఇన్ని ఉంచుకొని ఇవాళ తెలుగుదేశం ప్రభుత్వం మీద, విజయవాడ నగరం మీద అమరావతి మీద, బురద చల్లుతున్న విధానాన్ని ఖండించాల్సిన అవసరం ఉంది. దీని మీద హోం మినిస్టర్ గారి చేత ఒక స్పష్టమైన ప్రకటనను కూడా ఇప్పిస్తే బాగుంటుంది. ఇది జీరో అవర్‌లో వచ్చిన అంశంగా, నాన్–సీరియస్ ఇష్యూగా తీసుకోకుండా విజయవాడ అన్నిరకాల ప్రశాంతమైన వాతావరణంలో ఉందని, అక్కడ చిన్న చిన్న నేరాలు జరిగినా, పెద్ద ఎత్తున స్పందించే ప్రభుత్వం, ప్రభుత్వ వ్యవస్థలు, పోలీసువ్యవస్థ అన్నీ ఉన్నప్పుడు కఠినమైన శిక్షలు, చట్టాలు అమలవుతున్నాయనే విషయాన్ని మనం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఇన్‌వెస్టర్స్ చాలా మంది ఇవాళ విజయవాడ వైపు అమరావతి వైపు వచ్చే పరిస్థితుల్లో ప్రతిపక్షనేత జగన్మోహన్‌రెడ్డి గారు మాట్లాడే మాటలు, కేవలం అమరావతికి ఇన్‌వెస్టర్స్ రాకుండా ఈ రాష్ట్రం అభివృద్ధి చెందకుండా ఉండాలనే ఏకైక దురుద్దేశంతో ఆయన చేస్తున్న విషప్రచారాన్ని ఖండించమని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు వెలిబుచ్చిన ఆవేదన, కోట్లాది మంది ప్రజల ఆవేదనను, అమరావతి ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం మన కళ్ల ముందు మనందరి భాగస్వామ్యంతో చేసుకోబోతున్న తరుణంలో ఏదైతే దురుద్దేశాన్ని ఆపాదిస్తూ ఇటువంటి సంఘటనల గురించి సభ్యులు తెలియజేశారు. సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి దాని మీద తగు చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ గౌతు శ్యామ సుందర శివాజి (పలాస): అధ్యక్షా జీరో అవర్‌కు పరిమితమై మాట్లాడమంటారా లేక చర్చలాగా కొద్దిగా చెప్పమంటారా, మీరు ఏమన్నా మిమ్మల్ని ఇబ్బంది పెట్టను. నేను జీరో అవర్‌కే పరిమితమై మాట్లాడతాను. ఇది జలవనరుల శాఖామంత్రి తాలుకు ప్రశ్న సార్. వంశధార నీరు అవకాశం ఉన్నప్పటికీ టెక్కలి వరకు వచ్చి పలాసాకి రావడం లేదు. టెక్కలి అంటే అది మా పైన నియోజకవర్గం. మన రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక పరిస్థితులు మీకు తెలుసు. ఒక ప్రక్కన వరదలు మరో ప్రక్కన కరువు ఉంది. నా నియోజక వర్గంలో ఉన్న మూడు

మండలాలను ప్రభుత్వం కరవు మండలాలుగా ప్రకటించింది. అయితే వంశధార నీరు అవకాశం ఉండి కూడా రాలేదు. దాని గురించి ఇంత వరకు ఏ సమీక్షా సమావేశాలు జరగనందున అక్కడ ప్రస్తావించలేకపోయాను. తమరి ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. రెండోది దానికి విరుద్ధమైనది. టెక్కలి నుంచి మాకు రావాలి కాని టెక్కలిలో అడ్డుకున్నారు. రైతుల పరిస్థితి మీకు తెలుసు ఎందుకంటే మీరు కూడా రైతే కాబట్టి. కానీ దానికి రివర్స్ ఏమంటే off shore కూడా మాకు ఉన్నది. Off shore అనేది పాతపట్నం నుంచి మాకొచ్చి మా నుంచి టెక్కలికి వెళ్లాలి. అది గత ప్రభుత్వంలోనే ఆగిపోయింది. మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత పునరుద్ధరించారు. పునఃప్రారంభ పనులంటూ జరిగితే ఎక్కడ జరగాలి? ఎక్కడ ఆగి పోయాయో అక్కడ నుంచి ప్రారంభించాలి. కానీ అక్కడ ప్రారంభించలేదు. పునఃప్రారంభ పనులను టెక్కలిలో ప్రారంభించారు. అంటే దానికి కూడా వంశధార మాదిరిగా ఫేజ్-1, ఫేజ్-2 అనేది ఏమైనా ఉన్నదా? లేక పలాసకి సంబంధించిన పని టెక్కలి వరకు అయిపోయిందా? లేకపోతే పలాసా వరకు జరగని పనులను అలాగునే ఒదిలేసి టెక్కలి నుంచే పని చేస్తారా? ఈ సమస్యల పైన గౌరవ మంత్రివర్యులు సమీక్షించిన తర్వాత నాకు తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ఆవేదన, అదేవిధంగా రైతుల పట్ల వారికి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుంది. మొదటి వారంలో ఆ ప్రాంతంలో పర్యటించి పరిశీలించి తప్పకుండా తగు చర్యలు తీసుకొని న్యాయం చేయడం జరుగుతుంది.

శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు : అధ్యక్షా, ఉత్తరాంధ్రా ప్రాంతానికి ఎంతో అవసరమైన వైజాగ్ ఇన్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) గత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో 2007వ సంవత్సరంలో డా.వైఎస్.రాజశేఖరరెడ్డి గారు శంకుస్థాపన చేయడం జరిగింది. అది 2011లో ప్రారంభించాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు ఆ విమ్స్‌ని ప్రారంభించలేదు. మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.30 కోట్లను మంజూరు చేయడం కూడా జరిగింది. వెంటనే ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఎంతో అవసరమైన విమ్స్ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించేదానికి సత్వరమే తగిన చర్యలను తీసుకొని వెంటనే ప్రారంభించాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి) **: గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖామంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలను తీసుకోవడం జరుగుతుంది.**

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు ః అధ్యక్షా, కొంచెం నాకు ఎక్కువ సమయాన్ని ఇవ్వవలసిన అవసరం ఉంది.

(ట్రెజరీ బెంచీల సభ్యులు అభ్యంతరాలను వెలిచ్చుసాగారు)

ఇది అండర్‌స్టాండింగ్ సార్. నిన్ననే మా అడ్జార్న్‌మెంటు మోషన్‌ని రిజక్ట్ చేశారు. అందుకు మంత్రి వర్యులు తర్వాత స్పీకర్ గారు చెప్పిన మూలంగా నేను వాక్ అవుట్ చేయలేదు. అది వెరీ క్లియర్. దయచేసి కొంచెం ఓపిక పట్టవలసిందిగా సభ్యులందరినీ కోరుతున్నాను.

ముందుగా మద్యపాన నిషేధం, మనం పూర్తిగా చేయలేనప్పటికీ, బీహార్ రాష్ట్రం ఏప్రిల్, 2016 నుంచి మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తుంది. కనీసం మన దగ్గర టైమింగ్స్ అయినా ఫాలో అయ్యే విధంగా చూడాల్సిందిగా తమరి ద్వారా సంబంధిత మంత్రివర్యులను కోరుతున్నాను. రెండోది జీరో అవర్‌లో మాట్లాడొచ్చో లేదో నాకు తెలియదు గానీ గౌరవ మంత్రులెవ్వరూ మేము ఫోన్లు చేస్తే లిఫ్ట్ చేయడం లేదు. మంత్రివర్యుల దగ్గర నుంచి సమాచారం రావడానికి కనీసం ఒక రోజు పడుతుంది.

శ్రీ గంటా శ్రీనివాసరావు (మైక్‌లేకుండా)ః నేను ఫోన్ తీస్తున్నాను కదా!

శ్రీ పి.విష్ణు కుమార్ రాజు ః క్షమించండి అధ్యక్షా. అందరూ కాదు, కొంత మంది మంత్రులు మాత్రమే. గంటా శ్రీనివాసరావు గారి దగ్గర నుంచి వెంటనే ఫోన్ వస్తుంది. తర్వాత కొంత మంది మంత్రివర్యుల విషయంలో వారి ఫోన్ నంబర్లనే తీసేశాము. దయచేసి గౌరవ మంత్రులకు శాసనసభ్యులు ఫోన్ చేస్తే కనీసం రెండు మూడు గంటలకైనా సమాధానం ఇవ్వకపోతే చాలా ఇబ్బంది పడుతున్నాము. ఎక్కడ చెప్పుకోవాలో అర్థంకాని పరిస్థితి ఉంది. డైరెక్టుగా ముఖ్యమంత్రిగారికి చెప్పడం అంత బాగుండదు. కాబట్టి తమరి ద్వారా గౌరవ మంత్రులందరికీ చేతులు జోడించి నమస్కరిస్తున్నాం. అంతకంటే నేను చేయగలిగింది ఏమి లేదు. తర్వాత కాల్‌మనీ విషయం గురించి నిన్న మాట్లాడటం జరిగింది. దురదృష్టమేమంటే, necessityని advantageగా తీసుకొని విశాఖపట్నంలో దారుణంగా దోచుకుంటున్నారు. చూడటానికి చాలా సింపుల్‌గా కనిపిస్తుంది గానీ చిరు వ్యాపారులకు ఉదయం రూ.900 ఇచ్చి సాయంత్రం వచ్చి రూ.1000 లను కలెక్ట్ చేస్తున్నారు. ఉదయం రూ.90 వేలు ఇస్తారు సాయంత్రం వచ్చేటప్పటికీ లక్ష రూపాయలు కలెక్ట్ చేస్తారు. అంటే ఒక్క రోజుకి రూ.10 వేలు వడ్డీ రూపంలో వస్తుంది. అదే 30 రోజులకు రూ.3 లక్షలు వస్తుంది. ఇచ్చింది కేవలం రూ.90 వేలు మాత్రమే. ఒకవేళ ఆ చిరు వ్యాపారులు కట్టలేకపోతే, సంవత్సరం అయ్యేటప్పటికీ కేవలం వడ్డీనే రూ.36 లక్షలు అవుతుంది. ఇది వాస్తవం. ఇంత దారుణమైన వడ్డీని తీసుకునే వ్యక్తులను ఐఎస్ఐ తీవ్ర వాదుల కంటే దారుణంగా పరిగణించాల్సిన అవసరం ఉంది. మొన్న ప్రతిపక్షనేత గారు మాట్లాడుతూ, సిఎం గారి ఇన్వాల్వ్‌మెంటు కూడా ఉందని చెప్పారు. తప్పనిసరిగా, సిఎం

గారి ఇన్వాల్వ్‌మెంటు ఉంది కాబట్టే ఈరోజు బయటకు వచ్చింది. ఈరోజున ఎవరైతే బాధితులు ఉన్నారో ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని వారు ధైర్యంగా బయట పడటం జరిగింది. ఎంతో మంది ఇప్పుడు బయటకు వస్తున్నారు. తప్పనిసరిగా దీని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

వడ్డీ ఒక్కటే కాదు అధ్యక్ష, వాళ్లు ఏమి చేస్తున్నారంటే డాక్యుమెంట్స్ కూడా సబ్-రిజిస్టార్ ఆఫీసులో సేల్-కమ్-జీపీఏ చేసుకుంటున్నారు. సెక్యూరిటీ క్రింద ముందే రిజిస్ట్రేషన్ కూడా చేసుకుంటున్నారు. డబ్బులు చెల్లించినప్పటికీ, అది రిలీజ్ కావడం లేదు. తర్వాత పోలీసు స్టేషన్స్‌కి వెళ్లితే వాళ్లు ఏమంటున్నారంటే ముందు రిటన్ కంప్లైంటు ఇవ్వమని అడుగుతున్నారు. రిటన్ కంప్లైంటు ఇస్తే తిరిగి మళ్లీ రిజిస్ట్రేషన్ వెనక్కి వస్తుందా లేదా అనే భయంతో Blank Promisarry నోట్లను కట్టలు కట్టలు తీసుకొని, Blank signatureతోటి చెక్కులను తీసుకున్న కారణంగా భయపడి బాధితులెవ్వరూ పోలీసు స్టేషన్‌లో ఫిజికల్‌గా కంప్లైంటు ఇవ్వడం లేదు. నేను మా విశాఖపట్నంలో ఉన్న సిపి గారిని రిక్వెస్ చేస్తే వారు 1079 అనే ఒక నెంబర్‌ను ఇచ్చారు. ఆ నెంబరుకు ఎవరైనా సరే బాధితులు ఫోన్ చేస్తే తప్పనిసరిగా చర్య తీసుకుంటామని వారు చెప్పడం జరిగింది. పోలీసు యంత్రాంగం కూడా దీని మీద చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉంది. కానీ వీళ్లందరూ కూడా, చాలా డబ్బు బాగా ఎక్కువ కావడం మూలంగా పోలీసు యంత్రాంగం కూడా తొందరగా స్పందించడం లేదు. ఇది మాత్రం వాస్తవం. వాళ్లకేముంది పది లక్షలు పెడితే ఒక సంవత్సరం పోయేటప్పటికీ మూడున్నర కోట్లు వస్తుంది. అంత ఘోరం. దీనిని కూకటి వేళతో కంప్లీట్‌గా ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి మీద ఉంది. తప్పనిసరిగా మీరు ఏమి చేయాలంటే నా సజెషన్ ఒక్కసారి వినండి. ఏవైతే Blank Promisarry నోట్లు ఆల్‌రెడీ మనీలెండర్స్ దగ్గర ఉన్నాయో, కొత్తగా ఒక ప్రామిసరీ నోట్‌ను ప్రభుత్వం ప్రింట్ చేసి, సబ్-రిజిస్టర్ ఆఫీసుల ద్వారా వాటిని విక్రయించిన తర్వాత, ఎవరైతే డబ్బు తీసుకున్నారో ఆ నెంబరు ఏదైతే ఉందో, ఎంత పర్సెంటేజ్ ఆఫ్ ఇంట్రస్టో అది కూడా ఆ రిజిస్ట్రేషన్ సందర్భంలోనే ఫిల్ చేసిన తర్వాత, అవి మాత్రమే కోర్టుల్లో చెల్లుబాటు అవుతాయని ఒక నిర్దిష్టమైన విధానాన్ని తీసుకొస్తే ఇటువంటి కాల్‌మనీ లెండర్స్ దగ్గర నుంచి బాధలు పడకుండా బాధితులను రక్షించడానికి ఆస్కారం ఉంటుంది.

ఉ. 11.40

తరువాత శ్రీ నరేంద్రమోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం "ముద్రా బ్యాంక్" పేరుతో ఒక స్కీమ్‌ను ప్రజలకుఅందుబాటులోకి తీసుకువచ్చారు. ఆ ముద్రా బ్యాంక్ ద్వారా చిరు వ్యాపారులు రూ.50 వేల నుంచి, ఐదు లక్షలు, పది లక్షల రూపాయల వరకు కూడా ఎటువంటి surety లేకుండా ఋణం పొందడానికి అవకాశం ఉంది. ఎవరైతే లోన్ తీసుకోవాలనుకుంటున్నారో ఆ ప్రజలు తప్పనిసరిగా ఆ సదుపాయాన్ని వినియోగించుకోవాలని

కోరుకుంటున్నాను. అదొక్కటే గాకుండా ప్రైవేట్ చిట్ ఫండ్స్ కూడా un authorized గా బోలెడు నడుస్తున్నాయి. ఇప్పుడు మనం చూస్తున్న కాల్‌మనీ ఒకటే కాదు. ఏ వీధికి వెళ్లినా, ఏ లైన్‌కు వెళ్లినా, ఏ ఊరికి, ఏ సిటీకి వెళ్లినా ఎక్కడో ఒకచోట కొన్ని వందల ప్రైవేట్ చిట్ ఫండ్స్ నడుస్తున్నాయి. చాలా మంది ప్రజలు వాటిని ఆశ్రయించి ఋణం పొందడం ద్వారా అధిక వడ్డీల వల్ల ఇబ్బందులు పడుతున్నారు. కావున తప్పనిసరిగా ప్రభుత్వం కూడా అటువంటి ప్రైవేట్ చిట్ ఫండ్స్ పైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. Unofficial గా అనేక ప్రైవేట్ చిట్‌ఫండ్స్ రన్ అవుతున్నాయి. Unofficial గా రన్ చేసిన తరువాత ప్రైవేట్ చిట్ ఫండ్ నిర్వాహకులు బోర్డ్ తిప్పేస్తారు. తరువాత బాధితులంతా రోడ్డు పైకి వచ్చి గోల చేయడం పరిపాటైపోయింది. ఉదాహరణకు అగ్రిగోల్డ్, స్విమ్స్ వంటి ప్రైవేట్ చిట్ ఫండ్స్ చాలానే వైజాగ్‌లో నడుస్తున్నాయి. 24% rate of interest పైన ఋణం ఇచ్చిన వాళ్లను ప్రొటెక్ట్ చేయవల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అంటే, ఒక న్యాయ బద్ధమైన rate of interest పైన ఋణం ఇచ్చిన కారణంగా ఇంట్రెస్ట్ తీసుకుంటున్న వారిని మాత్రం ప్రొటెక్ట్ చేయవల్సిందిగా నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను.

అధ్యక్ష, సదరు అంశం పైన ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయవల్సిన అవసరముంది. ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసి ఏ విధమైన విధి విధానాలు తీసుకురావాలో, ఆ విధంగా విధి విధానాలను తీసుకు వచ్చి ఒక systematic procedure తో చట్టాలను తీసుకువచ్చినట్లైతే భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు ఉండవనే విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, విశాఖపట్టణంలోని జ్ఞానాపురం మార్కెట్లో జరిగిన సంఘటన పైన నిన్న, మొన్న పేపర్లల్లో వార్తా కథనాలు వెలువడ్డాయి. ఆ మార్కెట్లో జరుగుతున్న తంతు ఏమిటంటే, జ్ఞానాపురం మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు వారి అనుచర వర్గం రింగ్‌గా ఫార్మ్ అయి, వాళ్లే కాల్‌మనీ రాకెట్‌ను నడుపుతున్నారు. ఆ విషయం మొన్నీమధ్య పేపర్లలో వచ్చింది. అనవసరంగా ఒక మంత్రి వర్యులు, ఇంకొక ఎమ్మెల్యే అందులో ఇన్వాల్వ్ అయినట్టుగా వార్తలు వచ్చాయి కానీ, పేర్లు మాత్రం పేపర్లలో వ్రాయలేదు. వాళ్లే డబ్బు కలెక్ట్ చేయమన్నారనే విధంగా ఒక పేపర్లో వార్తా కథనం ప్రచురితమైనప్పటికి కూడా పోలీస్ వాళ్లు సదరు వ్యక్తులపైన కేసులు రిజిష్టర్ చేయలేదు. కేవలం కాల్‌మనీ వ్యవహారంపైన అందరి దృష్టి రావడం దృష్ట్యా, కాల్‌మనీ క్రింద డబ్బు తీసుకున్న కారణంగా వడ్డీ చెల్లించని కారణంగా ఇద్దరు వ్యక్తులు జ్ఞానాపురం మార్కెట్‌కు సంబంధించిన వాళ్లు ఉరి వేసుకుని మరణించడం జరిగింది. జ్ఞానాపురం మార్కెట్లో కాల్‌మనీ వ్యవహారాన్ని నడుపుతున్న శ్రీ కోరుబిల్లి రాము, శ్రీ ఉల్లూరి భాస్కర్ రావు తరువాత శ్రీ పరమేష్, శ్రీ ఏడుకొండలు, శ్రీ బాబ్జీ లాంటి వాళ్ల మీద కేసులు నమోదైనప్పటికి కూడా సదరు వ్యక్తుల పైన ఇంత వరకు ప్రభుత్వం గానీ, పోలీసులు గానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇటువంటి దుష్ట ప్రక్రియకు పాల్పడిన వాళ్ల పైన మాత్రం తప్పకుండా ప్రభుత్వం సదరు అంశాన్ని తీవ్రంగా

పరిగణించి చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: మినిస్టర్ గారు..... పల్లె రఘునాథ రెడ్డి గారు.....

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, గౌరవ బి.జె.పి. ఫ్లోర్ లీడర్ శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు చెప్పిన విషయాలను, సూచనలను నోట్ చేసుకోవడం జరిగింది. గౌరవ మంత్రులు ఎవరైనా ఎమ్మెల్యేలు ఫోన్లు చేస్తే వాటికి స్పందించడం లేదనే విషయాన్ని కూడా వారు చెప్పడం జరిగింది. కానీ, ఈ రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులందరూ చాలా పాజిటివ్ పర్సన్స్, చాలా కష్టపడి పనిచేసే వాళ్లే. సమస్య ఏమిటంటే, సదరు మంత్రులు ఏదైనా సమావేశాల్లో ఉన్నప్పుడు గానీ, ఎక్కడైనా మీటింగ్‌లో ఉన్నప్పుడు గానీ ఎమ్మెల్యేల నుంచి గానీ, ప్రజల నుంచి వచ్చే ఫోన్లు గానీ తీయకపోవడమో, స్పందించక పోవడమో జరిగి ఉండొచ్చు. సమీక్షల్లో ఉన్న సమయంలో మంత్రులు ఫోన్లను తీసి ఉండకపోవచ్చు. ఆయన చెప్పిన సూచనను తప్పకుండా అందరం పాటిస్తామని ఈ సందర్భంగా మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

రెండవ అంశం క్రింద గౌరవ సభ్యులు కాల్‌మనీ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. కానీ, కాల్‌మనీ వ్యవహారం ప్రభుత్వం దృష్టికి రాగానే సత్వరమే గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర వ్యాప్తంగా సమగ్రమైన విచారణ ఆ అంశంపైన జరపడమే గాకుండా పార్టీలకతీతంగా నిష్పక్షపాతంగా ప్రభుత్వం దాడులు జరిపిందని, తద్వారా నిందితులనందరిని అరెస్ట్ చేయడం ఇప్పటికే జరిగింది. అదే సమయంలో మనీలెండింగ్ విషయమై కూడా ప్రభుత్వం ఒక యాక్ట్ తీసుకురావాలనే ఆలోచనను, ప్రయత్నాన్ని చేసింది. మొన్నే కేబినెట్ ఆ అంశాన్ని ఆమోదించడం జరిగింది.

మూడవ అంశం విషయమై కాల్‌మనీ వ్యవహారంలో ప్రభుత్వం ఎప్పుడు లేని విధంగా సత్వరమే స్పందించి న్యాయ విచారణ జరపమని కూడా పోలీసులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. అంకిత భావంతో ఉంది. ఇటువంటి చర్యలు మళ్లీ పునరావృతం కాకుండా కాల్‌మనీ అంశంలో ప్రభుత్వం ఉక్కుపాదాన్ని మోపి అణిచివేయడానికి సిద్ధంగా ఉంది. గౌరవ సభ్యులు చెప్పిన మిగతా విషయాలను కూడా నోట్ చేసుకోవడం జరిగింది. సదరు విషయాలను సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని, సమాచారాన్ని గౌరవ సభ్యులకు తెలియజేయడం కూడా జరుగుతుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: ఈరోజున దాదాపు పాతిక మంది గౌరవ సభ్యులు జీరో అవర్‌లో పాల్గొనే అవకాశాన్ని కల్పించడం జరిగింది. ఈరోజు అవకాశం రాని సభ్యులకు రేపు అవకాశం ఇస్తాం. ఇప్పుడు టీ బ్రేక్.

Now, the House adjourned for Tea break.

(Then the House adjourned at 11.45 A.M. for Tea break).

12.10 PM

(స్వల్ప విరామానంతరం సభ గం.12.14ని.లకు మరల ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR.SPEAKER: Now, Statement by Minister for Water Resources on "Neeru–Pragathi."

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు : అధ్యక్షా రాష్ట్రప్రభుత్వం "నీరు ప్రగతి" అని ఏదైతే ఒక అభివృద్ధి కార్యక్రమాన్ని తీసుకొని ముందుకుపోతున్నదో అది అందరికీ తెలిసిందే. ఈ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రమాణ స్వీకారం చేసిన తరువాత రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దాలి, రాబోయే రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనైనా కరువును ఎదుర్కోవాలనే మహాసంకల్పంతో జలదీక్షను చేపట్టి ఉన్నారు. రాష్ట్రంలో గత దశాబ్దాల కాలంగా ఇష్టారాజ్యంగా జలయజ్ఞం పెరుతో ధనయజ్ఞం జరిగి, నీటి ప్రాజెక్టులన్నీ కూడా పెండింగ్‌లో ఉన్నాయి. మన ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు గత మూడు సంవత్సరాలుగా జిఓ నం.13.. అది కూడా పూర్తి చేయకుండా పనులన్నీ ప్రక్కకు పెట్టిన పరిస్థితుల్లో జిఓ నం.22, జిఓ నం.63 ద్వారా ప్రాజెక్టులన్నీ పూర్తి కావాలనే మహా సంకల్పంతో ముఖ్యమంత్రి గారు కార్యక్రమాలను వేగవంతం చేశారు.

ఈ 16 నెలలలో మన చుట్టుప్రక్కల రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటక, ఇటు తెలంగాణ రాష్ట్రాలను చూసినట్లైతే, రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో మనం జలదీక్ష పనులను ధైర్యంగా, గర్యంగా చెప్పగలను. రూ.10,200కోట్లతో పనులు చేయడం జరిగింది. రూ.300కోట్ల పెండింగ్ పనుల బకాయిలు తప్ప అన్నీ కూడా ఎప్పటికప్పుడు సంబంధిత ప్రాజెక్టులకు డబ్బులు ఇస్తూ, రాయలసీమలో కరువు పరిస్థితుల దృష్ట్యా, గాలేరు–నగరీ, హంద్రీ–నీవా గానీ, ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టు పనులు గానీ, అదేవిధంగా ఉత్తరాంధ్రలో పెండింగ్‌లో ఉన్న వంశధారా Stage–2, Phase–2 పనులు గానీ, పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లు తీసుకు రావాలనే మహాసంకల్పంగానీ, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది.

తోటపల్లి ప్రాజెక్టును చూస్తే, విజయనగరం, శ్రీకాకుళం నుండి గత దశాబ్ద కాలంగా పెద్దపెద్ద నాయకులు పనిచేశారు, పెద్దపెద్ద పదవులు అనుభవించారు. కానీ తోటపల్లి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి నీరు అందించలేకపోయారు. అటువంటిది మన ముఖ్యమంత్రిగారు పట్టుదలతో వేగవంతంగా పనులు చేపట్టి సర్దార్ గౌతులచ్చన్న గారిపేరుతో తోటపల్లి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ఈ సంవత్సరంలో 70వేల ఎకరాలకు నీరు అందించడం జరిగింది. తద్వారా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోని రైతాంగానికి ఒక ధైర్యం వచ్చింది. వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల్లో కానీ, రైతుల్లో గానీ, చెరువుల్లోకి, కాలువల్లోకి వదిలిన నీరును చూసి ఎన్నో సంవత్సరాల తరబడి భూ సేకరణకు సహకరించని, ముందుకు రాని రైతులు కూడా ఈరోజు భూములిస్తాము పిల్లకాలువలు**,** distributory కాలువలు త్రవ్వండంటూ, 1.50వేల ఎకరాలకు నీరివ్వండంటూ పెద్దఎత్తున ముందుకు వస్తున్నారు.

దానిని దృష్టిలో ఉంచుకొని జూన్ నెల 2016 నాటికి తోటపల్లి ప్రాజెక్టుకు 1.50వేల ఎకరాలకు నీరు అందించాలనే సత్సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. సీనియర్ శాసనసభ్యులు కళా వెంకటరావు గారు ఇక్కడే ఉన్నారు. ఎప్పుడో పది సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి గారి చేతులమీదుగా తోటపల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయించారు. మళ్లీ ఈరోజు కళా వెంకట రావు గారు, మంత్రులు, శ్రీమతి కె. మృణాళిని గారు, శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు, ముఖ్యమంత్రిగారి చేతులమీదగానే ఆ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం జరిగిందంటే దశాబ్ధాల కాలంపాటు గతంలో పనిచేసిన ప్రభుత్వాలు ఆ ప్రాజెక్ట్ పట్ల ఎంత నిర్లక్ష్యం వహించాయి అనేది సర్దార్ గౌతులచ్చన్న తోటపల్లి ప్రాజెక్టే ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. అలాగే అచ్చెన్నాయుడు గారు శ్రీకాకుళం జిల్లాలో పట్టిసీమ ప్రాజెక్టు తరహాలో, మహేంద్ర తనయ ప్రాజెక్టు ద్వారా 25వేల ఎకరాలకు నీరు ఇవ్వడానికి పనులు చేపడుతున్నారు. వంశధారా, నాగావళి నదులను కూడా అనుసంధానం చేయాలని, ఎక్కడ ఏ ప్రాంతంలో తక్కువ ఖర్చు అవుతుందో దానిని కూడా పరిశీలిస్తూ ఒక డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారుచేయిస్తున్నాం.

ఏ విధంగా గోదావరి కృష్ణా నదులను అనుసంధానం చేశామో అలాగే రాబోయే కాలంలో కూడా వంశధార, నాగావళి నదులను కూడా అతి తక్కువ వ్యయం ఖర్చు చేయడం ద్వారా అనుసంధానం చేసేందుకు ప్రభుత్వం దృష్టి పెట్టింది. వంశధార ప్రాజెక్టు నుండి వృథాగా సముద్రం పాలౌతున్న అదనపు నీటిని, ఏవిధంగా వాడుకోవాలి, సోంపేట, ఇచ్ఛాపురంకు తీసుకు వెళ్లాలని తోటపల్లి ప్రాజెక్టు దగ్గర ప్రాజెక్టు రెవ్యూ చేసిన సమయంలో ఇంజనీర్లకు రాని ఆలోచన మన ముఖ్యమంత్రిగారికి వచ్చింది. మన భూభాగంలో ఒక Aquiduct నిర్మాణం చేసుకొని ఎందుకు కాలువల ద్వారా Inter State Problems లేకుండా సోంపేట, ఇచ్ఛాపురంకు తీసుకు

వెళ్ల కూడదో ఆలోచన చేయండని ఇంజనీర్లకు, Expert Committeeకి, ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

12.20 PM.

గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాలకు అనుగుణంగా ఈరోజు సోంపేట, ఇచ్ఛాపురంకు Detailed Project Report (DPR) తయారుచేయించి ఉన్న ఆయకట్టుకు ఎక్కడా ఇబ్బంది కలుగకుండా సోంపేట, ఇచ్ఛాపురానికి నీళ్లు ఇవ్వాలనే ఒక మహా సంకల్పాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈరోజు తీసుకున్నారు. తప్పకుండా శ్రీకాకుళం, విజయనగరం, అదేవిధంగా విశాఖపట్నంలో ఉన్న అన్ని పెండింగ్ ప్రాజెక్టులనూ పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుంది.

అదేవిధంగా పట్టిసీమ ప్రాజెక్టు గురించి గత అసెంబ్లీలో కూడా నేను చెప్పాను. ఇవాళ ఏదైతే వేదాద్రి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణా జలాలను... ఆనాడు ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు నాగార్జునసాగర్ కాలువలకు, నందిగామ చందర్లపాడు మండలాల్లో ఏవిధంగా నీళ్లు ఇచ్చారో అది మా సోదరుడు శ్రీ దేవినేని వెంకటరమణ సంకల్పం. ఆ సంకల్పానికి గౌరవ ముఖ్యమంత్రిగారు సహకరించి ఆరోజు కృష్ణా జలాల్ని 300 అడుగులు పైకి ఎత్తి నాగార్జునసాగర్ కాలువలో పడేయటంవల్ల జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలలో లక్ష ఎకరాలకు ఇవాళ నీళ్లు వస్తున్నాయి. "ఆరోజు ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికి చెప్పాను. ఇవాళ మీరు భాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వం మీద ఆరోపణలు చేస్తున్నారు. మేము చేసి చూపిస్తామని చెప్పాను''. మళ్లీ గత అసెంబ్లీలో చెప్పిందే "ఈ అసెంబ్లీకి పట్టిసీమ నీళ్లతో ఏదైతే ఇవాళ ప్రకాశం బ్యారేజీ దగ్గర నామైలవరం నియోజకవర్గంలో, జి కొండూరు మండలంలో, వెలగలేరు ఏదైతే ఉందో, అక్కడ ఈ గోదావరి తల్లి బుడమేరు డైవర్షన్ ఛానల్ ద్వారా ఇబ్రహీంపట్నం ఫెర్రీ దగ్గర పవిత్ర సంగమం జరుగుతుంది. గోదావరి, కృష్ణ పవిత్ర సంగమం సెప్టెంబరు 16వ తేదీన గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీద జరిగితే, ఆ నీళ్లను చూస్తారేమోనని అనుకున్నారు''. ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి కృష్ణా జిల్లాకు వచ్చినప్పుడు కనీసం ఇంగిత జ్ఞానంతో నేను తప్పు మాట మాట్లాడాను, తప్పుడు ఆరోపణలు చేశాను, మంచిని మంచి అంటాడు అనే ఆలోచన చేశాను. కానీ ఈరోజు ఆయన పుట్టినరోజునాడు కూడా ఆయనకు ఆ ఆలోచన రాలేదు. కనీసం ఈ నీళ్లు చూపిస్తాం. చల్లుకొని పుణ్యం తెచ్చుకో. తప్పుడు మాటలు మాట్లాడొద్దు. తప్పుడు ఆరోపణలు చేయొద్దని చెప్పి పెద్దలు మీద్వారా చెబుదామనుకొన్నాను. డెఫినిట్‌గా పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా 5 పంపులు పూర్తి చేసి 8.7 టి.ఎంసీలు, పోలవరం రైట్ కెనాల్ ద్వారా 5 పంపులు లిఫ్ట్ చేసి 4.5 టిఎంసీల పైగా అక్కడ, 4 టి.ఎంసీలు ఏదైతే పోలవరం రైట్ కెనాల్, ఆ దారిలో వచ్చే నీళ్లన్నీ కూడా కలిపి 8.7 టిఎంసీలు కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 8 లక్షల 7 వేల ఎకరాల్లో ... ఇవాళ కృష్ణా నదికి వరద రాకపోయినా, నీళ్లు రాకపోయినా, రైతులు

గౌరవ ముఖ్యమంత్రిగారి మీద నమ్మకంతో, ప్రభుత్వం మీద నమ్మకంతో పంట వేస్తే రూ.2,400 కోట్ల విలువ గల పంటను ఈ సంవత్సరం మేము ఆదా చేసుకున్నాం. 30, 35, 40 బస్తాలతో ఇవాళ పంటను కాపాడుకున్నాం. (అధికారపక్షం వైపు నుంచి చప్పట్లు) ఎక్కడ ఇబ్బంది వచ్చినా, 14,000 ఎకరాలు కృష్ణా జిల్లాలో, అదేవిధంగా 40 నుంచి 50,000 ఎకరాలు గుంటూరు జిల్లాలో కూడా ఆ పంటను ఎట్లా, ఏవిధంగా కాపాడదామని, ప్రభుత్వం చివరి తడి ఇద్దామనే ప్రయత్నం కూడా చేస్తున్నాము.

ఇవాళ నీళ్లు రాని పరిస్థితుల్లో, ఇబ్బందున్న పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రిగారు 20 గంటలు కరెంట్ ఇచ్చారు. ఇవాళ రైతాంగాన్ని కాపాడాలి, అటు మెట్ట ప్రాంతం గానీ, ఇటు డెల్టా ప్రాంతం గానీ, ఎక్కడ వీలుంటే అక్కడ మీరు కరెంటు తీసుకోండి. 18 గంటలు తీసుకుంటారా, 20 గంటలు తీసుకుంటారా, పంటను మాత్రం కాపాడండి అని చెప్పి, ఎక్కడికక్కడ డ్రెయిన్స్ మీదున్న నీళ్లని అక్కడ ఆపి, అడ్డుకట్టలేసి ఆ నీళ్లను ఎత్తిపోశాము. ఎ.పి.ఐ.డి.సి. ద్వారా పంపు మోటార్లు పెట్టి, ఆ నీళ్లను ఎత్తిపోశాము. 20, 24 గంటలు కరెంట్ ఇచ్చి పంటను కాపాడాము. ఇవాళ ఉన్న చివరి తడికి కూడా నీళ్లివ్వాలని, పంటను కాపాడాలని గౌరవ ముఖ్యమంత్రిగారి ఆలోచనకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకెళ్తూ ఉంది.

అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు కూడా ఇవాళ వేగవంతంగా పనులు చేయడానికి డయాఫ్రమ్ వాల్‌కి సంబంధించి డ్రిల్లింగ్ పనులు కూడా జరుగుతున్నాయి. 5 మీటర్ల వెడల్పుతో, అదేవిధంగా 400 అడుగులు భూగర్భంలో గోదావరి తల్లి, ఆ పనులు కూడా ఏదైతే డయాఫ్రమ్ వాల్, అదేవిధంగా spillway పనులు, spillway channel పనులు రాబోయే 3 లేదా 4 సంవత్సరాల్లో 2018వ సంవత్సరం కల్లా పూర్తిచేసి గ్రావిటీ ద్వారా పోలవరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు తేవాలనే ఒక మహా సంకల్పానికి, కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇవాళ ప్రభుత్వం పని చేస్తుంది. రూ.2,000 కోట్లకు పైగా పోలవరం ప్రాజెక్టుకు పనులు చేసి మేము ఇవాళ కేంద్రప్రభుత్వానికి బిల్లులు పంపించాము. వాళ్లు ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఆ డబ్బులు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం దృష్టికి కూడా ఎప్పటికప్పుడు ఆ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తున్నాము. అట్లాగే ఆర్థికమంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారు కూడా గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకొచ్చి, పోలవరం రైట్ కెనాల్ ఏవిధంగా మీరు పూర్తి చేశారో, పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను కూడా పూర్తిచేయాలని ఆర్థికమంత్రి శ్రీ యనమల రామకృష్ణుడుగారు, ఆ జిల్లా మంత్రి శ్రీమతి పీతల సుజాతగారు, ఉపముఖ్యమంత్రి శ్రీ నిమ్మకాయల చినరాజప్పగారు అందరూ కోరడం జరిగింది. శాసనసభ్యులు, పెద్దలందరూ కోరిన పిమ్మట గౌరవ ముఖ్యమంత్రిగారు పోలవరం లెఫ్ట్ కెనాల్‌ను ఈ సంవత్సరం టేకప్ చేయండని చెప్పారు.

ఎట్టి పరిస్థితిలోనూ విశాఖపట్నానికి, ఏలేరు రిజర్వాయర్‌కి మార్గమధ్యలోనున్న నీళ్లన్నీ కూడా మనం పోలవరం లెఫ్ట్ కెనాల్‌లో పడేసినట్లయితే అటు ఏలేరు కింద సప్లిమెంట్ చేసుకుని

అక్కడ ఆయుకట్టు కాపాడుకోవచ్చు, దారిలో ఉన్న చెరువులను నింపుకోవచ్చు, విశాఖపట్నానికి మంచినీళ్లు తీసుకెళ్లొచ్చు. అన్ని పనులు కూడా వేగవంతం చేయమని చెప్పి ఆదేశాలిచ్చారు. దానికి అనుగుణంగా ఈ సంవత్సరం పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులు కూడా వేగవంతం చేస్తున్నాం. పోలవరం రైట్ కెనాల్ 5 పంపులు ఆన్ చేసి గోదావరి డెల్టాలో రెండవ పంటను కాపాడటానికి, వెంటనే పట్టిసీమ పంపులు ఆపి, అక్కడున్న నీళ్లన్నీ కూడా మూడువేల క్యూసెక్కులు వస్తూ ఉంటే గోదావరి డెల్టాలో రెండవ పంట 9 లక్షల ఎకరాలు, మొదటి పంట బ్రహ్మాండంగా బతికించాము. మళ్లీ రెండవ పంటకి ఇవాళ నీళ్లు తీసుకుని, గోదావరిలో నీళ్లు తక్కువగా ఉంటే, సీలేరులో, బలిమేరులో ఇవాళ 5 వేలు క్యూసెక్కులు తీసుకుని, వెస్ట్ గోదావరి జిల్లాలో ఇవాళ ఊడ్పులు కూడా అయిపోయే పరిస్థితిలో నీటి ఇబ్బందులుంటే బైపాస్ చేసుకుని అక్కడున్న ఇబ్బందులను, కష్టాలను దృష్టిలో పెట్టుకుని పంటను కాపాడటానికి గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యుత్ శాఖను, ఇరిగేషన్ శాఖను రెండింటినీ సమన్వయం చేసి ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు, ఇంజనీర్లు బాధ్యత తీసుకోండీ అని, ఎక్కడ ఏ రైతూ కూడా ఇబ్బంది పడకూడదు, గోదావరి డెల్టాలో రబీ పంటకు ఇబ్బంది కలుగకూడదు అని చెప్పారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, పెద్ద ఎత్తున రైతుల పేరు మీద నాయకుల్ని పంపించి బందులు చేయండి, చంద్రబాబునాయుడు గారు, దేవినేని ఉమా మహేశ్వరరావు గారు నీళ్లు తీసుకెళ్తున్నారు. మీకు నీళ్లు రావు, మొదటి పంట పండదు అని విష ప్రచారం చేసి రెచ్చగొట్టారు. విష ప్రచారం చేసినా కూడా, ఆ ప్రాంత శాసనసభ్యులు గానీ, మంత్రులు గానీ, ప్రజలు గానీ నమ్మలేదు. ఇవాళ గోదావరి జిల్లా రైతాంగానికి, ప్రజలకు కూడా పాదాభివందనం చేయాలి.

ఈ సంవత్సరం సముద్రంలోకి 1600 టిఎంసీలు వెళ్లాయి. సుమారు 550 టిఎంసీలు ప్రకాశం బ్యారేజీ నీళ్లు సముద్రంలోకి వెళ్లాయి. ఇంత పెద్ద ఎత్తున నీళ్లు వెళ్తున్నాయి. మీరు మా పంటలను కాపాడండి. మాకు జాగ్రత్తగా నీళ్లు ఇవ్వండి అని చెప్పారు. దానికి అనుగుణంగా జీఓను కూడా ఇచ్చి, ఈ సంవత్సరం ఇటు కృష్ణా డెల్టాలో మొదటి పంటను మేం కాపాడుకున్నాం. పట్టిసీమ పంపులు ఆపి, ఉన్న నీళ్లన్నీ కూడా జాగ్రత్త పెట్టి, పైనుంచి సీలేరు కూడా తీసుకొచ్చి ఈరోజు గోదావరి జిల్లాలో రబీ పంటని కాపాడటానికి అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. మీద్వారా ఈరోజు గోదావరి డెల్టా రైతాంగానికి కూడా అప్పీల్ చేస్తున్నాను. దగ్గరదగ్గర ప్రతీ జిల్లాలో కూడా 350 నీటి సంఘాలున్నాయి. వాటికవ్వాల్సిన రాయితీలను దృష్టిలో పెట్టుకొని రెండవ పంటను కాపాడటానికి అన్ని చర్యలూ, అన్ని జాగ్రత్తలూ తీసుకోండని గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. ఎక్కడికక్కడ డ్రెయిన్‌లో ఉన్న నీళ్లని కాపాడతాం, ఎక్కడికక్కడ అడ్డుకట్టలు వేసి జాగ్రత్తలు తీసుకుంటాం. అట్లాగే outsourcing లో ఎక్కడైతే లష్కర్ల అవసరముందో దానిని కూడా సంబధిత నీటి సంఘాలకు బాధ్యత పెట్టి, better water

management practices అన్నీ కూడా జాగ్రత్తలు తీసుకుని ఉభయగోదావరి జిల్లాల్లో రెండవ పంటని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద, మనమీద ఉంది. తప్పకుండా రైతు సోదరులందరూ కూడా ఉన్న నీటిని జాగ్రత్తగా, పొదుపుగా వాడుకొని రెండు జిల్లాల్లో కూడా రైతులు లబ్ది పొందాలి. అందుకనే మొదటి జిల్లాలో వెస్ట్ గోదావరి జిల్లాను ముందుకు తీసుకొచ్చాం. మార్చి చివరికల్లా పంట చేతికొచ్చే విధంగా జిల్లా కలెక్టర్ల దగ్గర్నుంచీ, ఇరిగేషన్ అధికారుల దగ్గర్నుంచీ, ఎలక్ట్రిక్ అధికారులు కూడా బాధ్యత తీసుకుని ఎక్కడ ఏవిధంగా కరెంట్ ఇవ్వాలి, మెట్ట ప్రాంతంలో ఎక్కడ ఏవిధంగా నీళ్లను అందుబాటులోకి తీసుకురావాలో ఆ జాగ్రత్తలు అన్నీ కూడా గోదావరి జిల్లాల్లో తీసుకుంటున్నాం. రైతాంగం కూడా సహకారం ఇవ్వాలని కోరుతున్నాను.

అదేవిధంగా గోదావరి డెల్టా కింద, కృష్ణా డెల్టా కింద, పెన్నా డెల్టా కింద కూడా రేపు మొదటి పంట అయిపోయిన తర్వాత, గోదావరిలో రెండవ పంట అయిన తర్వాత రిపేరు పనులన్నీ కూడా ఏప్రిల్, మే నెలల్లో పూర్తిచేసేందుకు ఆ పనులకు కూడా ఇప్పటినుంచే అన్ని ఆదేశాలు ఇచ్చి, నీటి సంఘాలను కూడా సమాయత్తం చేసి "నీరు-చెట్టు" కింద డ్రెయిన్‌లను కూడా ఈ సంవత్సరం బాగుచేసుకోమన్నాం. "నీరు-చెట్టు" అనేది నిరంతర ప్రక్రియ. ఏ సంవత్సరం, ఏ నెల కూడా ఆపొద్దు అని చెప్పి కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశాలిచ్చారు. మీరు కూడా స్పీకర్‌గా ఉన్నప్పటికీ, గతంలో ఇరిగేషన్ మంత్రిగా మీకున్న అపారమైన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రొక్లెయిన్ ఎక్కి, ట్రాక్టర్ ఎక్కి "నీరు-చెట్టు" కార్యక్రమాల్లో పాల్గొని గుంటూరు జిల్లాలో, చాలా జిల్లాల్లో మీరు స్వయంగా పాల్గొన్నారు.

12.30PM

ఇందాక శంకర యాదవ్ గారు మాట్లాడారు. తంబళ్ళపల్లి గ్రామంలో నీరు-చెట్టు కార్యక్రమాన్ని ఫిబ్రవరి 19, 2015 న మేము తీసుకున్నాం. ఆరోజు మేము అక్కడకెళ్తే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మమ్మల్ని విమర్శించారు. 40 ఏళ్ళగా ఆ చెరువుకు నీళ్ళు రాలేదు. ఈయనెళ్ళి ఆ చెరువులో మట్టి తీస్తాడంట, వీళ్ళెళ్ళి చెరువులో మట్టి తవ్వుతారంట, నీళ్ళొస్తాయంట, లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని మాకు అడ్డంపడే కార్యక్రమం కూడా చేశారు. ఏ ప్రాజెక్టుకు వెళ్ళినా కూడా బందులు చేస్తామనో, అడ్డం పడతామనో, డబ్బులు పాడు చేస్తున్నామనో మామీద ఆరోపణలు చేశారు. ఇందాక గౌరవ శాసనసభ్యులు తంబళ్ళపల్లి గురించి చెప్పారు, ఇవాళ ఆ చెరువుల్లో బ్రహ్మాండంగా నీళ్ళొచ్చాయని. మేము ఖర్చు పెట్టింది రూ.4.00 లక్షలు. ఎప్పుడో రాయలు కాలంలో తవ్విన చెరువులు. 40 ఏళ్ళుగా చెరువులోకి నీళ్ళు రాలేదు. ఇవాళ ముఖ్యమంత్రి గారు అక్కడ పాదం పెట్టి ముఖ్యమంత్రిగారు అక్కడ పలుగు వేసి, పార వేసి, మట్టి ఎత్తి, ప్రొక్లెయిన్ తోలి, ట్రాక్టర్ కూడా తోలి మట్టిని రైతులకు తరలించడం జరిగింది. ఇవాళ పడ్డ వర్షాలతో చిత్తూరు జిల్లాలో బి.కొత్తకోట మండలం గుమ్మసముద్రం చెరువు బ్రహ్మాండంగా నిండింది.

ఈవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 40,000 చెరువుల్లో 35,000 చెరువులకు పైగా బ్రహ్మాండంగా నీరు–చెట్టు పనులు చేసుకుని, ఇవాళ పడ్డ వర్షాన్ని కాపాడుకొని, ఆ చెరువు ఆయకట్టుని గత పది సంవత్సరాల్లో జలయజ్ఞం చేసినప్పుడు నిర్లక్ష్యం చేయబడ్డ చెరువుల్లో ఉన్న ఆయకట్టుని స్థిరీకరించుకొని ఆ చెరువు కింద కూడా సాగుచేసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా –4.8 శాతం వర్షపాతం తక్కువగా ఉన్నా, చాలా విచిత్రమైన పరిస్థితి ఈ ఏడు (సంవత్సరం) ఉంది. శ్రీకాకుళంలో –26.58 శాతం వర్షపాతం తక్కువగా ఉంది. ప్రక్కనున్న విజయనగరం జిల్లాలో చూస్తే –3.0 శాతం వర్షపాతం ఉండగా, విశాఖపట్నంలో +3.0 శాతం వర్షపాతం నమోదైంది. ఈ మూడు జిల్లాలు ఒకదానికొకటి ఆనుకునే ఉంటాయి. విశాఖపట్నంలో +3 శాతం, విజయనగరంలో –3 శాతం, శ్రీకాకుళంలో –26.58 శాతం. అలాగే ప్రకాశం జిల్లాలో –23 శాతం వర్షపాతం నమోదైతే, ప్రక్కనున్న నెల్లూరు జిల్లాలో 28 శాతం అధిక వర్షపాతం నమోదైంది. దానికి పక్కనున్న చిత్తూరు జిల్లాలో రికార్డు స్థాయిలో చెరువుల్లోకి నీరొచ్చింది. అధ్యక్షా, ఒక ఉదాహరణ చెప్తున్నాను. నీళ్ళ పెద్ద నాయకుడు ఒకాయన్ని రాజీనామా చేయించి, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి, రాయలసీమలో నీళ్ళు రాలేదు, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, తిరుపతిలో నీళ్ళు లేవు, తిరుమలలో నీళ్ళు లేవు అని చెప్పి ఒక ప్రాంతీయ ఉద్యమానికి రెచ్చగొట్టాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తే, దేవుడు కూడా సహకరించలేదు. శ్రీ వెంకటేశ్వర స్వామి కూడా సహకరించలేదు. అల్లా గానీ, ఏసు గానీ ఎవరైనా సరే... ఆ దేవుడు కూడా మా ప్రభుత్వానికి సహకరించాడు. ప్రకృతి కూడా సహకరించింది. నీళ్ళు ఎలా అని నెత్తిమీద చేయి పెట్టుకున్న రైతు, ఇవాళ ఆనందంగా ఉన్నాడు. సోమశిలలో 65 టిఎంసీల నీళ్ళున్నాయి. కండలేరు త్రవ్వుతూ ఉంటే... ఆరోజు మీరూ కీలకమైన మంత్రి పదవిలో ఉన్నారు అధ్యక్షా, రామారావు గారితో. శ్రీ ఎన్టీ రామారావు గారు, ఇంజనీరు శివరామకృష్ణయ్య గారు కండలేరు రిజర్వాయరు తవ్వుతుంటే..., ఆరోజు కాంగ్రెస్ నాయకులు, పెద్ద పెద్ద పదవుల్లో, ముఖ్యమంత్రులుగా చేసిన వాళ్ళు 'సినిమా యాక్టరు రామారావు గారు రాళ్ళ క్వారీ తవ్వుతున్నాడు, కండలేరు రిజర్వాయరు కాదిది, రాళ్ళ క్వారీ' అని ఎగతాళి చేశారు. ఇవాళ ఆ రాళ్ళ క్వారీ కండలేరులో 35 టీఎంసీలున్నాయి. 65 టీఎంసీలు సోమశిలలో పెట్టాం. దీనివలన సుమారు 10 లక్షల ఎకరాలు సాగు చేసుకోవచ్చు. ఇవాళ చెరువుల్లో కూడా వందలాది, లక్షలాది క్యూసెక్కుల నీళ్ళు నిలబడ్డాయి. ఒక్క నెల్లూరు జిల్లాలోనే 10 లక్షల నుంచి 12 లక్షల ఎకరాల పంటను కాపాడుకోవాలని రైతాంగం ముందుకెళ్తున్నారు. ఆ విధంగా ఇవాళ ప్రకృతి కూడా కలిసి వచ్చి, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాల్లోని చెరువుల్లోకి నీళ్ళొచ్చి కళకళలాడుతున్నాయి. మా సోదరి పరిటాల సునీత గారు కూడా చెప్పాలి, ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఎలా ఉందన్నది. పెనుగొండ, రాప్తాడు చాలా ప్రాంతాల్లో చెరువుల్లో నీళ్ళు లేక బయట ప్రాంతాలకి, బెంగళూరుకి వలస వెళ్ళే పరిస్థితుల్లో ధర్మవరం సూర్యనారాయణ గారి నియోజకవర్గంలో ఈ కష్టకాలంలో కూడా మేం కృష్ణానదికి 41 టీఎంసీల వరద రాని పరిస్థితుల్లో కూడా శ్రీశైలం నుండి 4 టీఎంసీలు తీసుకువచ్చి, కృష్ణా డెల్టాలో మంచినీళ్ళు ఇచ్చి, ప్రజల్ని కాపాడాం. మీ ప్రాంతాల్లో గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లా, నరసరావు పేట, చిలకలూరి పేట, ఒంగోలు

వీటన్నింటికీ 10 టీఎంసీలు రెండు సార్లు తీసుకువచ్చి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో మంచినీటి ఎద్దడి నుండి కాపాడాం. అలాగే కృష్ణా జిల్లాలో మెట్ట ప్రాంతాలకి రెండు టీఎంసీలు పాలేరు రిజర్వాయరు నుండి తీసుకువచ్చాం. మళ్ళీ ఇవాళ ప్రకాశం బ్యారేజీలో 12 అడుగులుండాల్సిన నీటి మట్టం 8.8 అడుగులకి వస్తే, మళ్ళీ కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు దృష్టికి తీసుకువచ్చి నాలుగు టీఎంసీలు ప్రకాశం బ్యారేజ్‌కు తీసుకు వస్తున్నాం. ఆవిధంగా రేపు వచ్చే జూన్ వరకు మంచినీటి ఎద్దడి నుంచి కాపాడాలి, రైతాంగాన్ని కాపాడాలి, ప్రజానీకాన్ని కాపాడాలి, ఉన్న పంటల్ని కాపాడుకోవాలని ఎక్కడికక్కడ ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. అదేవిధంగా కర్నూలు జిల్లాలో -32 శాతం వర్షపాతం నమోదైంది. పక్కనున్న అనంతపురంలో +4 శాతం వర్షపాతం నమోదైంది. అంటే 13 జిల్లాల్లో ఏవిధంగా వాతావరణ పరిస్థితులున్నాయి, ఏ ఇబ్బందులున్నాయి అన్నది చూసినట్లయితే రాష్ట్రం మొత్తం 4 శాతం వర్షాభావ పరిస్థితులున్నాయి. కృష్ణా డెల్టాలో మాజీ మంత్రి పంట కాపాడుకోవడానికి చాలా ఆవేశంగా మాట్లాడిన విషయం మీకు తెలుసు అధ్యక్షా. పరిస్థితిని అర్థం చేసుకొని, కరెంటు తీసుకొని, డ్రైన్‌లు సద్వినియోగం చేసుకొని, పంటలను కాపాడుకొని, రాబోయే రోజుల్లో ఒక లిఫ్ట్ ఇరిగేషన్‌ను పెట్టుకుంటాం, ఆ ప్రాంతంలో జాగ్రత్తలు తీసుకుంటామని కూడా, వినూత్నంగా వీళ్ళు ముందుకు వస్తున్నారు. శ్రీ కాగిత వెంకట్రావు కూడా సీనియర్ సభ్యులు. సముద్రం దగ్గర ఆయన నియోజకవర్గం ఉంటుంది. ఈ కష్టకాలంలో కూడా బెటర్ వాటర్ మేనేజ్‌మెంట్ పద్ధతు లనుసరించి ప్రాంతానికి నీళ్ళు తీసుకెళ్ళి 30 బస్తాలు, 40 బస్తాలు పంట పండించుకుని, ఏవిధంగా డ్రైన్ నీళ్ళు సద్వినియోగం చేసుకోవాలి అని ఇంజనీర్లను తీసుకువెళ్ళి, భవిష్యత్తులో భావితరాలకు ఇబ్బంది రాకుండా, ఏదైతే నీరు-ప్రగతి కార్యక్రమముందో దాని ద్వారా ఎక్కడ లిఫ్ట్ పెట్టాలి,ఎక్కడ జాగ్రత్తలు తీసుకోవాలి అని సీనియర్ శాసనసభ్యులు, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో కూడా జాగ్రత్తలు తీసుకొని ఒక ముందడుగు వేశాం. రాష్ట్రవ్యాప్తంగా ఏవైతే ప్రాజెక్టులున్నాయో, వాటన్నిటి మీద కూడా సమగ్ర సమాచారాన్ని తీసుకొచ్చాం. ఈవిధంగానే కాకుండా ప్రతీ జిల్లాకు కూడా నీరు-ప్రగతి క్రింద ఒక పుస్తకాన్ని తీసుకొచ్చాం. మీ జిల్లాలో ఎన్ని మండలాలున్నాయి, ఎన్ని బేసిన్‌లు ఉన్నాయి, ఎన్ని సబ్‌బేసిన్‌లున్నాయి, సముద్రానికి ఏ ఎత్తులో మీ ప్రాజెక్టులున్నాయి, ఎంత వర్షపాతం లోటులో ఉంది, ఎన్ని టీఎంసీలు మీకు అంటుబాటులో ఉన్నాయి, ఎంత తక్కువగా ఉన్నాయి, ఎన్ని లిఫ్ట్‌లు మీకు ఇచ్చాం, ఎన్ని లిఫ్ట్‌లు మీరు పెట్టుకోవచ్చు, మీ ఆలోచనలివ్వండి, చర్చ చేయండి, కాలేజీల్లో చర్చ చేయండి, యూనివర్శిటీల్లో చర్చ చేయండి, నీటిసంఘాలతో కూర్చోండి అని కోరాం. రేపు 24వ తారీఖున విశాఖపట్నంలో రీజనల్ కాన్ఫరెన్స్ పెట్టాం. అదేవిధంగా 26వ తారీఖున అమరావతి ప్రాంతంలో విజయవాడ, గుంటూరులో ఒక రీజనల్ కాన్ఫరెన్స్ పెట్టాం. 28వ తారీఖున భారత రాష్ట్రపతి గారిని కూడా ఆహ్వానించడానికి ముఖ్యమంత్రి గారు రాష్ట్రపతిగారిని సమయం కోరుతున్నారు. ఆవిధంగా నీరు-చెట్టు క్రింద, నీరు-ప్రగతి క్రింద ఏవిధంగా కరువు రహితంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్ళాలి, రెయిన్ గన్స్ పెట్టుకుని, స్ప్రింక్లర్స్, డ్రిప్ ఇరిగేషన్, మొబైల్ స్ప్రింక్లర్‌లను కూడా రెయిన్ గన్స్‌గా ఒక తడి ఇచ్చినట్లైతే..., వేరుశనగ పంటను అనంతపురంలో

బ్రతికించుకోవాలి అధ్యక్షా. ఫార్మ్ పాండ్స్, నీటికుంటలు కూడా అనంతపురం జిల్లాలో, కర్నూలు జిల్లాలో బ్రహ్మాండంగా చేశారు. దాన్ని స్ఫూర్తిగా తీసుకుని మెట్ట ప్రాంతాల్లో కూడా మనం చేసుకోవాలి. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద నీళ్ళు రాని పరిస్థితి ఉందని మీకు కూడా తెలుసును అధ్యక్షా. ప్రకాశం బ్యారేజ్‌కి గానీ, నాగార్జునసాగర్‌కు గానీ, పులిచింతలకు గానీ, శ్రీశైలానికి గానీ, గుంటూరు జిల్లాలో, ప్రకాశం జిల్లాలో, నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద భవిష్యత్తరాలు, భావితరాలు ఇబ్బందులు పడకుండా నీళ్ళు ఎలా ఇవ్వాలనేది కూడా మీ అంతరంగంలో ఉంది అధ్యక్షా. ఒకప్పుడు ఇరిగేషన్ మంత్రిగా, ఒక శాసనసభ్యుడిగా, నేడు ఒక గౌరవ సభాపతిగా మీరు కూడా ఆవేదన చెందుతున్నారు.

12.40 PM

దానిమీద దృష్టిపెట్టి ముఖ్యమంత్రిగారు ఇవాళ గోదావరి, కృష్ణా, పోలవరం ప్రాజెక్టు వచ్చే లోపలే పట్టిసీమ ద్వారా ఏవిధంగా నదుల అనుసంధానం చేశామో అదేవిధంగా రేపు కృష్ణా నదికి వరద వచ్చినా, గోదావరి నీళ్ళు తెచ్చుకున్నా, ఆ నీళ్ళు సముద్రంలోకి వెళ్ళకుండా సోమశిలకు గానీ, కండలేరుకుగానీ, నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌కు ఏవిధంగా తెచ్చుకోవాలనే దానిమీద మేథావుల, ఇంజనీర్ల సలహాలు అడుగుతున్నాం. చర్చలకు పెట్టాం. ఇవాళ చేసే ఈ అనుసంధానాన్ని ఉన్న ఆయకట్టుని స్థిరీకరించుకోవాలి, ఉన్న ఆయకట్టుని కాపాడుకోవాలి, కొత్త ఆయకట్టుకు నీళ్ళివ్వాలి. అంతేకాకుండా రాయలసీమను కరువు రహితంగా తీర్చిదిద్దాలి. హార్టికల్చర్ అభివృద్ధి చేయాలి. ఇవన్నీ కూడా ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నాయి. ఏదైతే 80 టీఎంసీలు ఈ ప్రాంతానికి మనం తెచ్చుకుంటామో, అదేవిధంగా శ్రీశైలం దగ్గర కూడా, హంద్రీ-నీవా ద్వారా గాలేరు-నగరి ద్వారా, పోతిరెడ్డిపాడు ద్వారా, తెలుగుగంగ ద్వారా ఉన్న ఆయకుట్టుకు గాని, మంచినీళ్ళకు గానీ, పంటను కాపాడుకోవడానికి చేసినట్లైతే, రాయలసీమ నుంచి బెంగళూరు వెళ్ళే పరిస్థితి లేకుండా బ్రహ్మాండంగా హార్టికల్చర్ పంటలు కూడా బతికే అవకాశముంది. చాలా పెద్ద ఎత్తున రైతాంగాన్ని కాపాడుకునే అవకాశముంది. అందుకనే, గ్రౌండ్ వాటర్ లెవల్స్ కాపాడుకోవాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఫీజోమీటర్లను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఏదైతే రియల్ టైమ్ గ్రౌండ్ వాటర్ లెవల్స్, ఇవాళ ఆన్‌లైన్‌లో, కంప్యూటర్‌లో, మీ ల్యాప్‌టాప్‌లో, మీ ఐపాడ్‌లో, మన గ్రామంలో, మన ఊళ్లో ఏ లెవెల్‌లో వాటర్ ఉందో తెలుసుకోవచ్చు. రాయలసీమలో మెట్ట ప్రాంతంలో మూడు, నాలుగు బోర్లు వేసి అప్పులపాలు అయి రైతులు ఆత్మహత్యలకు గురిఅవుతున్నారు. రియల్ టైంలో ఇటువంటివి ఇచ్చినట్లైతే ఎక్కడ గ్రౌండ్ వాటర్ ఉంది, బోర్లు వేసుకుంటే నీరు పడతాయన్న సమాచారాన్ని మనం ఇవ్వగలిగితే రైతులకు బ్రహ్మాండంగా ఉపయోగపడుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొని 1254 ఫీజోమీటర్లను రాష్ట్రవ్యాప్తంగా పెడుతున్నాం. అందులో 582 ఫీజోమీటర్లను భూగర్భంలో పెట్టాం. ఎప్పటికప్పుడు రియల్‌టైం సమాచారం కూడా ఆన్‌లైన్ కంప్యూటర్‌లో వచ్చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా 3 నుండి మీటర్ల పరిధిలో 57 శాతం మండలాలు ఉన్నాయి. మొన్న పడ్డ

వర్షాలతో 8 మీటర్లకు లోబడే ముందుకు వెళుతున్నాయి. 8 మీటర్లకు పైబడి 57 శాతం మండలాలు ఉంటే ఇవాళ 43 శాతానికి తగ్గాయి. రియల్‌టైం సమాచారంతో ఎక్కడికక్కడ సమాచారం తెలుస్తుంది. మొన్నపడ్డ వర్షాలతో నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం జిల్లాలలో 200 టీఎంసీల భూగర్భజలం వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా 320 టీఎంసీలు ఉన్నాయని సమాచారం వచ్చింది. వీటినన్నింటినీ దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు రాష్ట్రాన్ని కరువురహితంగా తీర్చిదిద్దడానికి, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. ఈ సంవత్సరం హంద్రీ–నీవాకు 7.80 టీఎంసీలు ఇచ్చి కాపాడాం. హంద్రీ–నీవా ఫేజ్–2 క్రింద మదనపల్లికి నీరు తీసుకెళ్లే కార్యక్రమం కూడా జూన్–జూలై లోపు చేస్తున్నాం. అలాగే కుప్పం ప్రాజెక్ట్, ముఖ్యమంత్రి గారి నియోజకవర్గానికి కూడా ఆగస్టులోపు నీరు తీసుకొనివెళుతున్నాం.

అదేవిధంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు హిందూపూర్‌కు నీరు తీసుకొని వెళ్లాలని ఆయని మహాసంకల్పం. ఆయన మదిలో పుట్టిన ఆలోచనే "తెలుగుగంగ" ప్రాజెక్ట్. ఉప ముఖ్యమంత్రి శ్రీ కె.యీ.కృష్ణమూర్తి గారి నియోజకవర్గం పత్తికొండలో మంచినీరు ఇస్తే ఆ ప్రాంత రైతాంగం ఆయనకు పాదాభివందనం చేసింది. ఆనాడు ఆయని ఇరిగేషన్ మంత్రిగా నందమూరి తారక రామారావు గారి చేతుల మీదుగా చేసిన ఒక మహా సంకల్పం, ఇవాళ ప్రతిఫలాలు వచ్చాయి. మీమిద్దరం కూడా ఆ ప్రాంతంలో నీరు ఇస్తామంటే ఆ రైతాంగం కళ్ల నుంచి ఆనందబాష్పాలు వచ్చాయి. ఇవాళ పత్తికొండ ప్రాంతంలో మంచినీరు ఇవ్వడం గాని, సాగునీరు ఇవ్వడం గాని, పంటలను కాపాడుకోవడం గాని చేశాం. రామారావు గారి మహా సంకల్పం ద్వారా ఇవాళ హిందూపూర్‌కు కూడా నీరు తీసుకెళ్ళే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు పూర్తిచేస్తున్నారు.

అదేవిధంగా గాలేరు–నగరి ద్వారా కడప జిల్లాలోని గండికోటకు కూడా 2016వ సంవత్సరంలో నీరు తీసుకొవెళుతున్నాం. అలాగే ప్రకాశం జిల్లాలోని వెలిగొండ ఫేజ్–1, ఫేజ్–2 పనులు జరుగుతున్నాయి. మొన్నదాక మూడు మీటర్లు కదిలిన టన్నెల్, దేవుడి దయవల్ల, ఇంజనీర్ల కృషి వల్ల పది మీటర్లదాకా పోయింది. 2016 డిసెంబర్‌కు వెలిగొండ ఫేజ్–1 పనులు కూడా పూర్తి చేస్తాం. వెలిగొండ ఫేజ్–2ను 2018వ సంవత్సరంలో పూర్తి చేస్తాం. అదేవిధంగా పులిచింతల ప్రాజెక్ట్ కూడా 97 శాతం పనులు పూర్తి అయ్యాయి. గుంటూరు జిల్లాలో land acquisition కు సంబంధించిన పనులను కూడా పూర్తిచేస్తున్నాం. నల్గొండకు సంబంధించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నిధులను విడుదల చేశాం. R & R and land acquisition కు సంబంధించి తెలంగాణ భారీ నీటిపారుదల శాఖామంత్రి శ్రీ హరీష్ రావుకు కూడా తెలియజేశాం. గత సంవత్సరం 16 టీఎంసీలు పెట్టాం. ఈ సంవత్సరం 12 టీఎంసీలు వస్తే అక్కడ నీటిని క్రిందకు తీసుకొచ్చాం. వచ్చిన నీటిని 30 టీఎంసీల నుంచి 42 టీఎంసీలు పెట్టాలని, డ్యాం సేఫ్టీని దృష్టిలో పెట్టుకొని రెండో సంవత్సరం 30 టీఎంసీలు, మూడో సంవత్సరం

42 టీఎంసీలు పెడతాం. వచ్చే సంవత్సరం డ్యాం సేఫ్టీ మెంబర్స్ ఏయే రెకమెండేషన్స్ ఇస్తారో దానినిబట్టి చేస్తాం. కృష్ణానదికి వరద వస్తే పులిచింతలకి ఖచ్చితంగా 30 టీఎంసీల నుంచి 42 టీఎంసీల మధ్యలో ఏమేరకు నీరు పెట్టాలో దానికి సంబంధించిన పనులు కూడా చేస్తాం. మీద్వారా రాష్ట్ర రైతాంగాన్ని కోరేది రెండో పంట లేని ప్రాంతంలో 'నీరు-చెట్టు', 'నీరు-ప్రగతి' కార్యక్రమాల క్రింద చెరువులలో మట్టితీసే కార్యక్రమం, చెరువులు, అలుగులు, స్లూయిస్‌లు (sluice), చెరువులకు వచ్చే కాలువలు బాగుచేసుకొనే కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు, రైతులు, నీటి సంఘాలు భాగస్వాములు కావాలి. గతంలో మీరు ఇరిగేషన్ మంత్రిగా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నీటి సంఘాలను ఏర్పాటు చేశారు. గత పది సంవత్సరాల పరిపాలనా కాలంలోని చివరి మూడు సంవత్సరాలు ఇవన్నీ కూడా ప్రక్కకు పడేస్తే, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇటీవల నీటి సంఘాలకు ఎన్నికలు జరిపించాం. ఇవాళ రూపాయి ఖర్చులేకుండా, గొడవలు లేకుండా, గ్రామాలలో తగాదాలు లేకుండా నీటి సంఘాలను ఏర్పాటు చేయడం వల్ల నీటి సంఘాల అధ్యక్షులు, Distributor Committee Chairman, Project Committee Chairman వచ్చారు. గత పది సంవత్సరాలలో నీటి సంఘాలు పెట్టిన తరువాత రాష్ట్ర స్థాయిలో Expert Committee వేయలేదు. ఇవాళ మొట్టమొదటిసారిగా నా అధ్యక్షతన చెరుకూరు వీరయ్య లాంటి సీనియర్ ఇంజనీర్‌ను పెట్టి, Distributor Committee Member, Project Committee Chairman, Water Users Association Members తో Expert Committee ని వేసి బయటి రాష్ట్రాలకు కూడా వారిని పంపిస్తున్నాం. ఇంకా better models ఏమి ఉన్నాయో వాటికి రూ.10,000 కోట్లు ఖర్చుపెట్టాం. కనీసం ఒక శాతం, రెండు శాతం లేదా మూడు శాతం Training Programmes కు ఖర్చు పెట్టాలి.

(బెల్)

ఇంజనీర్స్‌కు గాని, నీటి సంఘాలకు గాని Training Programmes పెట్టాలి. దేశ, విదేశాలలో జరుగుతోన్న సాంకేతికతను మనం తెచ్చుకొని ఇంకా పెద్దఎత్తున ప్రాజెక్టులు పూర్తిచేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. 2018 సంవత్సరానికి ఖచ్చితంగా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తాం. వంశధార ఫేజ్-2 పూర్తిచేస్తాం. తోటపల్లి 2016వ సంవత్సరంలో పూర్తిచేస్తాం. వెలిగొండ 2016లో ఫేజ్-1, 2018కి ఫేజ్-2 పూర్తిచేస్తాం. హంద్రీ-నీవా ద్వారా మదనపల్లికి 2016లో నీరు తీసుకువెళతాం. అదేవిధంగా గాలేరు-నగరి 2017-18కి పెట్టుకున్నాం. గండికోట 2016కు టార్గెట్ పెట్టుకున్నాం. ప్రాధాన్యత అంశాలుగా పోలవరం లెఫ్ట్ కెనాల్, పోలవరం రైట్ కెనాల్, పట్టిసీమ 80 టీఎంసీలు జూన్ 2016కు తీసుకొస్తాం. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి గోదావరి, కృష్ణా, పెన్నా అనుసంధానమే సంకల్పం. దానికి మీ అందరి సలహాలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానిస్తున్నది. Regional Conference లో శాసనసభ్యులు, మంత్రులు, 24న విశాఖపట్నంలో మూడు జిల్లాలు, అలాగే అమరావతిలో 26న నాలుగు జిల్లాలు, రాష్ట్రంలోనున్న ప్రజాప్రతినిధులందరూ కూడా 28వ తారీఖున అనంతపురం జిల్లాలో

'నీరు–ప్రగతి' ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన జరగబోయే ప్రజాప్రతినిధులు, రైతు సంఘాలు, నీటి సంఘాలు భాగస్వాములు అవ్వాలని, రాబోయే రోజుల్లో ఇంకా పెద్దఎత్తున ఇటువంటి కార్యక్రమాలు మీ గ్రామాలలో, మీ మండలాలలో, మీ నియోజకవర్గాల్లో చేస్తాం. ఏ మంచి ఆలోచన వచ్చినా కూడా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. అవన్నీ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి గారు మహా సంకల్పంతో ఉన్నారు. ఈ జలదీక్షలో అందరు కూడా భాగస్వాములు కావాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, Dr.Ramanaidu, you can take 5 minutes.

మ.12.50

డా.నిమ్మల రామానాయుడు (పాలకొల్లు)ః అధ్యక్షా, ఈ రోజు నీరు–చెట్టు కార్యక్రమం చాలా ముఖ్యమైన అంశం. ఎందుకంటే ఇవాళ ప్రజల మనుగడకు, ప్రగతికి మూలం నీరేనని మనందరికీ తెలుసు. అందుకని ఈ రోజు మనమందరం కూడా పంచభూతాలైన గాలి, నీరు, అగ్ని, భూమి, ఆకాశాలను ఆరాధిస్తుంటాం, కొలుస్తుంటాం. అటువంటి అత్యంత ప్రధానమైన పంచభూతాలలో ముఖ్యమైనది నీరని గుర్తుపెట్టుకోవాలి. ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నపూర్ణగా, దేశ ధాన్యాగారంగా ప్రసిద్ధి పొందిందంటే దానికి గల కారణం మన రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యవసాయం. ఈ రోజున విడిపోయిన నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రత్యేకించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని, రైతులను కాపాడుకోవాలనే ఆలోచనతో అధికారంలోకి వచ్చిన తరవాత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఈ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మొత్తం ఏడు మిషన్లు ఏర్పాటుచేశారు. ఆ ఏడు మిషన్లలో మొదటి మిషన్ వ్యవసాయ మిషన్ చాలా ప్రాధాన్యత కలిగినది కాబట్టి దానిని ప్రాథమిక విషన్‌గా ఏర్పాటుచేశారు. అదే విధంగా భారతదేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలోనూ లేనటువంటి విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టడం, అదే విధంగా ఆర్థికంగా అనువైన పరిస్థితులు లేకపోయినా రైతులకు రుణ మాఫీ అమలుచేసే విధానం, భారతదేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రైతు కుటుంబలో ఆత్మహత్య చేసుకుంటే ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం ఇచ్చే విషయం గానీ, వ్యవసాయ పరిరకాలకు 75శాతం సబ్సిడీతో రాయితీ ఇవ్వడంగానీ జరుగుతున్నది. ఎందుకు ఈ విషయాలు చెబుతున్నానంటే వ్యవసాయాన్ని, రైతులను ఆదుకోవాలనే ఆలోచనతో ముందుకెళుతున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారని గుర్తుపెట్టుకోవాలి.

ఈ నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వ్యవసాయకంగా మరింత అభివృద్ధిపరచడానికి ఇవాళ శాస్త్రీయమైన విశ్లేషణ జలవనరులశాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మన రాష్ట్రంలో

జరుగుతున్నది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సగటున 966 మి.మీ. వర్షపాతం నమోదవుతుంది. అందులో ప్రాంతాలవారీగా చూస్తే చాలా తేడా ఉంది. అనంతపురంలో కేవలం 550మి.మీ. ఉంటే కోస్తా ప్రాంతంలో సుమారుగా 1200మి.మీ. వర్షపాతం ఉంది. వర్షపాతంలో కూడా 66శాతం నైరుతి రుతుపవనాల వల్ల, 26శాతం ఈశాన్య రుతుపవనాలవల్ల మిగిలిన 8శాతం శీతాకాలం, వేసవి కాలాల్లో వచ్చే వర్షపాతం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా నీరు లభిస్తున్నదని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. ఈ రకంగా మనకు నీటి సదుపాయమన్నది వర్షపాతం వల్ల గానీ, చెరువులు, కుంటలలో లభిస్తున్న నీటి ద్వారా లభిస్తున్నది. మన రాష్ట్రంలోని ప్రధాన నదులైన గోదావరి, కృష్ణా, పెన్నావంటి పెద్ద నదులు, నాగావళి, వంశధార, చంపావతి, శారద, వరాహ, తాండవ, ఏలేరు, ఎర్రకాలువ, తమ్మిలేరు, రామిలేరు వంటి 37 మధ్య చిన్నతరహా నదుల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక మొత్తంలో తాగు, సాగునీరు లభిస్తున్నది. ఇటువంటి నదుల మీద 28 భారీ, 18 మధ్యతరహా ప్రాజెక్టులు కలిపి మొత్తం సుమారు 57 సాగునీటి ప్రాజెక్టులు మన రాష్ట్రంలో ఉన్నాయి. కానీ దురదృష్టమేమంటే గత 10 సంవత్సరాల కాలంలో అప్పటి పాలకులు వ్యవసాయాన్ని పండుగ చేస్తామని చెబితే మేమందరం నమ్మాం గానీ వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టుల పేరు చెప్పుకొని కాంగ్రెస్ నాయకులు పండుగ చేసుకొనే పరిస్థితి వచ్చింది. అపుడు జలయజ్ఞంలో చేపట్టిన కార్యక్రమంలో కోట్ల రూపాయలు సంపాదించుకోవడమే గాక వాటిని దోచుకోవడం, దాచుకోవడం తప్ప అదనంగా ఒక్క ఎకరా పొలానికి కూడా సాగునీరు ఇవ్వలేని పరిస్థితి గత పది సంవత్సరాల కాలంలో చూసిన పరిస్థితులు మనం గుర్తుపెట్టుకోవాలి.

మా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 18నెలల కాలంలోనే వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ దానికి అవసరమైన సాగునీటి కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ 57 సాగునీటి ప్రాజెక్టులకు గాను ప్రాధాన్యతాక్రమంలో ఒక సంవత్సరం కాలపరిమితి పెట్టుకొని ఈ సంవత్సర కాలంలో ప్రధానంగా 7 ప్రాజెక్టులను ప్రాధాన్యత ఇస్తూ అందులో ప్రధానంగా పట్టిసీమ, తోటపల్లి, హంద్రీ–నీవా, గాలేరు–నగరి, వంశధార స్టేజ్–2 ఫేజ్–2, వెలిగొండ, గుండ్లకమ్మ తదితర 7 ప్రాజెక్టులకు ప్రాధాన్యత కింద తీసుకొని వాటిని నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయడమంటే అది తెలుగుదేశం పార్టీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఘనతని మీ అందరికీ తెలియజేస్తున్నాను. (అధికారపక్ష సభ్యుల నుంచి చప్పట్లు) నదులపై నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా పొందే నీటినే కాకుండా వాతావరణంలో వస్తున్న మార్పులను కూడా గుర్తించి వాతావరణ మార్పుల దృష్ట్యా, వర్షపాతంలో మార్పులు లేకపోవచ్చు గానీ వర్షం కురిసే రోజులలో మార్పు వస్తుంది. వర్షం కురిస్తే తీరులో మార్పు వస్తున్నది. భౌగోళికంగా వస్తున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని ఆ వర్షపాతం అత్యధికంగా పొందడానికి, ఉష్ణోగ్రతలను నియంత్రించడానికి నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చెట్ల పెంపకం అత్యంత అవసరమని గుర్తించి ఆ దృష్టితో నీరు–చెట్టు కార్యక్రమం ద్వారా పెద్దఎత్తున మన రాష్ట్రంలో చెట్ల పెంపకం కార్యక్రమాన్ని అమలుపరచడంకోసం ఈ రాష్ట్ర ప్రజలకు సంతోషం, ఆనందమని తెలియజేస్తున్నాను.

మరొక ముఖ్యమైన ఘన విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నదుల అనుసంధానం. ఇవాళ గంగ, గోదావరి లాంటి జీవనదులు ప్రవహిస్తున్న భారతదేశంలో కూడా ఇంత కరవుకాటకాలా అని విదేశీయులు కూడా ఆశ్చర్యపడుతున్న పరిస్థితి మన దేశంలో ఉంది. అందుకని మన తెలుగువాడు డా.కె.ఎల్.రావు గతంలోనే భారతదేశంలో నదుల అనుసంధానం చేయాలని చెప్పారు. కానీ అది కలగానే ఈ దేశంలో ఉండిపోయిన పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా గోదావరి నదిలో ప్రతి సంవత్సరం వృథాగా పోతున్న 3000 టీఎంసీల నీటిలో కనీసం 80, 90 టీఎంసీల నీరు కృష్ణా డెల్టాకు అందించే విధంగా గోదావరి–కృష్ణా నదులను అనుసంధానం చేయడం అనేది చరిత్రలో చిరస్థాయిగా ఆంధ్రప్రదేశ్ నిలిచిపోతుంది. ప్రతిపక్షపార్టీ అయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన ఆ పార్టీ రైతు విభాగ నాయకులు గ్రామగ్రామాన తిరిగి రైతులను రెచ్చగొట్టేలా చేశారు. మీ నీరు అంతా పట్టుకుపోతారు, ఇక భవిష్యత్తులో మీకు సాగు, తాగునీరు కూడా ఉండదని ఆ ప్రజలను రెచ్చగొట్టారు. మా జిల్లాలోని ప్రజలందరూ చంద్రబాబు నాయుడుగారి మీద విశ్వాసం, నమ్మకం ఉంచారు. ఈ ప్రాజెక్టుకు మద్దతు పలకడమే కాకుండా పట్టిసీమ ప్రాజెక్టును బలపరచడం జరిగింది. వరదజలాలు వచ్చే కాలంలో కేవలం వంద రోజులు మాత్రమే వృథాగా సముద్రంలో కలిసే వరద నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు తరలించేందుకు నిర్ణయించి ఆ విషయాలను పొందుపరుస్తూ జీవోలు కూడా జారీచేశారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి సాగునీరు, తాగునీరు అందించే విషయంలో పోలవరం ప్రాజెక్టు అత్యంత అవసరం. ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా మార్చాలంటే గోదావరి జలాలే శరణ్యం కాబట్టిపోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

1.00pm

గౌరవ మంత్రివర్యులకు ఈ సభ ద్వారా ఒక విజ్ఞప్తి చేస్తున్నాం. ఒక కోరిక కూడా కోరుతున్నాం. ఎందుకంటే ఇవాళ గోదావరికి చివరన ఉన్న ప్రాంతం కావడం వలన మా డెల్టాకు ఎప్పుడూ రెండవ పంటను రబీలో నష్టపోతున్నాం. గత పది సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రెండు సార్లు రబీ పంటను కోల్పోయాం. కానీ, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అటువంటి పరిస్థితి లేదు. గత సంవత్సరం సాగునీటికి చాలా ఇబ్బంది ఉన్నప్పటికీ మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని మా డెల్టాలో రబీ పంట ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా కాపాడి 50, 60 బస్తాలు గత రబీలో దిగుబడిని సాధించామంటే, అది ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు మా గోదావరి జిల్లాకు ఇచ్చిన సహకారమని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈ సంవత్సరం కూడా నీటి ఎద్దడి అత్యధికంగా కనిపిస్తుంది. దయయుంచి, గత సంవత్సరంలో ఏవిధంగా అయితే పరిపాలనా దక్షతతోటి అధికారులను,

ప్రజాప్రతినిధులను సమన్వయం చేసి ఏరకంగా అయితే గోదావరి పంటలను రక్షించారో, ఈ సంవత్సరం కూడా ఉభయగోదావరి జిల్లాలో రబీ పంటను రక్షించాలని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. Thank you.

శ్రీ కాలవ శ్రీనివాసులు (రాయదుర్గం)ః థాంక్యూ సార్, ఈ రాష్ట్రంలో అనావృష్టి నుంచి రైతాంగాన్ని రక్షించాలని, అట్లాగే ఇప్పటిదాకా కరవు కాటకాలతో విలవిల్లాడిపోయిన రైతుని చూసి కరవు భయపడాలే తప్ప, కరవుని చూసి రైతు భయపడకూడదనే ఒక ఉదాత్తమైన ఆశయంతో కరవు రహిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి గారి నాయకత్వంలో చేపడుతున్న నీరు–ప్రగతి కార్యక్రమం ఈ సంవత్సరం అద్భుతమైన ఫలితాలను సాధించింది. ఎందుకంటే గడచిన పది సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ముందుచూపు లేకుండా, స్వార్థమే పరమావధిగా తన అనుయాయులకు, అనుచరులకు కాంట్రాక్టులు కట్టబెట్టుకోవడమే లక్ష్యంగా జలయజ్ఞం పేరుతో సాగించిన ధనయజ్ఞం కింద వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని స్వాహా చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తే, చంద్రబాబునాయుడిగారి నాయకత్వంలో ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన తెలుగుదేశం ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణతో పూర్తి శాస్త్రీయమైన పద్ధతుల్లో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టులు పూర్తి చేస్తూ, అందులోనూ వెనుకబడిన ప్రాంతాలైన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను పెద్దపీట వేస్తూ, ఈ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఈరోజు మనకి అందిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం విస్తీర్ణంలో వ్యవసాయ యోగ్యమైన భూమి ఒక కోటి తొంభైతొమ్మిది లక్షల ఎకరాలు ఉంది. దాంట్లో ఇప్పటిదాకా మనం సుమారు కోటి ఎకరాలకు వివిధ వనరుల ద్వారా సాగునీటి సౌకర్యం కల్పించగల్గుతున్నాం. ఇంకా సుమారు 99 లక్షల ఎకరాల భూమికి సాగునీటి సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఉంది.

నేను అనంతపురం జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. మాకైతే వరస కరవులు. గడిచిన 18 సంవత్సరాల కాలంలో 14సంవత్సరాలు కరవు వచ్చి రైతులను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టేశాయి. ఈ సాగునీటి సౌకర్యాలు చూస్తుంటే రోజురోజుకీ కుంచించుకు పోతున్నాయి. సాగునీటి సౌకర్యం కల్పించవలసిన ప్రాజెక్టులు లేదా కాలువలు తాగునీటి అవసరాలు తీర్చే కాలువల మాదిరి తయారైపోయాయి. మా అనంతపురం జిల్లాకు హెచ్.ఎల్.సి. కాలువ జీవనాడి. ఆ హెచ్.ఎల్.సి. కాలవకే 32.5 టి.ఎం.సి.ల నీటి కేటాయింపులు ఉంటే, తుంగభద్ర రిజర్వాయర్లో పూడిక పేరుకుపోయి అది 25 టి.ఎం.సి.లకు పడిపోయింది. అందులో ఈ సంవత్సరం కేవలం 16.5 టి.ఎం.సి.ల నీటిని మాత్రమే హెచ్.ఎల్.సి. కాలువ వ్యవస్థకు కేటాయించారు. అంటే 40 సంవత్సరాల చరిత్రలో ఎప్పుడూ కూడా తుంగభద్ర రిజర్వాయర్లో కానీ, లేదా శ్రీశైలం ప్రాజెక్టులో కానీ, కృష్ణా డెల్టాలో కానీ ఇంత నీటి కొరత ఎప్పుడూ లేదు.

గౌరవ ముఖ్యమంత్రిగారు రూ.1300 కోట్లు ఖర్చు కాగల ఈ పట్టిసీమ ప్రాజెక్టు రికార్డు స్థాయిలో పూర్తి చేశారు. రెండు ప్రధానమైన నదులను ఈ రాష్ట్రంలో అనుసంధానించడం ద్వారా, ఒక గొప్ప ప్రయోగాన్ని రికార్డు టైమ్‌లో పూర్తి చెయ్యగలిగి, దేశమంతా కూడా దశాబ్దాలకాలంగా ఇది జరగాలి జరగాలి అని కోరుకుంటున్న ఒక కలని సాకారం చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది. ఆ ఘనత గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికే దక్కుతుంది. నిజంగా ఈ రెండు నదులను అనుసంధానం చేయడం ద్వారా ఈరోజు సముద్రంలోకి వృథాగా పోతున్న 3,00 టి.ఎం.సి.ల గోదావరి జలాల్లో కనీసం 80 టి.ఎం.సి.ల నీటినైనా తీసుకువచ్చి కృష్ణా డెల్టాకు అందించి, నిత్యం కరవులతో నకనకలాడి పోతున్న రాయలసీమ రైతాంగాన్ని కృష్ణా జలాలతో కాపాడాలని, ఆదుకోవాలనే ఒక మంచి ఆశయంతో ఈ పట్టిసీమ ప్రాజెక్టును రికార్డు కాలంలో పూర్తి చేయడం అనేది చాలా అభినందించదగ్గ విషయం.

ఈరోజు మనం చూస్తున్నాం. గతంలో ముఖ్యమంత్రులు, మంత్రులు అంటే ఎక్కడో సమీక్షలు చేసి, హైద్రాబాదు, రాజధాని నగరాలకు పరిమితమయ్యేవారు. కాని ఈ ముఖ్యమంత్రి గారు కాని, భారీ నీటిపారుదల శాఖ మంత్రి గారు కాని కాలువల మీద, ప్రాజెక్టుల దగ్గర మరీ రాత్రి బస చేసి, కాలువల వెంట పనులను స్వీయ పర్యవేక్షణలో ఆ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. నిజంగా మా రాయలసీమ ప్రజలందరూ కూడా మా భారీ నీటిపారుదల శాఖ మంత్రిగారిని అభినందిస్తున్నారు. కోస్తా ప్రాంతం నుంచి వచ్చిన ఒక మంత్రి రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఆయన అనేక సార్లు హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు స్వయంగా పరిశీలన చేసి పనులను వేగవంతం చేయడంతో పాటు ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు, ఈరోజు కాంట్రాక్టర్లకు, ఇంజనీర్లుకు సంబంధించి ఎక్కడైనా లోటుపాట్లు ఉన్నా వాటిని పూర్తి చేస్తూ, సకాలంలో చర్యలు తీసుకోవడం ద్వారా ఈ రాష్ట్రంలో ఏడు ప్రాధాన్యత గలిగిన ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం తీసుకుంటే దాంట్లో మెజారిటీ ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంతానికి సంబంధించిన ప్రాజెక్టులు ఉండడం చాలా అభినందించదగ్గ విషయం. అత్యంత కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమ పట్ల, రాయలసీమ ప్రజల ప్రయోజనాల పట్ల, రైతాంగాన్ని ఆదుకోవడం పట్ల, ఈ ప్రభుత్వాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉన్న శ్రద్ధనూ, ప్రత్యేకమైన అభిమానాన్ని ఇవి చాటి చెబుతాయని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

నీరు–చెట్టు ద్వారా ఈరోజు అనంతపురం జిల్లాలో అయితే సుమారు 5.83టిఎంసీల నీటిని MI ట్యాంకుల్లో నిలుపుకోగలిగాం. అట్లాగే ఈ నీరు–చెట్టు ద్వారా చేసిన కార్యక్రమాల ద్వారా 4.72టిఎంసీల నీటిని అదనంగా నిలుపుకోగలిగాం. 2లక్షల బోర్‌వెల్స్ రిచార్జ్ కావడానికి ఎక్కడికక్కడ నీరు–చెట్టు కార్యక్రమం కింద తీసుకున్న చెక్‌డ్యామ్‌ల పునఃనిర్మాణం అయితేనేమి, చెరువుల పునరుద్ధరణ అయితేనేమి, అలాగే feeder channels నీ restore చేసే విషయంలో అయితేనేమి, పెద్దఎత్తున, ఎక్కడా నిధులకు సమస్య లేకుండా ఎన్ని అవకాశాలుంటే అన్ని

అవకాశాలను ఉపయోగించుకోవడం జరిగింది. అలా ఉపయోగించుకున్న అన్ని ప్రాంతాల్లో జిల్లా మొత్తం లేదా రాయలసీమలో చిత్తూరు జిల్లా కూడా ఉంది. ఎప్పుడూ లేనంత పెద్ద ఎత్తున వర్షాలు వస్తే, ఆ వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకోగలిగిన పరిస్థితి కేవలం ఈ నీరు–చెట్టు కార్యక్రమం సక్రమంగా ఉపయోగించుకోవడం ద్వారానే అది సాధమయ్యిందన్న విషయాన్ని ఈ సందర్భంగా మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాం. అట్లాగే అనంతపురం జిల్లాలో హంద్రీనీవాని పూర్తి చేసుకొని, ఎక్కువ నీటిని హంద్రీనీవా ద్వారా తీసుకురావాలని, అట్లాగే తుంగభద్ర ఎగువ కాలువను ఆధునీకరించడం ద్వారా సాధ్యమైనంత ఎక్కువగా తుంగభద్ర నీటిని అనంతపురం జిల్లాకు తీసుకువచ్చి అనంతపురం జిల్లాను సస్యశామలం చేయడానికి అనేక కార్యక్రమాలు చేస్తున్నారు.

నా నియోజకవర్గం రాయదుర్గం. మా రాయదుర్గం నియోజకవర్గం యొక్క ఎడారీకరణ గురించి ఇక్కడ ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉన్నాం. మా రాయదుర్గం నియోజకవర్గమే కాదు అనంతపురం జిల్లా ఎడారి ప్రాంతమైపోతోందని అనేకసార్లు ఇక్కడ మాట్లాడడం జరుగుతున్నది. ఆలాంటి ఎడారి ప్రాంతం నా నియోజకవర్గంలోనే ఉంది. తమరు స్వయంగా నా నియోజకవర్గానికి వచ్చి చెట్లు నాటే కార్యక్రమాలు కూడా ప్రారంభించారు. చాలా సంతోషం. అట్లాంటి అత్యంత దుర్భిక్షమైన ప్రాంతంలో భైరవానితిప్ప ప్రాజెక్టు ఉంది. ఆ ప్రాజెక్టును 1961లో నిర్మించారు. పట్టిసీమ వల్ల రాయలసీమకి ఏమి ప్రయోజనం అని మాట్లాడే వాళ్లకు నేను ఒకటే సమాధానం చెప్పదలుచుకున్నా. ఎక్కడ పట్టిసీమ? ఎక్కడ భైరవాని తిప్ప? ఎక్కడో గోదావరి జిల్లాలో వృథాగా సముద్రంలోకి పోతున్న నీటిని పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు తీసుకువచ్చి, కృష్ణానదిలో పాదుపు అయ్యే నీటిని రాయలసీమకి మళ్లించే క్రమంలో భైరవానితిప్ప ప్రాజెక్టు 1961లో నిర్మిస్తే కృష్ణాజలాల ట్రిబ్యునల్‌లో 4.9 టిఎంసీల నికర జలాల కేటాయింపు ఉన్న గడచిన 20 సంవత్సరాల కాలంలో ఒక్క క్యూసెక్కు అంటే ఒక్క క్యూసెక్కు కూడా ప్రాజెక్టులోకి వచ్చిన పాపాన పోలేదు. ఎగువన కర్ణాటక రాష్ట్రం ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మించడం ద్వారా భైరవానితిప్ప ప్రాజెక్టును ఈరోజున పూర్తిగా నిర్వీర్యం చేసింది. 12ఎకరాలలో ఆ ఆయకట్టు ఉంటే 20సంవత్సరాల నుంచి మొత్తం బీడుగా మారిన పరిస్థితి, దైన్యమైన పరిస్థితి రైతాంగానిది. అట్లాంటి ప్రాజెక్టుకు 2టిఎంసీల నీటిని ఇవ్వాలనే ప్రతిపాదన గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకునిపోతే దేవినేని ఉమా గారి సారథ్యంలో ఈరోజు DPR preparation, అంటే జీడిపల్లి రిజర్వాయరు నుంచి భైరవానితిప్ప ప్రాజెక్టుకు 2 టిఎంసీలు, అట్లాగే మధ్యలో కల్యాణ్‌దుర్గం నియోజకవర్గానికి 1.6 టిఎంసీలు, మొత్తం 3.6 టిఎంసీల నీటిని అత్యంత కరవు పీడిత నియోజకవర్గాలైన కల్యాణ్‌దుర్గం, రాయదుర్గం నియోజకవర్గాలకు ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు ఈరోజున ఆలోచన చేస్తున్నారు.

మ.1.10

ఎక్కడ పట్టిసీమ? ఎక్కడ భైరవానితిప్ప ప్రాజెక్టు ? అసలు సంబంధం లేదు. ఇది ఒకవైపు ఉంటుంది. అదేమో కర్ణాటక రాష్ట్రం సరిహద్దుల్లో ఉంటుంది. అంటే ఒక కిలోమీటరు దాటితేనే కర్ణాటక రాష్ట్రం వస్తుంది. అట్లాంటి ఒక మారుమూల ప్రాంతానికి కృష్ణా జలాలను తీసుకు వెళ్లాలనే ఆలోచన, సాహసం గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదు. ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమే చేస్తున్నది. త్వరలోనే ఈ కలలన్నీ సాకారమవుతాయి. నిత్యం రాయలసీమ ప్రజల్ని ఓటుబ్యాంకు రాజకీయాల కోసం ఉపయోగించుకున్నారు అధ్యక్షా. జగన్మోహన్ రెడ్డి గారు గానీ, ఆయన తండ్రి గారు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు గానీ, మూడున్నర దశాబ్దాల కాలంలో అవిచ్ఛిన్నంగా పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ గానీ, రాయలసీమ ప్రయోజనాలను కాపాడలేదు. రాయలసీమ రైతులకు అదనంగా ఒక టిఎంసీ నీటిని ఇవ్వాలని కూడా ఆలోచన చేయలేదు. ఈరోజు చంద్రబాబు నాయుడు గారు అట్లాంటి ఆలోచన చేస్తున్నారు. మొత్తం రాయలసీమను కరవురహిత ప్రదేశంగా తీర్చిదిద్దడానికి ఆయన తపన పడుతున్నారు, తాపత్రయ పడుతున్నారు. ఇది అర్థం చేసుకోకుండా ఈరోజు కావాలని రాజకీయ దురుద్దేశంతో ఒకవైపు గోదావరి జిల్లాల్లో రైతాంగాన్ని వైఎస్ కాంగ్రెస్ పార్టీ వాళ్లు రెచ్చగొడుతున్నారు. మీ నీళ్లన్నీ ఎక్కడో దిగువ ప్రాంతానికి తీసుకు వెళుతున్నారని, కృష్ణా డెల్టా అవసరాలను తీరుస్తున్నారని, మీ నోట్లో చంద్రబాబు నాయుడు గారు మట్టిగొడుతున్నారని అక్కడ దుష్ప్రచారం చేయడం, అదే విధంగా రాయలసీమకు వచ్చి ఈ ప్రాజెక్టు రాయలసీమ ప్రజల ప్రయోజనాలకు కాదు, కేవలం అమరావతి ప్రాంతానికో, కృష్ణా డెల్టాకో నీళ్లివ్వడానికే కానీ, రాయలసీమ ప్రయోజనాలు కాపాడటానికి కాదని రాయలసీమ ప్రజలను రెచ్చగొడుతున్నారు. ప్రాంతీయ విభేదాలను ఉసిగొల్పి, భావోద్వేగాలను రెచ్చగొట్టి, రాజకీయ పబ్బం గడుపుకోవడానికి కొన్ని దుష్టశక్తులు రాయలసీమ ప్రాంతంలో ప్రయత్నం చేస్తున్నాయి. కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయి. జగన్మోహన్ రెడ్డి గారు వాటి వెనకాల ఉన్నారనేది నగ్న సత్యం, నిష్ఠుర సత్యం. కాబట్టి ఈ సభ ద్వారా మేము ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాం. రాయలసీమ బిడ్డగా చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న ఈ కృషిని ఒక్కసారి గమనించండి. ఈరోజు ప్రభుత్వం సాంకేతికంగా, శాస్త్రీయంగా ఈ కార్యక్రమాలే చేయకపోతే ఇన్ని వేల, లక్షల బోర్‌వెల్స్ ఈరోజు రాయలసీమలో రీఛార్జ్ అయ్యేవి కావు. అధ్యక్షా, అంతెందుకు ఒక్క పులివెందుల ప్రాంతంలోనే చీనీతోటలు ఎండిపోతుంటే గౌరవ మంత్రి ఉమామహేశ్వరరావు గారు స్వయంగా వెళ్లి అక్కడ చీనీ తోటలను కాపాడటానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ప్రతిపక్షానికి ఎప్పుడూ ఆ ఆలోచన లేదు. అక్కడ వాళ్లను ఓట్ల కోసం ఎంత సేపూ వాడుకోవాలని, లేకపోతే అక్కడ వాళ్లను తమ ప్రైవేటు సైన్యంలో తుపాకులు పట్టుకోవడానికో,తమకు జేజేలు కొట్టడానికో, లేకపోతే తమ రాజకీయ అవసరాలు తీర్చుకోవడానికో అక్కడ బీసీలను, దళితులను, బలహీన వర్గాలను వాడుకుని 30 సంవత్సరాలుగా వైఎస్ఆర్ కుటుంబం కాని, రాజశేఖర్ రెడ్డి గారి సారధ్యంలో అక్కడున్న ఆయన శిష్యులు కూడా దందాలు చేసి రాజకీయంగా ఒక మాఫియాను నడిపారు తప్ప ఎక్కడా ఒక ప్రజాస్వామ్య వాతావరణంలో రైతాంగానికి మేలు చేయాలి, అత్యంత కరవుసీమ ప్రాంతమైన

రాయలసీమను ఆదుకోవాలి మరియు ఈ ప్రాంతంలో ఒక్క ఎకరాకు కూడా ఎట్లా నీళ్లివ్వాలని ఎప్పుడూ ఆలోచన చేయలేదు. ఈ సందర్భంగా తమరి దృష్టికి ఒక విషయాన్ని తీసుకు రావలసి ఉంది. ఆనాడు ఎన్‌టి రామారావు గారు గాలేరు నగరి ప్రాజెక్టు, హంద్రీనీవా ప్రాజెక్టు, మిగులు జలాల ఆధారిత ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో రాయలసీమకు వరంగా వేటిని మనం చెప్పుకుంటున్నామో అట్లాంటి ప్రాజెక్టులకు రూపకర్త, రూపశిల్పి మహానుభావుడు స్వర్గీయ ఎన్‌టి రామారావు గారు. ఆయన్ని ఎన్ని రకాలుగా అవమానం చేశారో ఆనాడు రాజశేఖర్ రెడ్డి అండ్ కో మనం ప్రత్యక్షంగా చూశాం. మిగులు జలాలేమిటి, నికర జలాలు కావాలని లేనిపోని యాగీచేసి అనేక రకాలుగా ఆయనని ఇబ్బంది పెట్టారు. అదే రాజశేఖర్ రెడ్డి గారు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు ఏమి ప్రతిపాదన ఇచ్చారు? ఈ ప్రాజెక్టులకు అంటే మిగులు జలాల ఆధారిత ప్రాజెక్టులకు అంటే ఏవైతే 126 టిఎంసీలకు సంబంధించి ప్రాజెక్టులు ఉన్నాయో వాటికి మేము నీటి కేటాయింపులే కోరమని రాయలసీమకు మరణ శాసనాన్ని రాసింది రాజశేఖర్ రెడ్డి కాదా అని నేను ఈ సభాముఖంగా అడుగుతున్నాను. ఇట్లా అడుగడుగున రాయలసీమ ప్రయోజనాలు తాకట్టుపెట్టి రైతాంగాన్ని మోసం చేసి, ప్రజలను మోసం చేసి, పబ్బం గడుపుకుని విచ్చలవిడిగా ప్రజా ధనాన్ని దోపిడీ చేసి లక్ష కోట్ల రూపాయలు సంపాదించిన జగన్మోహన్ రెడ్డి గారు ఈరోజు రాయలసీమ గురించి మాట్లాడితే, ఎవరు నిజమైన రాయలసీమ బిడ్డ, ఎవరు రాయలసీమ ప్రజల గురించి మరియు రైతుల ప్రయోజనాల గురించి ఎవరు ఏమి చేశారు అనేది ప్రజలు ఈరోజు ఆలోచిస్తున్నారు. అందుకే వీళ్లకు అడ్రస్ లేకుండా చేశారు అధ్యక్షా.

మా అనంతపురం జిల్లాలో 12 స్థానాలు తెలుగుదేశం పార్టీకి కట్టబెట్టడం ద్వారా తిరుగులేని విజయం ఇవ్వడం ద్వారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం ఈ రాష్ట్రానికి ఎంత అవసరమో చాలా స్పష్టమైన తీర్పు మా ప్రజలు చెప్పడం జరిగింది. ఆ ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా ఈరోజు ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. ఒకవైపు గోదావరి జిల్లాల రైతాంగానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా కృష్ణా జిల్లా నష్టపోతున్న గ్యాప్ ఆయకట్టును పరిరక్షిస్తూనే అంటే సకాలంలో అక్కడ పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటూనే రాయలసీమ ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ఈరోజు ఈ నదీ జలాల పంపకానికి సమగ్రమైన జల విధానంతో ముందుకు పోతున్న ప్రభుత్వాన్ని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈరోజు ఈ సంవత్సరం చేసిన నీరు – చెట్టు ప్రగతి కార్యక్రమం మరియు కరవురహిత ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణ కోసం ప్రభుత్వం పడుతున్న తపన అభినందించదగ్గది. అత్యంత అనావృష్టి ప్రాంతమైన అనంతపురం జిల్లా ప్రాజెక్టులకు ప్రాధాన్యమిస్తూ ఈ ప్రభుత్వం చేస్తున్న కృషిని గుర్తు చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ బగ్గు రమణ మూర్తి (నరసన్నపేట)ః అధ్యక్షా, నీరు ప్రగతి గురించి ఈ సభలో చర్చించడం చాలా గొప్ప విషయం. ఇవ్వాళ వ్యవసాయ ఆధారితమైన మన రాష్ట్రంలో పరిస్థి

తులు వేరేగా ఉన్నాయి. ఒక పక్క మిగులు జలాలుంటే మరో పక్క కరువు పీడిత ప్రాంతాలున్నాయి. వృధాగా పోతున్న నీటిని నదుల అనుసంధానం ద్వారా మళ్లించి కరువు పీడిత ప్రాంతాలను సస్యశామలం చేయాలని, మన రాష్ట్రాన్ని కరువుకాటకాలు లేని రాష్ట్రంగా, హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలని గడచిన సంవత్సర కాలంగా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రాజెక్టుల నిర్మాణ ప్రాంతాల దగ్గర రాత్రుళ్లు బస చేస్తూ వాటిని పూర్తి చేయించడానికి వారు చేస్తున్న కృషిని నిదర్శనంగా భావిస్తూ అందుకు వారిని అభినందిస్తున్నాను.

మ.1.20

మరి ప్రాజెక్టుల నిర్మాణం దగ్గర రాత్రులు గడిపి, పడుకున్నారంటే ఎంత ప్రాధాన్యతగా 'నీరు–ప్రగతి' పైన గౌరవ ముఖ్యమంత్రిగారు కృషి చేస్తున్నారో ప్రజానీకం చూస్తున్నారు. గడిచిన ప్రభుత్వాలు ఏమి చేశాయి? రూ.60వేల కోట్లు ప్రజాధనం దోపిడి చేశాయి. జలయజ్ఞం అన్నారు. జలయజ్ఞం కాదు, ధనయజ్ఞం చేశారు. కోట్లు కోట్లు గడించుకున్నారు. వాళ్లు వచ్చిన పది సంవత్సరాలలో ఆయకట్టు ఎంతవరకూ అభివృద్ధి చేశారో ఒకసారి సమీక్ష జరగాలి. ప్రజానీకం తెలుసుకోవాలి. ఈరోజు ఈ సంవత్సన్నర కాలంలో నదుల అనుసంధానం ద్వారా, కృష్ణానది పరివాహక ప్రాంతం ఏదైతే ఉందో, ఈరోజు గ్యాప్ ఆయకట్టుని రక్షించుకున్నాం. లేకపోతే ఈ రాష్ట్ర వ్యాప్తంగా కురిసే ఈ వానల్లో ఎంత తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ, ఈరోజు మనం పంటలు రక్షించుకున్నామంటే గౌరవ ముఖ్యమంత్రిగారు, ఈ ప్రభుత్వం చూపిన చొరనే.

అలాగే ఈరోజు మా వెనుకబడిన జిల్లాలు విజయనగరం, శ్రీకాకుళం ఉన్నాయి. నాగావళి మీద తోటపల్లి ఆనకట్ట ఉంది. ఈరోజు దానిని ప్రజలకు అంకితం చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుంది. ఆనాటి ముఖ్యమంత్రి, ఈనాడు ముఖ్యమంత్రిగా ఉన్న మా నాయకుడు చంద్రబాబునాయుడుగారు పది సంవత్సరాల క్రితం దానిని ప్రారంభించారు. నేటి వరకూ దానికి అతీగతీ లేదు. ఈరోజు దాన్ని ప్రజలకు అంకితం చేసి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల రైతాంగాన్ని ఆదుకుంది మా తెలుగుదేశం ప్రభుత్వం. ఈరోజు వంశధారను ఒక ప్రాధాన్యత అంశంగా తీసుకుని, అంతర్ రాష్ట్రాల సమస్యలను కలిపి కోర్టుల ద్వారా పరిష్కరించడంలో చొరవను చూపించి ఈరోజు వంశధారను కలిపి, ఏవైతే ఏడు ప్రాజెక్టులని ప్రాధాన్యత క్రమంలో పెట్టామో, దాంట్లో వంశధార ప్రాజెక్టుని చేర్చి దాని ద్వారా కరవు పీడిత ప్రాంతంగా మా శ్రీకాకుళం జిల్లా రైతాంగాన్ని ఆదుకోవడానికి ఈరోజు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఒకసారి గమనించవలసిన అవసరముంది.

పేదరికం నిర్మూలించాలనే ఆలోచనతో ఈరోజు ప్రభుత్వం ఈ పనిచేస్తోంది. ఈరోజు 'నీరు–చెట్టు' కార్యక్రమం ద్వారా పూడికలు తీసే కార్యక్రమం చేపట్టింది. ఇది చిన్న విషయం కాదు. ఎప్పటినుంచో చెరువులు పూడికలతో ఉన్నాయి. అలాగే చెక్‌డ్యామ్‌లు పోయాయి. ఈరోజు దాని ద్వారా గ్యాప్ ఆయకట్టుని కలిపి సుమారు 15 లక్షల ఎకరాలని 'నీరు–చెట్టు',

'ఈ-ప్రగతి' ద్వారా 15 లక్షల గ్యాస్ ఆయకట్టుని కలిపి, ఈ-ప్రగతి ద్వారా ఈరోజు పంటలు పండించుకుంటున్నాం. ఇది ఒక ప్రాధాన్యత గల అంశం. ఈ అంశాన్నీ ప్రభుత్వం prestigious గా తీసుకుని ఒక కరవు రహిత రాష్ట్రంగా, ఒక పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి కృషి చేసిన విషయాన్ని అందరూ కలిసి ఈ సభ ద్వారా కొనియాడవలసిన అవసరముంది.

ఈరోజు ఎక్కడైనా, ఏ ప్రాంతమైనా తీసుకుంటే అక్కడ సంస్కృతి కానీ, అభివృద్ధి కానీ జరిగాయంటే ఎక్కడైతే సస్యశ్యామలంగా పంటలు పండుతాయో, ఎక్కడైతే భూగర్భ జలాలు ఉంటాయో, ఎక్కడైతే నీటి కొరత లేకుండా ఉందో ఆ ప్రాంతాలన్నీ కూడా అభివృద్ధి చెందాయన్నది పెద్ద విషయం. ఈరోజు నదుల అనుసంధానం చిన్న విషయం కాదు. రాష్ట్రప్రభుత్వం ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈరోజు గోదావరి-కృష్ణా అనుసంధానం కానీ, వంశధార-నాగావళి అనుసంధానం కానీ ఇటువంటి ప్రాధాన్యత అంశాలను తీసుకుని ఈ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చెయ్యడం ఒక రైతుగా గర్విస్తున్నాను. ఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి అలాగే ఈ ప్రభుత్వానికి, జలవనరుల శాఖ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: వర్మగారూ...

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ (పిఠాపురం): అధ్యక్షా, మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి గత పది సంవత్సరాలలో కనీసం ఒక ఎకరానికి నీరు ఇచ్చిన పాపాన పోలేదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు పుష్కర ఎత్తి పోతల పథకం ద్వారా ఆ పని చేయిస్తున్నారు. ఎందువల్ల అంటే తూర్పుగోదావరి అంటే అందరూ కోనసీమ అని అనుకుంటారు. కానీ పిఠాపురం, తుని, జగ్గంపేట మెట్ట ప్రాంత నియోజకవర్గాలు. ఈ ప్రాంతాలకు అప్పటి మంత్రి యనమల రామకృష్ణుడు గారి చొరవ వల్ల గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు పుష్కర ఎత్తపోతల పథకం ద్వారా మా రైతాంగాన్ని ఆదుకోవడం జరిగింది. అన్నింటికంటే ముఖ్యమైనది గోదావరి నుంచి ఎన్నో లక్షలాది క్యూసెక్కులు సముద్రంలోకి వృథాగా వెళ్లిపోతున్నాయి. ఎన్నో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న రాయలసీమకు పట్టిసీమ ద్వారా నీటిని తీసుకు వెళుతున్నారు. వెనుకబడిన ప్రాంతమైన తూర్పు గోదావరి జిల్లాలో మెట్ట ప్రాంతమైన మాదగ్గర ఏలేరు ప్రాజెక్టు ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఆ ప్రాజెక్టు ఆధునీకరణకు, ఎన్నో సంవత్సరాల నుంచి పూడుకుపోయిన కాలువలు బాగుచేయాలని రూ.172 కోట్లు ఇచ్చినందుకు వారికీ, మంత్రిగారికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. అటువంటి ఏలేరు ప్రాజెక్టుకు 25 టిఎమ్‌సిల కెపాసిటీ ఉంది. గత 20 సంవత్సరాల చరిత్ర చూసుకుంటే, 10 టిఎమ్‌సిలు మించి ఏలేరు నిండడం లేదు. అటువంటి ఏలేరు ప్రాజెక్టు గోదావరికి 70కిలోమీటర్ల దూరంలో ఉంది. అటువంటి ఏలేరు రైతాంగాన్ని ఆదుకోవడానికి ఎత్తిపోతల పథకం ద్వారా వృథాగా వెళుతున్న

గోదావరి నీటిని ఏలేరుకు, 14 టిఎమ్‌సిల వాటర్‌గ్యాప్‌ను నింపే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ మంత్రి గారు దీనిపైన దృష్టి పెట్టి, ఎక్కడికో రాయలసీమ వరకు నీటిని తీసుకువెళుతున్నారు. మాప్రాంతం కూడా వెనుకబడిన ప్రాంతం. మా రైతాంగం కూడా మెట్ట ప్రాంత రైతాంగం. అందుచేత తూర్పుగోదావరి జిల్లాని కోనసీమ అనే ఆలోచనతో చూడకుండా, మెట్టసీమ ప్రాంతాలైన పెద్దాపురం, పిఠాపురం, తుని, జగ్గంపేట నియోజకవర్గాలకు ఉపయోగపడే విధంగా, దీనిమీద దృష్టిపెట్టి ఈ 14టిఎమ్‌సిలు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా నీరు-చెట్టు ద్వారా చాలా కార్యక్రమాలు చేశారు. మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమిటంటే, చెరువులు as per drawing capacity ఏదైతే ఉన్నాయో చెరువు గర్భం ప్రకారం టెక్నికల్‌గా త్రవ్వడం వలన ఒక్కో నియోజకవర్గానికి ఒకటి, ఒకటిన్నర టిఎమ్‌సిల నీరు ఆదా అయ్యే విధానం ఉంటుంది. కానీ, ఎక్కడా పద్ధతి లేకుండా త్రవ్వడం వలన నీటి ఆదా కొంత తగ్గుతోందని తెలియజేస్తూ, as per drawing capacity చేయాలని, దీనికి సంబంధించి ఇరిగేషన్ అధికారులకి ఆదేశాలివ్వాలని కోరుతున్నాను.

అదేవిధంగా మాకు టెయిల్ ఎండ్ ప్రాంతం ఏదైతే ఉన్నదో, దానికి నీటిని అందించడానికి చొరవ తీసుకొని 2500 క్యూసెక్కుల నీరు మాకు వచ్చే విధంగా చేయడం జరిగింది. పుష్కరం ఏదైతే ఉందో, ఇటీవల మా నియోజకవర్గంలో గౌరవ మంత్రి గారి ఆదేశాలతో సుమారు 1000 ఎకరాలకు ఈ సంవత్సరం రైతాంగానికి దుర్గార్ అనే గ్రామంలో నీరు ఇచ్చిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనని తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈ పుష్కరం క్రింద మా నియోజక వర్గానికి సంబంధించి ఇంకా 2000 ఎకరాల నుంచి 3000 ఎకరాలు సాగు అయ్యే పరిస్థితి ఉంది. ఎన్నో వేల కోట్లతో ప్రాజెక్టులు పెట్టడం కన్నా తక్కువ డబ్బులతో సుమారు రూ.3కోట్లు నుంచి రూ.4కోట్లుతో తాడిపత్రి గ్రామం, చెందుర్తి గ్రామం, అదేవిధంగా ఇంకా ఐదారు గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాలన్నింటికి కూడా పుష్కర నీటిని ఇంకా కెపాసిటీ ఉన్నందున దానిని పెంచవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎంత త్వరగా పట్టిసీమ కార్యక్రమాన్ని పూర్తి చేసి నదులు అనుసంధానం చేశారో, నిజంగా ఈ దేశంలో రైతుల పాలిట పక్షపాతి కానీ, రైతులు ఆర్థికంగా నిలబడాలని ఆలోచించే వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారేనని తెలియజేస్తూ, మా ప్రాంతాన్ని కోనసీమ ప్రాంతమని చూడకుండా, మా మెట్టప్రాంతాల మీద దృష్టి పెట్టి, ఏ విధంగా అయితే పట్టిసీమకు వృథాగా ఉన్న నీటిని తీసుకువెళ్లారో, గోదావరి నుంచి ఆ నీటిని ఏలేరులో లిఫ్ట్ చేసి, మిగిలిన 14 టిఎమ్‌సిల నీటిని లిఫ్ట్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని, అదేవిధంగా పుష్కర ప్రాజెక్టు ద్వారా ఇంకా ఫీజిబులిటీ, ఇంకా సాగు చేయవలసిన ప్రాంతాలు ఉన్నాయి కాబట్టి, తక్కువ బడ్జెట్

అవుతుంది కాబట్టి దానిని కూడా దృష్టిలో పెట్టుకోమని గౌరవ ముఖ్యమంత్రిగారిని, గౌరవ మంత్రి గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: ఆలపాటి రాజేంద్రప్రసాద్ గారూ..

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, చరిత్రలో ఒక అద్భుతమైన ఘట్టంగా మనం చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఈ రాష్ట్రంలో పది సంవత్సరాల క్రితం ఈనాటి ముఖ్యమంత్రి ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దూరదృష్టితో నీటిని కాపాడుకోవాలి, వర్షపు నీటిని చేతబట్టుకోవాలనే ఒక ఆలోచన చేసి, ఇంకుడు గుంతల నుంచి ప్రారంభమైన ఆ దశలో ... ఆరోజునే పులిచింతల కూడా ప్రారంభించుకున్నట్లైతే ఒక మూడు, నాలుగు జిల్లాల్లో రైతాంగం కాపాడబడుతుందని చెప్పి మాట్లాడిన వ్యక్తిగా నేను... ఆయనను అప్పుడు అభినినందించాను.

మ.1.30

అదే తరుణంలో అధికారం కోల్పోవడం, తరువాత వచ్చిన ఆనాటి పాలకులు హరితాంధ్ర రాష్ట్రాన్ని సృష్టిస్తామని భ్రమను కల్పించి రైతుల ఆత్మహత్యలను పెంచారు. ఎందుకంటే సారవంతమైన భూమి ఉన్న రాష్ట్రం, సమర్ధవంతమైన రైతాంగం ఉన్న రాష్ట్రం ఇది. అలాంటి రాష్ట్రంలో రైతు కడుపు చేతబట్టుకుని ఆకాశం వంక చూసే పరిస్థితులు మనం చూశాం. వర్షాధారంగా పండే పంటలు, భూగర్భ జలాల ద్వారా పండే పంటలు, సాగునీరు అస్యూర్డ్ ఆయకట్టు ద్వారా పండే పంటలుగా మనం ఆలోచించినట్లైతే ఈ నీటిని ఆదా చేసుకుంటూరావ లసివుంటుంది. నేను పశ్చిమ గోదావరి జిల్లాలో చదువుకున్నాను. అక్కడ మాకు భూములు కూడా ఉన్నాయి. ఆ ప్రాంతంలో నా చిన్నతనంలో 100 అడుగుల్లో బోరు పడేది. ఇవేళ 600 నుంచి 700 అడుగుల లోతుకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. రాయలసీమలో 1000 అడుగుల లోతుకు వెళితేగానీ నీరు పడే పరిస్థితి లేదు. ఆరోజుల్లో ఎన్‌టి రామారావు గారు ఇది గమనించి హార్స్ పవర్‌కు రూ.50/- గా నిర్ణయించారు. రైతులకు ఎలాంటి ఆస్తి ఇచ్చినా ఆనందపడరు గానీ, నీటిని చూస్తే రైతు ఎంత పులకిస్తారంటే దేన్నైనా సాధించవచ్చు అనే భావన కలిగే విధంగా ఉంటారు. ఆరోజు ఆ నీటిని కల్పించుకోవడానికి మొట్ట మొదటిగా ఎన్‌టి రామారావు గారు భూగర్భ జలాలను పైకి తెచ్చుకోవడానికి హార్స్ పవర్‌కి రూ.50/- ఇచ్చారు. ఆరోజు ఆయన చేసిన చిరు ప్రయత్నం, రైతులందరికీ కలిగిన ఆనందం మనం ఎప్పుడూ మరచిపోలేం. అలాంటి పరిస్థితి నుంచి ఆనాడు 2 లక్షల పంపు కనెక్షన్లుంటే, 20 లక్షల పంపు కనెక్షన్లకు ఆనాటి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో వెళ్లామంటే రైతును అభివృద్ధి చేయాలనే తలంపు గురించి నేను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. అలాంటి పరిస్థితి నుంచి ఈరోజున నదుల అనుసంధానం చేసే పరిస్థితికి ఆలోచన చేసే ప్రభుత్వం ఈరోజున మన ముందున్నది.

ఈనాటి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గొప్ప ఆలోచన చేశారు. ఎందుకంటే మనకు కృష్ణా జలాల ద్వారా 800 టిఎంసీలు ఈ రాష్ట్రానికి వస్తే, దాంట్లో భాగంగా డెల్టాలో 180 టిఎంసీలుంటే మంత్రి గారి దయవలన ఈనాడు నీటిని సంరక్షించుకుంటూ 50 టిఎంసీలతో రైతులు పంట పండించుకుంటున్నారంటే, కేవలం 34 టిఎంసీల నీటితో ఈరోజున కృష్ణా ఈస్టర్న్ డెల్టాలో గానీ, వెస్టర్న్ డెల్టాలో గానీ పంటలు పండించుకున్నామంటే, నిజంగానే ఈ సంవత్సరం ఆవేశపడిన సంఘటనలున్నాయి. రైతులు నష్టపోకూడదు, ఏ రైతూ ఆత్మహత్య చేసుకోకూడదు, రైతు కష్టంలో మనం పాలు పంచుకోవాలని ఈ ప్రభుత్వం సమర్ధవంతంగా అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తోంది. రైతుకు నష్టం జరగకూడదని వర్షం మనకు అనుకూలించక పోయినా, ప్రకృతి మనకు అనుకూలించకపోయినా, అకాల వర్షాలు కురిసినా కూడా ప్రతీ నీటి చుక్కనూ రైతుకు ఉపయోగించేలా, వ్యవసాయానికి ఉపయోగించేలా, వ్యవసాయాభివృద్ధి జరిగేలా ప్రయత్నం జరిగే ఒక అద్భుత ఘట్టాన్ని ఈ ప్రభుత్వం ద్వారా చూడటం జరుగుతోంది.

బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో గత పాలకుల అసమర్థత వలన ఈ రాష్ట్రానికి వచ్చే వాటాను కూడా సక్రమంగా తెచ్చుకోలేని పరిస్థితుల్లో, తల వంచుకునే పరిస్థితుల్లో, రైతుకు నష్టం జరిగే పరిస్థితిలో, వ్యతిరేకమైన వాతావరణంలో అనుకూలంగా మలచుకునే విధంగా సుదీర్ఘమైన ఆలోచన చేయగలిగిన ముఖ్యమంత్రి గారు ఉండటం వలన ఈరోజున నదుల అనుసంధానం జరుగుతోంది. నాకు 15 సంవత్సరాలున్నప్పటి నుంచీ అంటే 40 సంవత్సరాల నుంచి నదుల అనుసంధానం, జాతీయ వ్యవసాయ విధానం ఈ రెండింటి గురించి ఎప్పుడూ, ఏ పాలకులున్నా వారి నోటి నుంచి వింటున్నాను. కానీ మొట్ట మొదటిసారిగా గోదావరి జలాలను, కృష్ణా జలాల్లో కలిపిన అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి గారు అని చెప్పకపోతే నా పొరపాటు అవుతుందనే భావన నాకుంది. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడానికి 3 సంవత్సరాలో, 4 సంవత్సరాలో అవుతుంది. ఎందుకంటే పోలవరం ప్రాజెక్టు అనుమతి ఎప్పుడైతే లభించిందో, పోలవరం కుడి కాలవ ద్వారా కృష్ణా జలాల్లో ఎప్పుడైతే గోదావరి జలాల కలుస్తాయని పేపర్ మీద సంతకం ఎప్పుడైతే అయిందో, ఆరోజునే కృష్ణా జలాలమీదున్న 180 టిఎంసీల్లో మనకొచ్చే 80 టిఎంసీల నుంచి 100 టిఎంసీల హక్కు కోల్పోతున్న సందర్భంలో ఈరోజున గోదావరి జలాలను తీసుకు వచ్చి కృష్ణా డెల్టాలో కలిపిన మహానుభావుడు ఈనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని చెప్పక తప్పదు.

ఈ సంవత్సరం పట్టిసీమ, పులిచింతలలో ఉన్న 12 టిఎంసీల నీరు, ఈ రెండింటినీ సమన్వయం చేసుకుని దాదాపుగా 36 టిఎంసీల నీటిని తెచ్చుకుని ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలను సంరక్షించుకున్న ఘనత ఈనాటి ముఖ్యమంత్రి గారికి, నీటిపారుదల శాఖామాత్యులు దేవినేని ఉమమహేశ్వరరావు గారికి దక్కుతుంది. రైతుల ఆత్మహత్యలు నేటికీ

కొనసాగుతున్నాయి. అకాల వర్షాలు కురుస్తున్నాయి. ప్రకృతి బీభత్సం ఒకవైపు, కరవు కాటకాలు మరోవైపు ఉన్నాయి. వీటన్నింటినీ సమన్వయం చేసుకునే అంశంలో నేను మంత్రి గారికి మీద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే ఎక్కడికక్కడ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవలసిన అవసరముంది. సాంకేతిక పరిజ్ఞానం అంటే నిపుణులందరినీ క్షేత్ర స్థాయిలో బోది కాలువ దగ్గరి నుంచి, పంట కాలువ దగ్గరి నుంచి, పాయ కాలువ దగ్గరి నుంచి ఎక్కడెక్కడ ఏ రకమైన లెవల్స్ ఉండాలి, ఎట్లా ఉండాలి అన్నది చూడాలి. కొన్ని ప్రాంతాలలో, డెల్టాలలో కూడా భూమి సమానంగా ఉంటుంది. కొన్నిచోట్ల uneven places ఉన్నాయి, మెట్ట ప్రాంతాలున్నాయి. నీటి మట్టాన్ని పెంచకపోతే, ఆ లెవల్స్‌కి అడ్డుకట్ట వేయకపోతే ఆ లెవల్స్ ద్వారా నీరు ప్రవహించాల్సిన అవసరముంది. పై ప్రాంతాల్లోనే నీటి లెవల్‌ను పెంచుతుంటే క్రింది ప్రాంతానికి నీరు వెళ్లని పరిస్థితి ఉంటుంది. ఒకే ప్రాంతంలో ఎవరైతే కాలువ చివర ఉన్న రైతాంగానికి నీరందని పరిస్థితులు కూడా వచ్చాయి. అందువలన ఎక్కడికక్కడ టెక్నాలజీని ఉపయోగించి వాటిని ఏ రకమైన పరిజ్ఞానంతో చివర భూములుగా ఉన్న రైతాంగానికి కూడా నీరందే విధానాన్ని రూపొందించమని మీద్వారా కోరుతున్నాను. ముఖ్యంగా మంత్రి గారు మాట్లాడుతూ మా ప్రాంతంలో ఒక ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశామని చెప్పారు. అందుకు రైతాంగం తరఫున వారికి ఈ సందర్భంలో ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈరోజున ప్రతీ నీటి చుక్కను కూడా కాపాడుకోవలసిన అవసరముంది. ఎక్కడైతే నీటి సంక్షోభం ఉందో, ఎక్కడైతే నీటి ఎద్దడి ఉందో, ఎక్కడైతే ఎక్కువ వర్షపాతం ఉందో వీటన్నింటినీ మిక్స్ చేసుకునే విధానం, వాటిని మరల్చుకునే విధానం ఒకటి రూపొందించుకోవలసిన అవసరముంది.

మన ప్రాంతంలోనే నాగార్జున సాగర్ కుడి కాలువ ఉంది. మీ అందరికీ తెలిసిన ప్రాంతం. మీరు నీటిపారుదల శాఖామాత్యులుగా ఉన్నప్పుడు మనమందరం నీటి సంఘాలను ఏర్పరచి వాటి ద్వారా ఎన్నో ప్రయత్నాలు చేశాం. బోది కాలువల నుంచి పాయ కాలువల వరకు, ప్రాజెక్టు కెనాల్స్ వరకు మనం రిఫైన్ చేసుకున్నాం. ఇప్పటికీ కూడా ఇంకా చేసుకోవలసిన అవసరముంది. టెక్నికల్‌గా మనం లైనింగ్స్ ఏర్పరచుకోవాలి. ఎందుకంటే ఈరోజున వరల్డ్ బ్యాంకు ప్రాజెక్టు కింద కృష్ణా డెల్టా మోడర్నైజేషన్ ఎప్పటి నుంచో కలగనే అంశం. పది సంవత్సరాల కల కలగానే మిగిలిపోతుంది. కాంట్రాక్టర్లు ఎవరైతే ఉన్నారో ఆ కాంట్రాక్టులను రద్దు పరచి అవసరమైతే వాళ్ల మీద పెనాల్టీలను విధించి, దాని ద్వారా వచ్చే డబ్బును 2016 సంవత్సరం లోపల మనం పూర్తి చేయకపోతే ఆ డబ్బు తిరిగి వెనక్కు వెళ్లిపోయే అవకాశం ఉందని మీద్వారా మంత్రి గారికి తెలియచేస్తున్నాను. ఒక సంవత్సరం టైంబౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని మనం దానిని అమలు చేయాల్సిన అవసరముందని నేను భావిస్తున్నాను.

అందుకనే వాటి మీద వెంటనే చర్యలు తీసుకొని within one year లాగా ఒక టైం బౌండ్ ప్రోగ్రాం మాదిరిగా దానిని అమలు చేయాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. ఎందుకంటే కేన్సలేషన్ చేసి అవసరమైతే ఎక్కడికక్కడ చిన్న చిన్న ప్యాకేజీలుగా చేసి రైతులను కాపాడాల్సిందిగా, లైనింగ్‌ను కాపాడాల్సిందిగా, ప్రతి నీటి చుక్కను కాపాడాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే కొన్ని ప్రాంతాలను మనం చూసినట్లయితే ఉదాహరణకు కర్నాటకలో మనం గమనించినట్లయితే 1978 నుంచే వాళ్లు మామూలు బ్రిడ్జీలను నిర్మించుకున్నా కూడా ఆ బ్రిడ్జీల క్రింద నుండి ఏదైనా వాటర్ వెళుతుంటే ఒక ఆఫ్ కిలో మీటరు awayగానో ఇటు ఆఫ్ కిలో మీటర్ ముందుగానో కొన్ని బెడ్ లెవెల్స్ పెరిగేలాగా వాటర్‌ను ప్రిజర్వ్ చేసుకునేలాగా, ఆ రకమైన దూరదృష్టితో వాళ్లు బ్రిడ్జీలను నిర్మించుకున్న విధానాన్ని మనం గమనించాలి. 1978లోనే వాళ్లు మొదలు పెడితే ఈనాటికి కూడా మనం ఇంకా మేల్కొనలేదు. దానిని కూడా మనం దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంటు గానీ ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు గానీ వీళ్లందరూ కూడా synchronize చేసుకొని, ఎక్కడ కెనాల్స్ ఉన్నాయి, ఎక్కడ బెడ్స్‌ను డెవలప్‌చేసుకుంటే వాటర్‌ను ప్రిజర్వ్ చేసుకోవచ్చు, తద్వారా రాష్ట్ర రైతాంగాన్ని కాపాడుకోవచ్చని ఒక ఆలోచన చేయమని కోరుతున్నాను. ఆ రకంగా మా ప్రాంతంలో ఉన్న ఏదైతే వెస్టన్ డెల్టా ఉందో మోడ్రనైజేషన్ కాన్సెప్ట్‌ని వెంటనే అమలు చేసేలాగా చిన్న చిన్న ప్యాకేజీలుగా విడగొట్టయినా సరే వెంటనే పూర్తి చేసేలా చూడాలని కోరుతున్నాను. అదే విధంగా మా ప్రాంతానికి పై ప్రాంతంలో ఉన్న వెలిగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసినట్లయితే కొన్ని లక్షల ఎకరాలను సాగులోనికి తీసుకురావడానికి అవకాశం ఉంది. గత పాలకులు 20 లక్షల ఎకరాలు అన్నారు 20 ఎకరాలకు కూడా ఆయకట్టు ఇవ్వలేదు. కానీ ఈరోజున ఉన్న ఆయకట్టును స్థిరీకరించుకుందాం. అలాగే అదనంగా ఆయకట్టును ఏర్పరచుకునే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది కాబట్టి ఇది ఒక అద్భుతమైన ఘట్టంగా రాష్ట్ర రైతాంగంగా మరి ముఖ్యంగా ఒక రైతు బిడ్డగా ఆనందపడే ప్రభుత్వం ఈరోజు మన ముందు ఉన్నందుకు సంతోషించాల్సిన అవసరం ఉందని, మీకు మనవిచేసుకొంటూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి మీసాల గీత (విజయనగరం) : ధన్యవాదాలు అధ్యక్షా నా ముందు చాలా మంది పెద్దలు అనుభవజ్ఞులు మన ఇరిగేషన్ మంత్రిగారితోబాటు స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత నేను మాట్లాడటమంటే ఒకటి రెండు విషయాలైనా సరే, సాహసం చేయడమనే భావిస్తూ, ప్రజాసంక్షేమం పట్ల మంచి దార్శనికత, విజన్, చిత్తశుద్ధి కలిగి, అనుక్షణం తపిస్తూ ఉండి దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాబోయే తరాలవారందరికీ మంచి భవిష్యత్తు ఉండేలాగా రూపుదిద్దిస్తున్న ముఖ్యమంత్రిగారు ఉండటం మన అదృష్టంగా భావిస్తూ, అటువంటి ముఖ్యమంత్రిగారు రూపకల్పన చేసి ప్రజలందరూ ఏదైతే నమ్మకాన్ని పెట్టుకొని, ఈరోజు రైతాంగంతోపాటు అన్ని వర్గాలవారు కూడా ఆనందిస్తూ ఉన్న తరుణంలో, నీరు ప్రగతికి సంబంధించి, రాష్ట్రం యొక్క సాంఘిక ఆర్థిక అభివృద్ధి కోసం, అవసరమైన కీలక అంశంగా ఉన్న

ప్రాజెక్టులు కార్యకలాపాల పై దృష్టి సారించడానికి ఏర్పాటు చేసిన ఏడు మిషన్లలో ప్రాథమిక రంగ మిషన్‌ను ఏర్పాటు చేసి, నీటి సంరక్షణ కోసం, నీరు–చెట్టు సబ్–మిషన్‌ను అంతర్గత శాఖల సమన్వయానికి ఏర్పాటు చేయడమనేది చాలా హర్షించాల్సిన విషయంగా భావిస్తూ, రైతుల జీవనోపాధుల సుస్థిర మెరుగుదల కోసం, సాగుకు తగు నీటిని సమకూర్చడమే కాకుండా త్రాగునీరు పరిశ్రమలు ఇతర అవసరాల కోసం నీటిని సమకూర్చి అనావృష్టి పరిస్థితి కాలంలో కూడా కరువును తగ్గించడం, అతివృష్టి అనావృష్టి ఏదైనప్పటికీ కూడా, వాతావరణ పరిస్థితులు ఏ విధంగా ఉన్నప్పటికీ కూడా, రైతు ఎప్పుడూ నష్టపోకూడదు, కేవలం కరువు రహిత రాష్ట్రంగా మాత్రమే కాకుండా వ్యవసాయం అనేది నష్టాలను తగ్గించడానికి మాత్రమే కాకుండా, అసలు నష్టమనేది లేకుండా లాభదాయకంగా చేయాలనే మన ముఖ్యమంత్రి గారి తాలూకు ఆదర్శ పాలనను, నిజంగా అందరి తరఫు నుంచి ధన్యవాదాలను తెలియజేసుకుంటూ, మరి ముఖ్యమంత్రి గారు ఏదైతే ఆదేశిస్తూ ఆశిస్తూ ఉన్నారో దానిని త్వరితగతిన చేయగలగడానికి ప్రాజెక్టులను సత్వరంగా అభివృద్ధి పథంలో నడిపిస్తూ మన ఇరిగేషన్ మంత్రివర్యులు కూడా చేస్తున్న కృషిని అభినందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అదేవిధంగా భూగర్భ జలాల స్థాయిని పెంచడం ద్వారా రాష్ట్రంలో హరిత పరిస్థితిని పెంచి పర్యావరణ కాలుష్యాన్ని అధిగమించి భవిష్యత్తులో వాతావరణ మార్పుల పరిణామాలను ఎదుర్కోవడానికి ప్రస్తుతం ఉన్న అటవీ పరిధిని కూడా 33 శాతం ఉండేలాగా చేయగలగడం, అలాగే అంతర్గత అనుసంధానం ద్వారా రాయలసీమ ప్రాంతం, నెల్లూరు ప్రకాశం జిల్లాల్లో కరువు ప్రభావిత ప్రాంతాలకు కొత్తగా 14 లక్షల ఎకరాల ఆయకట్టు నీటిని కల్పించడానికి ప్రతిపాదించడం గానీ, అలాగే మిగులు జలాలను మరియు అంతర్గతంగా నదుల అనుసంధానం చేసే విషయం కూడా ప్రభుత్వం ఆలోచించడం చాలా హర్షించాల్సిన విషయం. ఎందుకంటే ఒక్కొక్కచోట ఒక్కొక్క రకంగా వర్షపాతం నమోదవడాన్ని మనం గమనిస్తూన్నాం. వర్షాభావ పరిస్థితులు ఏ విధంగా ఉన్నప్పటికీ రాష్ట్రం మొత్తం కూడా సస్యశ్యామలం చేయడానికి మన ముఖ్యమంత్రి గారు దీక్షపట్టి అన్ని చోట్ల నదులను అనుసంధానం చేసే విధంగా ముందుకు తీసుకెళుతూ, భూగర్భజలాల తాలుకు స్థాయిలను పెంచడం, పూడికలను తీయించడం, అలాగే చుట్టూ ఎక్కడ చూసినా సరే పచ్చదనం ఉండేలాగా హరితంగా కనిపించేలాగా మొక్కలను నాటడం, ఇటువంటి కార్యక్రమాలను చేస్తూ సంబంధిత శాఖలన్నింటినీ ఇన్వాల్వ్ చేస్తూ చీఫ్ ఇంజనీర్ స్థాయి నుంచి అసిస్టెంట్ ఇంజనీర్ స్థాయి వరకు, జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు అందరినీ ఇన్వాల్వ్ చేయడం, అదే విధంగా గ్రామ సభలు పెట్టి అక్కడ ఉన్న ప్రజలను కూడా భాగస్వాములను చేయడం, అక్కడ చెరువులను గుర్తించడం, అలాగే జలపాతాలుగానీ నదులు గానీ వీటన్నింటినీ కూడా నీటితో నిండి ఉండేలాగా చేయగలగడం, దానికి సంబంధించి అక్కడ ఉన్న రెవెన్యూ సిబ్బంది గానీ అదే విధంగా మండల సిబ్బందిని, ఫారెస్టు సిబ్బందిని వీళ్లందరినీ కూడా ఇన్వాల్వ్ చేయడం, చేసి వాళ్ల ద్వారా గుర్తించిన చెరువులన్నీ జీవకళ ఉండేలా నీటితో నిండేలాగా చేయగలగడానికి మన ముఖ్యమంత్రి గారు

నిర్ణయం తీసుకోవడమనేది, ఏదైతే మనం ముందు భావించామో నీటికి కరువు ప్రాంతాలుగా ఉన్న ప్రాంతాలకు నీటిని తీసుకొచ్చి అపర భగీరథుడుగా మన ముఖ్యమంత్రి గారు ఏదైతే పిలువబడుతున్నాడో దానిని సార్థకం చేసుకునే దిశలో ఈరోజు ఈ కార్యక్రమాలన్నీ జరుగుతున్నాయనే విషయం చెప్పడానికి నేను చాలా సంతోషిస్తున్నాం.

అలాగే ప్రాథమిక రంగ మిషన్‌ను సబ్-మిషన్ ద్వారా నీరు చెట్టు కార్యక్రమంలోని వీళ్లందరినీ ఇన్వాల్వ్ చేయడంతోనే కాకుండా నదులను అనుసంధానం చేసే కార్యక్రమంలో భాగంగా మరి నాగావళి వంశధార అలాగే స్వర్ణముఖి, వేగావతి ఏవైతే మా జిల్లాలో నదులున్నాయో, ఇంతకు ముందు పెద్దలు చెప్పినట్లుగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించి ఉన్న నదులను అనుసంధానం చేయగలడం గానీ అలాగే ఎప్పుడో ఏనాడో మన తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 11 ఏళ్ల క్రితం తోటపల్లి రిజర్వాయర్‌కి శంకుస్థాపన చేయడం జరిగితే మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈరోజు సర్దార్ గౌతు లచ్చన్న గారి పేరు మీదుగా అక్కడ ఆ ప్రాంతానికి తోటపల్లి ప్రాజెక్టుని జాతికి అంకితం చేయడమనేది మేమందరం మా ప్రాంత వాసులందరం కూడా గర్వించదగ్గ విషయం. ఇటువంటి కార్యక్రమాలను చేస్తూ ఏదైతే ముఖ్యమంత్రి గారి విజన్ ఉందో, నదులను అనుసంధానం చేయడం ద్వారా భూగర్భజలాలను అంతర్గత అనుసంధానం ద్వారా పెంచి వాటి ద్వారా రాబోయే తరాల వారికి కేవలం వ్యవసాయానికి మాత్రమే కాకుండా వ్యవసాయం అన్ని విధాలుగా బాగుండి, మళ్లీ ఆంధ్రప్రదేశ్ సంపూర్ణంగా అన్నపూర్ణ అని పిలువబడే విధంగా నవ్యాంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దడంతోబాటు రాబోయే పరిశ్రమల గురించి గానీ అలాగే త్రాగునీటి అవసరాల గురించి గానీ, వేటి గురించి అయినా సరే నీరు అనేది అతి ప్రాముఖ్యత కలిగిన అంశం కాబట్టి వాటి మీద కాన్సంట్రేట్ చేస్తూ మన ముఖ్యమంత్రి గారు ఈరోజు పట్టిసీమ పథకాన్ని తీసుకొచ్చినా మరి అక్కడ ఉండే ఎవరైతే నీటి పారుదల సంఘ ప్రెసిడెంట్లు గానీ అలాగే ప్రజాప్రతినిధులు వారందరూ కూడా ఆ ప్రాంతానికి విజిట్ చేశారని అంటే, మొన్న మా జిల్లాకు ఇరిగేషన్ శాఖా మంత్రిగారు వచ్చినప్పుడు వాళ్లందరూ వచ్చి చాలా సంతోషంగా చెబుతున్నారు. మేము అసలు జీవితంలో ఏనాడూ ఊహించలేదు. అక్కడకు వెళితే మాకు కడుపు నిండిపోయింది. మన రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందనేది కళ్లకుకట్టినట్లు కన పడింది. మేము అక్కడకు వెళ్లిన తర్వాత ఒక పంపు నుంచి నీరు విడుదల చేస్తేనే ఇంత సంతోషంగా ఉందనేది మేము గమనించాము, ఇక రాబోయే కాలంలో ఇవన్నీ కూడా పూర్తిగా వచ్చినట్లయితే ఆ ప్రాంతాలన్నీ అభివృద్ధి చెందుతాయి. ఏదైతే ఈరోజు వెస్ట్ గోదావరి ఈస్ట్ గోదావరి ఈ ప్రాంతాలన్నీ కూడా సస్యశ్యామలంగా ఉన్నాయని భావిస్తున్నామో, అలాగే మా ప్రాంతాలన్నీ కూడా నీటితో నిండి రైతు ఆనందంగా ఉండే రోజు రాగలుతుందని మేము సంతోషిస్తున్నామని వాళ్లు హర్షాన్ని వెలిబుచ్చారు. మరి అదే వరవడితోనే ఈరోజు వర్షాభావ పరిస్థితులు ఏ విధంగా ఉన్నప్పటికీ నదులను అనుసంధానం చేసి చెరువులు జలపాతాలు పూర్తిగా నీటితో నిండిపోయి కళకళలాడేలా చేయడానికి అంతర్గత అనుసంధానం ద్వారా

భూగర్భ జలాలను పెంచడానికి భవిష్యత్ తరాల వారికి కూడా ఫలాలు అందగలిగేలా చేయగలగాలనే మహాసంకల్పాన్ని ఈ ప్రభుత్వం కలిగిఉండి ఇప్పటికే రూ.10,200 కోట్లను ఖర్చుపెట్టి ఈరోజు ప్రజలందరికీ ఆనందాన్ని సంతోషాన్ని రైతులకు భరోసాను కల్పిస్తున్నందుకు మన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అలాగే మన మంత్రిగారు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారికి హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

1.50pm

MR SPEAKER: Now, the Leader of the House.....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, అతి ముఖ్యమైన సబ్జక్ట్ అయినటువంటి "నీరు-ప్రగతి" అనే అంశాన్ని సభలో చర్చకు తీసుకోవడం జరిగింది. ఇలాంటి ముఖ్యమైన సబ్జక్ట్ పైన సభలో చర్చ జరుగుతున్న సందర్భంలో ప్రధాన ప్రతిపక్షం సభలో లేకపోవడం చాలా బాధాకరం. ఈ ప్రభుత్వం "నీరు-ప్రగతి" కార్యక్రమం అమలు విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండటమే గాకుండా ఒక prestigious project గా దీన్ని తీసుకోవడం జరిగింది.

అధ్యక్షా, ఈరోజున నీటికి చాలా ప్రాముఖ్యత ఉంది. వ్యవసాయం సజావుగా సాగాలన్నా, అదే విధంగా ఇండస్ట్రీ ఏర్పాటు కావాలన్నా, త్రాగునీటి సమస్య రాకుండా ఉండాలన్నా, ఇంకోవైపున వాతావరణ సమతుల్యం ఉండాలన్నా నీరు చాలా ముఖ్యం. అయితే, ప్రపంచ వ్యాప్తంగా జరిగే పరిణామాలు చూస్తుంటే ఈరోజున వాతావరణంలో సమతుల్యత లేకపోవడం వల్ల ఎక్కడికక్కడ నీటియెద్దడి తలెత్తుతోంది. తద్వారా జిల్లాల మధ్య, ప్రాంతాల మధ్య, రాష్ట్రాల మధ్య విభేదాలొచ్చే పరిస్థితి వస్తోంది. ఇంకో ప్రక్క monsoon కూడా ఇంతకు ముందు మాదిరి predict చేసినట్టుగా ఉండటం లేదు. వర్షం పడితే విపరీతంగా కురుస్తోంది. ఒక్కొసారి వర్షం కురవకపోతే ఆ ప్రాంతంలో చాలా వరకు వర్షాభావం ఉంటుంది. అందుకు ఉదాహరణ ఇటీవల మీరు చూసినట్లైతే గత వంద సంవత్సరాల్లో ఎప్పుడు కూడా నమోదు కానటువంటి వర్షపాతం తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నై నగరంలో గానీ, అదే విధంగా మన రాష్ట్రంలోని నెల్లూరు మరియు చిత్తూరు జిల్లాల్లో అత్యధిక వర్షపాతం నమోదు అయ్యే పరిస్థితికి రావడం జరిగింది.

అంటే, ఇవన్నీ దృష్టిలో ఉంచుకుంటే, మన రాష్ట్రం విషయానికొస్తే 940 మిల్లీ మీటర్ల వర్షపాతం average గా పడుతుంది. అందులో కూడా అనంతపురం జిల్లాలో 540 మిల్లీ మీటర్ల వర్షపాతం, కోస్తాంధ్రలో 1200 మిల్లీ మీటర్ల వర్షపాతం పడే అవకాశం ఉంది. అయితే, ఒక్కొసారి తక్కువగా వర్షపాతం ఉంటోంది, మరొకసారి ఎక్కువగా వర్షపాతం నమోదవుతోంది. ఈ విధంగా కూడా erratic గా ఉండే అవకాశం ఉంది. ఇంకో వైపున మన రాష్ట్రంలో మొత్తం

పంట విస్తీర్ణం చూస్తే 395 లక్షల ఎకరాల్లో ఉంది. అందులో సాగు చేసుకోగల్గితే 199 లక్షల ఎకరాలు సాగు చేసుకునే అవకాశం ఉంది. అందుకు గాను irrigation facility ఇచ్చింది 101 లక్షల ఎకరాలు కాగా ఇంత వరకు మనం సాగుచేస్తున్నది 65 లక్షల ఎకరాల్లో మాత్రమే. గ్యాప్ ఆయకట్టు 33 లక్షల ఎకరాలుంది. మిగిలింది మనం సజావుగా సాగు చేసుకోగల్గితే 98 లక్షల ఎకరాలను సాగు చేసుకునే పరిస్థితి వస్తుంది. ఈ కొత్త ప్రాజెక్టుల వల్ల 36 లక్షల ఎకరాలు అదనంగా ఆయకట్టు తెచ్చుకునే పరిస్థితి కల్గుతుంది. ఒక ప్రక్క మనకు కురిసే వర్షమే గాకుండా, 42 భారీ, మధ్య తరహా, చిన్న తరహా నదులున్నాయి. ఇంకోవైపున గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి వంటి ముఖ్యమైన నదులున్నాయి. 40 నదులు, 12 ఉప నదులను చూసినట్లైతే, వనరులైతే సంపూర్ణంగా ఉన్నాయి. ఒక్క గోదావరి నదిలో ఒక సంవత్సరంలో 3000 టి.ఎం.సి.ల నీరు సముద్రంలోకి పోతోంది. అందుకే బ్రాడ్‌గా మీరు చూసినప్పుడు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగు నీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యతనివ్వడం జరిగింది. నీటికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చాం. ఎక్కడికక్కడ ఒక పద్ధతి ప్రకారం ముందుకుపోవాలనే ఉద్దేశంతో అందుకు ప్రాధాన్యతనివ్వడమే గాకుండా ఒక్కొసారి సీరియస్‌నెస్ తేవాలనే ఉద్దేశంతో నేను గంటల తరబడి brain storming sessions పెట్టుకున్నాం. అదే మాదిరిగా ఏ ప్రాజెక్ట్‌ను ఏ విధంగా నిర్మాణం పూర్తి చేస్తే మనకు తొందరగా ఫలితాలొస్తాయో బేరీజు వేసుకుని, అందుకు తగ్గట్టుగా ప్రత్యేకతను, ప్రాధాన్యతనిచ్చాం.

అధ్యక్షా, గత పది సంవత్సరాల కాలంలో ఈ సాగునీటి వ్యవస్థే నిర్వీర్యమైపోయింది. ప్రాధాన్యతలు లేకుండా పోయింది. ప్రాజెక్టుల నిర్మాణం ఇష్టానుసారంగా జరిగినాయి. కానీ, ఒక పద్ధతి ప్రకారం జరగని దాని వల్ల చాలా సమస్యలు వచ్చే పరిస్థితికి వచ్చింది. నిశితంగా పరిశీలిస్తే కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి కేవలం కాలువలు త్రవ్వారు. మరికొన్నింటికైతే మధ్యలోనే నిర్మాణ పనులను వదిలేశారు. మరి కొన్ని ప్రాజెక్టులకు సంబంధించి కాలువలు త్రవ్వారు గానీ కట్టడాలు కట్టకుండా మధ్యలో వదిలేశారు. ఇంకోవైపున పది సంవత్సరాల కాలంలో ప్రాజెక్టుల నిర్మాణానికై ఖర్చు చేసిన డబ్బుతో ఎక్కడ కూడా ఏ ఒక్క ప్రాజెక్టు ద్వారా అదనంగా పంట పొలాలకు నీరు ఇవ్వలేని పరిస్థితికి రావడం జరిగింది. అందుకే ఈ సంవత్సరం నేను "నీరు-ప్రగతి" కార్యక్రమాన్ని ఒక మిషన్ క్రిందకు తీసుకున్నాను. "నీరు-ప్రగతి" అని నామకరణం చేసి, ప్రతి ఒక్కరిలో ఒక చర్చ క్రిందకు వచ్చేలా ప్రణాళికను రచించాం. ఆ అంశంలో ఎమ్మెల్యేల్లో కూడా ఒక చైతన్యం ఉండాలి. ఇంకో వైపున ప్రజల్లో కూడా నీరు అనేది ఒక చర్చనీయాంశంగా ఉండాల్సిన అవసరముంది. నీరు అనేది ప్రతి ఒక్కరికి కూడా అవసరం. మన జీవితంలో ప్రధానమైన పాత్ర "నీరు" పోషిస్తుంది. అలాంటి ప్రాధాన్యతను సంతరించుకున్న నీటి విషయంలో మనం ఒక casual approach ను తీసుకుంటున్నాం. వర్షం బాగాపడితే తద్వారా వరదలు వస్తే అప్పుడు మనం పట్టించుకోవడం లేదు. వర్షాభావం వచ్చినప్పుడు నీటికి ఇబ్బందులు పడుతున్నాం. ఇంకోవైపున చూస్తే కేంద్ర ప్రభుత్వం కూడా ఎప్పటికప్పుడు టీమ్‌లను రాష్ట్రానికి పంపడం వంటి తాత్కాలికమైనటువంటి చర్యలు తప్ప శాశ్వతంగా ఈ

కరువును పరిష్కారం చేయడం, వరదలను నివారించడం వంటి కార్యక్రమాలను నిర్వహించలేకపోయాం. అందుకే ఈరోజున ఈ ప్రభుత్వం దీనిని ఒక comprehensive project గా చేపట్టాం. ఎంత డబ్బులైనా ఫర్వాలేదు, దీనికి ప్రాధాన్యతనివ్వాలి, ఆ పని చేసే ప్రాజెక్టు నిర్మాణాన్ని కూడా ఒక ప్రాధాన్యతాక్రమంలో పూర్తి చేయాలనే ఉద్దేశంతో మనం ముందుకుపోయాం. అందుకే మనం ఏడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతాక్రమంలో తీసుకోవడం జరిగింది. అందులో కూడా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో Right Main Canal, Left Main Canal ను ప్రాధాన్యతాక్రమంలో నిర్మాణం పూర్తి చేయాలనే విధంగా ప్రణాళికను రచించాం. పట్టిసీమ, గాలేరు-నగరి సుజల స్రవంతి, హంద్రీ-నీవా సుజల స్రవంతి, వంశధార, వెలిగొండ, గుండ్లకమ్మ లాంటి ప్రాజెక్టులను ప్రాధాన్యతాక్రమంలో తీసుకోవడం జరిగింది.

అయితే, వాటి నిర్మాణానికి గాను ప్రభుత్వం పది వేల కోట్ల రూపాయలు పద్దెనిమిని నెలల్లో ఖర్చు చేయడం జరిగింది. ఇదొక చరిత్ర. నేను ఈరోజు గర్వంగా చెబుతున్నాను. భారత దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనిచ్చిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. (ఈ సందర్భంగా సభలో చప్పట్లు వినిపించాయి).

ఇంకోవైపున ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రాధాన్యతాక్రమంలో తీసుకోవడం జరిగింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తికావాలంటే, నాలుగైదు సంవత్సరాల కాలం పడుతుంది. దానికి కూడా ఒక టార్గెట్ పెట్టుకున్నాం. 2018వ సంవత్సరం నాటికి ఎట్టి పరిస్థితుల్లో కూడా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేసి కనీసం డ్యామ్ నిర్మాణాన్ని అయినా పూర్తి చేసి రైట్ మైన్ కెనాల్ లెఫ్ట్ మైన్ కెనాల్ ద్వారా గ్రావిటితో నీళ్లివ్వాలనేది ఈ ప్రభుత్వం యొక్క సంకల్పం. నూటికి నూరు శాతం పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

అయితే నాలుగైదు సంవత్సరాల్లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యే వరకు కూడా కరువును ఎదుర్కొవాల్సిన అవసరం ఉంది. అందుకే రైట్ మైన్ కెనాల్ ఉంది కాబట్టి ఈ కుడి కాలువలో కొంత వరకు పనులు పూర్తయ్యాయి. పది సంవత్సరాలుగా కోర్టులో లిటిగేషన్ పెట్టారు. ఆ విషయంలో ఎవరూ పట్టించుకున్న నాధుడు లేడు. ఆ పైన ఈరోజున చూసినట్లైతే సగం కాలువ నిర్మాణం పూర్తయింది. సగం కాలువ పనుల నిర్మాణం జరగలేదు. తద్వారా గోదావరిలోని నీళ్లు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయి. కృష్ణా డెల్టా వాసులు గానీ, రాయలసీమ వాసులు గానీ కరువు రక్కసితో పోరాడుతున్నారు. అందుకనే జనవరి మాసంలో మేం ఒక నిర్ణయం తీసుకున్నాం. పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయాలని సంకల్పించాం. లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టాం. రైట్ మైన్ కెనాల్ నిర్మాణాన్ని పూర్తి చేశాం. చరిత్రలో మొట్టమొదటిసారిగా

రెండు నదుల అనుసంధానం చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది. (ఈ సందర్భంగా సభలో చప్పట్లు వినిపించాయి).

చాలా మంది విమర్శించారు. వింటే వాళ్లకు నేనొకటి చెబుదామనుకున్నాం. ఈరోజున నేను అడుగుతున్నాను. నేను మీ విమర్శలకు భయపడి ఉంటే, ఆరోజున నేను వెనక్కిపోయి ఉంటే, ఈరోజున పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేది కాదు. పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ నిర్మాణం పూర్తిఅయినందు వల్ల ఎంతో మేలు జరుగుతోంది. ఈ సంవత్సరం ఇంత వరకు కృష్ణా డెల్టాకు నీళ్లు లేవు. పై నుంచి వచ్చే నీళ్లు త్రాగునీటి అవసరాలకే సరిపోతున్నాయి. అలాంటి సమయంలో అక్కడ వచ్చిన నీళ్లు పట్టిసీమ ద్వారా, గోదావరి ద్వారా మధ్యలో వచ్చిన నీటితో కలిపి 8 టి.ఎం.సి. నీళ్లు వస్తే, ఆ నీటిని కృష్ణా డెల్టా ప్రాంతానికిచ్చి ఆ ప్రాంత రైతాంగాన్ని కాపాడాం. తద్వారా highest yield వచ్చింది. ఆ ప్రాంతంలో ఈసారి 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతాంగం పండించింది. తద్వారా 2,400 కోట్ల రూపాయల ఆదాయం రైతులకు ఈనాడు లభించింది. అది ఈ ప్రభుత్వానికి ఉండే దూరదృష్టి. అదే ఆరోజున ఎన్నో అపవాదులు పెట్టారు. ఆరోజున ఒకమాటన్నారు. ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి జిల్లాల్లోని రైతాంగాన్ని రెచ్చగొట్టారు. నేను ఆరోజు చెప్పాను, ఈరోజూ చెబుతున్నాను, రేపు కూడా చెప్పడం జరుగుతుంది. ఎట్టిపరిస్థితుల్లో ఈస్ట్ గోదావరి మరియు వెస్ట్ గోదావరి రైతాంగానికి జీరో పర్సెంట్ కూడా నష్టం జరగదు. జరగనివ్వను. వారి హక్కులను పూర్తిగా కాపాడే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఏ ఒక ఎకరాలో కూడా పంట నీరు అందని కారణంగా ఎండిపోకుండా అక్కడ నీళ్లు ఇవ్వడం జరుగుతుంది. ఆ నీళ్లు తీసుకుని వచ్చి, ఈ సంవత్సరం మనం తీసుకువచ్చిన నీళ్ల వల్ల గానీ, రాబోయే సంవత్సరంలో కూడా ఇదే మాదిరిగానే నీళ్లు తీసుకుని వస్తే కృష్ణా డెల్టాలోని రైతులు కూడా ముందుగానే పంట వేసుకునే పరిస్థితి వస్తుంది. గోదావరి జిల్లాల్లో కూడా ముందుగానే పంట వేయమని రైతాంగాన్ని కోరుతున్నాం. అక్టోబర్ మాసం కంటే ముందుగానే మనం పంటను చేతికి తీసుకోవాల్సిన అవసరముంది. అవసరమైతే జూన్, జూలై మాసాల్లోనే మన రైతాంగం పంటను వేయగల్గితే అక్టోబర్ మాసంలో ఆ పంటను మనం చేతికి తీసుకోగల్గితే, తద్వారా సైక్లోన్ నుంచి కూడా తప్పించుకునే అవకాశం కల్గుతుంది.

2.00PM

గోదావరి జిల్లాల్లో కూడా ముందుగా పంటలు వేసుకోమంటున్నాం. అక్టోబరు నెల కంటే ముందుగానే మనం పంట తీసుకోవలసిన అవసరం ఉంది. అవసరమైతే జూన్, జులై నెలల్లోనే పంటలు వేసుకోగలిగితే, అక్టోబరు నాటికి పంట చేతికి తీసుకోగలిగితే, అక్టోబరు, అక్టోబరు నెల తరువాత వచ్చే తుపాన్ల బారి నుండి తప్పించుకోగలుగుతాం. ఈనీళ్లు అక్కడకు వస్తే శ్రీశైలం నుండి దిగువకు వచ్చే నీళ్లు రాయలసీమ కరువు ప్రాంతానికి మళ్లించుకొని వాడుకోవచ్చు. హంద్రీ–నీవా, గాలేరు–నగరి ద్వారా రాయలసీమ నాలుగు జిల్లాలకు నీళ్లు ఇవ్వాలని ప్రణాళిక పెట్టుకున్నాం. మనకు ఉండే నదులు చూస్తే, కృష్ణా డెల్టాకు సరిగా నీరు

రావడం లేదు. కృష్ణానదిపై మనకు ఎగువ భాగాన చాలా ప్రాజెక్టులు ఏర్పడ్డాయి. ఈరోజు ఆ Inflow తగ్గింది. మనకుండే ఏకైక నీటి వనరులు గోదావరిలో ఉన్నాయి. గోదావరి నుండి అదనపు నీరు సముద్రంలోకి చేరుతోంది. ఆనీళ్లు ఈ సంవత్సరం కృష్ణా నదికి తీసుకు రాగలిగాము. కృష్ణా, గోదావరి నదులు ఎక్కడైతే కలుస్తున్నాయో అక్కడ ఒక పవిత్ర సంగమం అనే పేరు కూడా పెట్టుకొని మనం ముందుకు పోతున్నాం.

నా ఆలోచనా, నా ఆశ ఏమంటే కృష్ణా నది నుండి ఆ నీళ్లు పెన్నా నదికి కూడా అనుసంధానం చేయాల్సిన అవసరం ఉంది. పెన్నానదికి కూడా అనుసంధానం చేసి, సోమశిల కండలేరుకు తీసుకు వచ్చి అవసరమైతే, అక్కడ నుండి lift ద్వారా గానీ, gravity ద్వారా గానీ, నీళ్లు ఇవ్వ గలిగితే, రాయలసీమకు కూడా నీళ్లు వచ్చే పరిస్థితి వస్తుంది. కృష్ణానదికి ఎగువన వచ్చే ఆనీరు శ్రీశైలం, నాగార్జునసాగర్ నుండి మెట్ట ప్రాంతానికి నీరు ఉపయోగించుకునే అవకాశం వస్తుంది. అందుకనే ఈ ప్రభుత్వం నదుల అనుసంధానానికి ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తుంది. ఇక్కడ ఎంఎల్ఏలు ఉన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈరోజు " నీరు ప్రగతి" ఒక ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాను. దీనిపై చర్చ జరగాల్సిన అవసరం ఉంది. డిపార్టుమెంట్‌ను కూడా అభినందిస్తున్నాను. తక్కువ సమయంలో చాలా బాగా పనిచేశారు. నేను స్వయంగా డ్యాంల దగ్గరకు వెళ్లాను. అక్కడే నిద్రచేశాను, దానివలన రెవ్యూ చేశాం. ఒకటి రెండు సార్లు కాదు, చాలా సార్లు రెవ్యూ చేశాం. ఇన్నిసార్లు రెవ్యూ జరిగిన తరువాత దానివలన డిపార్టుమెంట్‌లో ఊహించని విధంగా పనులు జరిగాయి. ఒక్కమాటలో చెప్పాలంటే పట్టిసీమ ప్రాజెక్టును అయిదున్నర నెలల్లో టెక్నికల్‌గా ప్రపంచంలో ఎక్కడా జరుగని విధంగా మొదటి లిఫ్ట్ ఇరిగేషన్ అక్కడే ప్రారంభించాం. మొదటి మిషన్ అక్కడ నుండే పనిచేసింది. నేను హామీ ఇస్తున్నాను ఫిబ్రవరి–2016 లోగా మొత్తం 24 పంపులు పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని, సంవత్సరం కంటే ముందే పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని మీకు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు ప్రభుత్వం యొక్క ఉద్దేశం, వర్షపునీటిని భూగర్భ జలాలుగా మార్చాలనేది. ఎక్కడ అదనపు నీరు ఉంటుందో అక్కడ నుండి నీటిని తక్కువగా ఉన్న చోటుకు తీసుకొచ్చి నదుల అనుసంధానం చేయాలని ప్రభుత్వ ఉద్దేశం. వంశధార, నాగావళి నదుల ద్వారా విజయనగం, శ్రీకాకుళంకు ఏమాత్రం నీటి ఎద్దడి లేకుండా చేసే అవకాశం ఉంది. ఏ విధంగానైతే గోదావరి నీటిని కృష్ణా నదిలోకి మళ్లించి నదులు అనుసంధానం చేయడం ద్వారా మనకు చాలా Flexibility వస్తుంది. కృష్ణా నదికి ఎగువ భాగంలో ఉండే నీటిని మెట్ట ప్రాంతాలకు తీసుకు పోగలిగితే బ్రహ్మాండంగా ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. ఈరెండింటితోపాటు Drip Irrigation, Sprinkler Irrigationకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని పెద్ద ఎత్తున కరువు ప్రాంతాల్లో 90శాతం సబ్సిడీకే Drip Irrigation, Sprinkler Irrigation ఇస్తున్నాం. ఈరోజు రాష్ట్రంలోని శాసనసభ్యులందరూ real time లో monitor చేసుకోవచ్చు 10 Square kilometerకు ఒక్కొక్క rain gauge పెట్టాం. మీ నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలున్నాయో

ఎంత వర్షపాతం నమోదయిందో real time లో మీరు monitor చేసుకోవచ్చు. అదే విధంగా physio meters పెట్టాం. మొత్తం 1254 physio meters పెడుతున్నాం. 10 Square kilometer కు ఒక్కొక్కటి పెడుతున్నాం.

ఇంతకు ముందు మీటరు రీడింగ్ కావాలని అక్కడక్కడ ఉండే బావుల్లో తీసుకు వచ్చేవారు. ఇప్పుడు ఆ సమస్య లేదు. ప్రతి గంటకు మీ నియోజక వర్గంలో ఏ ప్రాంతంలో ఎంత ground water ఉందో మీరు చూసుకునే పరిస్థితి వస్తుంది. ఈనెల ఆఖరు నాటికి 1284 పెడుతున్నాం. ఇప్పటికే 582పెట్టాం. దీనియెక్క ముఖ్య ఉద్దేశం rain fall ఎంత పడుతుంది, భూగర్భ జలాలుగా ఎంత convert చేయగలిగారు, మీ ప్రాంతంలో ground water ఎంత ఉందో తెలుస్తుంది. రాయలసీమలో ఇటీవల చూస్తే, విపరీతంగా దాదాపు 1500 అడుగుల లోతుకు నీరు వెళ్లిపోయింది. మొన్ననే నానియోజకవర్గానికి వెళ్లినప్పుడు అక్కడ వారితో 10బోర్ల కంటే ఎక్కువ బోర్లు వేసిన వారిని చేతులు ఎత్తమంటే 6-7మంది 10బోర్ల కంటే ఎక్కువ బోర్లు వేసినట్లు తెలిపారు. 5-6బోర్ల కంటే ఎక్కువ బోర్లు వేసిన వారిని చేతులు లేవనెత్తమంటే, 20-30 మంది వరకు ఆగ్రామంలో ఆరు బోర్ల కంటే ఎక్కువ వేసినట్లు తెలిసింది.

ఒక రైతు 16 బోర్లు వేశాడు, 28లక్షలు ఖర్చు పెట్టాడు. అతనికి మూడెకరాల భూమి ఉంది. నేను ఆరైతును ఒక మాట అడిగాను నీకున్న భూమి ధర ఎంత, ఆ భూమి అమ్మితే ఎంత వస్తుందని అడిగితే, ఎకరాకు రూ.3 నుండి 4 లక్షలు వస్తుందన్నాడు. అంటే రాష్ట్రంలో ఈరోజు రైతులు బాగా దెబ్బతిన్నారంటే, మెట్టప్రాంతాల్లో రైతులు అప్పుల పాలయ్యారంటే దానికి ప్రధాన కారణం ఎప్పటికప్పుడు భూగర్భ జలాలు ఇంకిపోవడం. ఒక రైతు బోరు వేసుకుంటే ఇంకొక రైతు competitionతో అతని కన్నా ఇంకా కిందికి బోరువేయడం ఏదో ఒక విధంగా నీరు పడతాయని ఆలోచన, ఆశతో indiscriminate గా బోర్లు వేసే పరిస్థితి వచ్చింది. చిత్తూరు జిల్లా 33మీటర్ల average, కొన్నిచోట్ల 1500అడుగులు మరికొన్ని చోట్ల 250-300 అడుగులు ఆ జిల్లాలో చూస్తే, 33 మీటర్లు నుండి ఇటీవల "నీరు చెట్టు" కార్యక్రమంలో పనులు చేశాం. మొత్తం పూడికలు తీశాం. చెరువులన్నీ కలిపాం, ఎక్కడికక్కడ flow తీసుకువచ్చాం. పెద్ద ఎత్తున చెక్‌డ్యాంలు రిపేర్స్ చేశాం. ఎక్కడికక్కడ Contour trenches కొట్టాం. ఈ పనులన్నీ చేస్తే, 33 మీటర్ల నుండి 15-14 మీటర్లకు తగ్గింది. averageన 33.37 నుండి 12.84 మీటర్లకు తగ్గింది. దగ్గర దగ్గర 19.53 మీటర్లు కవరయ్యింది. ఒక జిల్లాలో 33 నుండి 12.84 మీటర్లకు వచ్చిందంటే ఇదొక చరిత్ర. కొన్ని చోట్ల నీళ్లు అసలే లేవనుకున్న చోట్ల బోర్లలో నుండి నీళ్లు పొర్లి (over flow) బయటకు రావడం చూస్తున్నాం. Ground water లో ఎక్కడిక్కడ springs తయారయ్యాయి. దీనివలన అనేక లాభాలు వచ్చాయి అంటూ రైతులు చాలా అనందంగా పండుగలు చేసుకున్నారు. గత 30సంవత్సరాలుగా ఎప్పుడూ పడని వర్షం పడింది. చెరువులన్నీ నిండాయి. ఎక్కడా చెరువులు తెగిపోలేదు. భూగర్భ జలాలు పెరిగాయి. పంటలు

వేసుకునేందుకు రైతులందరూ సమాయత్తం అయ్యారు. ఇదే ఉద్యను స్ఫూర్తితో ముందుకు తీసుకు పోగలిగితే ఆ జిల్లానే కాదు రాష్ట్రం సస్యశ్యామలంగా తయారవుతుంది. నా ఉద్దేశం ఒకటే, physio meters పెట్టాం. ఇక్కడ ఉండే శాసనసభ్యులకు, రాష్ట్ర ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిఒక్క ఊరిలో water table ఎంత ఉందో వేస్తాం. ఎంత rainfall పడిందో చూపిస్తాం, మీ ఊరులో ఎన్ని చెరువులున్నాయి, ఎన్ని కుంటలు ఉన్నాయి, ఎంత వాటర్‌ను భూగర్భ జలాలుగా వాడుకుంటున్నారు, ఎంత వాటరును నిలుపుకోగలుగుతున్నారు, మీ ఊర్లో ఏ లెవల్‌లో భూగర్భ జలాలున్నాయో time to time publicise చేస్తాం. నా ఆలోచన ప్రకారం 3మీటర్ల వరకు నీళ్లు విధిగా వాడాలి. దానివల్లsailinity వంటివి లేకుండా ఉపయోగపడుతుంది. గోదావరి, కృష్ణా ప్రాంతాల్లో కూడా ఉపయోగపడుతుంది. నెల్లూరులో 3 మీటర్ల కంటే పైనే నీళ్లు ఉన్నాయి. ఆనీళ్లు మనం వాడుకోవాల్సిన అవసరం ఉంది. ఈనీళ్లు 3నుండి 8మీటర్లలోనే ఉండాలి. వర్షాలు కురవడం ఆగిపోయిన తరువాత measure చేసుకోంటే 3 నుండి 4 మీటర్లలో నీళ్లు ఉండగలిగితే, మిగిలిన సమయంలో ఆనీళ్లు ఉపయోగించుకోగలిగితే, 8మీటర్ల కంటే ఎక్కువ వాడకుండా ఉంటే అదెప్పుడూ సుభిక్షంగా ఉంటుంది. ఇదొక యజ్ఞం మాదిరిగా మనం చేయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో రిజర్వాయర్స్ కట్టడం ఎంతముఖ్యమో భూమిని భూగర్భ రిజర్వాయర్‌గా వాడుకోవడం అంతే ముఖ్యం.

2.10 PM.

ఈరోజు మనదగ్గర అంతా చూస్తే, 600 నుంచి 700 టిఎంసీల నీళ్లు నిల్వ పెట్టుకోవడానికి రిజర్వాయర్లున్నాయి. ఇంకా చెరువులు, కుంటలు ఇవన్నీ ఉన్నాయి. కానీ ఒకటి గుర్తు పెట్టుకోవాలి. ప్రస్తుతమున్న భూగర్భజలాల స్థాయికంటే అదనంగా ఇంకా ఒక్క మీటరు నీళ్లు గానీ మనం భూగర్భ జలాలను పెంచగలిగితే 90 టిఎంసీ నీళ్లు అదనంగా వస్తాయి. అంటే 10 మీటర్లుగా నీటిని పెంచగలిగితే 900 టిఎంసీ నీళ్లు మనం భూమిలో నిల్వ చేసుకునే పరిస్థితి వస్తుంది. అదేమాదిరి మీరు ఇంకోపక్క ఆలోచిస్తే 40 నుంచి 50 మీటర్ల నుంచి నీళ్లు తీసుకొస్తే ఎంత కరెంట్ ఆదా అవుతుందో ఒక్కసారి మీరు ఆలోచించాలి. అదే 5 నుంచి 6 మీటర్ల నుంచి నీళ్లను తీసుకోగలిగితే చాలా కరెంటు పొదుపు అవుతుంది. దీనివల్ల కూడా విపరీతమైన ప్రయోజనాలు వస్తాయని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

నేను అందుకే ఒకే మాట చెప్పాను. ఈరోజు దీనిపైన చర్చ జరగాలి. ప్రతీ ఒక్క ఇంటిలో చర్చ జరగాలి. ప్రతీ ఒక్క రచ్చబండ మీదా చర్చ జరగాలి. రైతాంగంలో చైతన్యం పెరగాలి. భూగర్భ జలాలు పెంచే బాధ్యత అందరూ తీసుకోవాల్సిన అవసరముంది. నీటి విషయంలో ఒక చైతన్యం తీసుకురావల్సిన అవసరముంది. అదేమాదిరిగా ఇవాళ మీరు చూస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత "నీరు-చెట్టుకు'' ప్రాధాన్యత ఇచ్చాం. ఇందులో కూడా మీరు చూసినట్లయితే చెరువుల పూడిక, మొత్తం మీరు చూస్తే 15.2 క్యూబిక్ మీటర్లు పని చేశాం.

24,000 చెక్ డ్యాంలు రిపేరు చేయడం, కొత్తవి నిర్మించడం, మొత్తం 90,000 నీటి సంరక్షణ కట్టడాలు, సాగు కుంటలన్నీ కూడా చేయడం జరిగింది. 145 ఎత్తిపోతల పథకాలు పూర్తిగా రిపేరులో ఉంటే వాటి నిమిత్తం రూ. 187 కోట్లు ఖర్చు పెట్టాం. అవన్నీ కూడా చేశాం. ఒక asset create చేయడం ఎంత ముఖ్యమో, ఆ asset ను సద్వినియోగం చేయడం కూడా అంతే ముఖ్యం. కాంగ్రెస్ హయాంలో లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టారు. చిన్న చిన్న రిపేర్లు వచ్చాయి. Defunct అయ్యాయి. దానిని వదిలిపెట్టేశారు. కానీ, ఈరోజు 145 లిఫ్ట్ ఇరిగేషన్లూ రిపేర్ చేస్తున్నాం. రబీకి రెడీ అయ్యాయి. రూ.187 కోట్లు ఖర్చు పెట్టాం. మొత్తం ఈరోజు "నీరు-చెట్టు'' కింద రూ.2,174 కోట్లు ఖర్చు పెట్టి దీనిపైన అదనపు ఆయుకట్టును తీసుకురావడానికి ముందుకుపోయే పరిస్థితికి వచ్చాం.

నేను మిమ్మల్ని ఒకటే కోరుతున్నాను. ప్రతీ ఒక్క ఆస్తిని సమర్థవంతంగా మెయింటెన్ చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఇప్పటికే ఎన్నో చర్చలు, ఎక్కడికక్కడ చైతన్య సభలు పెట్టాం. అందరిలో awareness తీసుకురావడానికి ముందుకు పోతున్నాం. పట్టిసీమకు కూడా రాష్ట్రం నలుమూలల నుంచి బస్సులు పెట్టి, అవసరమైతే వాళ్లు కూడా వచ్చి చూస్తే, వాళ్లల్లో ఒక ఆలోచన పెరుగుతుంది, వాళ్లల్లో కూడా ఒక చైతన్యం వస్తుంది, ఒక బాధ్యత పెరుగుతుందనే ఉద్దేశంతో చాలామందిని అక్కడికి తీసుకెళ్లి కూడా చూపించాం.

ఈరోజు నేను President of India గారినికూడా కలుస్తున్నాను. "నీరు – ప్రగతి'' ఇది ఒక ముఖ్యమైన ప్రాజెక్టు. నేను అనంతపూర్‌లో చూశాను. దేశంలోనే అనంతపూరు జిల్లా 2వ తక్కువ వర్షపాతం పడే జిల్లా. ప్రతీ ఒక్కరూ ఒకటి expect చేశారు. అనంతపురం జిల్లా తొందరలో ఎడారిగా మారిపోతుంది. దీనిని ఎవరూ కాపాడలేము అనే ఆలోచనకు వచ్చారు.

ఈరోజు మీరు చూస్తే, హంద్రీనీవా, parallel level, HLC ఇవన్నీ పూర్తిచేసి ఫస్ట్ టైం అనంతపూరుకు నీళ్లిచ్చాం. పోయిన సంవత్సరం 14 నుంచి 15 టిఎంసీల నీళ్లిచ్చాం. ఈ సంవత్సరం వర్షాలు పడ్డాయి. మనం కొన్ని నీళ్లను తీసుకుపోయాం. హంద్రీనీవా పూర్తిచేస్తున్నాం. మడకశిరకు కూడా రాబోయే జులై, ఆగష్టులో తప్పనిసరిగా నీళ్లు తీసుకుపోయే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకొంటుంది. (అధికార పార్టీ సభ్యులచే చప్పట్లు) మడకశిరకు పోతే జిల్లాలోని అన్ని ప్రాంతాలకూ నీళ్లు వస్తాయి. అదేమాదిరిగా హంద్రీనీవా చిత్తూరు వరకూ తీసుకెళ్తాం. ఆ నీటిని మదనపల్లి, పుంగనూరు, కుప్పానికి తీసుకెళ్తాం. దీనివల్ల చిత్తూరు జిల్లాలోని మొత్తం మెట్ట ప్రాంతాలకు నీళ్లిచ్చే అవకాశం వస్తుంది.

గాలేరు-నగరి ప్రాజెక్టును పూర్తి చేస్తే, హంద్రీనీవా వల్ల పత్తికొండ, డోన్ ప్రాంతంలో కొంతవరకు వస్తుంది. ఇంకోపక్కన గాలేరు-నగరి వల్ల ఈరోజు కర్నూలు మొత్తం, అదేమాదిరి కడపకు, చివరకు చిత్తూరుకు కూడా నీళ్లు తీసుకుపోయే అవకాశం వస్తుంది. సోమశిల

స్వర్ణముఖి కూడా పూర్తి చేస్తున్నాం. ఆ ప్రాజెక్టు పూర్తయితే తిరుపతి వరకూ సోమశిల నీళ్లొచ్చే అవకాశం ఉంటుంది. ఇవన్నీ జరిగితే నాకేమాత్రం అనుమానం లేదు. రాయలసీమ రత్నాల సీమగా మారుతుంది. (అధికార పార్టీ సభ్యులచే చప్పట్లు) సస్య శ్యామలం చేస్తాం. వీలైనంత తొందర్లో ప్రతీ ఒక చెరువుకీ, ప్రతీ ఒక్క కుంటకీ, ప్రతీ ఒక్క భూమికీ నీళ్లిచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకొంటుందని నేను గట్టిగా చెప్పగలుగుతున్నాను. ఒక్క కర్నూలులోని వెస్టర్న్ తాలుకాల్లో మాత్రం కొద్దిగా గురు రాఘవేంద్ర లిఫ్ట్ ఇరిగేషన్ గానీ, ఇంకా కొన్ని పూర్తిచేయవలసిన అవసరముంది. అదేకాకుండా ఏవిధంగా అనుసంధానం చేయాలో ఆలోచించి, అనుసంధానం చేయాల్సిన అవసరముంది. నేను ఇక్కడ సభలో ఉండేవారందర్నీ ఒకటే కోరుతున్నాను. సభలోనే కాకుండా రాష్ట్రంలో ఉండే ప్రజలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. దీనిని ఒక చర్చ చేద్దాం, డిబేట్ చేద్దాం, మాకు రాని ఆలోచనలు ఉంటే మీరు ఇవ్వండి, తక్కువ ఖర్చుతో ఏయే పనులు చేస్తే ఎక్కువ ఫలితాలు వస్తాయో మీరు చెప్పండి.

రెండవది పవర్ గురించి ఈరోజు మీరు ఒకసారి గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. ఇక్కడ మనం ఉన్నాం. ఎసీలు, లైట్లు, ఫ్యాన్లు పనిచేస్తున్నాయి. కరెంట్ జనరేషన్ ఎక్కడో జరుగుతుంది. మనం ఆ కరెంట్‌ను ఇక్కడ ఉపయోగించుకునే పరిస్థితి వస్తుంది. ఒక్కొక్కసారి స్థానికంగా కరెంటు ఉత్పత్తి అవుతుంది. స్థానికంగా కరెంట్ కొరత ఉంటే, దూర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి గ్రిడ్‌కి అనుసంధానం చేస్తారు. ఈరోజు రాష్ట్రప్రభుత్వం కూడా నీటి విషయంలో అదే ఆలోచిస్తుంది. వర్షం వల్ల వచ్చే నీటిని భూగర్భ జలాలుగా మార్చాలని, నదుల అనుసంధానం చేయాలని, అదేవిధంగా లిఫ్ట్ ఇరిగేషన్‌ను సక్రమంగా పెట్టాలని, drip irrigation, sprinkler irrigation తీసుకుని సమర్థవంతంగా నీటి వినియోగం చేయాలని, ఇంకోపక్కన ఏదైనా కరవు వస్తే కరవు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుని మెట్ట ప్రాంతాలన్నిటికీ నీళ్లను తీసుకొనిపోయి అన్ని చెరువులలో నీళ్లు పెట్టగలిగితే భూగర్భ జలాలు పెరుగుతాయి. Ultimate గా ఈ ప్రభుత్వ ఆలోచన ఏమంటే ప్రతీ ఒక్క ప్రాంతంలో 3 మీటర్ల నుంచి 8 మీటర్లలో నీళ్లు ఉండాలని, దానివలన ఎక్కడ కూడా నీటి ఎద్దడి అనే మాట లేకుండా, ఎక్కడికక్కడ కరవు అనే మాట లేకుండా చేయాలనేది ప్రభుత్వం యొక్క సంకల్పం. నేను అందుకనే చెప్పాను. ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది. కరవు మనల్ని చూసి భయపడాలి తప్ప, కరవును చూసి మనం భయపడవలసిన అవసరం లేదు, కరవును జయిస్తాం, కరవును అధిగమిస్తాం.

(అధికార పక్ష సభ్యులచే చప్పట్లు)

అలాంటి కార్యక్రమాలను చేపట్టాలని ఈ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు పోతుంది.

ఇంకొక పక్క చూస్తే, ఒక్కొక్కసారి వర్షాలు కూడా erratic గా వస్తున్నాయి. ఒక నెలలో వర్షాలు పడతాయి, రెండో నెలలో పడవు. మూడో నెలలో మళ్లీ పడుతున్నాయి. కానీ, ఏ నెలలో

అయితే వర్షాభావం ఉందో, అప్పుడు పంట ఎండిపోయే పరిస్థితి వస్తోంది. దీనికోసం కూడా నేను ఆలోచించాను. Dry spell mitigation కోసం అవసరమైతే "రెయిన్ గన్'' అనే పేరుతో ఒక 1500 rain guns తీసుకుని ఈ రబీలో ఒక ప్రయోగం చేస్తున్నాం. దానివల్ల మీరు చూస్తే ఎక్కడికక్కడ నీళ్లు దగ్గర్లో ఉంటే నీళ్లు తీసుకొచ్చి drip irrigation ద్వారా mobile drip irrigation తీసుకొచ్చి అక్కడ పెట్టి, ఒక తడో, రెండు తడులో నీళ్లిస్తాం. దీనికి అనంతపూరే కాదు అన్ని జిల్లా కలెక్టర్లకూ చెప్పాం. డబ్బుల సమస్య లేదు. MGNREGA డబ్బులు గానీ, ఇంకా మనకొచ్చే "నీరు–చెట్టు'' డబ్బులు గానీ, ఇవన్నీ డబ్బులు తీసుకొని పెద్ద ఎత్తున ప్రతీ ఒక్క పొలంలో ఫామ్ పాండ్స్‌ను తీయమన్నాం. 8X10, 5X10 మీటర్లు గానీ వివిధ రకాలుగా పెట్టి ఒక్క అనంతపురం జిల్లాలో ఒక లక్ష ఫామ్ పాండ్స్‌ను తీయమని, దానికి పేరు కూడా "పంట సంజీవని'' అనే పేరు పెట్టాం. డబల్ పర్పస్‌కి ఇది పని చేస్తుంది.

ఈ ఫామ్ పాండ్స్ వర్షం వచ్చేటప్పుడు రీచార్జ్ వెల్స్‌గా కూడా పనిచేస్తాయి. ఎప్పుడైనా వర్షం పడకపోతే దగ్గరుండే సోర్స్ ద్వారా వాటర్‌ని తీసుకొచ్చి ఇందులో పెట్టి ఏదైతే Rain gun ఉందో, ఆ రెయిన్ గన్ ద్వారా ఒక తడో, రెండు తడులో, మూడు తడులకో నీళ్లిస్తే, నూటికి నూరు శాతం పంటలను మనం కాపాడుకుంటాం. పోయిన సంవత్సరం చూస్తే రూ.670 కోట్లు ఒక్క ఇన్‌పుట్ సబ్సిడీకి డబ్బులిచ్చాం. అందుకే ఇవాళ దీనిని ఒక సవాల్‌గా తీసుకున్నాం. ఈ సంవత్సరం 1500 రెయిన్ గన్స్ కోసం రూ.10 కోట్లు అవుతుంది. అవసరమైతే ఒక లక్ష ఎకరాలకు ఒకరోజే నీళ్లిచ్చే విధంగా ఒక వంద కోట్లు రూపాయలు ఖర్చు పెట్టి, అవి గానీ ఉపయోగించుకోగలిగితే ఒక సీజన్‌లో 30 నుంచి 40 లక్షల ఎకరాలకు ఇస్తే, పరిస్థితులను బట్టి, అంటే ఒక్కొక్క పొలానికి రెండుసార్లు ఇస్తాం, మూడుసార్లు ఇస్తాం. కానీ వేసిన ప్రతీ ఒక్క ఎకరా మెట్ట పైరును కాపాడాలని, వేరుసెనగ లాంటి పంటలను కాపాడాలని ఒక దృఢ సంకల్పంతో ముందుకుపోతున్నాం. ఇది జరిగితే ఇక వ్యవసాయంలో సంక్షోభం లేదు. ఇది జరుగుతుందని నాకు ప్రగాఢమైన విశ్వాసం, దృఢ సంకల్పం ఉంది. మనం ఫోకస్ పెట్టగలిగితే ఏదైనా సాధ్యం. అది సాధించి తీరతామని చెప్పి కూడా నేను మీకు తెలియజేసుకొంటున్నాను.

2.20PM

అధ్యక్షా, ఈ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తరువాత వ్యవసాయానికి ప్రాధాన్యత ఇచ్చాం. వ్యవసాయ ప్రాధమిక రంగ మిషన్ పెట్టాం. ఇంకోప్రక్కన చూస్తే, పొలం పిలుస్తుంది కార్యక్రమం పెట్టాం. గ్రామాల్లో వ్యవసాయం కోసం 6000 Extension Officers ను నియమించాం. ఒకప్పుడు మీరు చూస్తే, ఎరువుల కోసం క్యూలు. ఎరువుల కోసం లాఠీఛార్జీలు. అసలు విత్తనాలు వచ్చేవి కాదు. మరొకప్రక్క కరెంటు వచ్చేది కాదు. రాత్రిళ్ళు పెన్నెండు గంటలకు, ఒంటి గంటకు రైతు పొలానికి వెళ్ళి కరెంటు లేకుండా పాము కాటులకు గురై చనిపోయిన రైతాంగం, షాక్ కొట్టి చనిపోయిన రైతాంగం. ఈరోజు మీరు చూస్తే, కరెంటుకు ఢోకా లేదు. కొంతమంది అన్నారు, ఏడు గంటలు ఒకేసారి కంటిన్యూగా ఇవ్వమంటే, అదికూడా డిపార్ట్‌మెంట్‌కు చెప్పాను. ఏడు గంటలు నిరంతరాయంగా కరెంటును ఇవ్వడానికి ప్రభుత్వం

తరఫున చర్యలు తీసుకుంటున్నాం. తప్పకుండా ఈ సీజన్ నుండి అదికూడా ఇవ్వడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని మీకు తెలియజేస్తున్నాను. కరెంటు కొరత లేదు. విత్తనాల కొరత లేదు. నాణ్యమైన విత్తనాలు ఇస్తున్నాం. ఎరువుల కొరత అంతకంటే లేదు. అదేవిధంగా మైక్రో న్యూట్రియన్ట్స్ కూడా పెట్టి, భూసార పరీక్షలు చేసి, ఏ పొలానికి ఏ పంటకు ఎంత Micro Nutrients వేయాలో, అవికూడా చేయగలిగాం. దానివల్ల productivity బాగా పెరిగింది. ప్రతి పంటలో పెరిగింది. ఇవన్నీ చూసిన తరువాత నాకు ఒకటనిపించింది. ఒకే ఒక్క ఏరియాలో మనం మిస్సవుతున్నాం. అది నీరు ఇవ్వడంలో. నీరివ్వగలిగితే, వ్యవసాయంలో ఇబ్బందులను అధిగమించినట్లవుతుంది. ఎక్కడైనా పెస్ట్ వచ్చినా, తెగులొచ్చినా, దాన్ని ఎట్లా కంట్రోల్ చేయాలో, చేసే శక్తి మనకుంది. అదికూడా work out చేస్తున్నామని నేను మీకు తెలియజేస్తున్నాను. నేనందుకనే ఈ సభ ద్వారా ప్రతీ ఒక్కరినీ కోరుతున్నాను. ఈరోజు President of India ను కలిసి రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా తయారు చేయడం కోసం, అదేవిధంగా నీరు–ప్రగతి మొదటి సంవత్సరం పెద్ద ఎత్తున అవార్డులివ్వాలనుకుంటున్నాం. నాకు అనుమానం లేదు. రాబోయే నాలుగైదు సంవత్సరాల్లో, వంద శాతం మేము సాధించి తీరతాం, నేను రెస్ట్ తీసుకునేది, నేను తృప్తి పడేది, ఈ రాష్ట్రంలో కరువు అనే మాట లేకుండా చేసి, రాష్ట్రంలో రైతాంగాన్ని ఆదుకున్న రోజున నేను ఆనందంగా రిలీఫ్ తీసుకుంటాను. అందుకని దీన్నొక ఉద్యమంగా తీసుకున్నాను. ఇప్పుడు కూడా ఐదు నిమిషాల టైమ్ దొరికితే, పోలవరం ప్రాజెక్టు ఏమైందో మా ప్రిన్సిపల్ సెక్రటరీ గారితో సమీక్ష చేసుకున్నాను. హెవీ మిషనరీ కావాలి. దానిక్కూడా డబ్బులు పే చేశాం. హెవీ మిషనరీ వచ్చింది. ముమ్మరంగా పోలవరం పనులు కూడా పూర్తి చేస్తాం. పోలవరం పూర్తి చేసి, రెండు సీజన్స్‌లో అక్కడ ఏవైతే ఉన్నాయో డయా ఫ్రమ్ వాల్ గానీ, మిగతావి కానీ అవన్నీ పూర్తి చేయడం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఇవన్నీ చేయగలిగి మనం పూర్తి చేసుకుంటే, చాలావరకు మనకు రిలీఫ్ వస్తుంది. ఆ విషయం మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఒకప్రక్కన best technologies ఉపయోగిస్తున్నాం. Smart Grid concept తో Smart Water Grid concept తీసుకున్నాం. నేను చెప్పిన అనేక చర్యల ద్వారా, అనుసంధానం చేసుకొని, మెరుగైన best practices అన్నీ తీసుకొని ఎక్కడికక్కడ మనం పనులు చేస్తున్నాం. ఈ రోజు నరేగా(MGNREGA) డబ్బులున్నాయి. ఇంతకు ముందు కూడా నరేగా డబ్బులున్నాయి. పూర్తిగా దుర్వినియోగమయ్యింది. ఈరోజు ఆ డబ్బులు ఖర్చు పెట్టి, ఒక బ్రహ్మాండమైన బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. నేను ఎమ్మెల్యేలందరినీ ఒక్కటే కోరుతున్నాను, రాష్ట్రంలో ప్రతీ ఒక్క రైతుని inspire చేయండి, పొలాలకు వెళ్ళండి, వాళ్ళతో కాలం గడపండి, వాళ్ళలో ఒక చైతన్యం తీసుకువచ్చి, కరువు అనేమాట లేకుండా చేయాలంటే, నేను చెప్పిన 'పంట సంజీవిని'కి మీరు ప్రాణం పోయాల్సిన అవసరముంది. దాన్ని ప్రారంభించాల్సిన అవసరముంది. ప్రతీ ఒక్క రైతుకు రెండు ఎకరాలున్నా, మూడు ఎకరాలున్నా ఒక ఫామ్‌పాండ్ ఇస్తాం. ఇంకా ఎక్కువ మంది ఉంటే, ఎన్ని కావాలంటే అన్నిస్తాం. దాన్ని రెండు

విధాలుగా ఉపయోగించుకునే అవకాశముంటుంది. రీఛార్జ్ వెల్‌గా ఉపయోగించుకుంటాం. అదేమాదిరిగా డ్రై స్పెల్ వచ్చినప్పుడు, రెయిన్ గన్ ద్వారా ఆ నీళ్ళు ఉపయోగించి, అందులో నీళ్ళు లేకపోయినా, ప్రక్కన్నుంచి ఎక్కడినుంచైనా నీళ్ళు తీసుకువచ్చి, అవసరమైతే, నీళ్ళు ఇంకిపోతాయనుకుంటే ఒక ప్లాస్టిక్ పేపర్ వేసి, ప్రక్కన్నుంచి నీళ్ళు తీసుకొచ్చి, ఆ నీళ్ళ ఉపయోగించుకుని రెండు తడులకు నీళ్ళిద్దాం. ఇది ఒక చరిత్ర. మీరు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. నేను చాలా పనులు చేస్తున్నాను గానీ, ఈ రైతులకు చేసే పనివల్ల నాకు చాలా తృప్తి ఉంది. నేను ఒక్కటే కోరుతున్నాను. మీరందరూ భాగస్వాములైతే, రాష్ట్రంలో ఉండే ప్రతీ ఒక్కరూ కూడా దీనికి సారధ్యం వహిస్తే, అనుకున్న పని చాలా సులభంగా అవుతుంది. సునాయాసంగా చేసే పరిస్థితి వస్తుంది.

ఈ సంవత్సరం నేనైతే చాలా స్పష్టంగా ఉన్నాను, పది లక్షల ఫామ్‌పాండ్స్ తవ్వాలని. ఈరోజు మీకందరకూ డేటా ఇస్తాం. మీ ఏరియాలో భూగర్భ జలాలు ఎక్కడున్నాయి, మీ ఏరియాలో ఎంత వర్షపాతం పడుతోంది ఇది చర్చ జరగాల్సిన అవసరముంది. మీ ఊర్లో పడిన వర్షాన్ని భూగర్భ జలాలుగా ఏవిధంగా మార్చుకుంటారు. మీ ఊర్లో పడిన వర్షం పక్క ప్రాంతానికి పోకుండా, పక్క గ్రామానికి పోకుండా అక్కడినే ఆ నీళ్ళు ఏవిధంగా నిలబెట్ట గలుగుతారు. దానికి ఫామ్ పాండ్స్ గానీ లేదా పంటసంజీవిని మీరు పెట్టుకోవాల్సిన అవసరముంది. ఎక్కడెక్కడ చెక్‌డ్యామ్‌లు వస్తాయి, వాగులు, వంకలు, నదులున్నాయి... ఈ నదులకు కూడా చెక్‌డ్యామ్‌లు కడదాం. సర్‌ఫేస్‌డ్యామ్‌లు కడదాం. ఎక్కడికక్కడ నీళ్ళు నిలిపే బాధ్యత తీసుకుందాం. దాని ద్వారా భూగర్భ జలాలను పెంచుదాం. భూమినే ఒక భూగర్భ జలాశయంగా తయారు చేసుకునే కార్యక్రమానికి, మీరు శ్రీకారం చుట్టాల్సిన అవసరముంది. ఒక్కొక్కసారి అనిపిస్తుంది, కొంతమంది అనుకుంటున్నారు ఇది అసాధ్యం కదా అని. ఏదో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు, ఇది సాధ్యమా అని మీకు అనుమానం కూడా ఉంటుంది.

అధ్యక్షా, మీరు ఒకసారి చూస్తే, ఈ రాష్ట్రం విభజించబడినప్పుడు మనకు కరెంటు కొరత 22.5 మిలియన్ యూనిట్లు. ఒక్క నెలలోపల కొరత లేకుండా చేశాం. ఈరోజు నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో కరెంటు కొరత అనేదే ఉండదు. ఆంధ్రప్రదేశ్‌ను కరెంటుకు కూడా సర్‌ప్లస్ స్టేట్‌గా తయారు చేసుకున్నాం. ఈరోజు నా ఆలోచన ఒక్కటే. ఎవ్వరికీ లేని అవకాశం మనకుంది. 940 మి.మి. వర్షపాతం. ఆ వర్షపాతం కొన్ని ప్రాంతాల్లో ఎక్కువుంది. కొన్ని ప్రాంతాల్లో తక్కువుంది. అదేమాదిరిగా మనయొక్క ప్రాంతం...Terrain చూస్తే, ఎత్తు ప్రాంతాలున్నాయ్. కొన్ని క్రింద ప్రాంతాలున్నాయ్. శ్రీశైలం అన్నిటికంటే ఎత్తులో ఉంది. శ్రీశైలం నుంచి చాలా వరకు గ్రావిటీతో నీళ్ళు పోయే అవకాశముంది. గోదావరి నీళ్ళు సముద్రంలోకి పోతున్నాయి. గోదావరి నీళ్ళను కృష్ణాకు గ్రావిటీతో తేవచ్చు. కొద్దిగా లిఫ్ట్ పెడితే, నాగార్జునసాగర్ ఆయకట్టు కూడా కవర్ అయ్యే అవకాశముంది. ఇంకొంచెం పెద్ద లిఫ్ట్ పెడితే సోమశిల, కండలేరుకు కూడా వెళ్ళే

అవకాశముంటుంది. ప్రకాశం బ్యారేజ్ దగ్గరి నుండి బకింగ్‌హామ్ కెనాల్ పాండిచ్చేరికి వెళ్తోంది. అదే లెవల్లో గనుక మనం నీళ్ళు తీసుకుపోతే, సంగం బ్యారేజ్, ప్రకాశం బ్యారేజ్‌కి తక్కువ లిఫ్ట్‌తో నీళ్ళు ఇచ్చే పరిస్థితి వస్తుంది. అక్కడ వాడే నీళ్ళు రాయలసీమలో వాడుకుంటే అక్కడ ఇబ్బందులు లేకుండా ఉంటాయి.

నదుల అనుసంధానంతో, లేకుంటే భూగర్భజలాలను పెంచడంతో అవసరమైతే తక్కువ ఖర్చుతో ఎక్కడ హయ్యస్ట్ పాయింట్ ఉంటుందో, ఆ హయ్యస్ట్ పాయింట్ నుంచి ఒక లిఫ్ట్ పెట్టి ఒక చెరువుకి తీసుకుపోతే, అక్కడినుంచి cascading of tanks, వరుసగా పదో, ఇరవయ్యో, ముప్పయ్యో చెరువులకి నీళ్ళిచ్చుకుంటూ, ఒక చెరువు నిండితే ఇంకొక చెరువుకి... ఆవిధంగా తీసుకుపోయే అవకాశముంది. నేను చిన్నప్పుడు చూశాను. మా ప్రాంతంలో అధ్యక్షా, ఆరోజు spring channels (ఊటకాలువలు) ఉండేవి. అన్ని ప్రాంతాల్లో ఉన్నాయి. ఊటకాలువల పైన ప్రాంతమంతా కూడా వర్షాలు బాగా పడేవి. ఆ నీళ్ళన్నీ కూడా వాగుల్లో, కొండల్లో నుండి వచ్చేవి. ఎక్కడికక్కడ ఊట కాలువలు తీసేవాళ్ళు. ఒక పంట సునాయాసంగా, కరెంటు లేకుండా ఆ కాలువల (spring channels) ద్వారా వచ్చే నీళ్ళతో వచ్చేసేది. ఇప్పుడవన్నీ కూడా మారిపోయాయి. Exploitation పెరిగింది. కానీ, దాన్ని ఏవిధంగా కరెక్ట్ చేయాలో మనం చేయలేకపోయాం. అందుకే ఈ సమస్యలొచ్చాయి.

నేను మిమ్మల్నందర్నీ ఒకటే కోరుతున్నాను. మనమందరం ఒక ప్లెడ్జ్ తీసుకుందాం. ఒక ప్రతిష్టగా ముందుకు పోదాం. దీన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సాధిస్తామని ముందుకుపోవాల్సిన అవసరముంది. నాకు ఒకే నమ్మకముంది. మూడు, నాలుగు సంవత్సరాల్లో ఒక చరిత్ర సృష్టించే శక్తి మనకుంది. దానికి శ్రీకారం చుట్టవలసిన బాధ్యత, దీనిని పూర్తిగా అమలు చేసే బాధ్యత మీరు తీసుకోవలసిన అవసరముంది. డబ్బులు పదివేల కోట్ల రూపాయలిచ్చాం. ఈ సంవత్సరం ఇంకా అవసరమైతే రెండు, మూడు వేల కోట్లు ఇస్తామని చెప్పాను. అవసరమైతే, కొంత అప్పు తీసుకొస్తాం. ఏవిధంగా ఇవ్వాలో ఫైనాన్స్ చేస్తాం. ఇంకొక పక్క నరేగా డబ్బులున్నాయ్. ఇంకొక పక్క అనేకవిధాలుగా డబ్బుల్ని కన్వర్జెన్స్ తీసుకుంటున్నాం. లేబర్‌కు కావాలంటే నరేగా డబ్బులు ఖర్చుపెడతాం. మెటీరియల్‌కు కావలసివస్తే కొంత డబ్బులిస్తాం. అందులో కూడా 40 శాతం మెటీరియల్‌కుంది. 60 శాతం లేబర్‌కుంది. ఒకవేళ అక్కడ చాలకపోతే, వేరియస్ స్కీమ్స్ తీసుకొని, నీరు-చెట్టు డబ్బులంతా ఖర్చు పెట్టి బ్రహ్మాండంగా ముందుకుపోయే పరిస్థితి వస్తుంది.

మ.2.30

అధ్యక్షా, మొట్టమొదటిసారిగా నీరు చెట్టు కార్యక్రమాన్ని తంబళ్లపల్లిలో ప్రారంభించాము. ఎన్నో సంవత్సరాలుగా అంటే 20/30 సంవత్సరాలుగా ఎండిపోయిన చెరువు (ఇక్కడ ఫోటో కూడా ఉంది నా దగ్గర). ఆ చెరువును ఈనాడు చూస్తే బ్రహ్మాండంగా

కళకళలాడుతున్నది. ఇప్పుడు హంద్రీనీవా కూడా వచ్చింది కాబట్టి ఆ చెరువుకిక ఢోకా లేదు. ఎప్పుడు కూడా ఆ చెరువు పూర్తిగా నీటితో నిండివుంటుందని తెలియజేస్తున్నాను. ఇది ఒక పవిత్రమైన, బృహత్తరమైన కార్యక్రమం. దీనిని ఒక యజ్ఞం మాదిరిగా చేయవలసిన అవసర ముంది. మీరు దీనిని గుర్తుపెట్టుకొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం ప్రతిఒక్క రూ ఎంత శక్తి ఉంటే అంత శక్తినీ ఉపయోగించుకోవాలి. ఈ రోజు శ్రీకాకుళం జిల్లాలోని వంశధార ఫేజ్ వన్, ఫేజ్‌టు పూర్తి చేయాలి. అదేమాదిరిగా దానిని సక్రమంగా వినియోగించు కుంటే గ్రావిటీతో అదనంగా మూడు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే అవకాశముంది. అదేవిధంగా వంశ ధార నాగావళి అనుసంధానం చేసే అవకాశముంది. నాగావళికి అక్కడక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ పెట్టినట్లయితే విజయనగరం జిల్లాలోని మొత్తం చెరువులకు నీళ్లిచ్చే అవకాశముంది. అదేమాదిరి లెఫ్ట్ మెయిన్ కెనాల్ తీసుకుపోతే ఈస్ట్ గోదావరి, విశాఖపట్నం సస్యశామలమయ్యే పరిస్థితి వస్తుంది. అందుకనేను ఈ విషయంలో అనేక రకాలుగా వందల గంటలు ఆలోచించా ను. నేను ఈ రోజు దీనికొక విజన్ ఇచ్చాను. అదేసమయంలో నేను ఆలోచించేదేమంటే నేనొక్క డినే ఆలోచిస్తే లాభం లేదు. ప్రతిఒకరూ ఆలోచించుకోవలసిన అవసరముంది. రాష్ట్ర స్థాయి నాయకులు రాష్ట్రస్థాయిలో స్మార్ట్ గ్రిడ్ గురించి ఆలోచించాలి. స్థానిక నాయకులు, జిల్లా నాయ కులు వాళ్ల స్థాయిలో ఆలోచించాలి. మండలంలో ఉండే నాయకులు మండలం గురించి ఆలో చించాలి. గ్రామంలో ఉండే నాయకులు, ప్రజలు గ్రామం గురించి ఆలోచించాలి. అందరమూ కాస్ట్ ఎఫెక్టివ్‌గా ఉండేలా ఆలోచించాల్సిన అవసరముంది. కొంతమందికి ఎప్పటికప్పుడు ప్రాక్టిక ల్‌గా ఉంటే, క్షేత్రస్థాయిలో ఉంటే ఆలోచన వస్తుంది. ఇటీవల నీరు చెట్టు కార్యక్రమం పెట్టిన ప్పుడు రాయలసీమలో మట్టి తీసుకుపోవడం కష్టమని కొంతమంది అంటే ట్రాన్స్‌పోర్టేషన్ కూడా ఇమ్మని నేను చెప్పాను. అదేమాదిరి ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాలలో రైతాంగమే డబ్బు లిచ్చి మట్టి తీసుకుపోయారు. దానివల్ల ఫలితం మెండుగా వచ్చింది. ఎవరైతే మట్టి వాడారో వాళ్ల పొలం సారవంతమై దిగుబడి కూడా పెరిగింది. నీటి నిల్వ పెరిగింది. కెపాసిటీ పెరిగింది. స్టోరేజికె పాసిటీని కూడా పెంచుకునే పరిస్థితి వచ్చింది. ఒక చెరువో రెండు చెరువులో కాదు. రాష్ట్రంలోని అన్ని చెరువులకూ పూడిక తియ్యాలి. రాష్ట్రంలో అన్ని చెరువులనూ మరమ్మతులు చేయాలి. అవ సరమైతే అన్ని చెరువులనూ strengthen చెయ్యాలి. మొన్న చిత్తూరు, కడప అదేవిధంగా నెల్లూరు జిల్లాలలో సాగు నీటి సంఘాల వారు అక్కడ పడుకున్నారు. ఇసుక బస్తాలు, సిమెంటు బస్తాలు పెట్టుకున్నారు. తెగకుండా కాపాడగలిగారు. అధికార యంత్రాంగం, ఇంజనీర్లు కూడా రాత్రింబగళ్లు కాపలా కాశారు. దానివల్ల చెరువులు తెగిపోకుండా కాపాడగలిగాము. ఒకప్పుడు ఇంతపెద్దయెత్తున వర్షం వస్తే ఎవరూ పట్టించుకోకుండా విపరీతంగా చెరువులు తెగిపోయేవి. తెగిపోతే సంవత్సరాల తరబడి రిపేర్లు జరిగేవికావు. ఈ మధ్య ఒకటి రెండు చెరువులు తెగిపోతే వెంటనే రిపేర్ చెయ్యమని రింగ్‌బండ్ బేసి ఇమ్మీడియట్‌గా నీటిని నిల్వ చెయ్యమని నేను డిపా ర్ట్‌మెంటుకు ఆదేశాలిచ్చాను. సీజన్ అయిపోగానే పూర్తిగా రెస్టోరేషన్ చేసే బాధ్యత తీసు కుంటున్నాము. ఈ విషయంలో ఒక ఉద్యమస్ఫూర్తితో మేం ముందుకు పోతున్నాము. నేను మీఅందరినీ ఒకటే కోరుతున్నాను. మీ అందరూ ఆలోచించాల్సింది వర్షాకాలం అయినతరు

వాత మీ నియోజకవర్గాల్లో మూడు మీటర్లు భూగర్భజలాలుండాలి. మళ్లీ వర్షాకాలం వచ్చేనాటికి ఎనిమిది మీటర్లుండాలి. అప్పుడే మీరు ఈ పరీక్షలో పాసైనట్లుగా భావించాల్సివుంటుంది. అంతవరకు మీరు పాసైనట్లు కాదు. దానికి ఏంచేస్తారన్నది మీకే వదిలిపెడుతున్నాను. నేను ఛాలెంజింగ్‌గా తీసుకున్నాను. ప్రతిపక్షాలు సపోర్ట్ చెయ్యవు. వాళ్లగురించి పట్టించుకోనవసరం లేదు. తెలుగుదేశం పార్టీ తరఫున ప్రజా ప్రయోజనాల కోసం, రైతుల ప్రయోజనాల కోసం ఒక ఉద్యమంగా పనిచేద్దాం. రేయింబగళ్లు పనిచేద్దాం. అవసరమైతే పంట పొలాల్లో పడుకుని, రైతులను చైతన్యవంతుల్ని చేసి వాళ్ల దగ్గర పనులు చేయిద్దాం. దీనికి కూడా వాళ్లు ఒక్క పైసా పెట్టనవసరం లేదు. కాని వాళ్లు దూరదృష్టితో ఆలోచించి వాళ్ల పొలంలో ఒక ఫామ్ ఫాండ్ తవ్వుకోగలిగితే చాలు. దానికి కూడా డబ్బులిస్తున్నాం. కూలీలొస్తారు. వాళ్లు అక్కడే ఉండి ఆ పనులు చేయించుకోగలిగితే శాశ్వతంగా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని మీకు తెలియజేస్తున్నాను. అందుకనే ఈ రాష్ట్రాన్ని కరువురహిత రాష్ట్రంగా తయారు చేయడానికి, నీరు ప్రగతి కార్యక్రమాన్ని ఒక ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకుపోవడానికి ఈ సంవత్సరం అవార్డ్స్ ఫంక్షన్ ఫైనల్‌గా అనంతపురంలో పెడుతున్నాం. ఆ ఫంక్షన్‌కు ఆహ్వానించడానికి అవసరమైతే ఈ రోజుసాయంత్రం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియాను కలుస్తున్నాను. వారొచ్చి ఫౌండేషన్ వేస్తే దానికొక ఉద్యమ స్ఫూర్తి వస్తుంది. ప్రజల్లో చైతన్యం వస్తుంది. అందుకనే వారిని కూడా కలిసి రిక్వెస్ట్ చేస్తున్నానని తెలియజేసుకుంటూ ఈ సభ ద్వారా మిమ్మల్నందర్నీ కోరుతున్నాను. మళ్లా మనం బడ్జెట్ సెషన్‌కు వచ్చే లోపల ఈ పనులన్నీ మనం పూర్తి చేసుకోవాలి. పోటీ పడి మీరు పూర్తి చేసుకోవలసిన అవసరముంది. ఏ నియోజకవర్గం అందరికంటే ఎంత బాగా పనిచేస్తే ఆ నియోజకవర్గానికి ప్రజల్లో మంచి పేరు వస్తుంది. దీనికి ప్రతిఒకరూ శ్రీకారం చుట్టవలసిందిగా నేను కోరుకుంటూ ఈ ప్రభుత్వం చేపట్టిన ఈ ఉద్యమ స్ఫూర్తికి ప్రతిఒకరూ మద్దతిచ్చి ఈ రాష్ట్రాన్ని కరువురహిత రాష్ట్రంగా తయారు చేసేవరకు రాత్రింబగళ్లు పనిచేయవలసిందిగా మరొకసారి అందర్నీ కోరుకుంటూ, చేస్తారని ఆశిస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను. జైహింద్. జైజన్మభూమి.

MR. SPEAKER: Now, the House is adjourned to meet today at 4.30 pm.

(The House then adjourned at 2.36 pm to meet again today at 4.30 pm.)

4.30pm

(The House re-assembled at 4.30 p.m. with the Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER: Let us take up the Bills. I shall now request the Minister for Labour and Employment to move the motion on behalf of the Chief

Minister for taking into consideration the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015.

SRI K.ATCHENNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT): Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 be taken into Consideration."

MR.SPEAKER: Motion moved. Minister for Labour and Employment to explain the salient features of the Bill.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుః సార్, ఈ బిల్లు ఉద్దేశం ఏమిటంటే ఈ చట్టం ఆగష్టు 20, 2001 నుంచి అమలులో ఉంది. ఈ చట్టం ద్వారా ప్రైవేటు, పబ్లిక్ భాగస్వామ్యంలో పనిచేసే మౌలికవసతులు, అభివృద్ధి సంస్థల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సామాజిక, మౌలిక సదుపాయాలు త్వరితగతిన సమకూర్చడం ఈ చట్టంలో చేయబడుతుంది. అయితే, ప్రస్తుతం ప్రైవేటు సంస్థలకు ఇవ్వబడే ప్రభుత్వ భూమి గరిష్ట కాలపరిమితి 33 సంవత్సరాలు మాత్రమే ఉండడం వల్ల చాలా సంస్థలు ముందుకు రావడంలేదు. అందుకే గత 18 మాసాలుగా ఇప్పుడు ఉన్న చట్టం ద్వారానే ప్రైవేటు వారిను ఆకర్షిద్దామని చాలా ప్రయత్నం చేసినప్పటికీ కూడా చాలామంది ' లీజు పీరియడ్ 33 సంవత్సరాలు ఉండడం వల్ల మాకు బ్యాంకు నుండి లోన్లు రావడంలో ఇబ్బందిగా ఉంది. ఈ చట్టం 33 సంవత్సరాల నుంచి 99 సంవత్సరాలు చేస్తే బాగుంటుంది, ఉపయోగముంటుంది' అని చెప్పడం వల్ల, వారి సూచనల ప్రకారం ఇది చేశాం. 33 సంవత్సరాలు లీజు పీరియడ్ అనేది చాలా చిన్నది కాబట్టి, 33 సంవత్సరాల నుంచి 99 సంవత్సరాలకు ఈ లీజ్ పీరియడ్‌ను పెంచేందుకు నిర్ణయం తీసుకుంటున్నాం. ఇది కొత్తదేమీ కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే 99 సంవత్సరాలు లీజ్ ప్రకారం ఇండస్ట్రియల్ పాలసీలో పెట్టాం. టూరిజమ్ పాలసీలో కూడా పెట్టాం. ఈ రెండు సంస్థలలో 99 సంవత్సరాలు లీజు పీరియడ్ ప్రస్తుతం అమలు జరుగుతుంది. కాబట్టి మౌలిక సదుపాయాలలో కూడా దీనిని పెట్టాలని ప్రభుత్వం ఒక మంచి ఉద్దేశంతో తీసుకుంది. దీనిని అందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః బుచ్చయ్య చౌదరిగారూ..

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః అధ్యక్షా, రాష్ట్ర పునర్విభజన తరువాత రాష్ట్రంలో సత్వర పారిశ్రామికాభివృద్ధి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కోసం భారీ పెట్టుబడులను ఆకర్షించవలసిన అవసరం మనకి ఏర్పడింది. దేశ, విదేశాల నుంచి కూడా పెట్టుబడిదారులు ఇక్కడికి వచ్చేటప్పుడు కనీస సౌకర్యాలను కల్పించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంటుంది. ఎవరైనా పెట్టుబడి పెట్టేటప్పుడు తగిన లాభాలను ఆర్జించడమే

లక్ష్యంగా కాకుండా, ఆ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం కార్యాచరణతో ముందుకు వస్తారు. అయితే తాము పెట్టిన పెట్టుబడికి గ్యారెంటీ ఉండాలని, ముఖ్యంగా రాష్ట్రంలో గతంలో కేంద్రీకృతమైన అభివృద్ధి కాకుండా వికేంద్రీకరణ ద్వారా అనేక మారుమూల ప్రాంతాలని, వెనుబడ్డ ప్రాంతాలని కూడా అభివృద్ధి చెయ్యాలని కోరుకున్నప్పుడు, వారికి సరైన రాయితీ, గ్యారెంటీ ఇవ్వకపోతే పెట్టుబడిదారులు ఎవరూ కూడా ముందుకురారు. అందువల్లే గతంలో లాగా కాకుండా మనం కేటాయింపు చేసే భూములకు కూడా కొంత ధర నిర్ణయిస్తాం లేక లీజు నిర్ణయిస్తాం కానీ ఎవరైనా వారికి లోనింగ్ సదుపాయం కానీ, ఇతర సౌకర్యాలు కానీ పొందాలంటే లాంగ్‌లీజ్ ప్రాతిపదిక లేకపోతే ఎవరూ కూడా పెట్టుబడులు పెట్టరు. అందువలన ఈ రాష్ట్ర పునర్విభజన సందర్భంగా మనకు జరిగిన నష్టాన్ని భర్తీ చేసుకోవాలన్నా, పెట్టుబడులు రావాలన్నా... ఇప్పుడు వస్తున్న వాళ్లు అడిగేది కూడా దీర్ఘకాలిక లీజ్ కావాలనే. మాకు ఇచ్చేదేదో... ఒకవేళ రూ.100కోట్లు పైన పెట్టుబడి పెట్టి, అవసరమైతే వాళ్లు మళ్లీ వేరేవాళ్ళకు మార్పిడి చేసుకోవడానికి కూడా వీలు కలిగించే సౌకర్యాన్ని కల్పించమని రిక్వస్ట్ చేస్తున్నారు. ఈ పరిస్థితిలో 2001 బిల్లుని అమెండ్ చేసుకుని, టూరిజం ప్యాకేజ్‌లు నడుస్తున్నాయి. కానీ షార్ట్‌టర్మ్ అనేటప్పటికి, పెట్టుబడులు పెట్టేవాళ్లు లేక, వాళ్లకి అప్పులు ఇచ్చే వాళ్లు కూడా ముందుకు రాని పరిస్థితి ఉంది. కనుక, దీనిని అమెండ్ చెయ్యాల్సిన పరిస్థితి ఉందనేది మనకి తెలుస్తోంది. తప్పకుండా దీనిని అమెండ్‌మెంట్ చేసి పరిశ్రమలకి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ఆ భూములను కూడా మనం కేటాయింపు తప్పకుండా చెయ్యాలి. ఈ బిల్లుని నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. మన రాష్ట్ర ప్రగతికి, ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి ఇది ఎంతైనా అవసరం. దీనిని నేను సమర్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: రాజు గారూ..

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, 33 సంవత్సరాలు అనేది లాంగ్‌టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ కింద చూస్తే, పెద్ద పెద్ద కంపెనీలకు ఇది చాలా తక్కువ సమయం. 33 సంవత్సరాల తరువాత మళ్లీ లీజు రెన్యువల్ అనే రకరకాల ఓపినియన్స్ ఇండస్ట్రీయలిస్టులకు కానీ.., లేకపోతే, రకరకాల పెట్టుబడులు పెడదామనుకుంటున్న వారికి గానీ ఇటువంటి ఆలోచనలు వస్తున్నాయి. ఇది 99 సంవత్సరాలు చెయ్యడమనేది చాలా మంచి పరిణామం. అట్లాగే, ఆల్‌రెడీ 33 సంవత్సరాలు existing lease తోటి కొంతమంది ఏ.పి.ఐ.ఐ.సి నుంచి భూములు తీసుకుని ఉంటారు. వారికి ఏ విధంగా ప్రభుత్వం చేయగలుగుతుందనే విషయమై కూడా మంత్రివర్యులు కొంచెం క్లారిటీ ఇవ్వవలసిన అవసరముంది. ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టరు గారూ.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడుః అధ్యక్షా, చాలా సంతోషం. సభ్యులు కూడా దీనిని అర్థం చేసుకుని బలపరిచారు. స్పష్టంగా సభ తరపున రాష్ట్ర ప్రజలకు కూడా హామీ ఇస్తున్నాం. గత పది సంవత్సరాలుగా చాలా జిల్లాల్లో ఇండస్ట్రీలకి వేలాది ఎకరాల భూములు చాలా ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టారు. కానీ ఇచ్చిన తరువాత ఏ purpose మీద ఇచ్చామో, కనీసం పర్యవేక్షణ కూడా లేకుండా పోయింది. ఈసారి ప్రభుత్వం 33 సంవత్సరాలంటే చాలా తక్కువ సమయం. దీనిని 99 సంవత్సరాలు చేస్తే ప్రైవేటు భాగస్వామ్యులు చాలామంది రావడానికి అవకాశాలు ఉన్నాయి.

4.40 pM

వచ్చినా సరే 33 సంవత్సరాలు, 99 సంవత్సరాలు చేయడం తప్ప మిగతా యాక్టివిటీస్‌లో, వారు ఏ వర్క్స్ పైన చేస్తున్నారు, ఎంత సమయంలో ఒక పరిశ్రమ కట్టాలి, ఆ జిల్లాలో ఎంతమందికి ఉద్యోగాలు ఇవ్వాలి..., మొత్తం అంతా సిస్టమేటిక్‌గా అన్ని పెట్టాం. కాబట్టి, ఎవరికీ ఇబ్బంది లేకుండా ఈ కార్యక్రమం చేస్తున్నాం. రెండవది, మన విష్ణుకుమార్ రాజుగారు అడిగారు. ఇప్పటికే అగ్రిమెంట్ అయినవి చెయ్యాలంటే కష్టం. మనం చట్టం చేస్తున్నాం. కాబట్టి, ఈరోజు నుంచి ఎవరికైతే భూములు ఇస్తామో, ఇవన్నీ 33 సంవత్సరాలు కాకుండా 99సంవత్సరాలు చేస్తున్నాం. దానిని కూడా ఒకసారి మళ్లీ రివ్యూ చేసుకొని, ఏవైనా వెసులుబాటు కల్పించడానికి అవకాశం ఉంటే చేస్తాం. ఇప్పటినుంచి మాత్రం 99 సంవత్సరాలు ఇవ్వడానికి నిర్ణయించాం. దీనిని యునానిమస్‌గా సపోర్టు చేయమని కోరుతున్నాను.

MR. SPEAKER: Now, the question is:

“That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 be taken into Consideration.”

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

“That Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.”

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Labour and Employment to move the motion on behalf of the Chief Minister for passing the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015.

SRI K.ATCHANNAIDU(MINISTER FOR LABOUR AND EMPLOYMENT): Sir on behalf of the Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 be passed."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: I shall now request the Minister for Labour and Employment to move the motion on behalf of the Chief Minister for taking into consideration the Andhra Pradesh Electricity Duty Bill, 2015.

SRI K.ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT): Sir on behalf of the Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Electricity Duty Bill, 2015 be taken into consideration."

MR. SPEAKER: Motion moved. Now, Discussion on the Bill.

SRI K.ATCHANNAIDU: Speaker Sir, ఈ చట్టం 1984 నుంచి మన రాష్ట్రంలో అమలు జరుగుతుంది. ఈ చట్టం పరిధిలో ఉన్న లైసెన్స్‌దారులు, వినియోగదారులు చేసే అమ్మకముపై యూనిట్‌కు 6 పైసల చొప్పున సుంకాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుంది. రైల్వే గానీ, కేంద్ర ప్రభుత్వ సర్వీసులు గానీ, వ్యవసాయ వినియోగపరంగా గానీ, ఇతర ఉత్పాదక కంపెనీలు చేసే సొంత వినియోగంపై ఒక్కొక్క యూనిట్‌పై 20పైసలు చొప్పున చెల్లించాల్సిందిగా ప్రస్తుతం చట్టంలో ఉంది. దీనిని ఈరోజు మనం amend చేయడం వలన పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఇస్తున్నాం. ఎందుకంటే ప్రతీదాని మీద 6 పైసలు వేయడం వలన చాలా మందికి ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ఈ అధికారాన్ని బదలాయిస్తే, అవకాశాన్నిబట్టి మనం సుంకం వేసుకోవడానికి అవకాశం ఉంటుంది. కొన్నింటికి

relaxation ఇవ్వడానికి కూడా అవకాశం ఉంటుంది. ఇంతవరకు ప్రతీదాని మీద కంపల్సరీగా సుంకం ఉండేది. ఇప్పుడు ఈ విధానం అలా కాదు. రాష్ట్రప్రభుత్వానికి అధికారం ఇవ్వడం ద్వారా దేని మీద అవకాశముంటే దాని మీద వేయడం, మిగతా వాటికి exemption ఇస్తే చాలా వరకు సంస్థలు ముందుకు రావడానికి అవకాశముంది. వినియోగం పెరగడానికి అవకాశముంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఇవ్వడానికి అమెండ్‌మెంట్ తీసుకువచ్చాం. దీనికి అందరూ సహకరించమని కోరుతున్నాను.

MR. SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Electricity Duty Bill, 2015 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 18, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 2 to 18, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 18, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Labour and Employment to move the motion on behalf of the Chief Minister for passing the Andhra Pradesh Electricity Duty Bill, 2015."

SRI K. ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT): Sir on behalf of the Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Electricity Duty Bill, 2015 be passed."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Electricity Duty Bill, 2015 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: I now request the Minister for Labour and Employment to move the motion on behalf of the Chief Minister for taking into consideration the Andhra Pradesh Maritime Board Bill, 2015.

SRI K.ATCHANNAIDU (MINISTER FOR LABOUR AND EMPLOYMENT):
Sir on behalf of the Chief Minister, I beg to move:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2015 be taken into consideration."

.

MR.SPEAKER: Motion moved. Minister for Labour and Employment to explain the salient features of the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU : Sir, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుదీర్ఘమైన తీరప్రాంతాన్ని కలిగి ఉంది. ఈ తీరప్రాంతంలో మనం ఎక్కువగా పోర్టులు అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. పోర్టుల అభివృద్ధి జరిగితే, వాటిద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశాలున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మారిటైమ్ బోర్టు ఏర్పాటు చేయమని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వడమే కాకుండా, అనునిత్యం పర్యవేక్షణ చేస్తోంది. ఇప్పటికే గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాల్లో మారిటైమ్ బోర్డు ఏర్పాటు చేసి అభివృద్ధి పథంలోకి పయనిస్తున్నాయి. గుజరాత్, తమిళనాడు రాష్ట్రంలో మాదిరిగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా మారిటైమ్ బోర్డు ఏర్పాటు చెయ్యాలని ఇటీవల జరిగిన క్యాబినేట్ సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. 994 కిలోమిటర్ల తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనేక పోర్టులు అభివృద్ధి చేసుకోవడానికి, అదేవిధంగా పోర్టుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడానికి అవకాశముంటుంది. అయితే, ఈ బోర్డుకు ఒక చైర్మన్ 5 నుంచి 15 మంది డైరెక్టర్లతో ఈ బోర్డు ఏర్పాటు చేయమని చట్టంలో పొందుపరిచాం. ఈబోర్డు ఏర్పాటు చేస్తే మొత్తం అధికారం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. కాబట్టి ఎవరైతే ఉంటే బాగుంటుందనేది రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది. దీని వలన రాష్ట్రంలో ఉన్న తీర ప్రాంతాన్ని ఉపయోగించుకొని పోర్టులను ఎక్కువగా అభివృద్ధి చేసుకోవడంతోపాటు, తద్వారా రాష్ట్రానికి కూడా ఆదాయాన్ని ఎక్కువగా తీసుకురావడానికి అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చాలా ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటికే మనం ఆలస్యమయ్యాము. చాలా రాష్ట్రాల్లో ఈ బోర్డు పెట్టుకొని ఇప్పటికే చాలా అభివృద్ధి పథంలో ముందు ఉండడమే కాకుండా, చాలా మంది ఆ రాష్ట్రాల్లో కొత్తగా పోర్టులు పెట్టడానికి ముందుకు వెళ్తున్నారు. ఈరోజు మనం బోర్డు

ఏర్పాటు చేసుకుంటే మనం కూడా చాలా మందిని ఆహ్వానించి ఇక్కడ పోర్టులు అభివృద్ధి చేసుకోవడానికి అవకాశముంటుంది. కాబట్టి ఈ రాష్ట్రంలో మారిటైమ్ బోర్డును ఏర్పాటు చేయడానికి ఈ బిల్లును తీసుకువచ్చాం. దీనికి అందరూ కూడా సహకరించాలని చెప్పి కోరుతున్నా.

శ్రీ కాగిత వెంకటరావు (పెడన)ః అధ్యక్షా, మన మంత్రివర్యులు అచ్చెన్నాయుడు గారు ముఖ్యమంత్రి గారి తరపున ప్రవేశ పెట్టిన మారిటైం బోర్డు బిల్లు విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సముచితమైనది. ఈనాడు 13 జిల్లాలున్న ఈ కొత్త రాష్ట్రంలో మనకి దగ్గర దగ్గరగా 1000 కిలోమీటర్ల లోపు సముద్రతీర ప్రాంతముంది. ఈ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే సముద్రతీర ప్రాంతాన్ని మనం సమగ్రంగా వినియోగించుకోవాల్సి ఉంది. అందులో భాగంగా పోర్టుల నిర్మాణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందుకు వచ్చింది. కేంద్ర ప్రభుత్వం కూడా అనుమతి ఇవ్వడం జరిగింది. ఇప్పటికే కొన్ని పోర్టులు మన దగ్గర నడుస్తున్నప్పటికీ, ఇంకా మనకి ఓడరేవులు వస్తే మన ప్రాంతాలు అభివృద్ధి చెంది, ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందనే ఆలోచనతో ముందుకు వెళ్లడం జరుగుతుంది.

సా. 4.50

దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరిగే అవకాశాలున్నాయి. వ్యాపార రంగం పెరిగే అవ కాశముంది. పురాతనమైన మన మచిలీపట్నం పోర్టుకు సంబంధించి గతంలో ఫ్రాన్స్ డచ్, డామన్ డయ్యూ,పోర్చుగీసు తదితర విదేశాల వాళ్లు వచ్చి వినియోగించుకున్న పరిస్థితి ఉంది. ఈ పోర్టును ప్రస్తుత అవసరాలకనుగుణంగా పునరుద్ధరించి ఆధునీకరించాలన్న ప్రయత్నాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో ఈనాడు చంద్రబాబు నాయుడు గారు ఆ పోర్టును నిర్మించా లని కంకణం కట్టుకొని తెలుగుదేశం పార్టీ ముందుకెళుతున్న తరుణంలో సముద్ర తీర ప్రాంత బోర్డు బిల్లును ఈ సభలో ప్రభుత్వం తీసుకొచ్చిన సందర్భంగా ఆ బోర్డులో సభ్యులుగా పక్కనున్న శాసనసభ్యులను మరియు స్థానిక శాసనసభ్యులను ఇన్‌క్లూడ్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ముఖ్యమంత్రి గారు నర్సాపురం పోర్టు గురించి కూడా చెప్పారు. ఇంకా మినీ పోర్టులు పెట్టాలన్న ఆలోచన కూడా ఉందని చెప్పారు. ఈ బిల్లు తీసుకురావడం వల్ల ఎంతో ఉపయోగముంటుందన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చుతూ తప్పనిసరిగా ఈ బిల్లును అంగీకరిస్తూ ఈ బిల్లును సమర్థిస్తున్నానని మీ ద్వారా తెలియపరచుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణు కుమార్ రాజుః అధ్యక్షా, This is a very good initiative taken by the Government of Andhra Pradesh. ఈ చట్టంలో 15 మెంబర్స్ అని రాయడం జరిగింది. The Board will be consisting of not more than 15 people and shall be appointed by the State Government as follows.

ఎక్స్ అఫీషియో సభ్యులు తొమ్మిది మందిని, స్పెషల్ ఇన్వైటీస్‌ని నలుగురిని కలిపి మొత్తం 13 మందిని పెట్టడం జరిగింది. బోర్డులో స్పెషల్ ఇన్వైటీస్ కూడా బోర్డు మెంబర్లవుతారా అన్నది మనం చూడాల్సిన అవసరముంది. తరువాత ఎక్స్ అఫీషియో మెంబర్స్‌కు సంబంధించి "A person nominated by the Government will be the Chairman and the Executive Officer of the Board will be the Member Secretary and the Secretary to Government, Fisheries Department." అట్లాగే one Member from the privatized Port and one representative from the Ministry of Shipping and any other Secretary to the Government as nominated by the Government. వాళ్లు మెంబర్స్ కింద ఉన్నారు. I cannot understand. శాసన సభలోని 175 మంది ఎమ్మెల్యేలలో ఇంతకంటే విజ్ఞా నమున్న వారు కాని, ఇంతకంటే ఎక్స్‌పీరియన్స్ ఉన్నవారు కాని ఇంతకంటే మంచిగా ఆలో చించేవారు కాని లేరని ప్రభుత్వమేమైనా భావిస్తున్నదా? ఇటువంటి ప్రతిష్టాత్మకమైన బోర్డులో ఎందుకు ఎమ్మెల్యేలను కాని ఎమ్మెల్సీలను కాని సదరు బోర్డులో పెట్టడానికి స్థానం కల్పించటం లేదు? మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే ఇదివరకు లాగా సిస్టం కాదిప్పుడు. ఇప్పు డంతా ఎడ్యుకేటెడ్ పీపుల్. The people who are coming to this great Assembly are all well educated, well informed with lot of knowledge and definitely they can contribute in a better way. తప్పకుండా ఇది వెరీవెరీ ఇంపార్టెంట్ ఇస్యూ. 974 కిలోమీట ర్ల పరిధిలో ఉన్న మన కోస్టల్‌లైన్‌లో డిఫరెంట్ పోర్ట్స్‌లో జరుగుతున్న అవకతవకలను మేం పిఏ సిలో రకరకాలుగా గమనించాము. కాబట్టి ఈ బోర్డులో కొంతమంది ఎమ్మెల్యేలను ఇన్వాల్వ్ చేస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. ఈ స్పెషల్ ఇన్వైటీస్ బోర్డు మెంబర్ల కిందికి రారన్నది నా భావన. దానిపై క్లారిటీ ఇవ్వాలని మంత్రివర్యులను కోరుతూ ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తు న్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, ఈ సంవత్సరం రాష్ట్రంలో మచిలీపట్నం మరియు భావ నపాడు ఈ రెండు పోర్టులను అభివృద్ధిచెయ్యాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. మచిలీ పట్నంలో పోర్టుతో పాటుగా ఇండస్ట్రియల్‌గా కూడా అభివృద్ధిచెయ్యాలని, అందుకోసం మచిలీ పట్నం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీనికూడా ఏర్పాటు చెయ్యాలని కేబినెట్ ఈ మధ్యనే నిర్ణయం తీసుకున్నది. కాబట్టి దానిని కూడా వీలైనంత తొందరలో ఏర్పాటు చేస్తాం. ఈ మెరిటైం బొర్డులో చైర్మన్, మెంబర్లు స్పెషల్ ఇన్వైటీస్ అందరూ కలిపి 15 మంది దాకా ఉంటారు. స్పెషల్ ఇన్వైటీస్ కూడా బోర్డులో సభ్యులుగా ఉంటారు. స్పెషల్ ఇన్వైటీస్‌ను కూడా రాష్ట్ర ప్రభుత్వమే నియమించుకునే అవకాశముంది కాబట్టి ఒకవేళ ఎవరైనా సలహాలూ, సూచ నలు ఇవ్వడంలో కాని లేదా బైట నుంచి ఇన్వెస్ట్‌మెంట్స్ తెచ్చిపెట్టడానికి అవకాశమున్నవారిని ఎవరినైనా సరే స్పెషల్ ఇన్‌వైటీస్ పేరు మీద ఎమ్మెల్యేలు/ఎమ్మెల్సీలు లెదా ఎమ్‌పీలు మొదలైన వారిని రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకునే అవకాశముంది కాబట్టి ప్రభుత్వం ఇవన్నీ ఇన్‌క్లూడ్ చేసింది. తప్పనిసరిగా మీరు చెప్పిన విషయాలను దృష్టిలో పెట్టుకుంటామని సభ్యులకు తెలియజేస్తు న్నాను.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ః అధ్యక్షా, విశాఖపట్నంలోని బే ఆఫ్ బెంగాల్‌లో వాస్తవంగా ఐదు పోర్టులకు డ్రాఫ్ట్ ఉంది సర్. అయితే అక్కడ విశాఖపట్నం పోర్టు ట్రస్టు మరియుగంగ వరం పోర్టులు మాత్రమే ఉన్నాయి. Visakhapatnam Port Trust is in the heart of the city. విశాఖపట్నంలోనేమో పాపులేషన్ ఎక్కువగా ఉంది.. పైగా నగరం నడిబొడ్డులో పోర్ట్ ట్రస్ట్ నడుస్తున్నది. దానికి సుమారు 15.6 కిలోమీటర్ల వాటర్ ల్యాండ్ ఏరియా ఇచ్చారు. పరిసర ప్రాంతాలన్నీ పొల్యూషన్‌తో నిండిపున్నాయి. They are meant only to run the ports but not for any other thing. పోర్ట్‌కు ల్యాండ్ అలొకేట్ చేసిన తరువాత పోర్ట్ వాళ్లేం చేశారంటే Hundreds of acres of land have been given on lease for dangerous storings. హెచ్‌పిసిఎల్ కోరమాండల్ తదితర సంస్థలన్నీ పోర్ట్‌ల్యాండ్స్‌లో వచ్చాయి. నోమ్యాన్ ల్యాండ్ ఏరియాస్ కొన్ని ఆ రకంగా ఇచ్చేశారు. కొన్ని కోల్, చార్‌కోల్, బొగ్గు, ఐరన్ ఓర్ మనుషులు నివాసమున్న చోట ఇచ్చారు. So, what I am saying is, when there is a facility of having another six ports in Visakhapatnam, why don't we go for expansion of another port. సో, కోల్ కాని ఐరన్ ఓర్ కాని మనం ఆ పోర్ట్‌కు పంపించవచ్చన్నమాట. Chennai High Court has given a direction. చెన్నైలో కూడా విశాఖపట్నంలో మాదిరిగానే నగర నడిబొడ్డులో ఉంది కనుక they were directed to make use of the Port as a container port but not for iron ore and coal. So, they are bound to stop it. ఆ రకంగా మన మెందుకు చేయకూడదు? Until and unless the court intervenes, why can't we take a decision because నేచురల్‌గా 20 మీటర్స్ డ్రాఫ్ట్ ఏరియా ఏదైనా ఉందంటే అది విశాఖపట్నం మాత్రమే. ఒకవైపు ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఏరియా ఉంది. మరోవైపున గంగవరం ఉంది కాబట్టి ఇంకొక నాలుగు పోర్టులను నిర్మాణం చేసుకోగలిగితే చాలా మంచిదని నేను మంత్రివర్యులకుం తెలియజేస్తున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, గౌరవ సభ్యులు గణేశ్ కుమార్ గారు చెప్పినట్లుగా విశాఖపట్నం పోర్టు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పోర్టు. ముఖ్యమంత్రి గారు దానిని కూడా కంటెయినర్ పోర్టుగా మార్చాలన్న ఆలోచన వారికి కూడా వచ్చినందున ఇప్పటికే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాము. సభ్యులు చెప్పిన విషయాలను మేం దృష్టిలో పెట్టుకుంటాము. రాష్ట్రం విడిపోయిన తరువాత మనకు సుదీర్ఘమైన తీరప్రాంతం వచ్చింది. మనకున్న ఆస్తి అదొక్కటే. 974 కిలోమీటర్ల పరిధివున్న సముద్ర తీరప్రాంతమే మనకున్న పెద్ద ఆస్తి. దీనిని ఏరకంగా సమర్థవంతంగా వినియోగించుకోవాలి, ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్లు ఎలా తీసుకురావాలి అన్న విషయాలపై ఆలోచనలు చేస్తున్నాము. అందులో భాగంగానే ఈ సముద్ర తీరప్రాంత బోర్డును ఏర్పాటు చేస్తూ బిల్లును తీసుకురావడం జరిగింది. దీనివల్ల చాలా బెనిఫిట్ ఉంటుంది. చాలామంది రావడానికి అవకాశాలుంటాయి. బోర్డులో ఎవరెవరిని నియమించాలన్న అంశం ప్రభుత్వ పరిధిలో ఉంటుంది కాబట్టి ఎవరెవరిని ఈ బోర్డులో పెడితే రాష్ట్రానికి ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్ వచ్చే అవకాశాలున్నాయి, ఎవరివల్ల ప్రయోజనాలు ఇంకా బాగుంటాయన్నది బాగా

ఆలోచించి ప్రభుత్వమే నిర్ణయం తీసుకుంటుంది. కాబట్టి ఇది ఒక మంచి కార్యక్రమం. ఇప్పటికే ఆలస్యమైంది కాబట్టి దీనిని అందరూ కన్సిడరేషన్‌లోకి తీసుకొని ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2015 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was Considered.

సా.5.00 & 5.10

L.A. BILL NO. 24/2015 (Contd)

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 14 , Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

CLAUSES 2 to 14, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: The question is:

"That Clauses 2 to 14, do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clauses 2 to 14, were added to the Bill.

CLAUSE-15

MR.SPEAKER: The question is:

"In Sub-Clause (1) of Clause 15 substitute with

"(j) to exercise licensing and regularity functions in respect of port infrastructure and services".

(Pause)

The Motion was adopted and the amendment was carried.

MR.SPEAKER: Now, the question is:

Clause 15 as amended do stand part of the Bill.

(Pause)

The Motion was adopted and Clause 15 as amended was added to the Bill.

MR.SPEAKER: There are no amendments to Clauses 16 to 123, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

CLAUSES 16 to 123, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: The question is:

"That Clauses 16 to 123, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clauses 16 to 123, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Labour and Employment on behalf of Chief Minister to move the motion for passing the Bill.

SRI ATCHENNAIDU KINJARAPU, Minister for Labour & Employment (On behalf of Chief Minister) Sir, I beg to move:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2015 be Passed".

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Maritime Board Bill, 2015 be Passed".

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: I request that the Minister for B.C Welfare and Excise to move the Motion for taking into consideration the Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign liquor) (Amendment) Bill, 2015.

SRI KOLLU RAVINDRA, (Minister for Excise) : Sir, I beg to move:

"That Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015 be taken into consideration".

MR. SPEAKER: Motion moved.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)ః ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యం, విదేశీ మద్యం వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993 యొక్క 4(1) సవరణ బిల్లు, 2015, ఆంధ్రప్రదేశ్ ఎక్సైజు యాక్టు 1968 లో రాష్ట్ర ప్రభుత్వమునకు ఎగుమతి, దిగుమతి మరియు టోకు వ్యాపారము నిర్వహణకు పూర్తి అధికారం కలిగియున్నది. ప్రభుత్వం తరపున ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పోరేషన్ లిమిటెడ్ పూర్తి ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా నిర్వహించబడుతున్నది. దాని ప్రధాన చట్టము, 1993 సెక్షన్ 4(1) సవరణ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్, ఫారిన్‌మేడ్ లిక్కర్ దిగుమతి, ఎగుమతి మరియు టోకు వ్యాపారము నిర్వహణకు ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పోరేషను లిమిటెడ్‌తో బాటు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పోరేషన్ లిమిటెడ్ మరియు ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా నిర్వహణకు అనుమతి కోరుతూ ఈ సవరణ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. కావున అధ్యక్షుల వారిని ఈ సవరణ బిల్లును ఆమోదింప చేయవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to clauses 2 to 4 , Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

CLAUSES 2 to 4, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: The question is:

"That Clauses 2 to 4 , Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: Now, I shall request the Minster for B.C. Welfare & Excise to move the Motion for passing the Bill.

SRI KOLLU RAVINDRA, (Minister for B.C. Welfare & Excise) : Sir, I beg to move:

"That Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015 be passed".

MR. SPEAKER: Motion moved. The question is:

"That Andhra Pradesh (Regulation of Trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: I request that the Minister for Finance to move the Motion for taking into consideration the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2015.

SRI YANAMALA RAMAKRISHNUDU, (Minister for Finance): Sir, I beg to move:

"That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 be taken into consideration".

MR. SPEAKER: Motion moved.

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి) : అధ్యక్షా, వ్యాట్ యాక్టుకి కొన్ని సవరణలు తీసుకు వస్తున్నాం. ఆ సవరణల ద్వారా చట్టంలో ఉన్న లీకేజీలు కొన్ని కట్ చేయడానికి వీలుంటుంది. ఉదాహరణకు రైతులకు లబ్ధి చేకూర్చడానికి షుగర్ ఫ్యాక్టరీలకు సిఎస్‌టి గానీ, వ్యాట్ గానీ తీసేయడం జరిగింది. ఏదైతే షుగర్ ఫ్యాక్టరీల్లో స్టాక్ ఉందో ఆ స్టాకు అంతా అమ్ముకొని రైతులందరికీ పేమెంట్ చేయడానికి వీలుగా వ్యాట్, సిఎస్‌టీ ఉంటే రేటు ఎక్కువ ఉంటుందన్న ఉద్దేశంతో మన రాష్ట్రంలో వాళ్లు కొనడం లేదు. అందువలన షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి ఈ రెండు తీసేయడం జరిగింది.

రెండవది, షిప్పులకు కావలసిన ఆయిల్ మీద కూడా ట్యాక్సు తగ్గించడం జరిగింది. ఇంతకు ముందు ఏరోప్లేన్స్‌కు కావలసిన ఇంధనం మీద ట్యాక్సు తగ్గించాం. ఆయిల్ మీద ట్యాక్సు తగ్గించకపోతే వాళ్లు వేరే పోర్టులకి వెళ్లి అక్కడ ఆయిల్ కొట్టించుకుంటున్నారు. మూడవది, కొన్ని రెగ్యులేషన్స్‌ని ఎన్‌ఫోర్స్ చేయడానికి లీకేజీలన్నీ అరికట్టడానికి తీసుకు వస్తున్న బిల్లు. ఈ బిల్లును పాస్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to clauses 2 to 24, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

CLAUSES 2 to 24, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: The question is:

"That Clauses 2 to 24 , Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clauses 2 to 24, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the Motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU, (Minister for Finance): Sir, I beg to move:

“That the Andhra Pradesh Value Tax (Third Amendment) Bill, 2015 be passed”..

MR.SPEAKER: The question is:

“That the Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2015 be passed”.

(pause)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEKAER: Now, I request the Minister for Municipal Administration to move the motion for taking into consideration the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015”.

SRI P.NARAYANA (Minister for Municipal Administration): Sir, I beg to move:

“That the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015 be taken into consideration”.

MR. SPEAKER: Motion moved.

శ్రీ పి.నారాయణ (పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి)ః అధ్యక్షా, ప్రస్తుతం మనకున్న అథారిటీస్‌లో Town Planning Act, 1920, Andhra Pradesh Urban Development Act, 1975, CFD Act, 2014 ఈ మూడు ఉన్నాయి. ఈరోజు ప్రపంచం మొత్తంలో 54 శాతం పాపులేషన్ అర్బన్‌లో ఉన్నారు. మన భారతదేశంలో కేవలం 32 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో కేవలం 28 శాతం ఉంది. అందువలన అర్బన్‌లో ఉన్న పాపులేషన్ పెరిగితే తప్ప ఎకనమిక్ గ్రోత్ రాదు కాబట్టి అర్బనైజేషన్ పాపులేషన్ పెంచాలంటే ఖచ్చితంగా అర్బన్

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయాలి. ఆ ఉద్దేశంతో ఈబిల్లును సభ ముందుకు తీసుకు రావడం జరిగింది. ఈ బిల్లులో చేసిన మార్పులేమిటంటే, పాత చట్టంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ లేదు. ఈ బిల్లులో ఎగ్జిక్యూటివ్ కమిటీని తీసుకు రావడం జరిగింది.

బిల్డింగుల కేసులకు సంబంధించి ట్రిబ్యునల్ లేదు. అందుకొరకు ఒక ట్రిబ్యునల్‌ను తీసుకు వచ్చాం. peripheral area కి సంబంధించి ఒక మాస్టర్ ప్లాను లేదు. ఆ మాస్టర్ ప్లానును దీంట్లో తీసుకు వచ్చాం. అర్బన్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ పాత చట్టంలో లేదు. దానిని దీంట్లో తీసుకుని రావడం జరిగింది. ప్రాస్పెక్టివ్ ప్లాను పాత చట్టంలో లేదు. కేవలం మాస్టర్ ప్లాను మాత్రమే ఉన్నది. దీంట్లో ప్రాస్పెక్టివ్ ప్లాను పెట్టాం. ప్రాస్పెక్టివ్ ప్లాను అంటే అర్బనైజేషన్ క్రింద రాబోయే 25, 30 సంవత్సరాల్లో ఏమి చేయాలనే ప్రణాళికను తయారు చేయడం జరిగింది. పాత చట్టాలలో ల్యాండ్ పూలింగ్, టౌన్ ప్లానింగ్ స్కీములు లేవు.దానిని దీంట్లో చేర్చడం జరిగింది. అభివృద్ధి కొరకు రివాల్వింగ్ ఫండ్ చేయడం జరిగింది. డెవలప్‌మెంటు ఫండ్ కూడా ఇవ్వడం జరిగింది. అన్నింటి కంటే ముఖ్యంగా ఎగ్జిక్యూటివ్ కమిటీకి గానీ, అథారిటీకి గానీ ఉన్న అధికారాలను తీసుకుంటే అంతకు ముందు తిరుపతి అథారిటీకి రూ.2.50 లక్షలకు కాంట్రాక్టు పవర్ ఉండేది. విశాఖపట్టణంకు రూ.20 లక్షలు మాత్రమే ఉండేది. కొత్త బిల్లులో తీసుకు వచ్చింది ఏమిటంటే మెట్రోపాలిటన్ రీజియన్‌లో అక్కడున్న కమీషనర్‌కు కోటి రూపాయలు, ఎగ్జిక్యూటివ్ బాడీకి కోటి రూపాయల నుంచి రూ.10 కోట్లు, అథారిటీకి రూ.100 కోట్ల వరకు అభివృద్ధి నిధి ఇవ్వడం జరిగింది.

అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీలో కమీషనర్‌కు రూ.50 లక్షలు, ఎగ్జిక్యూటివ్ కమిటీకి రూ.5 కోట్ల వరకు, అథారిటీకి రూ.50 కోట్ల వరకు ఈ విధంగా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తే తప్ప అర్బన్ పాపులేషన్ పెరగదనే ఉద్దేశంతో ఈ బిల్లు మీ ముందుకు తీసుకుని రావడం జరిగింది. దీనిని కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వి.ప్రభాకర్ చౌదరిః అధ్యక్షా, ప్రతి పట్టణం ఒకనాటి కుగ్రామం. విద్య కోసమో, ఉపాధి కోసమో, వైద్య సదుపాయం కోసమో లేదా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పలు కారణాల వల్లనో వలసల మూలాన, అధిక జనాభా వలన ఈ అర్బనైజేషన్ అనేది అను నిత్యం ఉన్నదే. పరిధికి మించి కట్టడాలు గానీ, ఇతరత్రా నివాస యోగ్యం లేకుండా ఇబ్బంది పడే పరిస్థితి చూస్తున్నాం. మన రాష్ట్రం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ అనేక సంక్షేమ పథకాలతో బాటు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ వాతావరణ కాలుష్య నివారణ గానీ, వృక్ష సంపద గానీ, పలు రకాలుగా పరిసరాల్లో పరిశుభ్రత ఉంచుకోవాలని గానీ, మౌలిక సదుపాయాల రూపకల్పనలో ప్రభుత్వాల పాత్ర, ప్రజల పాత్రను భాగస్వామ్యం చేయడం లోగానీ ప్రయత్నం చేస్తున్నప్పటికీ కూడా కాల క్రమేణా అనువైన పరిస్థితులు లేని మూలాన ఈ అర్బన్ డెవలప్‌మెంటు సిస్టమ్‌లో లోపభూయిష్టమైన విధి, విధానాల వలన ఆయా ప్రాంతాల్లో అక్రమ కట్టడాలు, అదే విధంగా

ఆకర్షణీయమైన ప్రకటనలతో ప్రైవేటు లేఅవుట్‌దార్లు రావడం వలన ఆ ప్రాంతాల్లో అతి తక్కువ రేట్లల్లో రైతులను మోసపుచ్చి ఆ పొలాలను విక్రయించి తరువాత వాళ్లకు ఇష్టమొచ్చిన రీతిలో లేఅవుట్లు వేయడం లాంటి పరిస్థితుల మూలాన బ్రీతింగ్ స్లేసు కూడా లేని పరిస్థితుల్లో, లంగ్ స్లేసు కూడా లేని పరిస్థితుల మూలాన రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఒక ప్రణాళికాబద్ధంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యాచరణ రూపకల్పనతో ముందుకు సాగితే తప్ప, ప్రభుత్వం ఆశించిన మెరుగైన సేవలు పౌరులకు అందించడానికి దోహదపడవని అభిప్రాయపడుతున్నాను.

పట్టణ, మహా నగర ప్రాంత ప్రాధికార సంస్థలు ఏవైతే ఏర్పాటు చేస్తున్నారో దాంట్లో ఒక చైర్‌పర్సన్‌ని, వివిధ శాఖలకు సంబంధించిన సభ్యులతో కూడిన సంస్థల నిర్వహణ, లేదా నియామకం చేయడమనేది అభినందనీయం, ప్రశంసనీయం. అందులో ప్రధానంగా మనం నీరు – చెట్టు గానీ, పలు రకాలుగా గ్రామీణ ప్రాంతాల్లో చేసే ప్రయత్నాలను, అర్బన్ ప్రాంతంలో కూడా కమిటీలో కొంత అటవీశాఖకు సంబంధించిన డిపార్ట్‌మెంటు వారిని కూడా చేరిస్తే సముచితంగా ఉంటుందని నా అభిప్రాయం. ఏదో నియామకం జరిగి ఆ కార్యాలయాల నిర్వహణలో కూడా ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కోకుండా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని మహానగర ప్రాంత ప్రాధికార సంస్థకు, పట్టణ ప్రాంత ప్రాధికార సంస్థకు రూ.200 కోట్లు, రూ.100 కోట్లు అభివృద్ధి నిధి రూపకల్పన, రూ.50 కోట్ల రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేయడమనేది గొప్ప విషయం. ఈ ప్రయత్నాల కారణంగా భవిష్యత్తు జనాభాను, భావి తరాల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చేసే ఈ కార్యక్రమ రూపకల్పనలో తప్పకుండా ప్రభుత్వం తీసుకు వస్తున్న ఈ ప్రాధికార బిల్లును నేను అభినందిస్తూ, బలపరుస్తూ, మద్దతు తెలియచేస్తున్నాను.

SRI P.VISHNU KUMAR RAJU: This is a very good Bill. మా మంత్రి గారిని చూడటం చాలా అదృష్టం. విశాఖపట్టణానికి ఈ మధ్య చాలా తక్కువగా వస్తున్నారు. అధ్యక్షా, విశాఖపట్టణంలో 34 అంతస్తుల బిల్డింగుకి ప్లాన్ ఇచ్చారు. దాంట్లో 680 ఫ్లాట్స్ ఉన్నాయి. ఒక్కొక్క ఫ్లాట్‌కి రెండు కార్లు అనుకుంటే సుమారు 1360 కార్లు ఆ అపార్ట్‌మెంటులో ఉండేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే ఆ రోడ్డు చాలా నారో రోడ్డు. 60 అడుగుల రోడ్డు. ఒక్కసారి మనం ఆలోచిస్తే కార్లు బయటకు వచ్చేటప్పుడు కనీసం గంట పడుతుంది. ఇటువంటి ప్లాన్స్‌ని ఏ విధంగా పాత గవర్నమెంటు ఇచ్చిందో తెలియదు. దానిని ఒకసారి క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరముంది. Otherwise, it will be totally horrible. అక్కడ రైతు బజార్ ఉంది. కాలనీల వాళ్లు కూడా ఇప్పటి వరకూ ఎవరూ మాట్లాడలేదు. ఇప్పుడే బిల్డింగు పైకి వస్తుంది కాబట్టి అందరికీ కనబడుతోంది. అక్కడ విపరీతమైన కంజెషన్ వస్తోంది. చాలా సమస్యలు ఎదుర్కోవలసి వస్తోంది. జరగబోయే పరిణామం గురించి చెబుతున్నాను. 34 అంతస్తులు కడుతున్నారు. 11వ అంతస్తులోనో, 15వ అంతస్తులోనో అగ్ని ప్రమాదం

జరిగితే మన దగ్గర ఎలక్ట్రికల్ ట్యూబ్ లైట్లు, ఎలక్ట్రికల్ స్ట్రీట్ లైట్లకు గానీ మార్పిడి చేసే విధానం ఏదైతే ఉందో అటువంటి హైడ్రాలిక్ సిస్టమ్ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రెస్క్యూ చేయడానికి మన దగ్గర అటువంటి స్కోప్ ఏమీ లేదు. దానిని కూడా మెరుగు పరచవలసిన ఆవశ్యకత ఉంది. అగ్నిమాపక శాఖను మనం బలోపేతం చేయాల్సిన అవసరముంది. ఎప్పుడైతే ఇక్కడ కంజెషన్ ఎక్కువైపోతుందో ఇటువంటి పరిస్థితి వస్తోంది. మనం దూర ప్రదేశాలకు వెళ్లినప్పుడు అక్కడంతా అగ్రికల్చర్ ల్యాండ్స్ ఉన్నాయి. ఆ వ్యవసాయ భూములను మనం ఎప్పుడైతే నివాస యోగ్య జోన్‌గా చేస్తామో, when we convert the agricultural zone into the residential zone, then automatically, the development will taken place in other areas. I request the Hon'ble Minster to kindly consider the system, as it is, the system is. When we want to convert the particular agricultural land into the residential land, we have to pay a huge money. I do not understand, as to why we have to pay a huge money. Definitely this is not warranted, when the city is growing. We want to ease the system, when the people are having fantastic service. We know that Metro Rail system is coming up in Visakhapatnam. I definitely feel that there is a necessity, to review the master plan immediately and convert the agricultural lands into residential zone, so that the people will start going into the other areas. Only intention is that. ఉడాలో ఇప్పుడు అడిగితే లేదండీ, 2020 సంవత్సరంలోనే మారుస్తామని చెబుతున్నారు. That is not correct. I request the Hon'ble Minister to see Madhurawada area. మధురవాడ ప్రాంతమంతా పెరిగిపోతోంది. ఒక ఎకరం ఉన్న చిన్న చిన్న వాళ్లు, they don't have huge money to pay to VUDA for the purpose of conversion of that particular land, so that it can be kept as only residential area. ఇంకో విచిత్రమేమిటంటే ఎవరైతే రెసిడెన్షియల్‌గా మార్చి దానిని ప్లాట్ల కింద అమ్ముకుంటున్నారో దాని పక్కనే అగ్రికల్చర్ ల్యాండ్ ఉన్నా మార్చడం లేదు. Still the VUDA is keeping quite, they just keeping their eyes close, and once they pay the money they will open it and they will convert the land, which is not correct. We have to definitely look into this. I request the Hon'ble Minister and senior officials to look into this.

మరో విషయం ఏమిటంటే ఈ ప్లాన్లు ఇచ్చేటప్పుడు విశాఖపట్టణంలో అతి సుందరమైన, అద్భుతమైన నోవాటెల్ హోటల్ ఉంది. ఈ నోవాటెల్ హోటల్‌లో కూర్చుంటే బీచ్ మొత్తం కనబడుతుంది. నా అనుమానం ఏమిటంటే 6వ అంతస్తులో ఉంటే అగ్ని ప్రమాదం జరిగితే మనకు బీచ్ కనబడదు. స్వర్గమో, నరకమో కనబడుతుంది. ఫైర్ టెండరు పూర్తిగా వెళ్లడానికి అవకాశం లేదు. ప్రభుత్వ కార్యక్రమాలు, ప్రభుత్వ ఉన్నతాధికారుల సమావేశాలు నోవాటెల్‌లో పెట్టడమనేది సాధారణ విషయమై పోయింది. ఈ ప్లాన్ల విషయంలో చాలా మందికి అభిప్రాయం ఉంది.

5.20 pm

Whether it is fully safe place in case of fire accident or whether it is completely fulfilling the norms prescribed by the Government. వీటన్నింటి మీద

సమగ్రమైన దర్యాప్తును నిర్వహించాల్సిన అవసరం ఉంది. We are not against anybody. We are free to do it. This is not the issue. అక్కడకు వచ్చిన మూలంగా చాలా విపరీతమైన సమస్య ఉంది. మొత్తం రోడ్లన్నీ రద్దీగా తయారయ్యాయి. పార్కింగ్ చేసేందుకు Huge parking is there, but they cannot park the vehicles, because of uneven slopes. ఫైర్ టైండర్స్ మాత్రం చుట్టు ప్రక్కల వెళ్లేదానికి లేదు. అదే వేరే వాళ్లయితే ఫైర్ టెండర్ మొత్తం బిల్డింగ్ చుట్టూ తిరగాలంటే తిరిగితేనే పర్మిషన్స్ ఇవ్వరు. వాళ్లు పెద్దోళ్లు, డబ్బున్న వ్యక్తులు మంచి influenced people, ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో ఉన్న వాళ్లు. ఆంధ్ర రాష్ట్రానికి అద్భుతంగా మేము వ్యాట్ కడుతున్నాము. అది చేస్తున్నాం ఇది చేస్తున్నాం. సర్వీసు చేస్తున్నామని చెప్పిన మూలంగా వాళ్లందరికీ మినహాయింపు. దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ మేము సహించం. ప్రజల ప్రాణ రక్షణ గురించి వెంటనే ఒక కమిటీ వేసి ఉన్నది ఉన్నట్లుగా విశ్లేషించి, Whether the particular Hotel is suitable for lodging the Foreign Dignitaries and the higher officials of Andhra Pradesh, who are staying in that particular Hotel? దయచేసి దీని మీద నిష్పక్షపాతంగా దర్యాప్తును నిర్వహించాల్సిన అవసరం ఉంది. కాబట్టి దయచేసి ప్రభుత్వం దర్యాప్తును నిర్వహించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈ రెండు విషయాల మీద ఒకటి 34 స్టోరీడ్ బిల్డింగ్ కండీషన్, 100 స్టోరీడ్ బిల్డింగ్‌ను ఇవ్వండి ప్రాబ్లం లేదు. In case of fire, You should have the facilities, to see that the people escape. అక్కడ ఏదో ఫైర్ టెండర్స్ కాకుండా మనకు ఫైర్ టెండర్స్ ఉంది, ఫైర్ వస్తే మనకు Sprinkler system ఉంది. అంటే ఆ Sprinkler system ఎప్పుడు పని చేస్తుందో తెలియదు. ఆటోమేటిక్ సెన్సార్స్ ఉన్నాయంటారు. Can we assess whether the censor is working or not? It is just like an airbag. కారులో ఏయిర్ బ్యాగ్స్ ఉన్నాయంటారు ప్రమాదం జరిగితేగాని అవి పని చేస్తున్నాయో లేదో తెలియదు. ఇటువంటి సిస్టం ఉంది కాబట్టి దయచేసి, This is a very serious issue and the Bill is also a wonderful Bill. We really appreciate it. It is giving scope for the future development and widening and growth of the City. This is not limited to the particular place of Visakhapatnam, it can be extended to other places also.దీనిని తమరి ద్వారా ప్రభుత్వానికి విన్నవించుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి ః అధ్యక్షా ఈరోజు నగర ప్రాంతాల విస్తీర్ణం పెరుగుతోంది. అయితే సమగ్రమైన ప్రణాళికలు లేకపోవడం వలన ఇరుకు ప్రాంతాలు, మురికి వాడలు మరలా వస్తునే ఉన్నాయి. రాష్ట్రంలో ఉన్న ప్రతి పట్టణ ప్రాంతంలో కూడా ఇదే పరిస్థితి ఉంది. ప్రతి పట్టణ ప్రాంతంలో కూడా పుట్టగొడుగుల్లా లే-అవుట్లు వేస్తున్నారు. కానీ ఆ లేఅవుట్లలో సరైన సౌకర్యాలను కల్పించడం లేదు. ఎవరో ప్లాట్లను కొనడం అలా ఒదిలేయడం జరుగుతోంది. ఒకవైపు ఆ భూములు వ్యవసాయానికి పనికిరావడం లేదు మరోవైపు నివాసయోగ్యంగా ఇళ్ల

నిర్మాణం జరిగి పట్టణ ప్రాంతంగా పరిఢవిల్లడం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రతి ప్రాంతంలో కూడా సమగ్రమైన ప్రణాళికలతో ముందుకు రావాల్సిన అవసరం ఉంది. మనం చూస్తున్నాం, ఎక్కడో నగరాలకు సమీపంలో పంచాయితీలు ఉంటాయి. ఆ పంచాయితీల సెక్రెటరీలు ఇష్టారాజ్యంగా పర్మిషన్ ఇచ్చేస్తారు. మళ్లా సందుగొందుల్లోనే నిర్మాణాలు జరుగుతున్నాయి. అక్కడ సరైన పౌర సదుపాయాలు ఏర్పాటు కావడం లేదు. సరైన డ్రైనేజ్ సిస్టం ఉండదు మంచి నీటి సౌకర్యాలు కూడా ఉండవు. ఈ పరిస్థితుల్లో ఒక సమగ్రమైన డెవలప్‌మెంటు కోసం పట్టణాభివృద్ధి కమిటీలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉంది. మహానగర ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థలను ఏర్పాటు చేసి ఒక ప్రణాళిక బద్ధంగా వెళ్లవలసిన అవసరం ఉంది. ఎందుకంటే ఇక్కడ ఆదాయాలు కూడా రావడం లేదు. నాకుతెలిసినంతవరకు గ్రామీణ ప్రాంతాల్లో లే–అవుట్ల విషయంలో కన్వర్షన్ ఛార్జీలు కూడా వసూలు కావడం లేదు.

అలాగే వేకెంట్ ల్యాండ్ ఉంది. ఎక్కడైతే ఈ భూములు ఉన్నాయో ఆ భూముల్లో వ్యవసాయం చేయడంలేదు. ఎక్కడ చూసినా మారుమూల ప్రాంతాల్లో కూడా లే–అవుట్లు వేయడం ఆ పొలాలన్నింటినీ కన్వర్ట్ చేసి ఒదిలేస్తున్నారు. దాని దగ్గర కూడా వసూలు చేస్తే కనీసం కన్‌స్ట్రక్షన్ అవుతాయి. దీని మీద మనం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇవాళ అనేక ప్రాంతాల్లో విశాఖపట్నం, తిరుపతి, విజయవాడతోబాటు ఇతర ప్రాంతాల్లో కూడా రాజమండ్రి, కాకినాడ అన్నారు. అలాగే నెల్లూరు లాంటి పట్టణ ప్రాంతాలన్నింటి విషయంలో కూడా మనం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సంతోషం మీరు కొంత మార్జిన్ మని పెడతామన్నారు. దాదాపు రూ.200 కోట్లను డెవలప్‌మెంట్ ఫండ్ క్రింది కేటాయించి డెవలప్ చేయడం, అలాగే ప్రాధికార సంస్థలకు ఒక రూ.100 కోట్లు ఇస్తామన్నారు సంతోషం. కానీ కేవలం ఏదో నాలుగు బల్లలు కుర్చీలు వేసుకునేందుకు అన్నట్లు కాకుండా ఇమ్మిడియట్ యాక్షన్ ఉండే విధంగా రాష్ట్రంలో ఉన్న మొత్తం అర్బన్ ప్రాంతాలకు సంబంధించిన ఒక సమగ్రమైన ప్రణాళికను రూపుదిద్దుతున్నామా లేదా? అనేక ప్రాంతాల్లో మంచినీటి సౌకర్యానికి సంబంధించి డ్రైనేజీకి సంబంధించి ప్రధానమైన సమస్యలు ఉంటున్నాయి. ఒక సమగ్రమైన ప్రణాళికను రూపొందిస్తామా లేదా? అన్నది స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది. మీరు ప్రొవిజన్‌ను పెట్టారు. కానీ మొత్తం ఒకే కాన్సెప్టులో వస్తే గానీ ఇది అవకాశం తక్కువ. తప్పకుండా ఈ డెవలప్‌మెంటు అథారిటీస్ రావాలి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఫండ్స్ దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజల నుండి వచ్చిన ప్రతి రూపాయి సక్రమంగా ఖర్చుపెట్టాలంటే మనం వేస్తున్న ఈ కమిటీలు, సంస్థలు చక్కగా పని చేసినప్పుడే మనం ప్రజలకు న్యాయం చేసిన వాళ్లమవుతాం. ఆ విధంగా జరగాలని కోరుకుంటూ ఈ మంచి చట్టాన్ని తీసుకొస్తున్నందుకు నేను దీనికి పూర్తిగా మద్ధతును తెలుపుతున్నాను.

శ్రీ వి.గణేష్ కుమార్ : ధన్యవాదాలు అధ్యక్షా. I appeal to the Hon'ble Minister through you Sir. ఇక్కడ ఏమంటే, పట్టణ ప్రాంతంలో కొంత Setback relaxations రావాలి. ఎందుకంటే భూమి విలువ బాగా పెరిగింది. కొన్ని ప్రాంతాల్లో ఒన్ ల్యాక్ పర్ స్కేర్ యార్డ్, కొన్ని ప్రాంతాల్లో రూ.50 వేలు నడుస్తోంది. అంటే ఈ రకంగా భూమి విలువ పెరగడం వల్ల ప్రజలు ఫ్లాట్ కొనే ప్రయత్నం చేయలేకపోతున్నారు. Because the Builder is bound to charge more. ఎక్కువ రేటుకు అమ్మేలా బిల్డర్లు చూసుకుంటున్నారు. దానిమూలంగా మధ్యతరగతి మరియు తక్కువ ఆదాయం కలిగిన వర్గాల వారు కనీసం ఫ్లాట్‌కి నోచుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. అంటే ఈ రోజు ఒక ఉద్యోగి జీవిత కాలంలో ఒకే ఒక్క కోరిక ఉంటుంది. ఆడ పిల్ల పుడితే పెళ్లి చేయడం, అలాగే ఒక ఇంటిని నిర్మించాలని. ఇల్లు కాదు ఇప్పుడు ఫ్లాటు. ఆ ఫ్లాట్ కూడా కొనుక్కోలేని పరిస్థితుల్లో ఉన్నారు. అంటే దీనికి కనీసం సెట్‌బ్యాక్స్‌ని కొంత తగ్గించి, I am not talking about సెట్‌బ్యాక్స్ తగ్గించి అంటే కొంత ఫ్లోర్స్‌ను పెంచి అలాగే పార్కింగ్ ఎమినిటీస్‌ని పెంచి, ఇప్పుడు మనం హైదరాబాద్‌లో చూస్తున్నాం two cellars ఇస్తారన్న మాట. ఇక్కడ ఏమంటే, పాత రూల్స్ మాదిరి నార్మ్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం వెళుతున్నారన్న మాట. Definitely, I would like to ask the Hon'ble Minister to give some relaxations and also change the norms and relations laid out by the City Planning. At the same time, ఇప్పుడు కొన్ని పాష్ ఎరియాస్ ఉన్నాయి. ఆ ఏరియాస్‌లో మొత్తం Higher society/upper society, whereas the lower income group people are getting deprived. It has to be 10% only, any flat నిర్మాణం చేస్తే దాంట్లో ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్‌కి ఎలోకేట్ చేయాలి. చేయలేకపోతే In the urbanization, the poor people will be deprived for ever. అందుకోసం దీనికి ఒక నోడల్ ఆఫీసర్‌ని కూడా ఏర్పాటు చేయస.ఎందుకంటే to see that the things are taking place. లేదనుకుంటే మిడిల్ క్లాస్ లో-ఇన్‌కం గ్రూపు అర్బన్ ప్రాంతాల్లో బ్రతుకకూడదా? వాళ్లు ఎక్కడకు వెళ్లాలి? అందుకోసమని ఆ చట్టం కూడా ఉంది. ఆ చట్టాన్ని కరెక్టుగా ఇంప్లిమెంటు చేయటం లేదు. It has to be 10% for the weaker sections. అది ఒక్కటి చూసుకోవాలి. అలాగే ఓల్డ్ సిటీస్ ఉంటాయి. ఈ మధ్య స్మార్ట్ సీటీస్ వస్తున్నాయి. మరి ఓల్డ్ సీటీల పరిస్థితి ఏమిటి? How it can be deprived? అక్కడేమో వ్యాపారాలు గానీ అయిదారు దశాబ్దాల నుంచి అక్కడ నివసిస్తున్న వారి పరిస్థితి ఏమంటే ఇరుకైన రోడ్లు ఎప్పుడో ఒకప్పుడు ఉండే జనాభా ప్రాతిపదికన రోడ్లను వేశారు. ఇప్పటికీ ఇంకా నాలుగు అడుగుల రోడ్లలోనే ద్విచక్ర వాహనాలు వెళ్లాలి, సైకిల్ వెళ్లాలి. అంటే ఆ రోడ్లను ఇంకా కొంత అభివృద్ధి చేయాలని ఉండదా? ఆ రోడ్డు పేద వాడి కోసం వేసిన రోడ్డు కావచ్చు కాని అది పేద వాడి రోడ్డు మాత్రం కాదు అది గవర్నమెంటు రోడ్డు. Government has to make the roads. ప్రజలు రోడ్లను నిర్మించుకోలేరు. రోడ్స్ అనేవి ఒక సింబల్, Morale of the Government. పాత నగరాల్లోని రోడ్లు ఇంకా బాగోలేని పరిస్థితుల్లో ఉన్నాయి. Compulsorily, Minster has to intervene in that and see that all the roads in the Old cities are upto the standards of the Smart. అందుకని మినిస్టర్

గారిని కోరేదేమంటే Zonal Development plans రావాలి. జోనల్ డెవలప్‌మెంట్ ప్లాన్స్ రానంతవరకు ఇవన్నీ అలాగే ఉండిపోతాయి. కాబట్టి అది కూడా ఒక్కసారి గౌరవ మంత్రి గారు తెలియజేయాలి. అలాగే Drainage systems. ఓల్డ్ సిటీస్‌లో డ్రైనేజీ వ్యవస్థ మొత్తం ఎప్పుడో యాభై అరవై ఏళ్ల క్రితం నిర్మించినవి. అవన్నీ కూడా పందికొక్కులు త్రవ్వడం వలన బాగా గుంతలు ఏర్పడి డ్రైన్స్ అన్నీ నాశనమైపోయాయి. ఈ మధ్య కాలంలో ఒక పాప విశాఖపట్నం ప్రాంతంలో కొట్టుకొని పోవడం జరిగింది. ఆ రకమైన పరిస్థితులు ఏర్పడకుండా ఉండటానికి డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మార్పుచేయాల్సిందిగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. జైహింద్.

సా. 5.30

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు.....

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, సభ్యులు చెప్పినట్టు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, ఫైర్ డిపార్ట్‌మెంట్ రెండూ యాక్చువల్‌గా కూడా ఇన్వాల్వ్ అయితే బాగుంటుందని అన్నారు. కానీ, ఆ అంశాన్ని already Chapter 2, Section 3 (e)లో పొందుపర్చడం జరిగింది. అదే విధంగా అంతకు ముందు మాస్టర్ ప్లాన్ మాత్రమే ఉండేది. మాస్టర్ ప్లాన్ అనేది కేవలం ఐదు సంవత్సరాల కాలం వరకే పరిమితం. అయితే, ఇప్పుడు prospective plan అనే దాన్ని కూడా introduce చేశాం. అది రాబోయే, 15, 20, 25 years కు కూడా ఎలా చేయాలనే దాన్ని concept based గా ఒక ప్లాన్‌ను కూడా ఇందులో introduce చేశాం. అదే గాకుండా గౌరవ సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు చెప్పినట్టుగా రూరల్‌లో peripheral area లో కూడా consider చేసి ముందే ఒక ప్లాన్ చేసేట్టుగా చేశాం. వాటినన్నింటిని already బిల్లులో పొందుపర్చడం జరిగింది.

విశాఖపట్టణంలోని నొవాటెల్ హోటల్ విషయాన్ని గౌరవ సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు ప్రస్తావించారు. ఆ అంశం ఈ బిల్లుకు సంబంధించి కాకపోయినా అథారిటీ వాళ్లు చేయాల్సి ఉంది. ఆ విషయంలో యాక్చువల్‌గా హోటల్ యాజమాన్యానికి instructions ఇచ్చి చేయిస్తామని తెలియజేస్తున్నాను.

6. THE ANDHRA PRADESH METROPOLITAN REGION AND URBAN DEVELOPMENT AUTHORITIES BILL, 2015

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015 be taken into consideration."

(Pause)

The Motion was carried the Bill was considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to clauses 2 to 142, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

CLAUSES 2 to 142, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

"That Clauses 2 to 142, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clauses 2 to 142, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:I shall now request the Minister for Municipal Administration to move the Motion for Passing the Bill.

DR. P. NARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION) : Speaker Sir, I beg to move:

"That the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015 be passed."

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Bill, 2015 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

శ్రీ యనమల రామకృష్ణుడు: అధ్యక్షా, ఈరోజున కొత్తగా రెండు బిల్లులను ఇంట్రడ్యూస్ చేయబోతున్నారు. Andhra Pradesh Private Universities (Establishment and Regularization) Bill, 2015 and Andhra Pradesh Money Lenders Bill, 2015. ఎందుచేతంటే, నిన్నటి రోజున introduce చేయలేకపోయాం. అందుకే ఈరోజున ఆయా బిల్లులను introduce చేస్తున్నారు. కాబట్టి ఈరోజునే ఆ బిల్లులను consider చేయవల్సిన అవసరం ఉంది. అదే విధంగా పాసింగ్ కూడా ఈరోజునే చేయాలి. టైమ్ లేదు కాబట్టి ఈరోజునే introduction, consideration, passing చేస్తున్నారు కాబట్టి రూల్ 99 ను సస్పెండ్ చేయవల్సిన అవసరముంది. Under Rule-358 of the Rules of Procedure and Conduct of the Business in Andhra Pradesh Legislative Assembly,

Rule-99

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE): Sir, I beg to move:

"That the proviso to Rule-99 of the Rules of Procedure and the Conduct of the Business in the Andhra Pradesh Legislative Assembly may be suspend to enable the consideration and passing of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 and the Andhra Pradesh Money Lenders Bill, 2015 today."

MR SPEAKER: Motion moved. The question is:

"That the proviso to Rule-99 of the Rules of Procedure and the Conduct of the Business in the Andhra Pradesh Legislative Assembly may be suspend to enable the consideration and passing of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 and the Andhra Pradesh Money Lenders Bill, 2015 today."

(Pause)

"The Motion was adopted and the Rule-99 was Suspended."

Now, I request the Minster for Human Resources Development to introduce the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015.

ANDHRA PRADESH PRIVATE UNIVERSITIES (ESTABLISHMENT AND REGULATION) BILL, 2015.

SRI GANTA SRINIVASA RAO (HUMAN RESOURCES DEVELOPMENT): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities (Establishment and Regulation) Bill, 2015".

MR.SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities (Establishment and Regulation) Bill, 2015".

(Pause)

The Motion was adopted and the Bill was Introduced.

Contents of the Bill, please.....

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి): అధ్యక్షా, ఈ ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లుకు సంబంధించి కొంచెం వివరంగా ఈ బిల్లు యొక్క ఆవశ్యకత ఏమిటి, ఎందుకు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఈ బిల్లును introduce చేస్తున్నదనే విషయమై సభకు మీద్వారా చెప్పాల్సిన అవసరముంది.

ముఖ్యంగా మన రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ స్టేట్‌గా, ఒక ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాలనేదే గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క ఆలోచన. అయితే, గత కొన్ని సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న విద్యావ్యవస్థ మొత్తం కూడా కుప్పకూలిపోవడం జరిగింది. ఒకప్పుడు దేశంలోనే మంచి ప్రమాణాలతో కూడిన రాష్ట్రంగా పేరున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం చివరి స్థానానికి చేరుకోవడం జరిగింది. గతంలో కొంతమంది యూనివర్శిటీల ఏర్పాటు పేరుతో ముందుకు వచ్చిన కారణంగా, చివరకు క్లబ్బుల్లో కూడా యూనివర్శిటీలను స్టార్ట్ చేసిన ఆ రోజులు ఇప్పటికి కూడా అందరికి గుర్తున్నాయి.

అటువంటి నేపధ్యంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే, మంచి Quality of education అందించాలని, అలాగే morals, values తో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో, విద్యార్థుల్లో కూడా over all responsibility వచ్చే citizens గా తయారుచేయాలనే ఉద్దేశంతో అనేక reforms కు శ్రీకారం చుట్టిన విషయాన్ని ఈ సందర్భంగా

మీ ద్వారా సభకు గుర్తుచేయాల్సిన అవసరముంది. మీ అందరికి కూడా తెలిసిన విషయమే. మన రాష్ట్రం విడిపోయిన తరువాత ఈ ప్రభుత్వం విద్యకు ఎటువంటి ప్రయారిటీ ఇస్తోందనేది, బడ్జెట్ పరంగా కూడా ఎన్ని వేల కోట్ల రూపాయలు విద్యా శాఖకు ప్రభుత్వం కేటాయిస్తోందనే విషయాన్ని కూడా మనం చూస్తున్నాం. ఇవన్ని చేసినప్పటికి కూడా విద్యాపరంగా ఇంకా చేయవల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయి. నెల్సన్ మండేలా గానీ, అబ్దుల్ కలాం గారు గానీ, ఎవరైతే నోబెల్ విజేత మలాలా వంటి వారందరూ చెప్పిన దాని ప్రకారం ఈ ప్రపంచానంతా మార్చగల్గిన శక్తి విద్యకే ఉంది.

నోబెల్ గ్రహీత మలాలా గారు యు.ఎన్.ఓ.లో మాట్లాడుతూ, "The Teacher, the Student, the Pen, the Book can change the World" అని చెప్పారు. అటువంటి ప్రాధాన్యత ఉన్న విద్యాపరంగా ఈరోజున ఈ ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లును introduce చేయడం, దీనివల్ల రాబోయే రోజుల్లో రాష్ట్రానికి సంబంధించి ప్రపంచవ్యాప్తంగా best Institutes, అలాగే నేషనల్ లెవెల్‌లో best Institutes ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రప్పించాలనేదే గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క ఆలోచన. మన దేశంలో చూస్తే ఇప్పటికే 22 రాష్ట్రాలు ఈ ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లును introduce చేసుకున్న కారణంగా దాదాపు 226 Institutes ఈ Private Universities తరపున దేశంలో ఏర్పాటయ్యాయి. మన రాష్ట్రంలో కొత్తగా ఈ ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లును సభలో introduce చేస్తున్నాం. బిల్లుతో పాటు బిల్లుకు సంబంధించిన కొన్ని salient features కూడా ఈ బిల్లులో పొందుపర్చుకున్నాం. ఎటువంటి గైడ్ లైన్స్ ఉండాలి, ఎటువంటి standards ఉండాలి, అలాగే ఈ బిల్లును introduce చేసిన తరువాత ఉన్న existing Universities ను ఏ విధంగా strengthen చేయాలి, అలాగే వాటికి ఏ విధంగా హ్యాండ్‌హోల్డ్ చేయాలి అనే విషయాలనన్నింటిని కూడా చాలా డీటైల్డ్‌గా గౌరవ ముఖ్యమంత్రి గారు డైరెక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఏవైతే ఇప్పుడు existing Universities ఉన్నాయో, వాటికి సంబంధించి మొత్తం 1,707 posts Teaching and Non-Teaching posts vacant గా ఉన్నాయి. ఆ ఖాళీలను సత్వరమే పూరించాలని కూడా మొన్నటి కేబినెట్ నందు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే capital infrastructure కు సంబంధించి requirement కొరకు రూ. 343.00 కోట్లు ఉండగా ఆ నిధులను కూడా ఫస్ట్‌ఫేజ్‌లో వెంటనే రిలీజ్ చేసేసి ఉన్న యూనివర్శిటీలనన్నింటిని accreditation కు వెళ్లాలనే విషయమై కూడా ప్రభుత్వం కేబినెట్‌లో ఒక నిర్ణయం తీసుకుంది. అన్నింటిని పరిగణనలోకి తీసుకుని ఉన్న యూనివర్శిటీలను బలోపేతం చేస్తూ అలాగే కొత్త యూనివర్శిటీలను ఏవైతే All India level లో Best 20 Institutes ఉన్నాయో వాటిని, వాటితో పాటు ప్రపంచంలో ఉన్నటువంటి ఇతర బెస్ట్ యూనివర్సిటీస్‌ని కూడా ఇక్కడికి తీసుకొచ్చే ఆలోచన ఉంది. త్వరలో ఈ బిల్లు పార్లమెంట్‌లో పాసైన తరువాత ప్రపంచంలో ఉన్న best Institutes అటు Stanford University కావచ్చు, Harvard University కావచ్చు, Cambridge University కావచ్చు లేకుంటే హైయిల్ యూనివర్శిటీ కావచ్చు అటువంటి ఎన్నో యూనివర్శిటీలున్నాయి. ఆయా యూనివర్శిటీ

యాజమాన్యాలను కూడా మన రాష్ట్రానికి invite చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయా యూనివర్శిటీలకు సంబంధించిన establishment ఇక్కడ అయ్యేట్టుగా చేయాలని అనుకుంటున్నాం. దానితో పాటు education cities గా వైజాగ్, అమరావతి, తిరుపతి, కర్నూలు వంటి నాలుగు ప్రాంతాలను గుర్తించడం జరిగింది. ఆ నాలుగు ప్రాంతాలు కూడా education cities కాబోతున్నాయి. వాటితో పాటు రెగ్యులర్ యూనివర్శిటీలు కాకుండా ఏవైతే ఇప్పుడు need of the jobs ఉన్నాయో, ఎనర్జీ గానీ, వాటర్ రిసోర్సెస్ గానీ, లాజిస్టిక్స్ గానీ, హాస్పిటాలిటీ వంటివి గాని, ఆయా యూనివర్శిటీలు కూడా మన రాష్ట్రానికి త్వరలో రాబోతున్నాయి. కాబట్టి ఈ ప్రైవేట్ యూనివర్శిటీ బిల్లు రావడమనేది మన రాష్ట్రంలో అవసరముంది. తద్వారా ఆయా యూనివర్శిటీలు మన రాష్ట్రానికి రావల్సిన అవసరముంది. అందుకే ఆయా యూనివర్శిటీలు ఏర్పాటు అయిన తరువాత కూడా అందు నిమిత్తం ఒక స్క్రీనింగ్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు దాన్ని రెగ్యులేట్ చేస్తూ కూడా మిగతా అన్ని విషయాల్లో క్వాలిటీ వచ్చే విధంగా, అన్ని విషయాల్లో వాటి భాగస్వామ్యం ఉండే విధంగా చూడటం జరుగుతోందని, అందు కోసం ప్రభుత్వం ఒక స్క్రీనింగ్ కమిటీని ఏర్పాటు చేసే ప్రక్రియ జరుగుతోంది. అందువల్ల ఈ బిల్లును సభలోని గౌరవ సభ్యులందరూ ఆమోదించవల్సిందిగా మీ ద్వారా గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను.

5.40pm

MR.SPEAKER: The Minister for Human Resources Development has moved the motion for take into consideration of the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015.

MR.SPEAKER: Now, Radha Krishna Garu.

శ్రీ ఎ.రాధాకృష్ణ (తణుకు)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్టం 2015ను తీసుకు రావడం చాలా హర్షణీయం. ముఖ్యంగా రాష్ట్ర జనాభాలో ఉన్నటువంటి 40శాతం యువత భవిష్యత్తును మంచి మార్గంలో తీర్చిదిద్దే విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో పరిశోధనలు జరిపేందుకు వీలుగా పారిశ్రామిక అవసరాల దృష్ట్యా ఉన్నత విద్యను ప్రపంచీకరణకు అనుగుణంగా తీసుకురావడం ఎంతో ముదావహం. అలాగే ఈరోజు 27 కోట్ల జనాభా ఉన్నటువంటి అమెరికాలో 2364 యూనివర్సిటీలు ఉన్నాయి. 110కోట్ల జనాభా ఉన్న మనదేశంలో 642 యూనివర్సిటీలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో మన దేశంలో కాని, రాష్ట్రంలో కాని, ప్రైవేటు యూనివర్సిటీలను అనుమతింపచేసి ప్రపంచ స్థాయి యూనివర్సిటీలను కూడా తీసుకు రావలసిన అవసరం ఉంది. ఈరోజు 23వ రాష్ట్రంగా ప్రైవేటు యూనివర్సిటీల బిల్లును తీసుకు వచ్చిన ఘనత మన రాష్ట్రానికి దక్కడం చాలా ఆనందకరం.

ఉన్నత విద్యను అభ్యసించడానికి చేస్తున్న ఖర్చును తీసుకుంటే, అంతర్జాతీయ స్థాయిలో దాదాపు 10వేల డాలర్ల రూపాయలు ఖర్చుపెట్టడం జరుగుతుంది. మనదేశంలో 400 డాలర్లు ఖర్చు పెట్టడం జరుగుతుంది.

ఇంకా పెద్ద ఎత్తున ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకువచ్చి తక్కువ ఖర్చుతో ఉత్తమమైన విద్యను అందించే విధంగా చేయాల్సిన బాధ్యతను కూడా ఈరోజు మనందరి మీద ఉంది. అలాగే Indian origin students కూడా మన రాష్ట్రానికి వచ్చి విద్యను చదువుకునేందుకు అనుగుణంగా మంచి యూనివర్సిటీస్‌ను స్థాపించవలసిన అవసరం ఉంది కనుక ఈబిల్లు దానికి కూడా ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను. అలాగే మంత్రి గారు చెప్పినట్లు ఈబిల్లు ప్రవేశపట్టినప్పుడు, ప్రభుత్వ యూనివర్సిటీలను కూడా పటిష్టం చేయవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ఖాళీగా ఉన్న పోస్ట్‌లు భర్తీ చేయడం, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేకంగా నిధులు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని వందల సంవత్సరాల చరిత్ర ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలు అయినా ఆంధ్రా, నాగార్జునా యూనివర్సిటీలన్నింటిని కూడా వాటి పేరు ప్రఖ్యాతులు నిలుపుతూ ప్రైవేటు యూనివర్సిటీలను అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలి. అలాగే ప్రైవేటు యూనివర్సిటీలు వచ్చినప్పుడు కొన్ని మార్పులు రావడం జరుగుతుంది కనుక ముఖ్యంగా ఎదైతే ప్రభుత్వ యూనివర్సిటీల్లో చట్టాలున్నాయో ఆ చట్టాలన్నింటి కిందకు ఈ ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకు రావలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఆంధ్రప్రదేశ్‌ను నాలడ్జ్ హబ్‌గా, ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చి దిద్దేందుకు నిత్యం కృషిచేస్తున్నారు. అందులో భాగంగానే ఈ 18నెలల్లోనే ప్రధానమంత్రి గారి సహకారంతో రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో కూడా దాదాపుగా చాలా యూనివర్సిటీలకు ఇప్పటికే శంకుస్థాపన కార్యక్రమాలు చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా విశాఖపట్నంలో ఐఐఎం, తిరుపతిలో ఐఐటి, ఐఐఎస్‌ఈఆర్, త్రిబుల్‌ఐటి, గుంటూరులో వ్యవసాయ విశ్వవిద్యాలయం, తాడేపల్లిగూడెంలో ఎన్‌ఐటి, ఇప్పటికే మనం నెలకొల్పుకున్నాం. అలాగే త్వరలో విజయనగరంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంది కనుక పవర్ యూనివర్సిటీ, వాటర్ యూనివర్సిటి, టూరిజం హాస్పిటాలిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, తదితర విశ్వవిద్యాలయాలను కూడా నెలకొల్పేందుకు రాష్ట్రంలో కసరత్తు జరుగుతోంది. ఈవిధంగా మన రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా ఏర్పాటు చేసేందుకు నాలెడ్జ్ మిషన్‌ను కూడా ప్రారంభించడం జరిగింది. ఈరోజు విద్యారంగంలో దేశానికే ఒక నమూనాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి లక్ష్యం.

దానికి అనుగుణంగా ఈ ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు ద్వారా కొత్తగా దేశంలోనే పేరెన్నికగన్న మొదటి 20 యూనివర్సిటీలను కూడా ఇక్కడ స్థాపించే విధంగా కృషి చేయాలి.

అలాంటివన్నీ వస్తే త్వరలో దేశంలో ప్రవేశపెట్టబోయే బిల్లు ద్వారా కూడా అంతర్జాతీయ యూనిర్సిటీలు ఈ రాష్ట్రానికి రావల్సిన అవసరం ఉంది. ఈరోజు దేశంలో ఎన్ని యూనివర్సిటీలు ఉన్నప్పటికీ కూడా ప్రపంచంలో ఉన్నటువంటి మొదటి 20 యూనివర్సిటీల్లో మనదేశంలో ఉన్నటువంటి ఏ యూనివర్సిటీకి కూడా స్థానం లేదు. ఆ స్థానాన్ని సంపాదించేటువంటి యూనివర్సిటీలు మన ఆంధ్రప్రదేశ్‌కు రావాలని అందుకు కావల్సిన మౌలిక సదుపాయాలన్నీ కూడా కల్పించాలని కోరుకుంటున్నాను. మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి లక్ష్యానికి అనుగుణంగా ఈ బిల్లును తీసుకు రావడం హర్షణీయం. ఈబిల్లును మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. నాకు ఈ అవకాశం కల్పించిన సభాధ్యక్షుల వారికి మరొక్క సారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః విష్ణుకుమార్ రాజు గారు..

శ్రీ పి. విష్ణుకుమార్ రాజు ః అధ్యక్షా ప్రైవేట్ యూనివర్సిటీల బిల్లు తీసుకు రావడానికి ప్రభుత్వానికి ఎంతో చిత్తశుద్ధి ఉంది. మన పిల్లలు ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వెళ్లకుండా ఇక్కడే మంచి విద్య అందించేందుకు వీలుగా ప్రైవేటు విశ్వవిద్యాలయాలు మన రాష్ట్రానికి తీసుకు రావడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా తక్కువ ఖర్చుతో మన రాష్ట్రంలోనే అవకాశం కల్పించడం గురించి ఈ ప్రక్రియ మొదలు పెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, విద్యాశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు గారికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మనం దేశంలో 226 ప్రైవేటు యూనివర్సిటీలు ఉన్నప్పటికీ ఆ లిస్ట్ చూస్తే పెద్ద పేరుగొన్న యూనివర్సిటీలు చాలా తక్కువుగా ఉన్నాయి. అందులో Symbiosis and AMET Universities ఉన్నాయి. ఇంకొన్ని యూనివర్సిటీల పేర్లు కూడా వినలేదు. అటువంటి యూనివర్సిటీలు పుట్టగొడుగుల్లా రాకుండా చూడవలసిన అవసరం మనకు ఉంది. మన మంత్రిగారు చెప్పారు World class universities ను తీసుకు వస్తారని చెప్పారు. తప్పనిసరిగా, కొంత సమయం పట్టినప్పటికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి వచ్చే ప్రతి యూనివర్సిటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థులే కాకుండా యావత్ దేశంలోని విద్యార్థులు వచ్చి చదువుకునేందుకు అవసరమైన సదుపాయలు కల్పించే ప్రక్రియను కూడా మనం మొదలు పెట్టాల్సి ఉంది. అంతే కాని ఎవరో sponsor చేశారని తొందర పడకూడదు. ఇక్కడ sponsoring body అని ఉంది. వాళ్లకు కావల్సిన qualification ఏమిటి అనేది ఒక్కసారి మంత్రి వర్యులు చూడవలసిన అవసరం ఉంది. ఇప్పుడు నేనేదో Carnegie Mellon University నుండి ఒక tie-up letter తీసుకువచ్చి అది నాకు ఇచ్చేయండి ప్రైవేట్ యూనివర్సిటీ పెడుతానంటే అటువంటి వాటివైపు మనం చూడకూడదు. ఇప్పుడు కాంట్రాక్ట్‌లు చూస్తున్నాం, పోలవరం ప్రాజెక్ట్ చూస్తున్నాం. పెద్దపెద్ద కంపెనీస్ తోటి ఊరికే names tie-up తో

2–3percent వాళ్లకు ఇవ్వడం, ప్రాజెక్టు తీసుకోవడం ఇక్కడేమి పనిచేయకపోవడం అటువంటి పరిస్థితులు జరుగుతున్నాయి, మనం చూస్తున్నాం.

Actual, original people ఇక్కడకు రారు, అంతా పేపర్‌పై tie-up letter ఉంటుంది. అంతా మనమే manage చేస్తాం. నా భయం ఏమిటంటే, కొంచెం నాకు కూడా చదువు మీద interest. దయచేసి మంత్రి వర్యుల వారిని కోరేదేమంటే మన ఇండియాలో మంచి యూనివర్సిటీస్ ఉన్నాయి కాబట్టి నేరుగా వారే మన రాష్ట్రంలో యూనివర్సిటీలు పెట్టే ఏర్పాటు చేయవల్సిన అవసరం ఉంది. ఇది కాకుండా ప్రైవేట్ యూనివర్సిటీల్లో ఏవేవో కోర్సులు పెట్టేస్తారు. ఆ కోర్స్ పూర్తయిన తరువాత వాళ్లకు ఉద్యోగాలు వస్తాయా , ఇతర దేశాల్లో ఉద్యోగాలు వస్తాయా, మన దేశంలో ఉద్యోగాలు వస్తాయా లేవా అనేది చూడకుండా ఇది Money making Machines, Money Making Institutions లాగా తయారయ్యే అవకాశం కూడా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా బోర్డులో మెంబర్స్‌ను పెట్టవలసిన అవసరం ఉంది. దీనిపై మనం అధ్యయనం చెయాల్సిన అవసరం ఉంది. వాళ్లేదో కోర్సులు అని వేలకు వేలు, లక్షలకు లక్షల రూపాయలు వసూలు చేస్తే మాత్రం సమంజసంగా ఉండదు. ప్రభుత్వ కంట్రోల్ కూడా ఉండాల్సిన అవసరం ఉంది. ఇది చాలా ముఖ్యం. లేకపోతే భవిష్యత్తులో మనం చాలా బాధపడవలసిన అవసరం వస్తుంది. ఆంధ్రరాష్ట్రానికి కావల్సిన ఏదైతే కోర్సులు అవసరం ఉంటాయో ఆ కోర్సులను కూడా Government of India కి మనం డిసైడ్ చేసి చెప్పాల్సిన అవసరం ఉంది.

5.50 PM.

వాళ్లకి కేవలం వదిలేయటం అనేది కరెక్ట్ కాదు. వాళ్లు పెట్టిన కోర్సెస్ కాకుండా మన భావి భారతదేశానికి కావలసిన కోర్సెస్ కూడా ఇక్కడ గనుక పెట్టినట్లయితే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఇక్కడ చదువుకోడానికి అవకాశం ఉంటుంది. తర్వాత ఏవైతే కోర్సెస్ ఈ ప్రైవేటు యూనివర్సిటీలు పెడుతున్నాయని అంటున్నారో, ఆ కోర్సెస్ మీద కూడా మన ప్రభుత్వం ఇండిపెండెంట్‌గా ఒక సర్వే నిర్వర్తించి, ఈ కోర్సు దానికి పనికొస్తుందా లేదా, బయటికెళ్తే వీళ్లకి ఉద్యోగం వస్తుందా లేదా అనేది కొంతమంది అధికారులచేత అసెస్‌మెంట్ చేసి, ఆ కోర్సుని కూడా మన ప్రభుత్వం చేతుల్లో పెట్టుకోవలసిన అవసరం ఉంది. లేకపోతే ఇందాక చెప్పినట్లు అవి money making institutions కింద తయారవుతాయి.

తర్వాత, definitely there is a need to implement certain new courses that are needed even in the ongoing Universities. ఇక్కడ ప్రస్తుత యూనివర్సిటీల్లో కూడా కొన్ని కోర్సులను మనం పెట్టవలసిన అవసరముంది. కారణమేమంటే, ఇప్పుడు Red sandal wood ఉంది. ఇప్పుడు రెడ్‌సాండిల్ స్మగ్లింగ్ అయిపోతుంది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు వెళ్లి, దానిని చాలా ఎక్కువ రేట్లకు అమ్మే విధంగా చేస్తున్నారు. End

product ఏంటో మనకు తెలియట్లేదు. కాబట్టి ఇక్కడ ఒక research centre లాగా కూడా మనం పెట్టి, మన Andhra Pradesh ప్రభుత్వమే నేరుగా ఫండ్ చేసి, ఆ researches మనం కూడా చేస్తే బాగుంటుంది. This is called Intelligence Investigators. కాబట్టి మనమే ఇక్కడ ఏదైనా చేసి, ఎక్స్‌పోర్ట్ చేసే అవకాశం ఏదైనా ఉంటుందా అని చూసుకుంటే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, డైరెక్ట్‌గా ప్రభుత్వానికి కొంత డబ్బు వచ్చే అవకాశం ఉంది.

తర్వాత, "ఫీజ్ స్ట్రక్చర్" కూడా మనం చూడవలసిన అవసరముంది. దయచేసి ఇది చాలా చాలా ముఖ్యమైనది. ప్రైవేటు యూనివర్సిటీ చూడటానికి బాగుంటుంది. మంచి భవనాలు కట్టొచ్చు, ప్రభుత్వం దగ్గరనుంచి ల్యాండ్ తీసుకోవచ్చు అనేది ఇదొక ఫ్యాషన్ అయిపోయింది. ఫైకంతా బాగుంటుంది. ఎయిర్ కండిషనింగ్ హాస్టల్ అంటారూ, ఎయిర్ కండిషన్డ్ క్యాంపస్ అంటారు, ఊరికే స్ప్లిట్ ఏసీలు పెడతారు, దాంట్లో ఎయిర్ ఎక్చేంజీ కూడా ఉండదు. దాంట్లో కూర్చుంటే తలనొప్పి వస్తుంది. చాలా ఘోరంగా ఉన్నాయి. అట్లాగే ఈ ప్రైవేటు యూనివర్సిటీలు మనం పెట్టినప్పుడు మన ప్రభుత్వం ఇచ్చే నిధులు గానీ లేదా ప్రభుత్వం may be స్థలం ఇస్తుందేమోనని నా డౌట్. ఎంత యూనివర్సిటీకి, ఎంతమందికి ఎన్ని ఎకరాలు ఇస్తుందనేది కూడా మనం ఒకసారి ఆలోచించవలసిన అవసరం ఉంది. ఇప్పుడేదో వాళ్లు అడుగుతారు. 500, 300, 100, 200 ఎకరాలు అంటారు. అన్నీ మాట్లాడేది వందల వందల ఎకరాలే మాట్లాడుతున్నారు. మనం తొందరపడి ఊరికే ఉన్న ల్యాండ్‌ని ఇచ్చుకుంటూపోతే చాలా ఇబ్బందులు పడతామనేది నేను మీద్వారా తెలియజేసుకొంటున్నాను.

"Private Universities are not operated by Governments though many receive public subsidies, especially in the form of tax breaks and public student loans and grants" అని ఒక వెబ్‌సైట్‌లో కూడా ఉంది. ఇది కూడా మనం చూసి జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయం. అలాగే మన బిల్లులో కూడా క్లియర్‌గా "body" ఒకటి మెన్షన్ చేయడం జరిగింది. దాంట్లో "proposed fee structure" గురించి కూడా అంత క్లారిటీగా లేదు. ఈ fee structure కూడా ప్రభుత్వం స్పాన్సర్ చేసిన candidates గానీ, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు.. కాకపోతే... కనీసం కొంతమంది మెరిటోరియస్ స్టూడెంట్స్‌కి దాంట్లో తక్కువ రేట్లతో చదువుకొనే అవకాశం కల్పించవలసిన అవసరముంది.

తర్వాత “Financial soundness and assets of the Sponsoring body” అని అంటున్నారు. వాళ్లు కూడా స్పాన్సర్ చేయొచ్చు అనే ఉద్దేశం ఇక్కడ కనపడతోంది. what is the financial soundness? ఫైనాన్షియల్ సౌండ్‌నెస్ అంటే ఇప్పుడు నా దగ్గర రూ.5,000 ఉంది, నేను కూడా ఫైనాన్షియల్ సౌండ్ అని అనుకొంటాను. వేరే ఆయన దగ్గర రూ.50 లక్షలు ఉండొచ్చు. ఆయన ఫైనాన్షియల్ సౌండ్ అని అనుకొంటాడు. నా ఉద్దేశంలో నేను ఫైనాన్షియల్ సౌండ్. ఆయన ఉద్దేశంలో ఆయన ఫైనాన్షియల్ సౌండ్. So, what we have to stipulate is about the financial soundness of the Sponsoring body, whether it is Rs.500

crore, whether it is Rs.200 crore or Rs.50 Crore, some amount has to be mentioned. Otherwise, if you leave it to the Committee that will not yield good results. This is very very important. దీంట్లో ఏమని ఉందంటే "Financial soundness and assets of the Sponsoring body and its ability to set up the infrastructure of the proposed University" that means they are just proposing a University. ఈ టయ్యప్. ఇవన్నీ చూస్తే, దీనిని అడ్డుపెట్టుకుని 3 per cent గా, నేనైతే ఇటువంటి యూనివర్సిటీకి 1 per cent కూడా పెట్టలేను. నేను 1 per cent tie-up తో ఎవరో ఒకరిని పట్టుకుని ఒక లెటర్‌హెడ్ తీసుకొచ్చి యూనివర్సిటీ కోసం మా మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావుగారికి ఇస్తాను. ఆయన నన్ను నమ్మి ఇచ్చేస్తారు. తర్వాత ఆయన్ని ముంచేస్తాను. This is what is going to happen. కనుక దయచేసి ఇది చాలా సీరియస్‌గా ఆలోచించవలసిన విషయం. ఇది నేను జోక్‌గా మాట్లాడటం లేదు. దయచేసి తమరు కూడా చాలా knowledgeable person. తమరు కూడా suggestions, solution ఇవ్వవలసిన అవసరముంది. జనరల్‌గా స్పీకర్ అంటే మాట్లాడకుండా ఉంటారు. మీ ఓపికకు చాలా జోహార్లు అని మొన్న కూడా చెప్పాం. ఇవాళ మాత్రం మీకు ఇబ్బంది లేకుండా ఉంది. చాలా సంతోషం. ఎప్పుడూ ఎల్లకాలం ఇలాగే మీరు ఇబ్బందిపడకుండా ఉండాలని మా కోరిక.

తర్వాత ఇక్కడ యూనివర్సిటీలో Office bearers అని ఇచ్చారు. Officers of the University shall consist of

(a) The Chancellor;

(b) The Vice Chancellor;

(c) The Registrar

(d) The Chief Finance and Accounts officer; and

(e) Such other officers as may be declared by the Statutes to be the officers of the University.

ఇది చాలా important issue. There is no involvement of the Government. How you will control them, just only by the law. Is there no necessity for the Government to involve at least in the body, at least to know the facts as to what is happening.

తర్వాత in "fee structure". Fee to be charged for the various courses, examinations degrees and diplomas of the Universities అంటున్నారు. ఇందులో మనం జాగ్రత్తగా ఆలోచించవలసిన విషయం ఏమిటంటే, ఎంతో ప్రఖ్యాతమైన యూనివర్సిటీలను మనం ఇక్కడకు తీసుకొచ్చే ప్రయత్నం చాలా చిత్తశుద్ధితో చేస్తున్నాం. చిత్తశుద్ధితో చేస్తున్నప్పుడు ఇక్కడ కొంత ప్రభుత్వానికి గానీ, ఇక్కడ చదువుకొన్న స్టూడెంట్స్‌కు గానీ, వాళ్ల పేరెంట్స్‌కు గానీ ఎంతో కొంత ఉపయోగం ఉండాలి. తక్కువ రేటుతో మంచిగా చదివిస్తున్నామనేది మన ఉద్దేశం. తప్పనిసరిగా దీనిని కూడా దృష్టిలో పెట్టుకుని, ఈ బిల్లుకు

అవసరమైతే amendments subsequent గా తీసుకొచ్చి చేయవలసిన అవసరముంది. దయచేసి ఈ విషయాలు మీద్వారా ప్రభుత్వానికి, అలాగే మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావుగారికి తెలియజేస్తున్నాను. ఆయన ఈమధ్య చాలా బిజీగా ఉంటున్నారు. వారు కూడా దీనిమీద ఒకసారి దృష్టి సారించవలసిందిగా నేను కోరుతున్నాను.

అలాగే Scheduleను సింపుల్‌గా పెట్టారు.

Schedule:

1. Name and location (address) of the Private University,
2. Name & address of the Sponsoring body,
3. Details of registration of the Sponsoring body.

ఈ Sponsoring Body మీద చాలా క్లారిటీ అవసరముంటుంది. టైం లేక ఫుల్‌గా చదవలేదు. అ next time మళ్లీ చెబుతాం. నమస్కారం అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: అనితా..

శ్రీమతి వంగలపూడి అనిత (పాయకరావు పేట): అధ్యక్షా, ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్‌ను ఇంచుమించుగా నాలెడ్జ్ స్టేట్‌గా, ఎడ్యుకేషన్ హబ్‌గా రూపొందించడానికి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు కంకణం కట్టుకున్నారనే విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన మరియు క్రమబద్ధీకరణ చట్టం 2015ను తీసుకురావటం చాలా హర్షణీయం. ఎందుకంటే ఇంచుమించుగా యూనివర్సిటీలు అన్నీ కూడా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండి, పరిశోధనా ప్రాధాన్యమైన, పారిశ్రామిక, సంబధిత ఉన్నత విద్యను ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా తీసుకుని ఈ బిల్లుని ప్రవేశపెట్టినందుకు ముఖ్యంగా మన విద్యా శాఖామాత్యులు శ్రీ గంటా శ్రీనివాసరావుగారికి, దీనిని ప్రోత్సాహం చేసి, దీనికి స్ఫూర్తి నింపిన మన గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారికి ధన్యవాదాలను తెలియజేసుకొంటున్నాను.

ముఖ్యంగా, ఈ ఉన్నత విద్య విషయంలో దేశం ఈరోజుకీ చాలా వెనుకబడి ఉంది. 10 సంవత్సరాల క్రితం వరకూ ఎన్ని విశ్వవిద్యాలయాలున్నాయో, ఆ విశ్వవిద్యాలయాలతోపాటు గత 10 సంవత్సరాల్లో ఎడ్యుకేషన్ విషయంలో చాలా ఫెయిల్యూర్ అవ్వవలసిన పరిస్థితి కూడా వచ్చింది. ప్రస్తుతానికి ఇక్కడ చూసుకుంటే, ఉన్నత విద్యలో భారతదేశంలో enrollment ఇంచుమించుగా 20.4 per cent గా ఉంది. అందులో చూసుకుంటే పురుషులు 21.6 per cent, స్త్రీలు 18.9 per cent గా ఉన్నారు. ఇందులో కూడా చూసుకుంటే గిరిజనులు మాత్రం ఉన్నత విద్యలో 4.2 per cent మాత్రమే ఉన్నారు. Minorities 4.5 per cent, SCs 12.5

per cent గాఉన్నారు. అంటే ఇంచుమించుగా ఉన్నత విద్య చదివే వాళ్ల విషయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలతోపాటు రెగ్యులర్‌గా ఉన్నవాళ్లు కూడా చాలా తక్కువమంది ఉండడం నిజంగా చాలా బాధాకరమైన విషయం. విద్యార్థులైతే ఇంచుమించుగా అంటే రెండు కోట్ల ఎనభై ఆరు లక్షల మంది విద్యార్థులున్నారు, ఇందులో కోటీ ఇరవై ఏడు లక్షల విద్యార్థులున్నారు. P.hD చేసిన వాళ్ల సంఖ్య మన ఆంధ్రప్రదేశ్‌లో చూసుకుంటే 7,000 మాత్రమే ఉన్నారు. ఈ విషయం కూడా మనం గ్రహించుకోవాలి. ఇలాంటి నేపథ్యంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఇంత ఆర్థిక సంక్షోభంలో కూడా విద్యకు ప్రాధాన్యత ఇచ్చి, విశ్వవిద్యాలయాలను నెలకొల్పడంలో, ప్రైవేటీకరణ చేయడంలో కూడా ఒక ముందు చూపు ఉన్నందుకు ముఖ్యంగా మన గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని, దీనిని స్ఫూర్తిగా తీసుకున్నందుకు మంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావుగారిని అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఈ విషయంలో నావి రెండు suggestions. ముఖ్యంగా సార్‌కి కూడా చెప్పేదేమంటే, ఈరోజుకీ కూడా చాలా యూనివర్సిటీలు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలను పెట్టడానికి అందరం ముందుకెళ్తున్నాం. ఈ విషయంలో మీరందరూ తీసుకున్న నిర్ణయాల మేరకు, అంటే ఇంచుమించుగా భారతదేశంలో టాప్ 20 యూనివర్సిటీలను మనదగ్గరకి invite చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ప్రపంచంలో top-20 Universities ని కూడా ఇక్కడే establish చేయడానికి, ఇక్కడికి యూనివర్సిటీస్‌ని రప్పించడానికి, వాళ్లని introduce చేసి రప్పించడానికి కూడా మనందరం ముందున్నామని చెప్పారు.

6.00PM

కేంబ్రిడ్జ్ స్టాండర్డ్స్‌తో మనం ఇలాంటి యూనివర్శిటీస్ పెట్టగలిగి, జాబ్ పర్పస్‌లో కూడా దీనికి రిలేటెడ్‌గా ఉండే, ఇన్నోవేటివ్స్‌తో ఉన్న విశ్వవిద్యాలయాలు ఉండగలిగితే, మనం సక్సెస్ అవుతామని నా ఉద్దేశం. ఈ విషయంలో నేను ఒక రూరల్ ఎమ్మెల్యేగా గౌరవ మంత్రిగారిని మీద్వారా రిక్వెస్ట్ చేసేదేమంటే, దయచేసి ఇటువంటి యూనివర్శిటీలను రూరల్ ఏరియాస్‌లో కూడా పెట్టగలిగితే బాగుంటుంది. గ్రామాల్లో పిల్లలకి గానీ, అక్కడ ఉన్నత విద్యనభ్యసించే వారికి ఉన్నత విద్య అన్నది అందని ద్రాక్షగా మిగిలిపోయింది. కాబట్టి, ఈ విషయాన్ని క్రోడీకరించుకుని ఉన్న బిల్స్‌లో అమెండ్‌మెంట్ చేయాల్సిందిగా కోరుకుంటున్నాను.

అదేవిధంగా ఒక మహిళగా కోరుతున్నాను, ఈరోజు ఒక్క తిరుపతిలో మాత్రమే మహిళా యూనివర్శిటీ ఉంది. ఇంకొక మహిళా యూనివర్శిటీ కూడా ప్రైవేటైజేషన్ కింద లేకపోతే గవర్నమెంట్ పరిధిలో కాని ఏదైనా కూడా యూనివర్శిటీని పెట్టగలిగితే మహిళల విద్యను ప్రోత్సహించేలా మనం ముందుకు వెళ్తామని భావిస్తున్నాను. మనందరికీ తెలిసిందే, ఒక మహిళ చదువుకుంటే ఇంచుమించుగా ఒక ఇల్లంతా బాగుపడినట్లే. ఆ విషయంలో మహిళల్ని ఇంకొంచెం ప్రోత్సహించాల్సి ఉంది కాబట్టి, ఈ రూరల్ ఏరియాస్‌లో విశ్వవిద్యాలయాల స్థాపనకి, మరియు ఈ మహిళా యూనివర్శిటీల స్థాపనకీ కూడా నేను ప్రపోజల్ పెడుతూ, ముఖ్యంగా

ఈవిధమైన మంచి బిల్ ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు గారికి, మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు గారికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః జవహర్ గారూ..

శ్రీ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ (కొప్పూరు) ః ధన్యవాదాలు అధ్యక్షా. ప్రైవేట్ యూనివర్శిటీ బిల్-2015 ప్రవేశపెట్టిన సందర్భంలో గౌరవ ముఖ్యమంత్రిగారికి, అదేవిధంగా మంత్రివర్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా ప్రాథమిక విద్య సార్వజనీనమైనప్పుడు, దాంతోపాటుగా కాలేజీ విద్య కూడా సార్వజనీనమైనప్పుడు, ఉన్నత విద్య అనేది అందని పరిస్థితుల్లో ఈ ప్రైవేటు యూనివర్శిటీ బిల్లు రావడమనేది హర్షణీయం. దాంతోబాటు, పరిశోధనాత్మకంగా ఉండాల్సిన విద్య ద్వారానే ఈ సమాజం ముందడుగు వేస్తుందని మీద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రధానంగా ఈ యూనివర్శిటీల గురించి మాట్లాడేటప్పుడు, నాకంటే ముందు మాట్లాడిన మిత్రులు మాట్లాడిన మాటలతో నేను ఏకీభవించాల్సిన పరిస్థితి ఉంది. ఇందాకే మంత్రిగారు మాట్లాడుతూ, ఏదైతే యూనివర్శిటీలు గానీ, కాలేజీలు గానీ చిన్న, చిన్న కాంటీన్ల లాగానో, చిన్న, చిన్న క్లబ్బుల్లాగానో పెట్టినటువంటి పరిస్థితిని మనం దృష్టిలో పెట్టుకొని, ముందుచూపుతో మనందరికీ మార్గదర్శకత్వం వహిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఒక విజనరీ యూనివర్శిటీ ఏవిధంగా ఉండబోతోందనే దానిని కూడా దృష్టిలో పెట్టుకొని, ఆవిధంగా కూడా చేయవలసిందిగా మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను. అధ్యక్షా, అంతేకాకుండా, ఈ ప్రైవేటు యూనివర్శిటీల్లో సైతం దళిత, బడుగు, బలహీనవర్గాలకి సముచిత ప్రాధాన్యం ఉండేవిధంగానూ, అదేవిధంగా బోర్డు మెంబర్స్‌లో కూడా కంపల్సరీ రిజర్వేషన్ ఇచ్చినప్పుడు మాత్రమే ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని నేను అభిప్రాయపడుతూ, ప్రైవేట్ యూనివర్శిటీస్ బిల్‌ను ప్రత్యేకంగా ప్రవేశపెట్టినందుకు మంత్రిగారికి అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ః సూర్యారావు గారూ...

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః అధ్యక్షా, విశ్వవిద్యాలయాలు ఏవైతే అంతర్జాతీయ స్టాండర్డ్స్‌తో కూడిన ప్రత్యేకమైనటువంటి యూనివర్శిటీల యొక్క స్థాపన ప్రైవేటు పరంగా చేయాలనేటువంటి ఆలోచన ఏదైతే ఉందో, అది మన ముఖ్యమంత్రి గారు, మరీ ముఖ్యంగా మనమందరం ఆశించినటువంటి ఒక గొప్ప నాలెడ్జ్‌స్టేట్‌గా ఇది ఉద్భవించడానికి, ఆవిర్భవించడానికి ఈ ఆలోచన ఎంతో దోహద పడుతుందనేటువంటి మాట మనవి చేస్తూ, ముఖ్యంగా ఈ బిల్లు ప్రైవేట్ యూనివర్శిటీలు ప్రవేశపెట్టడానికి మాత్రమే పరిమితమైనటువంటి

బిల్లు. అయితే, ఇక్కడ మన ప్రభుత్వ పరంగా ఉన్నటువంటి యూనివర్శిటీల గురించి కూడా ఒకసారి మంత్రి గారు మనసు పెట్టాలి. ఈ రాష్ట్రాన్ని ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా చేయాలని మనమందరం అటున్నాం. నిజంగా మన రాష్ట్రం కూడా విజ్ఞానవంతమైనటువంటి ఇఫ్రాస్ట్రక్చర్ ఉన్నటువంటి ప్రదేశం. ఏళ్ళ తరబడి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చినటువంటి జిల్లాలు మన కోస్తా జిల్లాలు. దానికి ప్రతేకమైనటువంటి రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రిగారికి మరింత మెరుగైనటువంటి నాలెడ్జ్ స్టేట్‌గా దీన్ని తయారు చేయడానికి ఈ ప్రైవేటు యూనివర్శిటీలను స్వాగతించడమనేది లేదా ఎస్టాబ్లిష్ చేస్తామన్నటువంటి ఒక ఆలోచన ఏదైతే ప్రభుత్వం దగ్గరుందో, అది ఈ రాష్ట్రం యొక్క ఆలోచనా విధానాన్ని గానీ, ఈ రాష్ట్రం యొక్క సంపదను గానీ, లేకపోతే మానవ విలువలను గానీ పెంపొందించుకోవడానికి ప్రైవేటు యూనివర్శిటీలు ఎంతో దోహద పడతాయి. యూనివర్శిటీలన్నవి కేవలం విద్యార్థుల యొక్క భవిష్యత్తు కోసమే కాకుండా, ఈ రాష్ట్రంలో అనేక ప్రయోజనాలకి ఒక ఒక మూల స్థంభం లాగా ఈ యూనివర్శిటీలుండాలి. ఇందాక పెద్దలు విష్ణుకుమార్ రాజుగారు చెప్పినట్లుగా, మంత్రిగారు ఇప్పటికే బాగా అధ్యయనం చేసి ఉంటారు. గడచిన ఒకటిన్నర సంవత్సరాల కాలం నుండి ప్రత్యేకంగా విద్య పట్ల చేసినటువంటి కృషిని మేము గమనిస్తున్నాం. మేము కూడా ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యంలో ఉన్నటువంటి వాళ్ళమే. ప్రైవేటు వాళ్ళు కూడా ప్రభుత్వంతో పోటీ పడి ఈ ఇన్‌స్టిట్యూషన్స్‌ను నడుపుతున్నారు. ఇందాక సభ్యులు శ్రీ విష్ణుకుమార్ రాజు గారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు. ట్యూబ్‌లైట్‌లు పెడతారు, ఏసీలు పెడతారని అన్నారు. అధ్యక్షా, మనకున్నటువంటి 13 జిల్లాల్లో ఏ ప్రైవేటు యాజమాన్యం నడుపుతున్నటువంటి విద్యా సంస్థకు వెళ్ళినా, ప్రభుత్వానికి ఏమాత్రమూ కూడా తగ్గకుండగా, ప్రభుత్వం చేత సెహభాష్ అనిపించుకునే రీతిలో ప్రైవేటు విద్యాసంస్థలన్నీ కూడా నడుస్తున్నాయి. అయితే, ఇవాళ వాటికి వస్తున్నటువంటి ఇబ్బందులను కూడా ప్రభుత్వం ఒకసారి ఆలోచించాలి. వాటిమీద కూడా ఒకసారి దృష్టిపెట్టాలి. ప్రభుత్వం ఉదారంగా ఉంటుంది. అనేకరకాలైనటువంటి ఈ ప్రైవేటు విద్యాసంస్థల్ని ప్రోత్సహిస్తోంది. కానీ, ఇందులో ఉన్నటువంటి కొంతమంది ఉద్యోగస్తులు గానీ, లేదా సంబంధించినటువంటి అధికారులు కాని కొన్ని, కొన్ని సందర్భాల్లో వారికి సరైనటువంటి అవగాహన లేకో, లేకపోతే ఉన్నటువంటి పరిస్థితులు దృష్టిలో పెట్టుకొనో వారి యొక్క ఆలోచనా విధానం ఒక్కోసారి క్రమబద్ధంగా ఉండడంలేదు. సర్వీస్ ట్యాక్సెస్ గానీ, లేదా ఇతరత్రా ఒకటి కాదు. వీటన్నింటికీ సమయం సరిపోదు. ఏది ఏమైనా నేను మీ ద్వారా మంత్రిగారికి ఒకటే మనవి చేస్తున్నాను, ప్రైవేటు యూనివర్శిటీలు పెట్టడానికి మనం ఎంత ఉత్సాహంగా అయితే ప్రవర్తిస్తున్నామో అది అవసరం కూడా. ఈ రాష్ట్రం యొక్క భవిష్యత్తుకు కూడా దోహద పడుతుంది. భవిష్యత్తంటే అది ఒక విజ్ఞాన పరంగా where there is an education, there is a culture, where there is a water there is an agriculture. నీళ్ళుంటేనే వ్యవసాయం చేయగలం. ఎక్కడైతే నాగరికత ఉంటుందో అక్కడే మంచి మానవ సమాజం ఉద్భవిస్తూ ఉంటుంది. అంచేత ఇలాంటి ప్రైవేటు యూనివర్శిటీలు రావాలి. మనం స్వాగతించాలి. మీరు ఏరకమైనటువంటి క్వాలిటీతో కూడుకున్నటువంటి విద్యా సంస్థలను పెట్టాలని ఆశిస్తున్నారో, ఆ

పరిధిలో పెట్టుకోవడానికి, పెట్టించడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయాలి. At the same time, వాళ్ళకేమైనా ఇబ్బందులొచ్చినప్పుడు ప్రభుత్వం ముందుకువచ్చి వాళ్ళ బాగోగులను, వాళ్ళ స్థితిగతుల్ని మెరుగుపరచడం కోసం, వాళ్ళకున్నటువంటి ఆలోచనను ప్రభుత్వం కూడా అర్థం చేసుకుని ముందుకువెళ్ళవలసిన అవసరాలుంటాయనేటువంటి మాటను నేను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, సమైక్యాంధ్రప్రదేశ్‌లో అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ ఉండేది. 13 జిల్లాలతో ఉన్న మన ఆంధ్రప్రదేశ్‌కి అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ లేదు. ప్రస్తుతం ఉమ్మడిగానే నడుస్తోంది. డా. అంబేడ్కర్ విద్యకు ఎంత ప్రాధాన్యతనిచ్చారో మీకు కూడా తెలుసు. విద్య యొక్క ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఆనాడు మండేలా గారు గానీ, అబ్దుల్ కలాం గారు గానీ అలాంటి త్యాగమూర్తులు విద్య మనిషియొక్క జీవనాన్ని ఎంత మారుస్తుందో అనేటువంటి ఒక గొప్ప అమూల్యమైనటువంటి మానవ సందేశాన్ని ఇచ్చినటువంటి మహానుభావులు. అందుకని, 13 జిల్లాలతో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కి కూడా అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీని కూడా restore చేయాలని, దానికి సంబంధించినటువంటి ఏర్పాట్లు చేయాలని, అదేవిధంగా మనకు పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ కూడా ఉంది. అదికూడా ప్రస్తుతానికి ఇక్కడ లేదు. ఉమ్మడి రాష్ట్రమున్నప్పుడు ఎక్కడైతే ఉందో, ఇవాళ కూడా అక్కడే ఉంది. శ్రీ పొట్టి శ్రీరాములు గారిని మనమందరం ఎప్పటికీ జ్ఞాపకం చేసుకుంటూ ముందుకు వెళ్తూ, విశ్వవిద్యాలయానికి ఆయన పేరుపెట్టుకొని, కొన్ని పాఠ్యాంశాలకు ఆయన పేరు పెట్టుకొని ఈ విద్యను మనం అభ్యసిస్తూ ఉన్నామో, వాళ్ళ యొక్క ఖ్యాతిని మరింత మెరుగు పరచేలాగా, మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా పొట్టి శ్రీరాములు యూనివర్శిటీ, అదేవిధంగా ఒకప్పుడు కవితా భావాలు, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి అనేకానేక అసమానతల ద్వారా, అసమానతల్ని వారికున్నటువంటి కవితా భావాల ద్వారా వెదజల్లినటువంటి శ్రీ బోయి భీమన్న గారి లాంటి మహానుభావుల యొక్క విద్యాపీఠాలు కూడా మనం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది. అదేకాకుండా, ఇందాక సోదరీమణి చెప్పినట్లుగా గిరిజనుల యొక్క మానసిక, అవసరమైతే వారి జీవన విధానం మీద రీసెర్చ్ చేసుకోవడానికి మన ఆంధ్రప్రదేశ్‌లో ఒక గిరిజన యూనివర్శిటీ కూడా లేదు అధ్యక్షా. అందుచేత ఇది కూడా కాస్త ఆలోచించి, ఇలాంటి మానవ సంబంధ విలువలు మెరుగుపరుచుకోవడం కోసం మానవ మర్యాదలు మరింతగా పెంపొందించుకోవడం కోసం ఒక గొప్ప యూనివర్సిటీని ఏర్పాటు చేసుకోవలసినవ అవసరముంది. ఎందుకంటే ప్రపంచదేశాల్లో ఇవాళ మానవత్వం మీద, మానవీయత మీదే, మానవ సంబంధాలమీద ఎక్కువగా అనేకానేక ఎన్జీఓలు ముందుకు సాగుతున్నాయి.

6.10PM

ఈ నేపథ్యంలో మన ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ మానవ సంబంధాల విలువలను మెరుగుపరుచుకోవడం కోసం తల్లీ తండ్రీ, అన్నా-తమ్ముడు, కుటుంబ మానవ సంబంధ

విలువలు పెంచడం కోసం ఒక College of Humanity or University of Humanity అనే గొప్ప మానవతావాదంతో కూడినటువంటి యూనివర్శిటీని కూడా పరిచయం చేయడానికి, ప్రైవేటువాళ్ళకు అటువంటి అవకాశాలుంటే వాటిని కూడా ఇందులో పొందుపరచినట్లైతే, అలాంటి యూనివర్శిటీలు కూడా పెట్టడానికి ముందుకువచ్చేందుకు అనేక ప్రైవేటు యాజమాన్యాలు కూడా ఉన్నాయని మనవి చేస్తూ, ఈ బిల్లుని మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను, స్వాగతిస్తున్నాను, మా మద్దతు ఉందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ఃపితాని సత్యనారాయణ గారూ..

శ్రీ పితాని సత్యనారాయణ (ఆచంట) ఃఅధ్యక్షా, ఈనాడు ప్రైవేటు యూనివర్శిటీల యొక్క స్వాగతాన్ని అనేక విద్యాసంఘాలు వ్యతిరేకిస్తున్నప్పటికీ ఈ దేశంలో ప్రపంచ దేశాల యొక్క విద్యావిధానంలో ముందుకు వెళుతున్న తరుణంలో, ప్రపంచీకరణ యొక్క ఆవశ్యకతని వ్యాపార సంస్థల్లో తీసుకున్న తరువాత, విద్యా సంస్థలను కూడా తీసుకోవాలని మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి యొక్క ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. అదేరకంగా ఈనాడు ప్రపంచంలో ఉండే అనేక దేశాలు, ప్రధానంగా భారత దేశం నుంచి అమెరికా, యూకే, ఆస్ట్రేలియా లాంటి దేశాల్లో ఉన్నత విద్య కోసం, తెలివితేటలను పెంచుకోడానికి గానీ, ప్రపంచంలో జరుగుతున్న విద్యా ఉద్యోగావకాశాల కోసం గానీ విదేశీ విద్యను అభ్యసిస్తున్న తరుణంలో, ప్రైవేట్ యూనివర్శిటీల బిల్లును పెట్టుకొని మన కొత్త రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇటువంటి ప్రైవేట్ యూనివర్శిటీలను స్వాగతించడానికి తీసుకువచ్చిన బిల్లుని మరొక్కసారి సమర్థిస్తున్నాను. అదేరకంగా ప్రైవేట్ విద్యలో quality of education ఏరకంగా తీసుకువస్తారనేది ముఖ్యం. మనకు స్వతంత్రం వచ్చినప్పటి నుండి భారత దేశంలో గాని, ఆంధ్రప్రదేశ్‌లో గాని ప్రైవేటు విద్యను వ్యతిరేకిస్తూ వచ్చిన తరుణంలో, ప్రపంచీకరణ దృష్ట్యా తీసుకువస్తున్న కారణంలో, ప్రైవేటు యూనివర్శిటీల్లో పేద విద్యార్థులకు గానీ, పేద తరగతులకు గానీ, ఏరకమైన విద్యావకాశాలు, ఉద్యోగావకాశాలు ప్రొటెక్ట్ చేస్తారనేది సంబంధిత మంత్రిగారు తెలియపరచాల్సిన ఆవసరముంది.అదేరకంగా ఈనాడు AICTE, MCI, affiliation ఉండే Medical Colleges గానీ, ఇంజనీరింగ్ కాలేజీలు గానీ రాష్ట్రంలో పెట్టినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఏరకమైన సంబంధాలు లేవు. Medical Colleges కు సంబంధించిన MCI కు సరైన Infrastructure, Faculty లేకుండా ఉండే యూనివర్శిటీలను కూడా పర్యవేక్షించలేని పరిస్థితి ప్రభుత్వాలపై ఉన్న తరుణంలో, మీరు ప్రైవేటు యూనివర్శిటీల్లో అంతర్జాతీయ యూనివర్శిటీలను ఆకర్షిస్తున్న పరిస్థితిని ఏరకంగా మానిటర్ చేస్తారనే విషయం చెప్పే మానిటరింగ్ సిస్టమ్‌ని బిల్లులో తీసుకురావలసిన పరిస్థితి మన ప్రభుత్వానికి ఉందని నేను గుర్తు చేస్తున్నాను. సంబంధిత మంత్రిగారు ఈ బిల్లుని పాస్ చేసేటప్పుడు, జీఓ తీసుకువస్తునప్పుడు దాన్ని కూడా ఆలోచించాలి. ఉదయం మంత్రి గారు మాట్లాడుతూ, గీతం కాలేజీలో మనకెటువంటి ప్రమేయం లేనటువంటి పరిస్థితి ఉందని చెప్పారు. ఇవన్నీ

ఆలోచించినప్పుడు, ఈ ప్రైవేటు యూనివర్శిటీలను నియంత్రించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఏరకమైన అవకాశాలుంటాయనే విషయం కూడా తెలియపరచవలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదేరకంగా అనేక యూనివర్శిటీలు భారతదేశంలో ఉన్నా, మన కొత్త రాష్ట్రంలో కూడా oldest అయినటువంటి Andhra University ఉన్నా ఈనాడు కూడా ఆ యూనివర్శిటీ నిర్లిప్తతకు లోనైన పరిస్థితి మనకు అవగతమవుతుంది. ఇందాకే మంత్రిగారు మాట్లాడుతూ 1770 పోస్టులు ఖాళీ ఉన్నాయని చెప్పారు. ఈవిధంగా పోస్టులను ఖాళీగా పెట్టుకొని, మన యూనివర్శిటీలను నిర్లిప్తతకు గురిచేస్తున్న పరిస్థితి ఉంది.అదేరకంగా ఆంధ్ర యూనివర్శిటీ ఏరియాలోకి నన్నయ యూనివర్శిటీని కూడా తీసుకువచ్చారు. ఆ ప్రాంత పరిధిలో మేమున్నాం. ఈరోజు వరకూ ఆ యూనివర్శిటీకి సంబంధించిన ఇఫ్రాస్ట్రక్చర్ గానీ, ఫ్యాకల్టీ కూడా లేని పరిస్థితి ఉంది. అటువంటిది ప్రభుత్వం పెట్టిన యూనివర్శిటీలు కూడా బాధ్యతాయుతంగా పని చేయటంలో మన ప్రభుత్వం స్పందించివలసిన అవసరముంది. ఫ్యాకల్టీ లేని యూనివర్శిటీగా నన్నయ యూనివర్శిటీ ఉండడం బాధాకరంగా ఉంది. అదేరకంగా ఖాళీ పోస్టులను భర్తీ చేయవలసిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది. ప్రైవేటు యూనివర్శిటీలు వస్తే, మన ప్రభుత్వ యూనివర్శిటీలు మూలనపడే పరిస్థితి ఆసన్నమవుతుంది. ప్రైవేటు యూనివర్శిటీలు వచ్చే ముందుగానే ప్రభుత్వ యూనివర్శిటీలను పరిరక్షించే విధంగా నిర్ణయాలు తీసుకోవల్సిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది. అవన్నీ ఆలోచించమని సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

అదేరకంగా ప్రైవేటు యూనివర్శిటీల్లో ఆర్ అండ్ డి ప్రధానంగా అమెరికా లాంటి దేశంలో చూసినట్లైతే, మన భారత దేశంలో ఆర్ అండ్ డి యొక్క ప్రాధాన్యత ఎక్కడా కూడా లేని పరిస్థితిలో ఇవాళ యూనివర్శిటీల ప్రాధాన్యత తగ్గిన మాట వాస్తవం. అటువంటి పరిస్థితిని అధిగమించటానికి ఆర్ అండ్ డి యొక్క విభాగాలు కూడా మన యూనివర్శిటీల్లో ప్రాధాన్యత తీసుకొని, విద్యావకాశాల్లో ఫ్యాకల్టీ యొక్క డైరెక్షన్స్ కూడా ప్రభుత్వ పరంగా ఇవ్వవలసిన పరిస్థితి మన మీద ఉందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అదేరకంగా ఈనాడు ఈ రాష్ట్రాన్ని నాలెడ్జ్ స్టేట్ గానూ, ఎడ్యుకేషనల్ హబ్ గాను, ఇండస్ట్రియల్ హబ్‌గానూ తీసుకువస్తున్న నూతన రాష్ట్రానికి సంబంధించిన ఈ ప్రైవేటు యూనివర్సిటీల ఏర్పాటుకుద్దేశించిన బిల్లును కూడా మరొక్కసారి స్వాగతిస్తూ, ప్రైవేటు యూనివర్శిటీలు తీసుకువచ్చే ముందు తీసుకోవలసిన ప్రికాషన్స్‌ను, అదేరకంగా existing Universitiesను ఏరకంగా ప్రొటెక్ట్ చేయాలో చూసుకోవలసిన బాధ్యత మనందరిమీద ఉందని చెప్తూ, సంబంధిత మంత్రిగారిని ఈ బిల్లు తీసుకువచ్చేటప్పుడు ఇవన్నీ కూడా కూలంకషంగా చర్చించి నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. థ్యాంక్యూ.

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారూ...

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ తాను మాట్లాడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

Yes, Sravan kumar.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ ః ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో Private Universities and Establishment and Controlling కు ఒక చట్టాన్ని తీసుకువస్తున్నారు. ఈచట్టంలో నిజంగా Aims of the Greenfield Universities కి చాలా మంచి ఎయిమ్స్ ఉన్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి నాలెడ్జ్ మిషన్‌ని స్టార్ట్ చేశారు. క్వాలిటీ ఎడ్యుకేషన్‌ని తీసుకురావడం, వరల్డ్ క్లాస్ లెర్నింగ్ సెంటర్స్‌ని డెవలప్ చేయడం, global standards in research చేయడం, industrial related educational system ని establish చేయాలనేది సంతోషించతగ్గ విషయం. వీటన్నిటికీ ఆంధ్రప్రదేశ్ ఒక destiny గా, science & technology education ఉండాలనుకోవడం చాలా సంతోషం. ఈ బిల్లుని స్వాగతిస్తూనే, కొన్ని చిన్నచిన్న లోపాలు ఈ బిల్లులో ఉన్నాయి వాటి గురించి కూడా చర్చించాల్సిన అవసరముంది కాబట్టి మంత్రివర్యులు కూడా దానిమీద దృష్టి పెడితే బాగుంటుందని నేను కోరుతున్నాను. Chapter-II లో 5 years after commencement of the university లో minimum period గా పెట్టారు Green field university కి further campus ఏదైనా పెట్టుకోవాలంటే, దానికి అనుమతులు కావాలంటే ఐదు సంవత్సరాలు ఉంటే సరిపోతుందని ఇందులో పెట్టారు. In education, five years is very small period. ఒక educational institution యొక్క capacity ని assess చేయాలంటే, ఐదు సంవత్సరాలనేది nothing అని నేను భావిస్తున్నాను. అది కరెక్టు కాదు. దాన్ని పెంచాల్సిన అవసరముంది. అలాగే, Chapter-IV లో Distance Education Programme after satisfactory running period of 5 years and after satisfactory demonstration of quality levels and accreditation standards. అసలు నా ఉద్దేశమయితే, ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు Distance Education ఇవ్వడమనేది అంతమంచిది కాదు. ఎందుకంటే, ఇది ఒక వ్యాపార వేత్తలు గానీ, ప్రైవేటు వ్యక్తుల చేతిలోగాని నడిచే విద్యావ్యవస్థ కనుక Standards ఎలాంటివైనా కూడా Distance Education అనేది, now-a-days ఏ విశ్వవిద్యాలయాలలో చూసినా కేవలం డబ్బులు మింట్ చేసే వ్యవస్థగా మార్పు చెందుతోంది. Private Universities లో Distance Education ను అనుమతిస్తే చాలా దారుణంగా విద్యా పరిస్థితి మారిపోతుంది. Distance Education ఖచ్చితంగా అవసరమనుకుంటే 20 లేదా 25 సంవత్సరాల తరువాత వారికి ఆ సౌకర్యం, in case if they have a track record of 20 years or 25 years, they can start their own Distance Education. దీనిని మంత్రివర్యుల దృష్టికి తీసుకొస్తున్నాను. I have first visited Annamalai University which is a private University. ఎల్‌కేజీ నుంచి పీజీ, రీసర్చ్ సెంటర్ వరకు ఉంటుంది, నేను పర్సనల్‌గా చూశాను. I stayed in this

University for ten days. మొత్తం చూశాను. Private University Bill ను స్వాగతిస్తూనే ఈ రెండు, మూడు అంశాలు దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

సా.6.20

అంతేకాదు సార్, goals and objectives విషయం కూడా ఒకసారి మంత్రిగారి దృష్టిలోకి వెళ్లాలని నేను కోరుతున్నాను. To confer the degrees, diplomas and other academic distinctions, on the basis of the approved method as established by the Academic Council of the University. అకడమిక్ కౌన్సిల్లో ఎవరెవరు ఉంటారనేది ఇందులో ఇచ్చారు. అకడమిక్ కౌన్సిల్ అంతటా వాళ్లే. ఆ యూనివర్శిటీని ఎవరైతే ఎస్టాబ్లిష్ చేశారో వాళ్లే ఛాన్సలర్‌గా ఉంటారు. వాళ్లే వైస్‌ఛాన్సలర్‌గా ఉంటారు. వాళ్లే అపాయింట్ చేసుకుంటారు. కౌన్సిల్‌లో కూడా వాళ్లే ఉంటారు. ఎవరికి నచ్చితే వాళ్లకి, వాళ్లు కావాలంటే ఒక డాక్టరేట్ వచ్చేస్తుంది. నిజంగా నేను కోరుకుంటే, ఒక నెలరోజుల్లో డాక్టరేట్ వచ్చేస్తుంది. అలాంటి యూనివర్శిటీలూ ఉన్నాయి. చాలామంది చిట్‌ఫండ్ వ్యాపారవేత్తలు, రియల్‌ఎస్టేట్ వాళ్లు లేకపోతే అసలు ఎందుకు పనికిరాని వ్యక్తులు డాక్టర్ అని పెట్టుకుంటున్నారు. ఈ డాక్టరేట్‌లు ఇవ్వడం అనేది అలాంటి యూనివర్శిటీలకు ఒక అలవాటుగా మారిపోతుంది. దీనిమీద కంట్రోల్ ఉండవలసిన అవసరం ఉంది. ఎందుకంటే particularగా కొంతమంది వ్యక్తులకి, ఉన్నతి సాధించిన వ్యక్తులకి honorary doctorates ఇవ్వాలని అనుకున్నప్పుడు తప్పకుండా వాళ్లు వాళ్ల యొక్క ఫీల్డ్‌లో ఒక ప్రత్యేకమైన ప్రతిపత్తిని సాధించినపుడు మాత్రమే దీనికి అవకాశం ఉండాలి. ఇటువంటి డిగ్రీలు, honorary doctoratesని ఎవరైతే ఇవ్వాలనుకుంటున్నారో, ఏ యూనివర్శిటీ అయితే ఇవ్వాలనుకుంటుందో వాళ్లకి వీటి మీద కంట్రోల్ లేకుండా చెయ్యాల్సిన అవసరం ఉంది. ఖచ్చితంగా డాక్టరేట్‌లు, డిగ్రీలు కొనుక్కునే వాతావరణాన్ని, డిగ్రీలు అమ్మే వాతావరణాన్ని ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అప్పజెప్పడం అనేది కరెక్టు కాదని నేను భావిస్తున్నాను. గౌరవమంత్రివర్యులు ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాలని కోరుకుంటున్నాను. తరువాత ఫండ్స్ అన్నిట్లో కూడా...(బెల్) అధ్యక్షా, ఇవన్నీ క్లియర్‌కట్ సజెషన్స్ సార్. ప్రైవేటు విశ్వవిద్యాలయం పెడుతున్నామంటే, డెఫినెట్‌గా చాలా అంశాలున్నాయి సార్. అలాగే ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో సోషల్ సెక్యూరిటీస్ విషయంలో గవర్నమెంటు కూడా rescueకి రాలేదు సార్. ఎస్సీ, ఎస్టీ, బి.సి మరియు మైనారిటీలకు లేదా ఫిజికల్ ఛాలెంజ్‌డ్ పర్సన్స్‌కి వాళ్లు fees prescribed చేసేటప్పుడు, దానికి సంబంధించిన విధివిధానాలు ఎక్కడా ఇందులో రాలేదు. రెండవది వీళ్ల యొక్క ఇంటరెస్ట్ protect కాలేదు. ఇప్పుడు గౌరవ సభ్యురాలు కూడా చెప్పారు. ఇప్పటికే హయ్యర్ ఎడ్యుకేషన్లో ఎస్సీలు 12శాతం మంది ఉన్నారు. 4శాతం మాత్రమే గిరిజనులు ఉన్నారు. మరి ఇలాంటి ప్రైవేటు విశ్వవిద్యాలయాలు వచ్చినపుడు వీళ్ల యొక్క అడ్మిషన్స్ కానీ, వాళ్లకి చెల్లించాల్సిన ఫీజుల విషయంలో కానీ ఏమీ క్లారిటీ లేదు. ఖచ్చితంగా whether the Government will sponsor these people or are you putting any clause to give maximum concessions in the fees and other facilities. అది ఖచ్చితంగా చర్చించాల్సిన అంశం. ఒక యూనివర్శిటీ పెట్టుకుంటే, ఆ

యూనివర్శిటీ ఖచ్చితంగా ఈ వర్గాల యొక్క పరిస్థితులన్నింటినీ గమనించుకోవల్సిన అవసరం ఉంది. అలాగే రీసెర్చ్ అంశం కూడా. రీసెర్చ్ అనేది చాలా ముఖ్యం. ప్రైవేటు విశ్వవిద్యాలయాలను ముఖ్యంగా మనం రీసెర్చ్ ఓరియెంటెడ్ ఎడ్యుకేషన్ కోసం పెడుతున్నాం. రీసెర్చ్ ఎప్పుడు సక్సెస్ అవుతుంది? అసలు ఇప్పుడున్న యూనివర్శిటీలలో రీసెర్చ్ ఏరకంగా జరుగుతుంది? 60-70 సంవత్సరాల క్రితం పెట్టిన యూనివర్శిటీలలోనే రీసెర్చ్ సక్రమంగా లేకపోతే, ఈ కొత్త యూనివర్శిటీ పెట్టినవాడు, రీసెర్చ్‌ని పెట్టడానికి ఏ టైప్ ఆఫ్ యాక్టివిటీస్ అమలు చేయాలి? what is the relation between research and community? కమ్యూనిటీ ఎడ్యుకేషన్ యు.ఎస్.లో ఉంది. దీనికి దానికి ఉన్న relation establish చెయ్యడానికి ఎవరు మానిటర్ చేస్తారు? Are we proposing any body, to monitor the research work of the particular university established under the private Universities Bill. ఇది కూడా చూడాలి. ఇది చాలా ముఖ్యమైన అంశం దానిమీద కూడా మంత్రివర్యులు దృష్టి పెట్టాలని నేను కోరుకుంటున్నాను. స్పాన్సరింగ్ body యొక్క track record, experience and expertise of the sponsoring body in specific disciplines మీద దృష్టి పెట్టాలి. అసలు ఇప్పుడు నా ఉద్దేశం అయితే ప్రైవేటుగా వ్యాపారాలు చేసి రియల్‌ఎస్టేట్ చేసో లేకపోతే బిల్డింగ్‌లు కట్టో డబ్బులు సంపాదించినటువంటి వారికి ఈ యూనివర్సిటీలివ్వరాదు. ఎందుకంటే మినిమమ్ highly qualified educational గా, research oriented గా ఉన్న వ్యక్తులు లేని ఒక బాడీకి మీరు అసలు యూనివర్శిటీ ఇవ్వకూడదని నా ఉద్దేశం. ఖచ్చితంగా majority of the Board Members must be highly qualified in the field of education.ఏ ఎడ్యుకేషన్‌లో అయితే వాళ్లు యూనివర్శిటీ ఎస్టాబ్లిష్ చెయ్యాలనుకుంటున్నారో, ఆ ఏరియాలో క్వాలిటీ కలిగిన వాళ్లు మాత్రమే స్పాన్సరింగ్ బాడీలో ఉంటే బాగుంటుందనేది నా ఉద్దేశం. అంతేకాకుండా ఈ ఛాన్సలర్ అపాయింట్‌మెంట్ ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్. ఛాన్సలర్‌ని బాడీ అపాయింట్ చేస్తుంది. వైస్ ఛాన్సలర్‌ని ఈ ఛాన్సలర్, బాడీ అపాయింట్ చేస్తుంది. ఇది ఏమిటి సార్? ఎక్కడో ఒకచోట గవర్నమెంట్ అవసరం లేకపోతే highly qualified bodies all India Level లో ఉన్నాయి. వీళ్లు ఎవరైనా సరే ఖచ్చితంగా అందులో involve అవ్వాలి. Involve కాకుండా ఆ బాడీయే కూర్చుని ఒక ఛాన్సలర్‌ని పెట్టుకోవడం, ఆ బాడీయే కూర్చుని వైస్ ఛాన్సలర్‌ని, రిజిస్ట్రార్‌ని పెట్టుకోవడం ఇది చాలా దారుణమైన ఆలోచన విధానం. Number of bodies ఉన్నాయి. ఛాన్సలర్, వైస్‌ఛాన్సలర్ అపాయింట్‌మెంట్‌లో ఈ బాడీల పాత్ర ఉండాలి. ఎంత ప్రైవేటు యూనివర్శిటీ అయితే మాత్రం ఆ నలుగురే కూర్చుని మాట్లాడుకోవడానికి వీలు లేదు.

MR.SPEAKER: O.K, please.

శ్రీ తెనాలి శ్రవణ్‌కుమార్: ఇంక చివరిది సార్. అందులో ఎంప్లాయీస్ కూడా ఉన్నారు. ఇందులో ఎంప్లాయీస్‌కి సెక్యూరిటీ ఏమిటి? ఒక యూనివర్శిటీ పెట్టుకున్నారు. వాళ్లకి నచ్చితే ఎంప్లాయిస్‌ని ఉంచుతారు లేకపోతే తీసేస్తారు. What is the security for the

employees? దానిమీద కూడా కొంత చర్చ పెట్టి, ఎక్స్‌పర్ట్ కమిటీ, గవర్నమెంటు కలిసి ఈ అంశాలని చర్చించాల్సిన అవసరం ఉంది. చివరగా, సపోజ్ ఎప్పుడైనా యూనివర్శిటీ మూసివెయ్యాల్సి వస్తే అని ఉంది. In case of closing, who will hold the responsibility? గవర్నమెంటు అని ఇచ్చారు సార్. ఆ యూనివర్శిటీలు ఆఖరివరకూ జీవించాలి. అప్పటివరకూ ఫీజులు, ఇతరత్రా అంశాలు, ఫైనాన్షియల్ ఇష్యూస్, అడ్మినిస్ట్రేటివ్ ఇష్యూస్‌పై సెపరేట్‌గా ఆఫీసర్‌ను వెయ్యాలని చెప్పారు. కానీ అసలు క్లోజ్ చెయ్యడానికి రీజన్స్ ఏమిటీ? What is the responsibility of the particular body? వీటన్నిటి మీద క్లియర్‌గా మంత్రిగారు ఆలోచన చేసి, ఈ అమెండ్‌మెంట్స్ మీద అవసరమనుకుంటే ఒక కమిటీ వేసి, కొద్దిగా ఆలస్యమైనా సరే వీటన్నిటిని పరిశీలించి చూడమని కోరుతున్నాను. నేను ఈ బిల్లుని ఖచ్చితంగా సమర్థిస్తున్నాను సార్. ఎందుకు సమర్థిస్తున్నానంటే, పది రోజులు పాటు నేను అన్నామలై యూనివర్శిటీలో ఉన్నాను. అది చాలా సిస్టమ్యాటిక్‌గా జరుగుతోంది. అలా సిస్టమ్యాటిక్‌గా జరగడానికి కావలసిన better educational facilities ఆంధ్రప్రదేశ్‌లో కూడా రావాలంటే, ఈ బిల్లుని మనస్ఫూర్తిగా సమర్థిస్తూ నేను చెప్పిన అంశాల పట్ల ప్రభుత్వం కొంచెం careful గా ఉండాలి. In the interest of the common man, in the interest of the socially deprived classes, in the interest of the employees, in the interest of the society, జాగ్రత్తలు తీసుకోవల్సిన అవసరం ఉందని నేను భావిస్తూ మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను సార్. నమస్కారం.

మిస్టర్ స్పీకర్: సత్యనారాయణగారూ.....

శ్రీ ఆకుల సత్యనారాయణ (రాజమండ్రి నగరం): అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఏదైతే ఈరోజు రాష్ట్ర అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం తీసుకువస్తున్న రాష్ట్ర నాలెడ్జ్ హబ్ కింద ఈ రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఈ సభలో తీసుకొస్తున్న ఈ బిల్లు గురించి చెప్పాలంటే అధ్యక్షా, with a pinch of salt, I learned ప్రతీది ప్రైవేటు వాళ్లు బాగా చేస్తారు, గవర్నమెంటు వాళ్లు బాగా చెయ్యరు అన్న సంకేతాలను మనం బయటికి పంపుతున్నట్లుగా కనపడుతోంది. గతంలో విద్య అనేది ఒక స్టేట్ సబ్జెక్ట్. స్టేట్ responsibility. గతంలో జెడ్.పి. స్కూల్స్ ఉండేవి. క్వాలిఫైడ్ టీచర్స్ ఉండేవారు. ఈరోజుకి కూడా గవర్నమెంటు స్కూల్స్‌లో ఉన్న టీచర్స్ are more qualified than the people who are working in a private college. I certainly say, at least 95% people are more qualified than the people who are working in the private sector. ప్రైవేటు వాళ్తైతే బాగా చేస్తారు, గవర్నమెంటు సరిగ్గా చెయ్యదు అనే సంకేతాలని ఎందుకు పంపుతున్నారని అడుగుతున్నాను. ఎందుకంటే, నాకన్నా ముందు మాట్లాడిన సభ్యులు శ్రావణ్‌కుమార్‌గారి యొక్క ఆలోచన ప్రకారం కంట్రోల్ పెట్టినంత మాత్రాన కలిగే ప్రయోజమేదీ ఉండదు. మనం చెయ్యగలిగితే ఆల్‌రెడీ ఉన్న యూనివర్శిటీలని ఈరోజు ఉన్న స్థాయి నుంచి మరింత మంచి స్థాయికి తీసుకువెళ్లే అవకాశముంది. కానీ, అది వదిలేస్తున్నాం మనం. సమాజంలో ఈరోజు

ఫీజులు కట్టలేని పరిస్థితి, స్కూల్ ఫీజులు కట్టలేని పరిస్థితి ఉన్నప్పుడు రేప్పొద్దున మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి, పేదవాడు ఏవిధంగా ఉన్నత విద్యవైపు చూడగలడు. ఈరోజు మామూలుగా గవర్నమెంటు సెక్టారలో ఉన్న ఫీజులే పెరుగుతున్నాయి. So, there is a resistance from the society. అలాగే ఏదైతే preventive steps, ఇందాక మిత్రులు శ్రావణ్‌కుమార్‌గారు చెప్పినట్లుగా డిస్టెన్స్ ఎడ్యుకేషన్లో జరిగే మోసాలు గతంలో చాలా చూశాం. మనదగ్గరే కాదు. యు.ఎస్.లో కూడా. ఈరోజు పేపర్ న్యూస్ చూశాం మనం. ఎయిర్ ఇండియా వాళ్లు, ఆ యూనివర్శిటీకి recognition లేదు, సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు మీరు అక్కడికి వెళ్లొద్దని కొంతమంది మన తెలుగు స్టూడెంట్స్‌ని ఆపారు. ఈరోజు పేపర్లో వచ్చింది. కాబట్టి, మనకున్న గవర్నమెంటు కాలేజెస్ మీద, గవర్నమెంటు యూనివర్శిటీస్ మీద రెగ్యులేషన్ అనేది చేయలేనప్పుడు, ప్రైవేటు మీద ఏవిధంగా చెయ్యగలమని అడుగుతున్నాను. కాబట్టి, ఫీ స్ట్రక్చర్ కానీ, లేకపోతే పర్మిషన్ ఇచ్చేటప్పుడు ఎవరికిస్తున్నామని చూసుకోవలసిన ఆవశ్యకత చాలా ఉంది.

6.30pm

ఎందుకంటే, గతంలో మనకున్న అనుభవం ప్రకారం ఇంజనీరింగ్ కాలేజీలు ఎవరెవరు పెట్టారో, ఏవిధంగా పాడైనాయో, ఏవిధంగా ఈ రాష్ట్రంలో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్ అంటే విలువ ఏవిధంగా పతనం చెందిందో మీకు కూడా తెలుసు. కాబట్టి విలువలు పెరిగే విధంగా ఎడ్యుకేషన్ క్వాలిటీ పెరిగే విధంగా appropriate ఎడ్యుకేషన్ ఉండాలనేది నా ఉద్దేశం. మన రాష్ట్రానికి, మన దేశానికి కావలసినదేంటి అనేది పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలి. ఎందుకంటే, ప్రైవేటు వ్యక్తి డబ్బు పెట్టుబడి పెట్టాడు అంటే దానికి లాభం ఆశించకుండా చేసే విధానం అనేది ఎప్పుడూ వుండదు. కాబట్టి ఇదికూడా దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారు ఏవిధంగా చేస్తే నిజంగా నాలెడ్జ్ హబ్ వస్తుందో ఆలోచించవలసిన అవసరం ఉందని మీకు చెబుతున్నాను. తరువాత ఈ ప్రైవేటు యూనివర్స్‌టీలకు గవర్నమెంట్ భూములుగానీ, land acquisition చేసిన భూములు గానీ ఇచ్చే పద్ధతిని పూర్తిగా మానుకోవాలి, let them acquire land from the people మార్కెట్‌లో ఎంతకు దొరికితే అంతకు కొనుక్కొని వారిని establish చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ः మినిస్టర్ గారూ.

శ్రీ గంటా శ్రీనివాస రావుः అధ్యక్షా, ఈరోజు హౌస్‌లో ప్రతిపక్షం లేకపోయినప్పటికీ ఈ బిల్లుకు సంబంధించి దాదాపు ఎనిమిది మంది సభ్యులు రాధాకృష్ణగారు, విష్ణుకుమార్ రాజు గారు, అనిత గారు, జవహర్ గారు, సూర్యారావు గారు, పితానిగారు, శ్రావణ్ గారు చివరిగా సత్యనారాయణ గారు, చాలా డీటేల్డ్‌గా, చాలా concerned గా చాలా సజెషన్స్ చెప్పారు. కొన్ని alarming ఇష్యూస్ కూడా చెప్పారు. అయితే ఒక్కసారి ఈ బిల్లు డ్రాఫ్ట్ చేసే ముందు కూడా దీనిని లైట్‌గా తీసుకోకుండా, ఇవన్ని ఇష్యూస్‌ని దృష్టిలో పెట్టుకొని పద్మభూషణ్ డా.

పల్లెరామారావు గారు ఎవరయితే ఉన్నారో, ఆయనతో పాటు ఒక ఐదుగురు experts తో కలిపి ఒక కమిటీ constitute చేసి, 'ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లును తేవాలనుకుంటుంది. దేశంలో 22 రాష్ట్రాల్లో ప్రైవేట్ యూనివర్సిటీలు ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో success అయ్యాయి. చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో misfire అయ్యి చెడ్డ పేరు వచ్చింది. ఇవన్నీ కూడా దృష్టిలో పెట్టుకొని స్టడీ చేయండీ. అన్ని రాష్ట్రాలు కూడా విజిట్ చేయండీ. మన రాష్ట్రంలో తెచ్చే ఈ ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు ఒక మోడల్ బిల్లుగా ఉండాలి' అని వాళ్లకు చెప్పాం. వాళ్లు ఆరు నెలలు extensive గా మొత్తం అన్ని రాష్ట్రాలు తిరిగి, అన్ని రాష్ట్రాల్లో ఉన్న మెరిట్స్, డీమెరిట్స్ స్టడీ చేసి వాళ్లు ఒక డ్రాఫ్ట్ బిల్లును తయారు చేశారు. ఆ డ్రాఫ్ట్ బిల్లును as it is గా కేబినేట్‌లో approve చేసి, అసెంబ్లీలో పెట్టాం. మొదటిసారి ఆ డ్రాఫ్ట్ బిల్లును కేబినేట్‌కు చూపించిన తరువాత, పబ్లిక్ డొమైన్‌లో ఒకనెల ఉంచాం. ఇట్లా ఆంధ్రప్రదేశ్ డ్రాఫ్ట్ బిల్లు వస్తుంది. దీంట్లో ఉన్న salient features ఇవి. పబ్లిక్‌లో డొమైన్‌లో ఉంచి, దీని మీద feedback ఇవ్వమని ఒకనెల ఉంచాం. దాంట్లో Number of suggestions వస్తాయని expect చేశాం, అయితే ఐదు valid advices పంపించారు. అవి మళ్లీ కమిటీతో కూర్చొని మాట్లాడి, వాటిలో మళ్లీ ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. దానితోబాటు Ex-vice chancellors ఏవరైతే ఉన్నారో వాళ్లతో రెండు, మూడు దఫాలు interactions చేశాం. అలాగే టీచర్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలతో కూడా మాట్లాడాం.

ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు తెస్తున్నాం. దీనికి ఏవిధంగా precautions తీసుకోవాలి, ఏమేమి modifications చేయాలి అన్న వాటికి సంబంధించి వాళ్లతో డైరెక్టుగా feedback తీసుకున్నాం. ఇవన్నీ చేసిన తరువాత మళ్లీ కేబినేట్ పెట్టినప్పుడు ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు వచ్చే ముందే పబ్లిక్‌లో ఒక impression వస్తోంది. ప్రైవేట్ యూనివర్సిటీలు మీరు allow చేసి, ఉన్న గవర్నమెంట్ యూనివర్సిటీలను weaken చేస్తారు, వాటిని kill చేయడం కోసమే ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు వస్తుందనే impression పబ్లిక్‌లోకి వెళ్తోంది. Before approving private University Bill కంటే ముందుగానే కేబినేట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని యూనివర్సిటీలకి సంబంధించి ఖాళీగా ఉన్న పోస్టులను ఇమ్మీడియట్‌గా శాంక్షన్ చేస్తూ, వాళ్లకు అప్రూవ్ చేశాం. అలాగే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్‌కి సంబంధించి 353కోట్లరూపాయలు అన్ని యూనివర్సిటీలకు కూడా ఇచ్చి దానిని కూడా అప్రూవ్ చేసి, ఉన్న యూనివర్సిటీలకు handover చేస్తూ వాటిని strengthen చేయాలనీ, మొదట ఆ message ని confirm చేసుకున్న తర్వాతే, ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు accept చేయాలని కూడా ఆరోజు కేబినేట్‌లో ఫైనాన్స్ మినిస్టర్ కూడా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఉన్న యూనివర్సిటీని strengthen చేస్తూ, దానికి కావలసిన సపోర్టు ఇస్తూ, ఆ తర్వాతే ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు allow చేయాలని కూడా ఒక నిర్ణయం తీసుకున్నాం. అందులో విష్ణుకుమార్ గారి దగ్గర్నుంచి శ్రావణ్ కుమార్ గారు, అందరూ కూడా రకరకాల ఇష్యూస్ చాలా concerned గా చెప్పారు. వీటన్నింటిలో ముఖ్యంగా ఫీజెస్‌కు సంబంధించి ఇష్యూ ఉంది. దాంట్లో ఫైనాన్స్ మినిస్టర్ గారు చాలా క్లియర్‌గా, క్యాటగారికల్‌గా ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు

ఎవరైతే economically weaker sections ఉన్నారో అటువంటి వాళ్లకు సంబంధించి ఈ institutes లో సీట్స్ వచ్చినప్పుడు, జనరల్‌గా మామూలు institutes కంటే లో ఫీజులు ఎక్కువ ఉంటాయి కాబట్టి, గవర్నమెంట్ తరపున సపోర్టు చేద్దామని, అందుకు ప్రస్తుతమున్న కార్పొరేషన్స్ నుంచి గానీ, వేరే ఏదో ఒక మార్గం చూసి, వాళ్లకు సపోర్టు చేద్దామని చెప్పడం జరిగింది. అలాగే శ్రీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీతోపాటు, ఓపెన్ యూనివర్సిటీ కూడా చెప్పారు. దానికి సంబంధించి కూడా ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచిస్తుంది. రీ-ఆర్గనైజేషన్‌లో వచ్చిన ఇబ్బందుల్లో రెండు యూనివర్సిటీలకు సంబంధించిన కొన్ని సమస్యలు వచ్చాయి. పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి సంబంధించి నిన్న బుచ్చయ్య చౌదరిగారి క్వశ్చన్ ఉంది. దానికి సమాధానం కూడా మేము ప్రిపేర్ అయ్యి వచ్చాం. కానీ, అనుకోకుండా సభ వాయిదా పడటం వలన చెప్పలేకపోయాం. అవకాశం వచ్చింది కాబట్టి చెబుతున్నాను. శ్రీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి సంబంధించి ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉంది. ఎందుకంటే, అది స్వర్గీయ అన్న ఎన్టీ రామారావుగారి మానసపుత్రిక. భావోద్వేగాలతో కూడిన యూనివర్సిటీ అది. ముఖ్యంగా సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలకు సంబంధించిన యూనివర్సిటీ కాబట్టి దానిని at any cost, protect చేయవలసిన అవసరముంది. రాజమండ్రిలోనే త్వరలోనే ఆ యూనివర్సిటీని full-fledged గా ప్రారంభించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. దానికి కావలసిన procedures అన్ని follow అవుతున్నాం. అయితే తెలంగాణా ప్రభుత్వంతో కొంత dispute నడుస్తుంది. కాబట్టి దానిని settle చేసుకోవడం కోసం కొంత ఇబ్బంది కలిగింది. అప్పటిదాకా ఉద్యోగులు జీతాలు లేక ఇబ్బంది పడ్డారు. ఇక్కడికి వచ్చే ముందు కూడా సెక్రటరీలతో మాట్లాడి ఆల్‌రెడీ మనం బడ్జెట్ రిలీజ్ చేసినా కూడా, వాళ్లు technical reasons కారణంగా పెట్టి, మీ Registrar కి డబ్బులు ఇచ్చారు కాబట్టి, మేము జీతాలు ఇవ్వము అని, గవర్నమెంట్‌కు ఇవ్వండి అని query చేశారు. వాళ్లే ముందు గవర్నమెంట్‌కు గానీ, రిజిస్ట్రరర్‌గానీ డబ్బులు పంపించమని చెబితే బాగుండేది. కానీ, Registrar ఇచ్చినా... కాదు, గవర్నమెంట్‌కు ఇవ్వాలి... అని ఇష్యూ చేస్తే దానికి కూడా మేము లీగల్‌గా మాట్లాడి ఎలా చేయాలో ఆలోచిస్తున్నాం. తప్పకుండా అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీల గురించి గవర్నమెంట్ సీరియస్ గానే ఆలోచిస్తుంది. దానితోపాటు ముఖ్యంగా రూరల్ ఏరియాల్లో కూడా ఈ institutes పెడితే బాగుంటుందని అనిత గారు మరియు కొంతమంది సభ్యులు సజెషన్స్ ఇచ్చారు. తప్పకుండా ప్రభుత్వం కూడా 13 జిల్లాల్లో equal development, equalopportunity అన్న భావనతో ఒకొక్క జిల్లాకు ఒకొక్క రకమైన institutes గానీ పరిశ్రమలు ప్రతిపాదనలు చేస్తూ వచ్చారు. తప్పకుండా ఇందులో కొన్ని యూనివర్సిటీలు రూరల్ ఏరియాలోనే ప్రపోజ్ చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే సబ్బవరం లాంటి ఏరియాలో లా యూనివర్సిటీ, మారిటైమ్ యూనివర్సిటీ లాంటివి వస్తూ ఉన్నాయి. మిగతావి కూడా ఈ రూరల్ ఏరియాలకు ప్రయారిటీ ఇవ్వడానికి కొన్ని తప్పకుండా ప్రయత్నం చేస్తాం. దీనితోపాటు శ్రావణ్‌గారు మాట్లాడుతూ ఈ expansion కి సంబంధించి గానీ, ఈ distance education కి సంబంధించి కొన్ని సజెషన్స్ చేశారు.

తప్పకుండా దానిని ఆలోచించి ఎలా చేయాలో కూడా నిర్ణయం తీసుకుంటాం. అలాగే ఆకుల సత్యనారయణ గారు మాట్లాడుతూ appropriate education గురించి చెప్పారు. దానిని కూడా కన్సిడర్ చేయాల్సిన అవసరం ఉంది. వీటన్నింటితోపాటు సభ్యులు విష్ణుకుమార్ రాజుగారు మాట్లాడుతూ దీని regularization ఎవరో J.V.(Joint Venture) పెట్టుకొని లేదా ఫారిన్ యూనివర్సిటీ పేరు చెప్పి నేను ఒకశాతం షేరు పెట్టుకుంటాను నాకు యూనివర్సిటీ ఇస్తారా లాంటి డౌట్స్ వ్యక్తం చేశారు. దీనికి సంబంధించి చంద్రబాబునాయుడు గారు ఈ ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లు పెట్టేటప్పుడు చాలా categorical గా, క్లిస్టర్ క్లియర్‌గా ఒక విషయం స్పష్టం చేశారు. ఏవైతే ప్రైవేట్ యూనివర్సిటీ బిల్లులు తెస్తున్నామో, just మనం ప్రైవేట్ యూనివర్సిటీలు ఆంధ్రప్రదేశ్‌లో establish చేయడానికి facilitate చేస్తూ ఒక బిల్లును తెస్తూ ఉన్నాం. But ఇక్కడ ఎటువంటి యూనివర్సిటీలు రావాలి, ఏవిధంగా standards ఉండాలి, ఇవన్నీ కూడా ఎక్కడా కూడా compromise కాకుండా World Class Universities, Global best Universities, ఎవరైతే ఎడ్యుకేషన్ పరంగా highest standards అటువంటి institutes తప్ప మామూలు దానిపై యూనివర్సిటీలు పెట్టుకుంటానంటే, ఎట్టిపరిస్థితిలో allow చేసే ప్రసక్తే లేదు. అందుకే దీనికి Expert Committee, screening committee పెట్టుకున్నామో, అది regulatory committee గా కూడా పనిచేస్తోంది. Time to time ఖచ్చితంగా, ఆ ఇచ్చిన profile ఖచ్చితంగా examine చేసి, వాళ్లకు ఆ financial soundness వెయ్యి, లక్షరూపాయలు గురించి కాదు. తప్పకుండా వాళ్లకు World Class Institute పెట్టగలిగే సామర్థ్యం ఉందా, వాళ్లకు ఆ అనుభవం ఉందా ఇటువంటివి అన్నీ దృష్టిలో పెట్టుకొని వాటిని allow చేస్తాం తప్ప compromise కాదలచుకోలేదు. ఖచ్చితంగా ఒక నాలెజ్డ్ స్టేట్‌గా, ఎడ్యుకేషనల్ హబ్‌గా తయారు చేస్తాం. దానికి కావాలంటే మనకున్న యూనివర్సిటీలు ఇటువంటి వరల్డ్ క్లాస్ యూనివర్సిటీలతో compete చేయాలి. వాళ్లకు handover చేయాల్సిన అవసరం మనకి ఉంది. అది తప్పకుండా చేస్తాం. ఆల్‌ఇండియా లెవల్‌లో చూసుకున్నప్పుడు, ఈరోజు వరల్డ్ టాప్ యూనివర్సిటీలతో మన ర్యాకింగ్ చూస్తే 200లోపు ఒక్క యూనివర్సిటీ కూడా లేదు. Definite గా రాబోయే రోజులు ఆంధ్రప్రదేశ్ నుంచి at least ఒకటి, రెండు యూనివర్సిటీలు టాప్ 20లోనో, టాప్ 50లోనో వరల్డ్ క్లాస్ institutes లో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి. ముఖ్యమంత్రిగారు especially ఎడ్యుకేషన్ అంటే ఎమోషనల్‌గా ఫీల్ అవుతూ ఉన్నారు. ఎందుకంటే ఎడ్యుకేషన్ ఒక్కటే ఈ సొసైటీని మార్చగలదనే, ప్రగాఢంగా నమ్మే వ్యక్తి కాబట్టి, ఇంత highest priority ఇస్తూ ఉన్నారు. గతంలో ఎప్పుడు కూడా 10శాతం బడ్జెట్ పెంచలేని పరిస్థితి నుంచి మొదటిసారిగా ఎడ్యుకేషన్ బడ్జెట్ చూస్తే 16 శాతం ఇస్తున్నాం. Deficit బడ్జెట్‌లో కూడా ఫైనాన్స్ మినిస్టర్ అందరూ కలిపి 17వేల కోట్ల రూపాయలు ఎడ్యుకేషన్‌కు కేటాయిస్తున్నారు. ఇంత కేటాయించినా కూడా ప్రైవేట్ వాళ్లతో compete చేయాల్సి వస్తుంది. రాబోయే రోజుల్లో తప్పకుండా ఆంధ్రప్రదేశ్‌ని ఒక ఎడ్యుకేషనల్ హబ్‌గా చేయడం కోసం ఈ బిల్లు ఉపయోగపడుతుందని, దీనికి అందరూ మనస్ఫూర్తిగా సమర్థించాలని కోరుకుంటూ, దీనికి సంబంధించి ఇంకా ఏవైనా సజెషన్స్, గైడెన్స్ ఉన్నా

తప్పకుండా, ఈ Experts Committee constitute చేసేటప్పుడు మీ అందరి opinions, తీసుకుంటామని తప్పకుండా మనందరం కలిసి రాష్ట్రాన్ని ఒక నాలెడ్జ్ స్టేట్‌గా చెద్దామని మీ అందరికి మనవి చేస్తున్నాను.

MR. SPEAKER: Any supplementary please.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు : అధ్యక్షా, ఒక్క నిమిషం. మన అదృష్టం కొద్ది, విద్యావేత్త ఎన్నో వేల మందికి విద్యని ప్రసాదిస్తున్న మా మంత్రివర్యులు నారాయణగారు ఉన్నారు. వారి సజెషన్స్ కూడా తీసుకోవాల్సిన అవసరం ఉంది. దయచేసి వారి సజెషన్స్, Actual గా ఉన్న వారిందరిలో కూడా అనుభవాలను అన్ని క్రోడికరించి వారి సజెషన్స్ మనం తప్పకుండా తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సా. 6.40

నాకైతే రూల్ పొజిషన్ తెలియదు. ఒక మంత్రి గారికి సంబంధించిన బిల్లు మీద ఇంకొక మంత్రి గారు సజెషన్ ఇవ్వొచ్చో లేదో అన్నదాని గురించి నాకు తెలియదు. దయచేసి గౌరవ మంత్రివర్యులు (శ్రీ పి.నారాయణ) కూడా సజెషన్ ఇవ్వాలని కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 be taken into consideration".

(Pause)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to clauses 2 to 46 , Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

CLAUSES 2 to 46, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: The question is:

"That Clauses 2 to 46 , Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clauses 2 to 46, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: Now, I shall request the Minster for Human Resources Development to move the Motion for passing the Bill.

SRI GANTA SRINIVASA RAO, (Minister for Human Resources and Deveopment) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 be passed".

MR. SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Private Universities (Establishment and Regulation) Bill, 2015 be passed".

(Pause)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER : Now, I request the Deputy Chief Minister (Home) to introduce Andhra Pradesh Money Lenders Bill, 2015.

SRI CHINNA RAJAPPA (Deputy Chief Minister for Home) Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Money Lenders Bill, 2015".

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Infrastructure Development Enabling (Amendment) Bill, 2015".

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప (పెద్దాపురం)ః అధ్యక్షా, సెక్షన్ సి లో లైసన్సింగ్ అథారిటీ ప్రభుత్వాధికారి కాని ఇతరులు కాని అని ఉన్నది. ఈ మార్పు ద్వారా ప్రభుత్వ ఉద్యోగి మాత్రమే

లైసన్సిచ్చే అథారిటీ అని నిర్ణయించవచ్చును. అలాగే సెక్షన్4 (4) లో లైసన్స్ ఇచ్చే అధికారి 30 రోజుల లోపు లైసన్స్ ఇవ్వాలి. లేదా తిరస్కరించినట్లుగా సంబంధిత వ్యక్తికి తెలియజెయ్యాలి. 30 రోజుల లోపు తెలియజెయ్యకపోతే లైసన్స్ మంజూరు చేసినట్లు భావించవచ్చును. సిఆర్‌టికి వ్యతిరేకంగా ఉంది గనుక సెక్షన్ 13లోని ప్రొవిజోను తొలగించడమైంది. అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాష్ట్రంలోని వడ్డీవ్యాపారులను నియంత్రించుటకు ఎలాంటి చట్టాలూ చేయలేదు. అందుకు ప్రభుత్వం కొత్త చట్టం చేయాలని నిర్ణయించింది.

ప్రధానాంశాలుః

వడ్డీ వ్యాపారం చేయాలంటే విధిగా సంబంధిత అధికారి నుండి లైసన్స్ పొందాలి. అందుకు తగిన ఫీజు చెల్లించవలెను. మోసం చేసినట్లు కాని ఉద్దేశపూర్వకంగా కాని వ్యాపారం చేసినట్ల యితే లైసన్స్ నిరాకరించవచ్చును. ప్రతివడ్డీ వ్యాపారి తన దుకాణం ముందు తన పేరు మరియు వడ్డీ గురించిన సమాచారం పొందుపరచవలెను. అకౌంట్ పుస్తకాలు నిర్వహించవలెను. ఎప్పుడైనా సబ్ ఇన్స్పెక్టర్లు లేదా తహసీల్దార్లు తనిఖీ చేసినప్పుడు సహకరించాలి. ప్రతి సంవత్సరం అకౌంట్లను ఛార్టర్డ్ అకౌంటెంట్‌చే ఆడిట్ చేయించవలెను. అధివడ్డీని వసూలు చేసిన వారికి మూడు సంవత్సరాలవరకు జైలుశిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించవచ్చును. వడ్డీవ్యాపారాన్ని అవకాశంగా తీసుకొని మహిళల పట్ల లైంగిక వేధింపులు చేసినట్లయితే వారిని విచారించేందుకు ఒక ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేయడం జరిగింది. కనుక ఈ బిల్లును కన్సిడర్ చేయవలసిందిగా సభ్యులదరినీ కోరుతున్నాను.

శ్రీ గద్దె రామ్మోహన్ (విజయవాడ తూర్పు)ః స్పీకర్ సర్, గత వారం రోజులుగా మన ఆంధ్ర రాష్ట్రంలో కాల్ మనీ పేరు మీద ప్రకంపనాలు కలుగుతున్నాయి. శాసన సభలో కూడా మూడు రోజుల పాటు దాని మీదే అనేక విషయాలు మాట్లాడుకోవటం జరిగింది. నేను విజయవాడలో గత 40 సంవత్సరాలుగా నివాసముంటున్నాను. కాల్ మనీ అనేది విజయవాడలోనే కాదు భారతదేశంలోని అన్ని పట్టణాల్లో సెమీ అర్బన్ ప్రాంతాల్లో ఉంది. కాల్ మనీ అనేది చిన్న చిన్న వ్యాపారుల మధ్య జరుగుతన్నది. ప్రత్యేకించి హాకర్స్ అంటే బళ్ల మీద కూరగాయలు, పళ్లు తదితర వస్తువులమ్మే వ్యాపారం చేసేవాళ్లు, బడ్డీకొట్లు నిర్వహించే చిరువ్యాపారులు కాల్‌మనీని ఎక్కువగా తీసుకోవడం జరుగుతున్నది. ఇచ్చేవాడు కూడా పెద్ద జమీందారేమీ కాదు. ఏవో చిన్న చిన్న అమౌంట్లు పెట్టుకొని రోజూ ఉదయాన్నే చిన్న చిన్న వ్యాపారాలు చేసే వారికి రూ.900/-లివ్వటం, సాయంత్రానికి వారి దగ్గర్నుంచి రూ.1000/-లు తీసుకోవటం జరుగుతుంది.థియరిటికల్‌గా చూస్తే కొన్నివేల రూపాయల వడ్డీ టర్నోవర్ అవుతుంది. అయినా నిజంగా జరిగేది చూస్తే చిన్న వ్యాపారి రూ900/-లు తీసుకొని దానితో రూ. వెయ్యి నుండి పన్నెండు, పదమూడు వందల వరకు సంపాదించుకుంటాడు కాబట్టి దానినుండి వెయ్యి రూపాయలు చెల్లించడానికి వాళ్లకు పెద్దగా ఇబ్బంది ఉండదు. ఇది సర్వసాధారణంగా

జరుగుతున్న విషయమే. కాకపోతే ఈమధ్య కొద్దిగా నైతిక విలువలు తగ్గిపోయిన పరిస్థితుల్లో మనం ఇక్కడ మాటల రూపంలో చెప్పలేని సంఘటనలుకూడా జరుగుతున్న పరిస్థితిని చూస్తున్నాం. ఆ అంశాలిక్కడ చర్చకు రావడం మనం చూస్తున్నాం. అదృష్టవశాత్తూ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడిగారి నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం హాకర్స్ కోసం ముద్రా లోన్స్ పేరుతో అప్పులివ్వడానికి బ్యాంకులకు టార్గెట్లు కూడా నిర్ణయించిన నేపధ్యంలో చిన్న చిన్న వ్యాపారులు ఈ కాల్‌మనీ బారిన పడకుండా కొంతవరకు ఆపగలిగే పరిస్థితి వచ్చింది.

పేదలకు రుణాల మంజూరు విషయంలో వాళ్లు ప్రైవేటు వ్యక్తుల/వ్యాపారుల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడకుండా ఉండేందుకుగాను ప్రభుత్వ బ్యాంకులు లేదా ఇతర ఆర్థిక సంస్థలు వాళ్లకు రుణాలను విరివిగా ఇప్పించేందుకు అవసరమైన స్కీమ్స్ అమలు చేయడంలో కాని, రుణాల మంజూరుకు సంబంధించిన నియమనిబంధనలు సులభతరం చేయడంలో కాని ప్రభుత్వాల బాధ్యత ఎక్కువగా ఉంటుంది. ప్రత్యేకించి ఇవ్వాళ ముద్రా లోన్ల పేరుతో ఎలాంటి సెక్యూరిటీ లేకుండానే రూ.50 వేల వరకు ఇచ్చే స్కీమ్ కాని, అలాగే కిశోర పేరుతో రెండు లక్షల నుండి పది లక్షల వరకు ఎలాంటి సెక్యూరిటీ లేకుండా, పెద్దగా ఎప్రైజల్ లేకుండా ఇచ్చే స్కీమ్ కాని ఉన్నాయి. ఇలాంటి వాటిని అటు కేంద్ర ప్రభుత్వం కాని ఇటు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్‌కరేజ్ చేస్తూండడం వల్ల అనేక పేద, మధ్య తరగతి వాళ్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ తమ వ్యాపారాలు చేసుకునే అవకాశముంటుంది. కాబట్టి ప్రభుత్వాలు నిబంధనలను సడలించడంతో పాటు అలాంటి రుణాలిప్పించటానికి ఎన్‌కరేజ్ చేయాల్సిన అవసరముంది. గ్రామీణ ప్రాంతాలలో అనాది కాలం నుండి అంటే భూమి పుట్టినదగ్గర్నుంచి రైత్వారీ వడ్డీలపేరుతో మాబోటి వారు కూడా ఊళ్లోని షావుకారు దగ్గరకెళ్లి రెండు రూపాయల వడ్డీతో వంద రూపాయల బాండు పేపర్ మీద నోటులు రాసి అప్పులు తెచ్చుకున్న కారణంగా చదువుకొని ఈస్థితికి రావడం జరిగింది. ఈ బిల్లు వల్ల అలాంటి వాటిని కూడా నియంత్రించే పరిస్థితి వస్తుంది. దానివల్ల గ్రామీణ ప్రాంతాలలోని వారికి ఇబ్బందులొచ్చే పరిస్థితులున్నాయి. అలాంటి వాళ్లు లైసన్స్ కోసం అప్లైచేసి లైసన్స్ తీసుకోవాలంటే గ్రామీణ ప్రాంతాలలో చాలా ఇబ్బందులొస్తాయి కాబట్టి సిస్టాన్ని డెవలప్ చేయడానికి లేదా ఆర్గనైజ్డ్‌గా తీసుకురావడానికి దీనిపై మరొకసారి ఆలోచించాల్సిన అవసరముందని నేను అనుకుంటున్నాను.

ఎలాంటి పర్మిషన్లు లైసన్స్ లేకుండా ప్రామిసరీ నోట్ల ద్వారా రుణాలిస్తున్నారు. కోర్టుల్లో ఏవైనా డిస్‌ప్యూట్స్ వస్తే కూడా పర్మిషన్ల గురించి లైసన్స్‌ల గురించి పట్టించుకోకుండా తీర్పులిస్తున్నారు. దీనిపై కూడా కన్‌ఫ్యూజన్ ఉంది. ఇప్పుడు తీసుకొస్తున్న సవరణ ప్రకారం గ్రామీణ ప్రాంతాలలో చిన్న చిన్న వడ్డీవ్యాపారాలుంటారు. అధికవడ్డీ అంటే ఎంత? దానికి లిమిట్ ఏమిటి?రూపాయా, రెండు రూపాయలా లేక మూడు రూపాయలా? గతంలో రెండు రూపాయలంటే సాధారణ వడ్డీగానే ఉండేది. ప్రస్తుతం ల్యాండ్ వాల్యూ పెరగటం వల్ల మూడు రూపాయల వడ్డీ అనేది గ్రామీణ ప్రాంతాలలో నడుస్తోంది. వీటి మీద కూడా క్లారిటీ ఇచ్చి గ్రామీణ

ప్రాంతాలలో కూడా అవేర్‌నెస్ క్రియేట్ చేయవలసిన అవసర ముంది. ఈ మధ్య కాల్‌మనీ పేరుతో రాష్ట్రమంతటా దాడులు జరుగుతున్న నేపథ్యంలో దీనిని అవకాశంగా తీసుకొని అధిక వడ్డీ లేకపోయినా అధికవడ్డీ ఉందని కేసులు పెట్టడం లాంటివి జరుగుతున్నవి చూస్తే ప్రస్తుత మున్న సిస్టం డిస్టర్బ్ అయినందువల్ల ఫైనాన్సింగ్ సిస్టమంతా ఈ పది రోజుల్లో విలవిలలా డుతున్న పరిస్థితి ఉంది. దీని వల్ల కొందరు చెడ్డవారికి న్యాయం జరిగింది. కొందరు మంచివా రికి అన్యాయం జరిగింది. కాబట్టి దానిని దృష్టిలో పెట్టుకొని చట్టాన్ని సవరించాల్సిన అవసర ముంది.

సా.6.50

ఇపుడు ప్రవేశపెట్టిన బిల్లులో సమగ్రంగా కరెక్ట్‌గా ప్రతి సామాన్యుడికి తెలిసే విధంగా ఏవిధమైన చర్యలు తీసుకోవాలో అవి తీసుకోవాలని కోరుతున్నాను. ఈ బిల్లు కొంచెం వేగ్‌గా ఉన్నట్లు భావిస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో సామాన్యులు తీసుకొనే వడ్డీలకు ఇది వర్తిస్తుందా? గ్రామీణ ప్రాంతాలలో పిల్లల చదువులకు, ఇల్లు కట్టుకోవడానికి, వ్యవసాయ అవసరాలకు రుణాలు తీసుకొనే అలవాటు ఉంది. దాని మీద సమగ్రంగా మంత్రిగారు ఆలోచించి వివరణ ఇవ్వాల్సిందిగా మీద్వారా కోరుకుంటున్నాను. ఈ బిల్లును మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నానని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస)ః అధ్యక్షా, నమస్కారం. ఈ రోజు ఈ సభలో మనీ లెండింగ్ బిల్లు తీసుకురావడానికి చాలా నేపథ్యం ఉంది. అయితే ఆ నేపథ్యం చూస్తే ఎపుడైతే ప్రభుత్వ ఆర్థిక సంస్థలు అనగా బ్యాంకులు రుణాలు అందించడంలో ఫెయిల్ అయ్యాయో ఆపుడే ఈ మనీ లెండింగ్ వ్యవస్థ బయటికి వచ్చింది. ఇది అంతా విజయవాడలో కాల్ మనీ వ్యవహారానికి సంబంధించింది కాదు. గత 30, 40 సంవత్సరాల నుంచి చరిత్ర చూసినపుడు వడ్డీలకు ఇచ్చే వ్యాపారం ఎప్పటినుంచో ఉంది. అయితే దీనికి ఇపుడు ఈరోజు చట్టంలో ఇటీవల విజయవాడ నగరంలో ఒక సంఘటన జరిగితే రాష్ట్రం మొత్తం మీద ముఖ్యమంత్రిగారు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఆ వ్యవహారాలను అరికట్టాలని ఆలోచన చేసి పోలీసు వ్యవస్థకు అప్పజెబితే ఇందులో సామాన్యులను కూడా నిన్న జైలులో పెట్టి వారి మీద కేసులు బనాయించే పరిస్థితులు కల్పించాయి. ఈ చట్టంలో మీరు తహశీల్దారులను అలాగే పోలీసులు అని పొందుపరిచారు. పోలీసులను ఈ వ్యవహారంలో తొలగిస్తేనే సామాన్యులకు న్యాయం జరుగుతుంది తప్ప ఈ చట్టాన్ని పోలీసు యంత్రాంగం దుర్వినియోగం చేస్తే పరిస్థితి కూడా భవిష్యత్తులో ఉండవచ్చునని నా సూచన.

గౌరవ మంత్రిగారు ఈ విషయాన్ని ఒకసారి పరిశీలించాల్సిన అవసరముంది. ఈ రోజు ఇవన్నీ మనం చూస్తే గతంలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు గారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న రోజే ఈ రాష్ట్రంలో మైక్రోఫైనాన్స్ వ్యవస్థలు అపుడు 50శాతం,

100శాతం వడ్డీలకు ఇచ్చేవారు. ఆ వడ్డీలకు ఇచ్చే మొత్తం కూడా మైక్రోఫైనాన్స్ సంస్థలు బ్యాంకులనుంచి పొందేవి. మైక్రోఫైనాన్స్ సంస్థలు వడ్డీకి ఇచ్చిన మొత్తాన్ని రాబట్టుకోవడానికి రుణగ్రహీతలను వేధించి వారి ఇళ్లలో సామానులను అమ్మి, ఇళ్లనుంచి ఖాళీ చేయించి మహిళలను కించపరచే సంఘటనలు మనం కళ్లారా చూశాం. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాజశేఖరరెడ్డిగారి పరిపాలనా కాలంలోనే జరిగింది. ఈరోజున జగన్మోహన్‌రెడ్డిగారు నిన్న ఈ శాసనసభ ప్రారంభం నాటి నుంచి కాల్‌మనీ వ్యాపారం మీద దానిని అనుసరించి సెక్స్ రాకెట్ పైన ఈ సభలో చర్చించాలని గట్టిగా నేను వాదిస్తాను, పట్టుబడతానని, సభలో తేల్చుకుంటానని చెప్పిన పెద్ద మనిషి ఈరోజున ప్రభుత్వం వీటిని అరికట్టడానికి, అధిక వడ్డీ వసూలును అరికట్టడానికి, ప్రజలకు మేలు చేసే విధానంలో ముందు వెళ్లడంకోసం ప్రభుత్వం ఈరోజు సభా వ్యవహారాలలో ఈ చట్టాన్ని ప్రవేశపెడుతున్నామని ముందుగా చెప్పినా కూడా కేవలం ఏదో ఒక సాకుతో గౌరవ ప్రతిపక్ష నాయకులు ఈ సభలో ప్రస్తుత అంశాలపై గానీ, రాష్ట్ర సమస్యలపై గానీ చిత్తశుద్ధి లేకుండా మహిళా సభ్యురాలు శ్రీమతి రోజా గారిని సభ నుంచి సంవత్సర కాలంపాటు సస్పెండ్ చేశారు కాబట్టి అలా చేయడానికి చట్టంలో నిబంధన లేదని, వీలు కాదని చెబుతూ మా అంతట మేమే వాకౌట్ చేస్తున్నామని చెప్పి మనీ లెండింగ్ బిల్లు మీద చర్చించేటువంటి అవకాశం వినియోగించుకోలేదు. ఈ రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలమీద, సమస్యల మీద మాట్లాడవలసిన, స్పందించవలసిన బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకులుగా వ్యవహరించాలనే ఆలోచన లేకపోవడం చాలా దురదృష్టకరం. ఈ రోజున ఇటువంటి చట్టాన్ని తెచ్చేటపుడు వారు కూడా సభలో ఉండి ఉంటే ఇంకా సమగ్రమైన చట్టం రూపకల్పన చేయడానికి, భవిష్యత్తులో దీనివలన ప్రజలకు మంచి జరగడానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది కాబట్టి వారు కూడా సభలో ఉండి సూచనలు, సలహాలు ఇచ్చి ఉంటే వాటిని కూడా ప్రభుత్వం తీసుకొనేది. ఈ దశలో వారు సభలో లేకపోవడం బాగాలేదు. కేవలం ఒక సభ్యురాలి ప్రవర్తన వలన సస్పెండ్ చేస్తే ఆ సస్పెన్షన్ ఎత్తివేయాలనే అంశం మీద వాకౌట్ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు వారి పుట్టినరోజు కాబట్టి విందులు, వినోదాలు చేసుకోవడానికి బయటికి వెళ్లి సభలో మాకు అవకాశం కల్పించలేదు కాబట్టి వాకౌట్ చేశామని చెప్పడం చాలా విడ్డూరంగా ఉంది. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాం నుంచి రాష్ట్రంలో మైక్రోఫైనాన్స్ సంస్థలను అప్పటి ప్రభుత్వం అరికట్టలేకపోయింది. అపుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబునాయుడుగారు పిలిస్తే రాష్ట్రంలోని మహిళలు ఆయన మాటలు విశ్వసించారు. అపుడు ప్రభుత్వం మీద వత్తిడి తీసుకొచ్చి ఎవరైతే అధిక వడ్డీలు వసూలుచేస్తున్న మైక్రోఫైనాన్స్ సంస్థలకు వడ్డీ కట్టవద్దని పిలుపు ఇస్తే తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడుగారి మీద నమ్మకంతో మహిళలు దానిని నిర్వర్తించగలిగారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో కూడా ఇతర రూపంలో అనగా మనీ సర్క్యులేషన్ వ్యాపారాలు జరిగాయి. దానిలో కూడా వంద నుంచి రెండు వందల శాతం వడ్డీలు వసూలు చేశారు. ఆ విషయాలను ఎందుకు ప్రస్తావిస్తున్నాను అంటే నిన్న విజయవాడలో జరిగిన కాల్ మనీ వ్యాపారం నిన్నటికి నిన్న వచ్చింది కాదు. గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వాలు నిష్క్రియాపరంగా తయారైనందువల్ల ఈ సంఘటనలు వెలుగులోకి

వచ్చాయి. ఆ సంఘటన జరిగిన తర్వాత ముఖ్యమంత్రిగారు పటిష్టమైన చట్టం తీసుకురావాలని, సామాన్యుడికి ఈ చట్టం ద్వారా న్యాయం జరగాలని అధిక వడ్డీలు వసూలుచేస్తున్న వారి ఆగడాలను అరికట్టాలనే ఆలోచనతో ఈ చట్టం తీసుకురావడం చాలా సంతోషం. కానీ ఈ చట్టంలో కొన్ని నిబంధనలను గౌరవ మంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను. ఈ బిల్లులోని పోలీసు వెరిఫికేషన్ అనేది తొలగిస్తే మంచిదని నా సూచనను గౌరవ మంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన గౌరవ సభాపతిగారిని ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రాజగోపాల్ శ్రీరాం (జగ్గయ్యపేట) : అధ్యక్షా, ధన్యవాదాలు. రాష్ట్రంలో అధిక వడ్డీల బారినపడ్డ ప్రజలను కాపాడడంకోసం ఈ చట్టం చాలా ఆమోదయోగ్యమైనది. ముఖ్యంగా దీనిలో వడ్డీ వ్యాపారస్తులు లైసెన్స్ తీసుకోవడంకోసం లక్ష రూపాయలలోపు అయితే రూ.5వేలు, అంతకు మించితే రూ.10వేలు, 20వేలు పెట్టారు. ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకొని వ్యాపారులు కోట్ల రూపాయలు టర్నోవర్ అవుతున్నా కొద్ది మొత్తం మాత్రమే టర్నోవర్‌గా చూపెట్టే అవకాశముంది. ఎంత టర్నోవర్ చేస్తున్నారో ఆ మొత్తానికి సేల్స్ టాక్స్ సబ్మిట్ చేసినట్లుగా వడ్డీ వ్యాపారులు కూడా వారు చేసే టర్నోవర్‌ను చూపిస్తూ రిటర్న్స్ సబ్మిట్ చేసేలా నిబంధన పెడితే బాగుంటుంది. ప్రభుత్వోద్యోగులు నెలకు రూ.20వేలు సంపాదిస్తున్నా కూడా ఆదాయపు పన్ను కడుతున్నారు. అలాగే వడ్డీ వ్యాపారులు కూడా వారి టర్నోవర్‌ను బట్టి ఎవరెవరికి ఎంత మొత్తం వడ్డీకి ఇచ్చారో ఆ విషయాలన్నీ ప్రభుత్వానికి సబ్మిట్ చేస్తే అపుడు ఆథరైజ్డ్‌గా ఉంటుంది. వడ్డీకి తీసుకున్నవారిపై కేసులు వేయాలంటే కూడా వారు సమర్పించిన రిటర్న్స్‌లో పొందుపరిస్తేనే చట్టం ప్రకారం చర్యలు తీసుకోగలుగుతారు. కానీ ఈ లైసెన్స్‌ను అడ్డం పెట్టుకొని ఎక్కువ వ్యాపారం చేస్తారు కాబట్టి ఇందాక గౌరవ సభ్యులు రామ్మోహన్‌గారు చెప్పినట్లు చిన్న చిన్న వ్యాపారులు దెబ్బతింటారు కానీ పెద్ద పెద్ద వ్యాపారులు లైసెన్స్‌ను అడ్డం పెట్టుకొని ఇంకా ఎక్కువ సంపాదిస్తారు కాబట్టి తప్పకుండా రిటర్న్స్ సబ్మిట్ చేసే విధంగా ఉండాలని కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, ఈరోజు సభలో ప్రవేశపెట్టిన మనీ లెండింగ్ బిల్లును ఆమోదించడం అత్యవసరం. ఒకసారి ఈ విషయంలో పూర్వాపరాలు చూడాల్సిన అవసరముంది. ఎప్పటినుంచో ఈ వడ్డీ వ్యాపారం మన దేశంలో, రాష్ట్రంలో జరుగుతుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తమరికి తెలియనిది కాదు. రైతాంగంలో కొంతమంది తమ దగ్గర అదనంగా ఉన్న డబ్బును అవసరమైనవారికి గతంలో రూపాయికి వడ్డీకి ఇచ్చేవారు. ఇపుడు అది రెండు రూపాయలు, మూడు రూపాయలకు ఇవ్వడం జరుగుతోంది. డబ్బున్నవారి నుంచి అవసరాలకు వడ్డీకి తెచ్చుకొని మరలా కట్టడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా నగర ప్రాంతాలలో వ్యాపారులు, ఉద్యోగులు ఈ విధంగా అధిక వడ్డీకి రుణాలు ఎక్కువగా తీసుకుంటున్నారు.

రా.7.00

మిత్రులు రామ్మోహన్‌గారు చెప్పినట్లు చాలా మంది చిన్న వ్యాపారులు రూ.10, 20వేలు అవసరమున్నవారు అధిక వడ్డీలకు డబ్బు తీసుకుంటున్నారు. ముఖ్యంగా సంక్రాంతి, దసరా పండుగ సమయాల్లో రూ.10, 20వేలు పది వేలు వడ్డీకి తీసుకునేవారు ఎక్కువ వీరిబారిన పడుతున్నాను. రూ.50వేలు అవసరమైతే వారి దగ్గర అప్పు తీసుకుంటే కేవలం రూ.45వేలే ఇస్తారు. వారు మరలా రూ.50వేలు నెల రోజులలో కట్టాలి. ఆ విధంగా లెక్క వేస్తే నెలకు రూ.5వేలు వడ్డీ అవుతుంది. ఆ విధంగా సంవత్సరానికి వడ్డీ రూ.60వేలు అవుతుంది. తీసుకున్న అసలు రూ.50వేలు కాగా వడ్డీ రు.60వేలు సంవత్సరానికి అవుతుంది. ఆ విధంగా వడ్డీ పరిస్థితి ఏ స్థాయికి వెళుతుందో చూస్తే అప్పు తీసుకున్నవారికి పెనుభారం అవుతుంది. నెలా నెలా రూ.5వేలు కట్టినా అసలు అలాగే ఉంది. ఆ విధంగా రూ.2లక్షలు వడ్డీ కట్టినా కూడా అసలు రూ.50వేలు అలాగే ఉండడంతో అప్పు తీసుకున్నవారికి పెనుభారం అవుతుంది. కాబట్టి అటువంటివాటిని రెగ్యులేట్ చేయాల్సిన అవసరముంది. నిజాయితీగా వ్యాపారం చేసేవారు పెరిగిన ధరల ప్రకారం నెలకు వందకు రెండు రూపాయల చొప్పున వడ్డీ తీసుకుంటున్నారు. అది నిర్ణయించేటప్పుడు మనం ఆ విషయాలను కూడా గమనంలోకి తీసుకోవాలి. బాధ్యత కలిగిన ప్రతిపక్షం చేసే విమర్శలు ఎలా ఉన్నాయంటే డ్వాక్రా సంఘాలవారు మాత్రమే అప్పులబారిన పడ్డారని దానిని ప్రభుత్వ తప్పుగా ప్రచారం చేయడం చాలా దురదృష్టకరం.

విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్, పోర్టు ట్రస్టులలో పనిచేసే ఉద్యోగులు, రాజమండ్రిలోని పేపర్ మిల్లులో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వారికి నెలకు రూ.50వేలు, 60వేలు జీతం తీసుకుంటూ కూడా వడ్డీ వ్యాపారులనుంచి అవసరానికి అప్పులు తీసుకుంటుంటారు. జీతాలు ఇచ్చే రోజులు వారు వడ్డీ వ్యాపారులకు చెల్లించకుండా పారిపోతుంటారు. మా జిల్లాలో అనపర్తి దగ్గర ఒక అలవాటుంది. వడ్డీవ్యాపారులు తాళ్లు తీసుకొని బయలుదేరుతారు. అప్పు కట్టాల్సిన వారిని తాడు కట్టి లాక్కెళ్లే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిని నేను కూడా చూశాను. తరవాత వారిని పట్టుకొని కొట్టారు. ఈ మధ్య కాలంలో యువకులు కూడా వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. నిరుద్యోగం ఉంది కాబట్టి ఈజీగా డబ్బు సంపాదించే మార్గంగా ఉండడంతో యువకులు సిండికేట్‌గా ఏర్పడి వ్యాపారం చేసే పరిస్థితి ఉంది. ఎక్కడో విజయవాడలో ఒక చిన్న సంఘటన సెక్స్ రాకెట్ ఒక మనిషి మీద జరిగింది. అన్ని చోట్ల ఇరుగుతుందని నేను అనుకోవడంలేదు. మా జిల్లాలో అలాంటి ఫిర్యాదులు ఎక్కడా రాలేదు. రాజమండ్రిలో కూడా భారీఎత్తున వడ్డీ వ్యాపారం చేస్తున్నారు. విజయవాడలో జరిగిన సంఘటనలమీద చర్యలు తీసుకోవాలి. కొంత మంది వడ్డీకి డబ్బులు ఇచ్చినపుడు ఆస్తులు తాకట్టు పెట్టుకుని కూడా ఖాళీ పేపర్లమీద సంతకాలు తీసుకుంటున్నారు.

పూర్వం ప్రామిసరీ నోటు చట్టబద్ధంగా నిలబడేది. దానిద్వారా వారు కోర్టుకు వెళ్లే హక్కు ఉండేది. ఖాళీ పేపర్ల మీద సంతకం తీసుకోవడంతోబాటు బంగారం తాకట్టు

పెట్టుకుంటున్నారు కాబట్టి అటువంటి వాటిని ప్రభుత్వం అరికట్టాలి. కానీ నిజాయతీగా వ్యాపారంచేసేవారు మాత్రం కచ్చితంగా లెక్కలు చూపించాలి. దానివలన పరోక్షంగా ప్రభుత్వానికి పన్నురూపంలో ఆదాయం వస్తుంది. ఎటువంటి పన్ను చెల్లించకుండా వెళుతున్నవారిలో అకౌంటబిలిటీ రావాలి. ఈ చట్టం చేయడం వలన ప్రభుత్వానికి కూడా కొంత ఆదాయం వస్తుంది. వడ్డీవ్యాపారులపై దేశవ్యాప్తంగా దాడులు చేసి జైలులో పెడుతున్నందున ప్రజలకు పరపతి దొరికే పరిస్థితి లేదు. ప్రజలకు పరపతి దొరకాల్సిన అవసరముంది. ప్రధానమంత్రిగారు ప్రవేశపెట్టిన జన్‌ధన్ యోజన పథకంలో రూ.5వేలు అప్పటికప్పుడు బ్యాంకుల నుంచి రుణం తీసుకొనే అవకాశముంది. కానీ బ్యాంకులు రుణాలు ఇస్తున్నారా అంటే చాలా తక్కువమందికి మాత్రమే రుణం ఇస్తున్నారు. రాజమండ్రి శాసనసభ్యులు మా మిత్రులు సత్యనారాయణగారు తన నియోజకవర్గంలో 10వేల మందికి అవసరముంటే కేవలం 150 మందికి మాత్రమే ఇచ్చారని చెబుతున్నారు. అది ఏ మూలకు వస్తుంది? పేదలకు రుణం ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావాలి. బడా బడా ప్రారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు ఇచ్చే బ్యాంకర్లు చిన్న వ్యాపారులకు, రైతులకు ఎందుకు రుణం ఇవ్వడంలేదో చెప్పాలి. సామాన్యులకు అప్పు ఇవ్వరు కానీ బడా పారిశ్రామికవేత్తలకు లక్షల కోట్ల రూపాయలు ఇస్తున్నారు. బ్యాంకర్లు సక్రమంగా వ్యవహరించి చిన్న వ్యాపారులకు, రైతులకు, పేదలకు కావలసిన రుణం ఇస్తే వారు ప్రైవేట్ వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లే అవసరముండదు.

అందువల్ల రాష్ట్ర స్థాయిలో, దేశస్థాయిలో బ్యాంకర్లు ఇలాంటివారికి అప్పు ఇచ్చి పరపతి సౌకర్యం పెంచాల్సిన అవసరముంది. పరపతి సౌకర్యం ఉంటే అధికవడ్డీలకు వడ్డీవ్యాపారుల వద్దకు వెళ్లాల్సిన అవసరముండదు. వైద్యం అవసరమై బ్యాంకుల వద్దకు రుణంకోసం వెళితే రుణం దొరకదని అధిక వడ్డీ అయినా వడ్డీ వ్యాపారులవద్దకు వెళితే రుణం దొరుకుతుందని తీసుకుంటున్నారు. ఈ పరిస్థితి పోవాలంటే బ్యాంకింగ్ రంగాన్ని పూర్తిగా దేవ్యాప్తంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరముంది. నిజాయితీగా వడ్డీవ్యాపారం చేసేవారికి రక్షణ ఉండాలి. ఇబ్బంది పెట్టేవారు, ఆస్తులు తాకట్టు పెట్టుకుంటున్నవారు, ఖాళీ పేపర్లమీద సంతకాలు తీసుకుంటున్నవారి ఆగడాలను అరికట్టాలి. ఈ చట్టం చేయాల్సిందే. కానీ ఈ చట్టంలో ఉండే లొసుగులను సరిచేసి నిజాయితీగా వ్యాపారం చేసే వారికి రక్షణ కల్పించాలి. పేదలకు, చిరు వ్యాపారులకు పరిపతి పుట్టాల్సిన అవసరముంది. ఈ బిల్లుకు మద్దతు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్.చినరాజప్పఃఅధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రామ్మోహన్‌గారు చిన్నవ్యాపారులు, రైతులకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. వడ్డీ వ్యాపారులను ఈ చట్టప్రకారం ఆరు రకాలుగా విభజించడం జరిగింది. లక్ష రూపాయలలోపు వ్యాపారం చేసుకొనే అవకాశం కలిగించడం జరిగింది. వడ్డీ వ్యాపారం చేసేవారు తప్పనిసరిగా లైసెన్సు తీసుకోవలసిన అవసరముంది. ప్రభుత్వం వడ్డీరేట్లను ఎప్పటికప్పుడు నిర్ణయిస్తుంది. ఆ ప్రకారమే వడ్డీ

వ్యాపారులు వడ్డీ వసూలు చేయాలి. కూన రవికుమార్‌గారు ప్రస్తావించినట్లుగా లైసెన్సులు ఇచ్చేవారే తనిఖీ చేస్తారు. వారికి పోలీసు సపోర్టు ఉంటుంది కానీ లైసెన్స్ ఇచ్చేవారికే పూర్తి అధికారం ఉంటుంది. గౌరవసభ్యులు శ్రీ శ్రీరాం తాతయ్యగారు అకౌంట్లు మెయిన్‌టైన్ చేస్తారా అని అడిగారు. తప్పకుండా మెయిన్‌టైన్ చేసేలా చూస్తాం. ఎవరికి లోన్ ఇచ్చినా తప్పకుండా కంప్యూటర్‌లో నిక్షిప్తం చేయాలి. సెక్షన్ 15 ప్రకారం ప్రతి సంవత్సరం చార్టెర్ట్ అకౌంటెంట్ చేత ఆడిట్ చేయించాల్సిన అవసరముంది. గౌరవసభ్యులు బుచ్చయ్య చౌదరిగారు అసలు కంటె వడ్డీ ఎక్కువ తీసుకోరాదని చెప్పారు. అలా తీసుకుంటే నేరమని చెప్పారు. ఎక్కువ వడ్డీ వసూలుచేస్తున్నారని కూడా చెప్పారు. దానిని కంట్రోల్ చేయడంకోసం పక్కాగా ఏర్పాటుచేయడం జరిగింది. ఖాళీ పేపర్లపై సంతకాలు తీసుకుంటున్నారని కూడా చెప్పారు. ఖాళీ పేపర్లపై సంతకం తీసుకొంటే నేరమని తెలియజేస్తున్నాను. సామాన్యులను వడ్డీవ్యాపారులనుంచి కాపాడడంకోసమే ఈ చట్టం తీసుకురావడం జరిగింది. చిన్న చిన్న వ్యాపారులు కూడా లైసెన్స్ ఉన్నవారి దగ్గర రుణం తీసుకుంటే ఇబ్బందులు ఉండవు. రుణం అందించే వారికి లైసెన్సులు ఇచ్చి చిన్న చిన్న వ్యాపారులను, రైతులను కాపాడడం జరుగుతుంది. దానికోసం గౌరవ ముఖ్యమంత్రిగారు చట్టం తీసుకొచ్చి పకడ్బందీగా అమలుచేయాలనే సంకల్పంతో ఉన్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, చిరు వ్యాపారులపై గత 20 సంవత్సరాల నుంచి ఈ వ్యాపారం జరుగుతున్నది. చిన్న చిన్న వడ్డీలతో అని చెబుతున్నారు కానీ రెండు రూపాయలు, మూడు రూపాయల వడ్డీ అయితే నిజంగా ఎవరికీ ఇబ్బంది ఉండదు. కానీ జరుగుతున్నదేమంటే 25 సంవత్సరాల నుంచి తోపుడు బండ్లు, బడ్డీ కొట్లు పెట్టుకొని వ్యాపారం చేసేవారు ఎంత కష్టపడినా 25 సంవత్సరాల తర్వాత కాదు కదా తరవాత తరం అయినా కూడా వారికి ఎదుగుదల ఉండదు. వడ్డీ వ్యాపారులు ఉదయం రూ.900 ఇచ్చి సాయంత్రం వచ్చి రూ.1000 వసూలు చేస్తున్నారు. అంటే ఉదయం రూ.9వేలు ఇచ్చి సాయంత్రం రూ.10వేలు వసూలుచేస్తున్నారు. అంటే ఉదయం రూ.90వేలు ఇచ్చి సాయంత్రం లక్ష రూపాయలు వసూలు చేస్తున్నారు. అంటే ఒక రోజులో రూ.90వేలకు పది వేలు వడ్డీ వసూలు చేస్తున్నారు. అంటే మూడేళ్లలో వడ్డీ లెక్కిస్తే రూ.36లక్షలు అవుతుంది గౌరవ ముఖ్యమంత్రిగారు వడ్డీ వ్యాపారులనుంచి అప్పు తీసుకొన్నవారెవరినీ కట్టవద్దని ప్రకటన చేశారు. ప్రభుత్వం సీరియస్‌గా ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు నాకు దిల్లీ నుంచి పంజాబ్ నుంచి ఫోన్లు వచ్చాయి.

ప్రభుత్వం చాలా మంచి నిర్ణయం తీసుకుందని, వడ్డీ చెల్లించలేకపోయినందున రాష్ట్రంలో రక్షణ లేక పరాయి రాష్ట్రంలో తలదాచుకున్నామని చెప్పారు. లక్ష రూపాయలు తీసుకున్నవారు మూడేళ్లలో రూ.36లక్షలు వడ్డీ రూపంలో చెల్లించాలంటే మామూలుగా కష్టపడేవారికి ఎవరికి సాధ్యం కాదు. వ్యాపారంచేసేవారి నుంచి చెమట తీసుకోవచ్చు, రక్తం తీసుకోవచ్చు కానీ రక్తంతోబాటు ఫ్లెష్ మొత్తం కూడా తీసుకొనే పరిస్థితి వచ్చింది. ఎట్టి

పరిస్థితుల్లోనూ ఇటువంటి దుర్మార్గం చేస్తూ రక్తపు వడ్డీ పిండేవారిని మాత్రం వదలిపెట్టకూడదు. వందకు నెలకు మూడు రూపాయల వడ్డీ అయినా సంవత్సరానికి లక్షకు రూ.36వేలు అవుతుంది. That is the only rate of interest which can be calculated. Even if the interest is Rs.4/-, the total amount will be Rs.48,000/- , it is less than Rs.50,000/-. But whereas these people, these Financial Terrorists are charging Rs.36,00,000/-. తరవాత అప్పు పూర్తిగా చెల్లించిన తర్వాత కూడా వారి దగ్గర బ్లాంక్ చెక్కులు, స్టాంపు పేపర్లు పెట్టుకొని, ఆస్తులను కుదువ పెట్టుకొని, రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నారు కానీ ఆస్తి హక్కు పత్రాలు ఇవ్వడంలేదు. ఎంత కష్టపడినా వారికి ఏవిధంగా అంత ఆదాయం వస్తుంది? కేవలం బ్యాంకులను దోచేస్తే తప్ప ఆ వడ్డీని ఎవరూ చెల్లించలేరు. అందుకే నేనొక సూచన చేస్తున్నాను.

7.10 PM

అందుకు చిన్న సూచన తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేదేమంటే, ఏవైతే ప్రామిసరీ నోట్లు ఉన్నాయో వాటిని ప్రభుత్వమే ప్రింట్ చేసి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసుల ద్వారా విక్రయించినట్లయితే ప్రభుత్వానికి కొంత కంట్రోల్ ఉండటానికి ఆస్కారం ఉంటుంది. దయచేసి, ఇది చాలా సీరియస్‌గా తీసుకోవాల్సిన విషయం. ఇప్పటికే చాలా మంది బాధితులు వారి బారీనపడి బయటకు వచ్చి పోలీసులను సంప్రదిద్దామంటే ఖాళీ ప్రామిసరి నోట్లు మనీలెండర్స్ దగ్గర ఉన్నాయి, కాబట్టి భయపడి బయటకు రావడం లేదు. పోలీసు శాఖ కూడా దీంట్లో కొంత ఇన్వాల్వ్ కాకపోతే చాలా ఇబ్బందికరమైన సిట్యువేషన్. నేను విశాఖపట్నంలో పోలీసు కమీషనర్ గారితో మాట్లాడితే వారు 1079 అనే టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చారు. ఆ నెంబరుకు ఎవరైనా నిర్భయంగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వవచ్చని చెప్పడం జరిగింది. తమరి ద్వారా కూడా, మా ఉత్తర నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరినీ నేను కోరేదేమంటే, అసలు ఎంత వడ్డీ వ్యాపారం జరుగుతోంది అన్నదానిపై ఎవరైనా సరే దగ్గరలోని పోలీసు స్టేషన్‌కి వెళ్లి ఒక రిపోర్టు ఇవ్వండి. This is not the Police are going to file cases and arrest the people, this is not the intention. We should know what is the value of amount. Whether it is Rs.10 crore or Rs.15 crore. If it is Rs.15 crore, I will mobilize Rs.15 crore and through the Bank rate of interest. I will see that Rs.15 crore is distributed to the needy people with the same rate of interest as prescribed by the Banks i.e., 12% or at least 2% less than that. లేకపోతే ఘోరాతిఘోరంగా వాళ్లు చితికిపోయి ఆ డబ్బులు కట్టడానికి వాళ్ల జీవితం కూడా సరిపోని పరిస్థితుల్లో ఉన్నారు. ఇటువంటి బిల్లును తీసుకురావడంలో ప్రభుత్వం చూపిన చొరవ, గౌరవ మంత్రివర్యులు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తీసుకున్న నిర్ణయం. బిల్లొస్తుందంటే ఎప్పుడో వస్తుందనుకున్నాను. కానీ సడెన్‌గా రావడమన్నది చాలా అదృష్టం. కానీ దురదృష్టమేమంటే ఇటువంటి ఇంపార్టెంటు బిల్లు మీద చర్చ సందర్భంగా సభలో ఉండి మంచి సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్షం సభలో లేకపోవడమన్నది దురదృష్టం. వారిని ఇక్కడ చట్టసభలకు

పంపించిన నియోజకవర్గం ప్రజలు కూడా చాలా బాధపడుతూ ఉంటారని ప్రతిపక్షానికి తమరి ద్వారా తెలియజేసుకుంటూ ఈ బిల్లుని మనస్ఫూర్తిగా స్వాగతిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మంత్రిగారూ.. ఏమైనా చెబుతారా?

శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప ః అధ్యక్షా, గౌరవ సభ్యులు విష్ణుకుమార్ రాజు గారు చెప్పినట్లు అప్పు సొమ్ములు తగ్గించి ఇస్తే అది నేరమవుతుంది. ఇప్పుడు మనం బిల్లు కూడా పెట్టడం జరిగింది. అలాగే బ్లాంక్ చెక్కులుగానీ పేపర్లనుగానీ తీసుకుంటే దాని మీద చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అలగే ప్రభుత్వం వడ్డీ రేటును నిర్ణయిస్తుంది. అంటే మూడు రూపాయలను రెండు రూపాయలని చెబుతున్నాం. సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా వ్యాపారస్తులకు ఉపయోగపడే విధంగా వడ్డీ రేటును కూడా ప్రభుత్వం నిర్ణయిస్తుందని తెలియజేసుకుంటూ ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఇవన్నీ ఆలోచించి, ప్రస్తుతం చోటుచేసకున్న పరిణామాలను, జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఈవిధంగా జరగకూడదు ఇవన్నీ చేయాలనే ఉద్దేశంతో ఇవన్నీ బిల్లు రూపంలో తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను.

THE ANDHRA PRADESH MONEY LENDERS BILL, 2015.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Money lenders Bill, 2015 be taken into consideration."

(Pause)

The Motion was carried the Bill was considered.

I shall now put the clauses to vote. There are no amendments to clauses 2 to 41, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

CLAUSES 2 to 41, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: The question is:

"That Clauses 2 to 41, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clauses 2 to 41, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER:I shall now request the Deputy Chief Minister for Home to move the Motion for Passing the Bill.

SRI N. CHINNA RAJAPPA (DEPUTY CHIEF MINISTER FOR HOME): Sir, I beg to move:

"That the Andhra Pradesh Money lenders Bill, 2015 be passed."

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Money lenders Bill, 2015 be passed."

(Pause)

The Motion was carried and the Bill was Passed.

MR. SPEAKER: Now, the House is adjourned to meet again tomorrow at 9-00 AM.

(The House then adjourned at 07.14 PM to meet again at 9-00 AM on Tuesday, the 22nd December, 2015)